Barcode : 2020050006547
Title - bhaarati sanputamu 8 sanchika 1 jan 1931
Author - -
Language - Telugu
Pages - 196
Publication Year - 1931
Barcode EAN.UCC-13
2020050006547

8842

B 1931

భారతి

సచిత్ర మాసపత్రిక

సంపాదకుడు
కా. నాగేశ్వరరావు

సంపుటము ౮. సంచిక ౧.

ఆంధ్రపత్రికా ముద్రాలయము _ మద్రాసు.

౧౯౩౧

Printed at the
ANDHRAPATRIKA PRESS,
G. T., Madras.

నమో తస్స భగవతో అర్హతో సమ్మా సం బుద్ధస్స

మంగళ సూక్తము

నే నిటులు వింటిని:—

తొల్లి బుద్ధభగవానుఁడు శ్రావస్తీ నగరమున ౧జేతవనమున అనాథపిండదుఁడు ధర్మము ... కట్టించు దలి విహారమున నివసించుచుండెను. అప్పు డొక నాఁటి వేకువజామున మిగుల అందముకల యొక దేవత దిగి వచ్చెను. ఆమె కాంతిచే తోఁటయంతయు మెఱసిపోయెను. ఆమె బుద్ధభగవానుని సమీపించి మ్రొక్కి ఓరఁగా నిలిచి యిటు లడిగెను:

క. అలదేవతలును నరులును - బలుశాంతిని బొందుపొంటె మంగళములనుం
దెలిపితిగాని మహా మం - గళము సుఖం బొందు దెల్పఁగావలె మాకున్.

బుద్ధభగవాను లిటులు చెప్పిరి:—

మంగళ సూక్తము

చెడ్డవారితోడఁ జేరఁగాఁ బోకుంట - మంచివారితోడ మనుచునుంట
పూజ్యులైన వారి పూజించుటయు నిదే - మంగళముల కెల్ల మంగళంబు.

పూర్వజన్మమందు పుణ్యంబు చేయుట - యోగ్యదేశమందు నునికి గొనుట
చెప్పు పనిని దాను జేయఁగల్గుట యిదే - మంగళముల కెల్ల మంగళంబు.

చదువు లెల్లఁ జాలఁ జక్కఁగాఁ జదువుట - చేతి పనులు చేయ చెలువు గొనుట
గురువు లొద్ద శిక్ష గొనుటయు నియ్యదే - మంగళముల కెల్ల మంగళంబు.

తల్లి దండ్రులకును దా సేవ చేయుట - యంగనాసుతాదిసంగ్రహంబు
౨పాప మంటకుండు వ్యాపార మియ్యదే - మంగళముల కెల్ల మంగళంబు.

---

౧. ఈ వనము జేతుఁ డను రాజుది. అనాథపిండదుఁడను, నొక మహాధనికుఁడు ఈ తోఁటను ౧౮ కోట్ల బంగారు నాణెములకుఁ గొనెను. ౧౮ కోట్ల బంగారు నాణెములు వ్యయించి ఆ వనమున మఠములు కట్టించెను. ఇట్టి తోఁట నంతయు బుద్ధభగవానునకు దానము చేసెను.

ఈ యనాథపిండదుని అసలు పేరు సుదత్తుఁడు. బీదలకు అన్న మిడుచుండుటచే అనాథపిండదుఁ డను పేరు వచ్చెను.

౨. వేటయు మాదకద్రవ్యము లమ్ముటయు, విషవస్తువు లమ్ముటయు, శస్త్రాస్త్రములు లమ్ముటయు మాను వులను బానిసలుగా నమ్ముటయు, భోగమువారి వ్యాపారము, ఇవి యయిదును పాపవ్యాపారములు.

Ace No. .... Hyderabad-27 ... Library

దాన మొసఁగుచుంట ధర్మచర్యంబును - చుట్టపక్కములను జూచుచుంట
దోసఁగు లేని పనుల దొరఁకొనుటయు నిదే - మంగళముల కెల్ల మంగళంబు.

పాపపంకమందుఁ బడకుండ నుండుట - మద్యపానసంయమంబు గొనుట
ధర్మకార్యనిష్ఠ తప్పకుండుట యిదే - మంగళముల కెల్ల మంగళంబు.

గురుజనంబునెడల మరియాద, వినయంబు - తఱిని ధర్మసేవ మఱియుఁ దుష్టి
చేయు మేలు మఱపుఁజెందని యోగ్యత - మంగళముల కెల్ల మంగళంబు.

ఓర్మి మంచిమాటయును రేపుమాపులు - ధర్మబోధనంబు తప్పకుంట
శ్రమణగణమువారి సందర్శనంబును - మంగళముల కెల్ల మంగళంబు.

బ్రహ్మచర్య ధర్మపరిపాలనంబును - [3]ఆర్యసత్యములయు నాచరణము
నిశ్చలంబు తపము నిర్వాణ మొందుట - మంగళముల కెల్ల మంగళంబు.

ద్వంద్వములకు నెందు తాకు చెందకయుంట - శోకపాపములకు సోఁకకుంట
పరమ శాంతి నెందఁ బడయుట యియ్యదే - మంగళముల కెల్ల మంగళంబు.

మాంగళికంబు లీయవి సమస్తమునుం బొనరించు వారికిన్
మంగల మూఁడు లోకములనున్ విజయం బగు నేడ కేఁగినన్
సంగరహా మహా పరమ శాంతియుఁ గావున నుత్తమంబులౌ
మంగళముల్ గదా యివియు! మానసమందుఁ దలంచి చూడుమా!

—అను: వేలూరి శివరామశాస్త్రి.

3. ఆర్యసత్యములు: బాధ ననుభవించుట, బాధకారణము, బాధ నాశనము, బాధనాశనమునకుఁగాను [illegible].

విషయసూచిక

మంగళసూక్తము ... ...

స్వవిషయము ౧-౨

భార్య—పి. కోదండపాణిగారు ౩-౪

సన్నియమితులు-కొన్నిటిగతులు—నడకుదుటి వీరరాజుపంతులుగారు... ౫-౧౬

తొలకరి—పెమ్మరాజు లక్ష్మీపతిగారు ౧౭-౧౮

కాళిదాసుడు—గంటి జోగి సోమయాజిగారు ౧౯-౨౭

విరహవీణ—మల్లవరపు విశ్వేశ్వరరావుగారు ౨౮

పద్యచూడామణి-బుద్ధఘోషాచార్యుడు—పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్య శాస్త్రిగారు ౨౯-౩౨

శ్రీ కోటిలింగేశ్వరస్తోత్రము—కీ. శే. కల్లూరి వేంకటరామశాస్త్రిగారు... ౩౩-౩౪

ఆంధ్ర ముద్రారాక్షస విమర్శనము—కీ. శే వేదము వేంకటరాయశాస్త్రులుగారు ౩౫-౪౪

భట్టబాణుని గృహాగమనము—కొమాండూరు కృష్ణమాచార్యులుగారు ౪౫-౪౬

'ఏకవీర' విమర్శ—టి. కామేశ్వరరావుగారు ౪౭-౫౪

అనల్పశుషోడశి—ప్రతివాదిభయంకరం రంగాచార్యులుగారు ... ౫౪-౫౬

ద్రావిడభాషలు-సంధి—కోరాడ రామకృష్ణయ్యగారు ౫౭-౬౧

పంతులు-కొడుకు—గుళ్లపల్లి నారాయణమూర్తిగారు ౬౩-౭౭

మాతర్లో—దువ్వూరి రామిరెడ్డిగారు ౭౮

ఏకలవ్యుడు—నారసింహశాస్త్రిగారు ౭౯-౮౧

శివసముద్రము—శర్మ ౮౧-౮౨

శ్రీ సూక్తిసుధానిధి—శ్రీవేంకటపార్వతీశ్వరకవులు ౮౩-౮౪

పట్టర్మముక్తా—శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు ౮౫-౯౪

దుర్యోధనునికై సహదేవవాక్యము—మాగంటి రామకృష్ణశాస్త్రిగారు ౯౪-౯౫

బాలానందం: సూరీ, సీతీ, వెంకీ:—పేరంటం—చింతా దీక్షితులుగారు ౯౬-౧౦౦

పిట్టకథ:—రుబ్బుగుండు ౧౦౧-౧౦౨

పిల్లలపాటలు—గోపరాజు రాజన్నగారు ౧౦౩-౧౦౪

వినోదశిల్పము:—బొమ్మసామానులు—కొ. నరసింహాచారిగారు … ౧౦౫-౧౦౬
నగనభగద్వాజము—సెట్టి లక్ష్మీనరసింహముగారు … … ౧౦౭
"ఈవు చింతామణివి గదే పూవుబోణి"—పురాణం సూర్యనారాయణ తీర్థులుగారు ౧౦౮
ఫసరల్ విధానము—మామిడిపూడి వెంకటరంగయ్యగారు … ౧౦౯-౧౧౯
[illegible]పేయచిత్రము—చిట్టాప్రెగ్గడ సీతారామాంజనేయులుగారు … ౧౧౯-౧౨౦
బ్రిటిష్ సామ్రాజ్యసభ—చా. వెం. హనుమంతరావుగారు … ౧౨౧-౧౨౫
భ[illegible] స్తవగీతములు—కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు … ౧౨౫-౧౨౬
హరిద్వారము … … … … ౧౨౬-౧౩౫
బుద్ధిహీనులు—శ్రీ విక్రమదేవవర్మగారు … … ౧౩౫
'హిందూ' శబ్దమున కర్థ మేమి? … … … ౧౩౬-౧౪౨
కరస్పర్శ—శ్రీ శివశంకరశాస్త్రిగారు … … … ౧౪౨
కాశీవిశ్వవిద్యాలయము—కూరపాటి వేంకటరత్నంగారు … ౧౪౩-౧౫౨
కలగూరగంప—వర. చంద్రశేఖర వెంకటరామన్ గారు; వైతన్యగు-సత్యాగ్రహము;
౪వ ఆంధ్రరాష్ట్రీయ మహాసభ; అమెరికాయందొక స్త్రీల కళాశాల ౧౫౩-౧౬౨
బొబ్బిలిచిలుక—అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు … … ౧౬౨-౧౬౩
నాట్యకళ—'శాకుంతలము'నకు కొన్ని రంగరచనలు; శాయప్రోలు సుబ్రహ్మణ్యముగారు;
జంగా వెంకట సుబ్బయ్యగారు; నాగయ్యగారు; ఆంధ్రమహాసభ-చెన్నపురి ౧౬౪-౧౬౮
సంగీతపరిషత్తువారి గాయకమహాసభ … … … ౧౬౯-౧౭౨
విమర్శనము … … … … ౧౭౩-౧౮౦
శ్రీ రుక్మిణీసందేశము—సీరము సుభద్రయాంబగారు … … ౧౮౧
సాభిప్రాయవిశేషములు … … … … ౧౮౨-౧౮౬

చిత్రములు

త్రివర్ణ చిత్రములు:—మేళము; నిత్యవినోది*; పక్షితీర్థము; రాధా-కృష్ణులు; పంచమ.

సాధారణ చిత్రములు:—శ్రీశైల చిత్రములు ౧౦; ఆకస్మిక ఛాయాచిత్రములు; ఇతర చిత్రములును.

సేద్యము

చిత్రకారుడు: గుఱ్ఱం మల్లయ్యగారు, ఆంధ్రజాతీయకళాశాల, బందరు.

చెన్నపట్టణము, జనవరి ౧౯౩౧

సంపుటము ౮ | ప్రమోదూత సంవత్సరము పుష్యమాసము | సంఖ్య ౧

స్వవిషయము

"శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్, స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః."

మానవాభ్యుదయమునకు స్వధర్మ నిర్వహణము సకలవ్యవస్థలయందును సాధనముగ నున్నది. సాంఘికవ్యవస్థలు, రాజ్యాంగములు, మతవ్యవస్థలు, సంప్రదాయాచారములు స్వధర్మాధారముననే వికాసమును పొందుచున్నవి. ధర్మవికాసముతో వ్యవస్థావికాసమును సహజముగ గలుగుచున్నది. సకలవ్యవస్థల వికాసమునకును మూలాధారమైన వాఙ్మయమును స్వధర్మాధారముననే వికసించుచున్నది. పరధర్మారాధనము ప్రబలియున్న వర్తమాన కాలమందు స్వధర్మారాధనము దుర్లభమై ఆత్మవికాసము దుస్తరమగుచున్నది. లోకమునందంతటను స్వధర్మాంగములైన స్వదేశ, స్వభాష, స్వజాతి, స్వతంత్రములు పూజాపాత్రము లగుచున్నను, భారతవర్షమునంగమాత్రము నింద్యపాత్రములై, సాహిత్యోపాసనము దురారాధ్యమై సాహిత్యవికాసము మందగమనము చేయుచున్నది.

సర్వతోముఖమైన సాహిత్యాభ్యుదయమునకు ఆత్మసామ్రాజ్యపరమైన స్వాతంత్ర్యము మూలాధారము. పారతంత్ర్యమునంగు సాహిత్యాంగములైన శిల్పము, చిత్రకళ, వాఙ్మయము మొదలగు సకలాంగములును పారతంత్ర్యాశ్రయములై పోషక, పాలిత పోషణ లేక వికాసవంతములు గాకున్నవి. గతించిన ఏడేండ్ల కాలమును సాహిత్యాభ్యుద

యమునకై భారతి చేయుచున్న సేవ స్వల్పమైనను ఆంధ్రలోకాదరణమును బడసినది.

భారతికి అష్టమ వర్ష మారంభ మైనది. గాంధిమహాత్ము డవలంబించిన సత్యాగ్రహ ధర్మము గతవత్సరమునందు భరతవర్షమునందు ధర్మసంస్థాపనమునకు రూపరేఖావిలాసములను దాల్చినది. మానవజీవితము సకలాంగవిలసిత ముగాని ప్రత్యేకావరణబద్ధము గా దనుపరమ ధర్మమును ప్రతిపాదించుటకు గాంధిమహాత్ము డుపక్రమించిన సత్యాగ్రహప్రస్థానము ప్రపంచమునకు విస్మయమును గలుగజేసినది. ఈ పరమార్థమును జీవయాత్రయందలి సకలాంగములందును రసవంతముచేయుట సాహిత్యమునకు పరమప్రయోజనము.

వర్తమానకాలమునందు ధనదేవత సర్వాధిష్ఠానదేవతయై వెలయుచున్నది. రాజ్యాంగములు, కావ్యములు, కళలు, విమర్శనలు, ధర్మములు, మతములు ధనాధారము లైనవి. సాహిత్యమును ధనమూలమైనది. పారతంత్ర్యస్థితియం దీవైపరీత్యము బీభత్సరూపములను గలుగజేయుచుండ సహజమైన స్వతంత్రకల్పనలు దుస్తరములైనవి. అపరిచితమైన ప్రాచీనశాస్త్రసంప్రదాయములో, లేక పరసంప్రదాయములో సాహిత్యోపాసనకు సాధనములైనవి. సుపరిచితములైన నిత్యసాహిత్య విధానములు సాహిత్యోపాసనమునకు సాధనములు గాక సాహిత్యనిర్మాణము దురారాధ్యమైనది. దేశావృతమైన ఈ అంధకారస్థితియందైనను సాహిత్యోపాసకుల సహాయప్రోత్సాహముల మూలమునను నిరంతరాయముగ భారతి సాహిత్యాభ్యుదయమునకు తోడ్పడజాలినందులకు సాహిత్యోపాసకులు అభివంద్యులు. భారతియందు గతించిన ఏడేండ్లయందును ప్రచురితములైన వ్యాసములు, పద్యములు, కథలు, గీతములు, చిత్రపటములు, నవలలు, నాటకములు, దేశావృతమైన సాహిత్యధర్మప్రబోధమునకు నిదర్శనములుగ నున్నవి. సాహిత్యోపాసకులు ప్రజాజీవనమునకు సాధనములైన క్రొత్తకల్పనలను చేయుచు స్వధర్మారాధనమును జేయుచున్నారు.

ఆంధ్ర రాష్ట్రీయ సభ, సాహిత్యపరిషత్తులు, చిత్రకళాప్రదర్శనములు, సాంఘికసభలు సర్వతోముఖమైన సాహిత్యాభ్యుదయమునకు తోడ్పడుచున్నవి. అనుదినమును ప్రచురితము లగుచున్న గ్రంథములు, పత్రికలు ప్రజాహృదయమునందు పరిస్ఫుటమైన గాఢప్రబోధమును విశదము చేయుచున్నవి. ఈ మహాసంధిసమయమునందు ప్రజాజీవనమును రసవంతము చేయగల భారము త్యాగపరాయణులైన సాహిత్యోపాసకులమీద గలదు. నవయుగము సువిశాలమైన మానవధర్మాభ్యుదయము నభిలషించుచున్నది. సాహిత్యోపాసకు లీ పరమార్థమును గ్రహించి శ్రద్ధాపరాయణులై వారి సాహిత్యనిర్మాణములను దేశకల్యాణమునకును, సాహిత్యోపాసనకును సమర్పించి కృతార్థు లౌదురుగాక! గతసంవత్సరమునందు భారతికి వ్యాసములు వ్రాసియు, చిత్రములను బంపియు,నితరవిధముల సాయము జేసియు, సహాయ ప్రోత్సాహముల నొసగిన ఆంధ్రదేశ భాషాసేవకులకు పత్రికానిర్వాహకులు కృతాంజలుల నర్పించుచున్నారు.

—సంపాదకుడు.



భార్య

పి. కోదండపాణిగారు

ప్రతిపనియందున్ మఱియుం-బ్రతివిషయమునందుఁ దనదు పతిచేఁ దను 'నా
నతి' యనిపించుకొనంబడు-నతియే సతి; దాని కెందు సాటియుఁ గలదే?

ఆయా దేశము లెంతయుం దిరిగి తా నత్యంతమున్ బెంగమై
స్వీయాగారముఁ జేరి పెద్దల కొగిం జేమోద్బులం జేయు పై
ఆయాకార మభూతపూర్వముగ బిట్టాలోకనం జేసి బా
హాయుగ్మంబును జాఁపి వచ్చునది యాహా భార్యయా? దేవతా?

తొలుకోడి కూఁత వేళల-మొలఁకువ రప్పించి లోన మెలఁగుచు మిగులం
దలఁపించుకొనఁగఁజాలిన-తలిరాకుంబోఁడి! నీవు ధన్యవు సుమ్మీ!

నోరూరఁగా వండు నేర్పెమ్మె కంచమ్ము పొత్తున భుజియించు పోఁడి గలిగి
మాటాడి హాస్యంబు లూటలై యుబుకంగ వాదోడుగా నుండు వార్త గలిగి
పూఁదోఁటలోఁ దోడఁ బోవుచుఁ జెలికాని ప్రతిబింబ మనిపించు పటిమ గలిగి
ఆవశ్యకంబైన యన్నింటిఁ జెప్పక చేయించుకొను నట్టి చేవ గలిగి
చెప్ప కొనునప్డు శిష్యగాఁ జెప్పునప్పు-డొజ్జగాఁ గను నొకచోట నున్నయప్పు
డంటుఁ దీవగ నెడఁబాటులందు హృదయ-దేవతగ నొప్పు నిల్లాలు దివ్యరాలు.

ఎడఁద యొసంగియుం గలిసి యేకమ యాగతిఁ గౌఁగిలించి యొ
ప్పుడు నిఁక దూరదేశములు పోవపుగా యని గద్గదంబుగాఁ
బాడినుడు లల్లాడుచున పూవుల శయ్యను బాష్పశయ్యగా
నడరఁగఁ జేయు మేలి మగనాల! నినుం గొనియాడ నేర్తునే?

ఈశరీరము గూడను నిందులోన-పడిసి పోవ నిముడ్చుచో బరువటంచు
వేఱు వేఱైన విధిగాఁగ విధి సృజించు-నట్టి యేకాత్మ కాదె యిల్లాలు మగఁడు.

శా॥ నన్నేవి యలంతలుం గలఁతలున్ దండంబు గండంబులున్
శ్రీనిర్యాణము లాజియుం దజయ మేనిం బొందెడిం గావుతన్!
నీ సెమ్మో మొక తూరి చాలుఁ గనుచేనిం దూలు న వ్వన్నియుం
జానా, మంగళ దేవతామణివి నీజన్మంబు ధన్యం బహో!

మనసు నాఁకట్టెడు మహిమచే లేని సౌందర్యంబుల కుపాధి తాను భార్య
ప్రాణంబులకును స్వప్రాణంబు లొడ్డు నభ్యంబులకు నుపజ్ఞ మల్లి యాలు
పురుషుని లోపంబు పోఁజేయ దొరఁకొన్న దైవ సంకల్పంబు తాను జాయ
ప్రియునిచే నన్నాళ్లు ప్రేమింపఁ బడనేని కాను తగ్గని విధి గాదె పత్ని
భార్య యని చెప్పఁగాఁబడు పదమునందె-యెంత స్వాతంత్ర్య లక్ష్మియు నెంతదివ్య
వాణియును నెంత మతివైభవంబు గలదొ-యింతవఱకును జెప్పనే యెవ్వఁడేని?

నాకుం బెద్దవు నీవే-నీకున్ మఱి నేన పెద్ద; నీ వేమనినన్
నాకున్ విధి, నే నేమన-నీకున్ విధి; నియతి యెటులు నిర్మించె నోహో!—

చలివి నాపాదమస్తకము వాస్తవముగాఁ గలిగి నీ సెమ్మోముఁ గప్పుకొందు
చిమ్మ చీఁకటిఁ బాయఁ జెలి! పువ్వునవ్వు నీ పినవవ్వు దీపమ్ము పెట్టికొందు
మెయి యెల్ల రాగిల్ల మెలఁత! నీగుణముల వరుసఁ బూమాలగా వయిచికొందు
తేరకె నను జూచుచుండుమా! యాకాశ గంగలో మున్కలాడంగఁ గందు
అన్ని ఋతువులయందున నలరు లన్ని-పూచుచుండెడి తీవవో పొలఁతిమిన్న!
పూర్వజన్మ తపః ఫలంబునను గాక-పుణ్యవతి భార్య యనునది పుట్టునొక్కొ!

మగవా రందఱు దూరదేశముల సంపాదించి నానాగతిన్
నగలో నాణెములో స్వభార్యలకుఁ గానుక్ చేసి మెచ్చింతు రో
మగుడా! నేను విలోలజీవతరళంపుం బ్రేమహారంబె నీ
దగు వక్షంబు మనంబు కమ్మికొనున ట్లర్పింతు నొక్కొమ్మడిన్.

నన్నయ యతులు—కొన్ని గతులు

నడకుదుటి వీరరాజుపంతులుగారు

ఒకానొక విమర్శనమును వ్రాయు సందర్భమున నాంధ్రమహాభారతమును బరిశోధించుచుండినప్పుడు నన్నయభట్టారకుని భారతభాగమున ఛందోనియమములు కొన్ని యున్నట్లు దోఁచెను. పిమ్మట నా స్ఫురణముతోనే యాతనిగ్రంథ మంతయుఁ బరీక్షింపఁగా నాయూహము కృతార్థమై యెనలేని యానంద మొదఁగూర్చెను. ఆ నియమములలో యతినియమములు ప్రధానములు. అపూర్వములును, అసాధారణములును, ఆశ్చర్యకరములును నగు నట్టి నియమములను బాటించి, నన్నయవలె గ్రంథరచనమును నెఱవేర్చిన కవిచంద్రుఁ డాంధ్రప్రపంచమున వేఱొకఁ డింతదనుకఁ గానరాలేదు. మఱియు నేలక్షణగ్రంథకర్తలు గాని, యే ముద్రితాంధ్రమహాభారతపరిష్కర్తలు గాని, యేవిమర్శకులు గాని వానిని సమగ్రముగ గుఱుతించినట్లును గన్పట్టదు.

క్రీ. శ. పందొమ్మిదవశతాబ్ది కడపటిభాగమున నాతని నీస గీత నియమములు మాత్రము (ఎవరివలనఁ గనిపట్టఁబడిన నేమి) శ్రీ. శ్రీ. వాఁడి వేంకటస్వామిగారి పేరితో అముద్రితగ్రంథచింతామణి పత్త్రికయందు ప్రకటింపఁబడి లోకమునకు వెల్లడియైనవి. అవి గాక యితరవిధములగు నియమములును నాతనిగ్రంథమున నత్యంతస్తవనీయములై విరాజిల్లుచున్నవి.

దుష్కరము లగు నన్ని నియమములను నన్నయకవి యేల పాటించెనో, యాతని కాలమున నాంధ్రలక్షణగ్రంథము లెట్టుండెడివో, వాని నాతఁ డెంతదనుక ననుసరించెనో, లేక, యే రీతిని శాసించి తన గ్రంథమును ముగించెనో తెలిసికొనుటకుఁ దగిన యాధారము లిప్పటికిఁ గానరావు. ఆతనినాఁటివాఁడైన వేములవాడ భీమకవిదో, లేక, రేచనదో యైన కవిజనాశ్రయము మాత్రము నేఁటి ప్రచారమున నున్నది గాని, చిరకాలమునాఁటి దగుటచే భారతము వలెనే యదియు ననేక సంస్కరణముల పాలై బహువిధపాఠభేదములతో ననేక విధావతారముల నెత్తి తత్కర్త వ్రాసిన వెవ్వియో, యితరులు చేర్చిన వెవ్వియో నిర్ణయింపరాని దుస్థితియం దున్నది. మఱియు, రంగరాట్ఛందమున 'నన్నయభట్టులక్షణసారము'లోని వని యుదాహరింపఁబడినపద్యములు భారతలక్ష్యములకుఁ గేవలము విరుద్ధములై యుండుటచేఁ దద్గ్రంథము మననన్నయభట్టు వ్రాసినది గాదని చెప్పవచ్చును. కావున నన్నయభారతమునుబట్టియే యాతని నాఁటి తెలుఁగు లక్షణము నూహింపవలసి యున్నది. ప్రస్తుతవ్యాసమున నాతఁడు తన గ్రంథమునం దనుసంధించియున్న యతులనుగూర్చియు, వానిగతులనుగూర్చియుఁ బ్రస్తావించెదను. మఱియు, నాంధ్రమహాభారతమునం దత్తత్కవి కాల భాషా లక్షణ సం[illegible]

ములను ననుసరించి పరిశుద్ధముగఁ బ్రకటించు తలంపుగొను భాషాపోషకుల సత్ప్రయత్నము నకు నీ నా పరామర్శ మించుకంత యేని సాహాయ్య మొనరింపఁగల దనునాశయముతోఁ బ్రదర్శించుచున్నాను.

నన్నయనాఁటి యతిభేదములు

భట్టారక మహాశయుని* భారతభాగ మునఁ బాటింపఁబడిన యతిభేదములు కవిజనా శ్రయమునఁ గన్పట్టువానికంటెను గడు తక్కు వగఁ గానవచ్చుచున్నవి:—

౧. స్వరయతులు, ౨. వర్గయతులు, ౩. సంయుక్తాక్షర యతులు, ౪. సరస యతులు, ౫. ఏకతర యతులు, ౬. మువిధ శక్తి యతులు.

ఈ యాఱు భేదములు గల యతులు మాత్రమే యాతని గ్రంథమున నుపయోగింపఁ బడినవి. క్రమముగ నవి యిచ్చట వివరింపఁ బడుచున్నవి.

౧. స్వరయతులు

అకారాద్యచ్చుల యతులు లక్షణగ్రంథ ములయందు చెప్పఁబడినట్లే (అ, ఆ, ఐ, ఔ అవి పరస్పరము యతిమైత్రి నొందును. ఇట్లే— ఇ, ఈ, ఋ, ౠ, ఎ, ఏ; ఉ, ఊ, ఒ, ఓ) నన్నయ గ్రంథమునందును పాటింపఁబడినవి. మఱియు, కకారాది హల్లులను అకారాద్యచ్చులు (యతిస్థానమున) సంధించునేని యా సంధించినయచ్చునకే యతిమైత్రి సేయఁబడినది.

ఉదా:

"అర్థార్థులకు విపులార్థములును."
"విను, లాదిస్యతనూజ! విక్రమాదిత్యనిభా!"

ఋ, రి - ల యతి:—

నన్నయ సభాపర్వద్వితీయాశ్వాసము (౧౨ ప.) న,

"ఋత్విజాండని విచారించి పూజించితే."

అని ఋ, రి లకు యతిమైత్రి ఘటింపఁ బడినది. ప్రాచీనలాక్షణికులచే, అయ హలుం బోలె సరసవడి తరగతియందైనఁ జేర్పఁబడని యీ అక్షరముల విరామమైత్రిని గూర్చి యించుకంత చర్చింపవలసియున్నది.

ఈయతింగూర్చిన ఛందోదర్పణకారుని (అనంతామాత్యుని) యభిప్రాయ మీ రీతిగ నున్నట్లు గన్పట్టుచున్నది:

"ఋకారమునకు† యణాదేశశక్తిచే రేఫ మువచ్చుటంజేసి యది 'రి'తో విరతినొందును."

పైఋకారరేఫముల యతిమైత్రికి యణా దేశమే హేతు వగునేని తక్కిన ఇ,ఉ,ఌ లకును

* అరణ్యపర్వోత్తరభాగమున నెఱ్ఱన కవిత్వము సమితము చేరియుండుటచే, ఆ భాగ మీ విమర్శమునఁ జేరలేదు.

† యణాదేశ మనఁగా—ఇ, ఉ, ఋ, ఌ అను నీ యచ్చులకు వేఱొకయచ్చు పరమైనప్పుడు వరుసగా య, వ, ర, ల అగుటవి యణాదేశమగుట. ఉదా:—హరి + అనుగ్రహము = హర్యనుగ్రహము; గురు + ఆజ్ఞ = గుర్వాజ్ఞ; పితృ + ఉపదేశము = పిత్రుపదేశము—ఇత్యాదులు.

నీవిధిని జెల్లించుట న్యాయ్యము. ఏమన, ఇవి యును ఋకారముతోపాటు యణాదేశము గలుగునవియే. కావున, ఇ,ఉ,ఌ లకును యణా దేశశక్తిచే 'యి,వు,లి'లతో నట్టిమైత్రి సేకూర వలయును. ఌకార మాదిని గల ప్రసిద్ధశబ్దము లు గానరావు గావున మిగిలిన ఇ, ఉ ల గతిని గూర్చి కనుఁగొందము. ఇకారము 'యి'తో యణాదేశవ్యాజమున నేమి, సరసవడి నెపమున నేమి, విశ్రమమైత్రి నొందుచున్నది. ఇఁక, ఉకారమునకు 'వు' తోడి యతిమైత్రిని గనుఁ గొనవలయును. ఈయణాదేశలక్షణమును మన మున నిడికొనియే కాఁబోలు, నాంధ్రభాగవత భాగమును పూరించిన నారయ కవి ఉకార, తన్మిత్త్రములతో వుకారమునకు విశ్రమమును గల్పించినాఁడు. చూడుఁడు:

"ఉగ్రుఁడై పట్టి తెచ్చె సాల్వుండు."
—దశమస్కం. ఉత్తర. 889.

"ఓయుఁగఁ బాటించి యుద్ధ-వుత కిట్లనియెఁగా." 664

"కావునఁ దగ వర్ధమండు-పవనోన్నవుఁడుఁడు." 714.

ఇంకను నిట్టి ప్రయోగము లొకరిద్దఱు కవులు చేసియున్నారు. కాని, వీనిని సాధువు లుగా మనవా రంగీకరింతు రని తోఁపదు. కావునఁ బై నన్నియ ప్రయోగమునకు యణా దేశకారణము సమర్థనీయముగాఁ గన్పట్టదు. దానం జేసి యీ ఋ,రి ల యతికిఁ దగిన హేతువు నారయవలసి యున్నది. దీనిఁగూర్చిన నాయభి ప్రాయము నిచ్చట విశదీకరించుచున్నాను.

(1) ఋకారమున స్వతస్సిద్ధమగు రేఫో చ్చారణము నిండి యున్నది. ఉచ్చారణసౌక ర్యార్థము, అకారాదియు, ఉకారాంతము నట్లు 'అరు' అని సామాన్యముగాఁ బలు దురు గాని, పూర్వము దీనిని 'రి' అని యుచ్చరించెడివారు. కావున నే తక్కినయచ్చ లకుంబోలె దీనికి సంధియడాగమాదు లేర్ప యుండలేదు. 'రాముఁ డరిందముఁడు'అనునట్లు 'ఆతఁ డగ్గ్వేది' అనిన నది సాధువు గాదు. ఇట్లే 'అనియె నజుఁడు; శ్రీహరి యరి' ఇత్యాదులయందుం బోలె 'ఋ' పరమైనచో ద్రుతసంధియు నాగమాదులు విధింపఁబడలేదు. కేవల స్థిరవర్ణ కార్యమే దీనికిని దెలుఁగున జరుగు చున్నది.

(2) వేదమున ఋకారము 'రి'వలె నుచ్చ రింపఁబడును.'నిర్ ఋథో యశ్చనిస్వనః','వసిష్ఠ ఋషిః' ఇత్యాదులలోని ఋకారమును 'రి' వలెనే వేదపాఠకు లుచ్చరించెదరు. మఱియు, 'వృణీధ్వమ్, పృథివీ, దృగ్ంహ' ఇత్యాదులను 'వ్రిణీధ్వమ్, ప్రిథివీ, ద్రిగ్ంహ' ఇత్యాదిగఁ గొంచెము తేల్చి పలికెదరు. (తేల్చి పలుకకున్న నది వెనుకటి యక్షరముపై నూఁది దానిని గురువుగ నొనర్చును.)

(3) ఈ వేదోచ్చారణసంప్రదాయము ననుసరించియే కాఁబోలు, శాస్త్రకారులు 'ఋ, ౠ, ఌ, ౡ' లను 'రి, రీ, లి, లీ' అని నేఁడును బలుకుచున్నారు.

(4) ఆర్యు లుత్తరదేశమునుండి దక్షిణ దేశమునకు వచ్చినతరువాతఁ దక్షిణ దేశ్యా క్షరములతోపాటు ఋకారమును వ్రాసి

[illegible]చ్చారణముతోనే మన పూర్వులచే స్వీకరింపఁబడినట్లును, అచ్చు గావున దానికి ఇ, ఏ లతో యతిమైత్రి యేర్పడినట్లును దోఁచెడిని.

(౬) సంగీతశాస్త్రము మనాది. దాని రెండవ స్వరము ఋషభము. అది నేఁడును 'రిషభము' అని చెప్పఁబడుచున్నది. మఱియు దాని మొదటి యక్షరము 'రి' అని పాడఁబడుచున్నది! (స, రి, గ, మ, ప, ధ, ని.)

(౭) నన్నయభట్టారకుని కాలమున నయిత మిది 'రి' వలెనే లిఖింపఁబడుచుండినట్లు నందంపూఁడి శాసనము (అతఁడు లిఖించినదే) తెలుపుచున్నది. దాని మొదటిరేకు 7 వ పంక్తి చివర 'ఋతుకః' అనుటఁ 'రితుకః' అని చెక్కఁబడి యుండుటను బరీక్షించిన నివ్విషయము విశదము గాఁగలదు. మఱియు, పురాతనశాసనములయందున్న "ప్రిథివీ, క్రిత్వా, న్రిపః" ఇత్యాదులను జూచినచో నక్కాలమున ఋకారోచ్చారణ మెట్లుండెడిదో తెలియ నగును. నన్నయనాఁటికి ఋత్వసంజ్ఞ (ృ) యేర్పడియున్నను, అతని తరువాత నూఱేండ్లకుఁ బుట్టిన కొణిదెనశాసనమున 'వృ' అను చోట 'వ్రి' అనియే వ్రాయఁబడినది!

పైని వివరించిన హేతువులనుబట్టి నన్నయ కాలమున ఋకారమునకుఁ గల లేఖనోచ్చారణసామ్యముచేతనే 'ఋత్విజుండనివిచారించి' అను ఋ రి లకు యతిమైత్రి యొనర్పఁబడియె ననియు, కావుననే ప్రాచీనలక్షణగ్రంథములగు కవిజనాశ్రయ కావ్యాలంకారచూడామణులయం దీయతి ప్రత్యేకము చెప్పఁబడలేదనియు, కాలక్రమమున 'ఋ' అను గుణితాక్షరమునకు నిక నొకకొమ్ము చేర్పఁబడి ఋకార మేర్పడిన పిమ్మటనే 'ఋకారస్వరూప యతి, ఋవళి' ఇత్యాదిలక్షణములు పుట్టిననియు నూహింప నగుచున్నది. మఱియు,

"ఆఋషికుమారకట్టిన-చీరములు..."
అరణ్య. తృ. 104.

"గారవమున వచ్చి-యాఋషితోడ." ఆది. సప్త. 86.

ఇత్యాదిప్రయోగముల ఋర ప్రాసమునకును పై లేఖనసామ్యమే మూలమై యుండును. లేకున్న నేయచ్చునకును లేని ప్రాసభాగ్య మొక్క ఋకారమునకే కలుగుటకుఁ దగిన ప్రబలకారణము గానరాదు. పై హేతువులను బట్టి యణాదేశమువలననే యీమైత్రి యేర్పడి నట్లు నిశ్చయింపను వలనుపడలేదు.

ఋ, ఌ-ల యతి:—

ఈయతినిగూర్చి లక్షణగ్రంథకర్త లెవ్వరును జెప్పియున్నట్లు గనఁబడదు. ముద్రిత భారతగ్రంథములయందు,

"కృతవీర్యధన మెల్లఁ-గ్లప్తి సేసి." ఆది. షష్ఠ. 182.

అని ఋ ఌ లకు వడిమైత్రి సేయఁబడినట్లు గన్పట్టుచున్నది. రేఫలకారములకు యతిసంఘటనము నొనర్పని నన్నయమహాకవి ఋ ఌ లకు మాత్ర మొనర్చియుండునా? కావున నీపాఠము విశ్వాస్యము గాదు. శబ్దరత్నాకరకారుని

"కృతవీర్యధన మెల్ల-గిలుబు సేసి."

అను పాఠమే పరిగ్రాహ్యము. (చూ. శ. ర: గిలుబు సేయు.)

ఋత్వసంబంధవళి:—

వట్టువసుడి యూదిన యే హల్లయిన సరియే 'ఇ, ఈ, ఋ, ఎ, ఏ' లతో వడిమైత్రి యొనర్పవచ్చు నని తరువాతి లాక్షణికుల మతము. ఎట్లన,

"ఋగ్యజుస్సామవినుతుండు-గృష్ణుఁ డనఁగ."
(అనంతామాత్యుఁడు.)

"ఇనతనూభవుండు-పృథదశ్వసుతు సేసె."
(అప్పకవి.)

దీనిని పోషించుదానివలెనే నన్నియభారతమున (అరణ్య. తృ. 97),

"ఇందుండు మీపని కృష్ణమృగ చర్మ
కృతకుశాసనము."

అని ఇ,కృలకు యతిమైత్రి యున్నట్లు పోషించు ప్రయోగ మొక్కటి అచ్చుప్రతు లన్నిటియందును గానవచ్చుచున్నది. ఋకారసంయోగముగల హకారేతర హల్లున కెచ్చటను అచ్చుతో నన్నియభట్టు విశ్రమమును గల్పించి యుండలేదు. మఱియు వట్టువసుడి గలిగిన హల్లునకు దేనికిని ఋ, రిల తోనే యూతఁడు యతిమైత్రిని గావించియుండలేదు. కావున నీయతి నన్నియ కిష్టమైనది గాదనుట స్పష్టము. ప్రాచీనలాక్షణికులు నీయతిని జెప్పలేదు.

పై యుదాహరణము మధ్యాక్కరలోని యొకపాదము. ఈమధ్యాక్కరలకు వచ్చినన్ని పాట్లు మన వాఙ్మయప్రపంచములోని యేపద్యములకును వచ్చియుండలేదు. ఏమన, తక్కిన పద్యములవలె మధ్యాక్కర పద్యము సరళమైన నడక గలది గాదు. మఱియు, నన్నియ గ్రంథమునఁ దక్క నివి తక్కిన ప్రబంధములయం దెచ్చటను లేవు. దానం జేసి భారత గ్రంథలేఖకులు విశేషపరిచితి లేమి దాని గమనము దెలియక, లక్షణము నారయక, తమకు సరిపడినట్లు దోఁచిననడకలను బట్టి కొన్ని పదములను మార్చియుఁ, గొన్నిటిని జేర్చియుఁ, గొన్నిటిని దీసివైచియు నన్నియ భట్టారకుని మధ్యాక్కరల నెల్ల నానావిధములఁ బాడుచేసినారు. ఈహేతువుచేతనే యిప్పటి విమర్శకులు గొందఱు మధ్యాక్కర లక్షణమునకు మాఱు త్రోవను ద్రొక్క నారంభించినారు. వీనిం గూర్చిన విమర్శమును మఱియొకప్పుడు ప్రకటించెదను.

ప్రస్తుతలక్ష్యము గల మధ్యాక్కరము ప్రాతప్రతులందు బహువిధ రూపములను దాల్చియున్నది. వానిలో నాంధ్రసాహిత్యపరిషత్కార్యస్థానమున నున్న భిన్నదేశపుప్రతుల పాఠములఁ గొన్నిటిని మాత్రము నేఁటి వర్ణక్రమము ననుసరించి యిచ్చుటఁ జూపుచున్నాను.

i. మొదటిపాదము—

(1) "ఎందుండి వచ్చితిరి ఋషివరులార! యే
యన్నండు నిట్టి." సం 844 రు ప్రాఁతప్రతి.

(2) "ఎందుండి వచ్చితి ఋషి[illegible]!
యున్నండు నిట్టి." సం 944 రు...

ii. రెండవపాదము—

(1) "సుందరాకారుని మునిపుత్త్రునిఁ దొల్లి
చూచియుండఁగ." సం 881 [illegible]

(2) "సుందరాకారు మునిపుత్త్రుఁ[illegible]
[illegible] యుండఁగ." సం 944 రు...

(౨) "సుందరాకార మునిపుత్త్రుఁ డొల్లి
చూచి యొలయుఁగ." సెం 3444 రు...

iii. మూఁడవపాదము—

(1) "ఇందుండు వీఁడుండు మని కృష్ణ మృగచర్మ
కృతకుశాసనము." సెం 4624 రు...

(2) "వింద విందుండు మని కృష్ణమృగచర్మ
కృతకుశాసనము." సెం 944 రు...

(3) "వింద విందుండు మని కృష్ణ చర్మ
కృతకుశాసనము." సెం 381, 3444 రలు...

(4) "వింద విందుండు మని కృష్ణాజిన
కృతకుశాసనము." సెం 2726 ర ..

iv. నాలవపాదము లేఖనభేదము లంత ముఖ్యములు గావు.

ఇట్లే నన్నియభారతమునఁ గల మధ్యాక్కర లన్నియు నానావిధలేఖనభేదములతో నిండియుండి లక్షణవిరుద్ధములై విషాదమును గొలుపుచున్నవి. తెలుఁగు భారతమును పలు ప్రతులసాయమున శ్రద్ధమెయిఁ బరిష్కరించి ముద్రింపించినపండితులు సాధ్యమైనంతవఱకు లక్షణానుగుణముగ వానిని సవరించి ప్రకటించినారు. కాని వానిలోఁ గొన్ని మధ్యాక్కరము లింకను లక్షణ సమన్వితములై యుండలేదు. ప్రస్తావమున నున్న పద్యము ముద్రితగ్రంథము లయం దెట్లున్నదో కనుఁగొనుఁడు:

"ఎందుండి వచ్చితి ఋషికుమార-యీ సెన్నఁ డిట్టి
సుందరాకార మునిపుత్త్రుఁ డొల్లి-చూచి యే యెఱుంగ
విందుండు మని కృష్ణమృగచర్మ-కృతకుశాసనమ్ము
నుండుండఁగాఁ బనిచె ఋషి యనుబుద్ధి-నత్తన్వి ప్రీతిఁ."
(కొలాచలపాటి రంగయ్యగారి పూర్వతర ముద్రణము.)

ఈపద్యము నాలుగుపాదములయందును గణములు తప్పినవి. మఱియు నొక వాక్యమునందే కర్తయగు 'ఏన్' అనునది రెండు మాఱులు పడినది. ఈదోషములను దప్పించుపొంటె 'ఆనంద ముద్రణాలయము' వారి మొదటి కూర్పు భారతమును బరిష్కరించిన పండితు లిట్లు ముద్రింపించిరి:

"ఎందుండి వచ్చితి వో ఋషికుమార-యిన్నఁడు నిట్టి
సుందరాకారు మునిసుతు నేఁ దొల్లి-చూచి యెఱుంగ
నిందుండు మీవని కృష్ణమృగచర్మ-కృతకుశాసనము
నందుండఁగాఁ బనిచె ఋషి యనుబుద్ధి-నత్తన్వి ప్రీతి."

ఇప్పద్యమున గణదోష పునరుక్తి దోషములు దొలఁగినవి. పిమ్మట, శ్రీ శ్రీ తేవప్పెరుమాళ్లయ్యగారు పరిష్కరించిన 'ఆనంద వారి' భారతము రెండవ కూర్పున (1909) నిట్లు సవరింపఁబడిన యీపద్య పూర్వార్ధము:—

"ఎందుండి వచ్చితి ఋషికుమార యీ-యెన్నఁడు నిట్టి
సుందరాకారు మునిసుతు నేఁ దొల్లి-చూచి యెఱుంగ."

ఇందు మూలమున లేక మొదటికూర్పునఁ జేర్పఁబడిన 'వచ్చితివో' అనుదానిలోని 'ఓ' మాత్రము తొలఁగిపోయినది గాని పునరుక్తి మరలఁ బ్రాప్తించినది. మూఁడవ కూర్పున నిది సవరింపఁబడినది. "శ్రీ వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు వారు" ప్రకటించిన భారతమునఁ బైపునరుక్తి (అన్మదర్థక ప్రథమ) తొలఁగలేదు. శ్రీశారదాముకుట ముద్రాలయమువారి (విశాఖపట్టనము) ప్రతి యానంద వారి మూఁడవకూర్పు ప్రతి ననుసరించినదై యున్నది.

ప్రస్తావమున నున్న మూఁడవపాదము పైయచ్చు ప్రతు లన్నిటియందును,

"ఇంగుండు మీఁదని కృష్ణమృగచర్మ-కృతకుశాసనము."

అని ఇ, కృలకు యతిమైత్రి యున్నట్లు దెలుపుచునే యున్నది! ఈయతి నన్నయకవిమతమునకు సరిపడునది గాదని మొదట సూచించియే యుంటిని.

పైని వ్రాయఁబడిన లిఖితముద్రిత పుస్తకములయందుఁ గన్పట్టు నీపద్యములోని పదముల నన్నిటినిబట్టి పర్యాలోచన మొనర్పువారికి నన్నయకవిచంద్రునిపద్య మీ రీతి నుండునని స్ఫురింపకపోదు:—

"ఎందుండి వచ్చితి ఋషికుమారక!-యెన్నండు నిట్టి కుంజరాకారు మునికుతు నేఁ గొల్లి-చూచి యెఱుంగ
బింద బిందుండు మీఁదని మృగాజినా-వృతకుశాసనము*
సం దుండఁ గాఁ గనిచె ఋషి యనుబుద్ధి-నత్తన్విఁ బ్రీతి."

ఇప్పు డీపద్యమునుండి సనాతన కవిసమ్మతము గాని ఇ, కృల యతియుఁ, బునరుక్తిదోషాదులును దొలఁగిపోయినవి. అర్థసౌభాగ్యమును, భావసౌందర్యమును గుదురుకొనినవి.

౨. వర్గ యతులు

క, చ, ట, త, ప వర్గములలో ననునాసికములు దక్క మిగిలిన యొక్కొక్కవర్గములోని నాలుగక్షరములును దమలోఁ దామ యతిమైత్రి నొందు నను సామాన్యవిధియే నన్నయ భారతమునఁ బాటింపఁ బడినది. ఉదాహరణము లనావశ్యకములు. దంత్యతాలవ్య చ జ లకును నన్నయ యతి గూర్చినాఁడు.

3. సంయుక్తాక్షర యతులు

"యతిస్థానమున రెండు గాని, రెంటికంటె నెక్కుడు గాని హల్లులు గలిసిన సంయుక్తాక్షర ముండినచో నం దేహల్లున కైన వడిమైత్రిఁ గూర్పవచ్చును." ఇది సామాన్య లక్షణము.

ఈసంయుక్తాక్షర యతుల విషయమున నన్నయమహాకవియుఁ డవలంబించిన నియమము లత్యద్భుతములును, అనన్యానుసృతములును నై యాతని ప్రజ్ఞావిశేషమును, అసాధారణ కవితాశక్తిని వేనోళ్ల ఘోషించుచున్నవి. అవి యొక్కటొక్కటిగ నిచ్చటఁ బ్రదర్శింపఁబడుచున్నవి.

(అ) సంయుక్తరేఫవడి:—

యతిస్థానమున నిల్చిన (ఏకపదస్థమగు) సంయుక్తరేఫమునకు నన్నయ భారతమునం దెచ్చటను విశ్రమము లేదు! అనఁగా, సంయుక్తిఁ జెందిన యుపరిస్థితమగు రకారమునకుఁ గాని,

---

* 'మృగాజినావృత' అనునది కాలక్రమమున కృష్ణాజినావృత, కృష్ణచర్మావృత, కృష్ణమృగచర్మావృత ఇత్యాదిగ మాఱిమాఱి తుదకు 'కృష్ణమృగచర్మకృత' అయినది. పురాణపఠనారంభమున మనవా రనుదినము పఠించు ప్రార్థనాపద్యములలో నొకటి యగు "ప్రాంశుపయోదనీలతనుభాసితుఁ" అను వ్యాసస్తుతిపద్యములోని యీపదమాసము నేలేఖకుఁడో యిచ్చటఁ జేర్చియుండును. తరువాత "కృ"తో యతి కుదురుటకై "బిందు" "ఇందు"గా మారియుండును. "మృగాజినావృతకుశాసనము" నం దున్నంత యర్థపుష్టి "కృష్ణమృగచర్మకృతకుశాసనము"గ లేదు. లేఖకప్రమాదమున నెట్టియతి నెట్టిగతి పట్టినదో కనుఁడు!

అస్థుషితమగు ద్రారవడిఁ గాని శబ్దశాసనుఁడు యతిఁ గూర్పలేదు. ఉదా:

"ప్రతిహతిశత్రుని క్రమునఁడు-పాండవవంశవివర్ధనుండు సు ప్రతుఁగు పరీక్షిదాత్మజుఁ డ-వద్యవిదారుఁ డుదారకీర్తి నిర్మితవివిధాధ్వరుండు జన-మేజయుఁడన్ జనపాలుఁడు..."
ఆది. ప్ర. 82.

"ద్రోణాచార్యు పిలుంద నొప్పి కృతహ
స్తుల్ బద్ధగోధాంగుళి
త్రాణుల్ మార్గణపూర్ణతూణులు మహో
ధన్వుల్ కుమారుల్ దను
ప్రాణోపేతులు రంగమధ్యమున నం
తన్ నిల్చి రుద్యద్గుణా
శ్రేణీరమ్యులు ధర్మజప్రముఖులై
జ్యేష్ఠానుపూర్వంబుగన్."   ఆది. ప. 9.

పై ప్రయోగములయం దితర హల్లులకే కాని రేఫమునకు విశ్రాంతి లేకుండుట తెల్లమగుచున్నది. భట్టారక మహాశయుని భారత భాగమునం దంతటను సంశ్లిష్టరేఫము యతి స్థానమునఁ గలవి 615 ప్రయోగము లున్నవి. వానిలో నొక్క-దానికిని రేఫముతో యతిమైత్రి నేయఁబడలేదు. మఱియు,

"ప్రతాపగుణయుతులు సుతుల-ప్రహ్లాదాదుల్."

"స్రోతోమార్గ వినిర్గతో గ్రదహనా-త్సుల్."

"శ్వర్మములం దుద్యతు లైనవారికి నశ-ర్మప్రాప్తి."

ఇత్యాది ప్రయోగములందు సైతము నన్నయ నాఁటి లక్షణమునుబట్టి* యితరహల్లే కాని యతియందు రేఫము ప్రధానము గాదని తెలియంగవలయును. ఇంకను,

"ఇంద్రాయుతు సూర్యతేజు నిష
ధ ప్రభు."   అర. ద్వి. 219.

అను నిట్టి రేఫేతరవర్ణ యతియే కాని,

"ధన్వ ద్రాయిశయూ ర్తిరయి హరి కా
రంబగు."   విరాట. ప్ర. 1.

అను నిట్టి రేఫయతి నన్నయగ్రంథమున లేనే లేదు!

☞ రెండుపదములు సమసించి సంయుక్తిఁ జెందినప్పుడు, రెండవపదము రేఫాది యయ్యెనేని యా రేఫమునకు మాత్రమే యతి సాభాగ్యము చేకూర్పఁబడినది.

"వినమద్రాజన్య కిరీటమణి వి-రాజిత."ఆది. వ. 1.

(క) సంయుక్తలకారయతి:—

సంయుక్తరేఫ నియమము వంటిదే సంయుక్తలకారమునకును వర్తింపఁజేయఁబడినది.

"పుణ్య, శ్లోకు నలుని శోయఁ బనుపు
శుభచరితు."   అర. ద్వి. 154.

సమాసముపట్టునను సంయుక్తరేఫలక్షణమువంటి లక్షణమే పాటింపఁబడినది:

"ధన్వ, ర్లాభము దివ్యబాణరథ
లాభము."   సభా. ప్ర. 126.

(గ) కియ్యవడి :—

సంయుక్తాక్షరములలో రేఫేతర వర్ణమునకుఁ జేరిన కియ్యవడికిని నన్నయ వడిమైత్రి యొనర్పలేదు.

"శబ్దము సమకూరు భారతీ
శాస్త్రవణ."

---

* నన్నయకు మున్ను పుట్టిన యుద్ధమల్లుని బెజవాడ శాసనమునందును యతిస్థానమునఁ ద్రాకితో సంయుక్తిఁ జెందిన యక్షరములు మూఁడు గలవు. వానికిని రేఫముతో యతి గూర్పఁబడలేదు.

మీ జీవితపర్యంతము మీ శిరోజములను కాపాడుకొనుడు

శిరోజములు మిక్కిలి సున్నితమైనవి. వాటిని మీరు సరిగా పోషించిన అవి చక్కగా పెరిగి, అందముగా నుండును. లేనిచో వాటిని అలక్ష్యముచేసినట్టి చిహ్నములు ప్రారంభమగును. మీ శిరోజములు ఏ విషయమునందైనను ఆశాభంగమును గలిగించిన వాటిని భయపరచునట్టి అపాయము లన్నిటినుండి రక్షింపును.

సు సా మ

ప్రాగ్దేశమునందు శిరోజముల నభివృద్ధిపరచునది

కొన్నియేండ్లనుండి వాటిని లక్ష్యముచేసి యుండినను, లేక సరిగా వాటిని పోషించకయుండినను మీ శిరోజముల కిది తప్పక ఆరోగ్యము నొసగును. గడచిన 50 సంవత్సరములనుండి దేశమందంతటను వాడుకలో నున్నది.

ప్రతిచోటను అమ్మబడుచున్నది.

P. SETT & Co.,
Perfumers, Calcutta.

లివరు వ్యాధికి అమోఘమైన చికిత్స

మాదిరి ఔషధములు బయలుదేరినవి. మోసపోకుడు.

వీరి ఔషధరాజము అనేకమంది ప్రజలచేతను, గొప్పగొప్ప డాక్టర్లచేతను, ఆమోదింపబడి వేలకువేలుయోగ్యతాపత్రములు పొందియున్నది. గొప్ప గొప్ప డాక్టర్లుగూడ వదలివేసిన
లివరు వ్యాధులను వీరు అతి జయప్రదముగా గ్యారంటీగా నివారణచేయుచున్నారు.

ఎచ్చటను యీ లివరువ్యాధికి తగిన ఔషధము లేకపోవుటచే వీరి ఔషధమునే అనేకమంది డాక్టర్లు ప్రతిదినము పోష్టుద్వారా తెప్పించుకొనుచు, వారి వారి రోగులకు వాడి వారి సంతృప్తుల దెలిపియున్నారు.

షరా:—మా ఔషధమును చూచి అనేక మాదిరిఔషధములు బయలుదేరినవి, గాన మోసపోకుండగలందులకై ప్రజలను హెచ్చరించుచున్నాము.

☞ అన్నిచోట్లను వీరి ఔషధరాజములనమ్ముటకు పలుకుబడిగల ఏజంట్లు కావలయును. వివరములకు;

విజయనగరవాస్తవ్యులగు;

డాక్టర్ జమ్మి వెంకట రమణయ్యగారు,

లివరు అండ్ స్ప్లీను వ్యాధులకు ప్రత్యేకవైద్యులు.

బలహీనముగా

నున్నట్లున్నది

సేనటోజనుతో నూతనశక్తిని

తెప్పింపుము

సేనటోజను వాడిన కొద్దివారములలో బలారోగ్యములు రెండును చేకూర్చును.

పూనాలో సుప్రసిద్ధమైన డాక్టరు వి. యమ్. యన్. యిట్లు వ్రాసిరి.

"కాయిలాపడినవారికి తిరిగి నరముల పుష్టిని పటిమత్వముగలిగించుటకు సేనటోజను చాల ఉపయుక్తమైనది. మలేరియా వ్యాధిగ్రస్తులకు మంచి ఆహారము."

సేనటోజను సేవించిన మీరుకూడ బలిష్ఠులై శక్తిమంతులగుదురు. కొలదివారములుపయోగించినంతనే బలారోగ్యములను చేకూర్చి ఆనందాబ్ధియందు నోలలాడించును.

SANATOGEN

మంచి టానిక్ ఆహారము

కెమిస్టు లందరియొద్దను దొరకును

ఆయాసము చేయునప్పుడుగాని

వ్యాధిపడినప్పుడుగాని

చేతులతో నంటబడదు

రాజమోహన హేరాయలు

శ్రేష్ఠమయిన సువాసనగల తల నూనె. మెదడుకు చల్లదనమును గలిగించి వెంట్రుకలను అభివృద్ధి చేయుటలో అత్యుత్తమ మయినది.

తలపోటు, మాడుపోటు, శిరోవేడిమి, చుండు మొదలగువాటిని పోగొట్టి కన్నులకు చలవ నొసంగి వెంట్రుకలను మృదువుపరచి, నల్లగా పెంచుటలో అత్యుత్తమ మయినది.

స్త్రీలకు ఆనందమును కలుగజేయును.

సీసా 1 కి రు. 1-0-0 3 సీసాలు రు. 2-10-0

పోస్టేజి ప్రత్యేకము.

పి. వి. ఏ. అండు కంపెని,

ఆయుర్వేదసమాజం,

పెరిదేపి, నెల్లూరుజిల్లా.

कामामृतम्

కామామృతము

[illegible]యుర్వేదశాస్త్రి, అష్టావధాని,

[illegible]కూరి వేంకటసుబ్బారావు,

ఎం. డి. ఎ. గారి

ఈ యౌషధము ఇండియాయందంతటనేగాక సౌత్ ఆఫ్రికా, స్ట్రెయిట్స్ సెటిల్[illegible]ట్సు, ఫెడరేటెడ్ మలయాస్టేట్సు, ఫిజి అయిలెండ్సు, లండన్ మొదలగు విదేశము[illegible]గూడ ప్రఖ్యాతిం బొందుచున్నది. రాత్రిపూట ఒక్క మాత్ర పుచ్చుకొనిన ఎంత [illegible]ర్వమైన శుక్లమైనను వెంటనే సంసారసౌఖ్యము నీయఁగలదు. 5 దినములలో మాత్ర[illegible] గలిసీగాని, ముందువెనుకలఁగాని, నిద్రలోఁగాని, పోయెడివీర్యమును దృఢముగా [illegible]చేయును. మధ్యస్థపుంసకులు, నరములబలము తగ్గినవారు ఈమందునే పైకి పూతగా [illegible] నుపయోగించిన విక్కిలి శక్తివంతులుకాఁగలరు. యోగ్యతాపత్రము లనంతముగాఁ[illegible] మీరహస్యములు రహస్యముగా నుంచబడును. 20 మాత్రలు సీసా 1-కి 2-0-0.

అమృతాశ్రమము, [illegible] 2, ఏలూరు, పశ్చిమ గోదావరి.

"నైమిశారణ్య పుణ్యక్షేత్రమున."

ఇత్యాదులం బరీక్షింపందగును. మఱియు,

"విద్యాశ్రమతత్త్వ విత్త్వమున
దానగుణాభిరతిన్." ఆది. ప్ర. 6.

అను నిట్టి ప్రయోగమునే కాని,

"విద్యాదయితుం డొనర్పె మహీ
శాత్మజుడు." విరాట ప్ర. 6.

అను నిట్టి ప్రయోగమును నన్నియ భారతమునం జూపంజాలము.*

ఇతర హల్లులతోం జేరినప్పుడే యీ కియ్యవడికి వడియోగము లేదు గాని, రేఫముతోం జేరినప్పుడు మాత్రము విశ్రాంతి యీయంబడినది.

"వీర్యము గలయట్టి సర్పముల
కాజనమేజయుఁ డేయు." ఆది. ప్ర. 127.

"వినయాప్పుడు రాజకా
ర్యంబులందు." ,, సప్త. 118.

రెండుశబ్దములు సంధించినప్పు డేర్పడిన సంయుక్తపుం గియ్యవడికే వడి గలదు గాని పూర్వాక్షరమునకు లేదు.

"ఋగ్యజుష పదక్రమంబుల క్రియన్."
ఆది. ద్వి. 193.

"అత్యనుపమమై ద్రోణపర్వ
మమరున్ సభలన్." ,, ప్ర. 47.

(జ) క్షకారయతి:—

నన్నియభారతమున క్షకారము యతిస్థానమున నుండెనేని దానియందున్న కకారమునకే (దాని వర్గాక్షరములతో) విశ్రమము గూర్పంబడినది. ఉదా:

"శా. క్షోణీచక్రభరంబు గ్రక్కునల ది
క్కుల్ మోవంగా వార్చి య
క్షీణోత్సాహసమేతులై రయమునం
గీర్వాణులున్." ఆది. ద్వి. 12.

క్షకారము యతిస్థానమునం గల ప్రయోగములు నన్నియ భారతభాగమున నఱువది యున్నవి. అన్నిట నిట్లే కవర్గముతోనే యతి యనుసంధింపంబడినది. కాని యొక్కచో మాత్రము,

"క్షమయు శాల్పియుండం
జన దెల్ల ప్రొద్దు." అర. ప్ర. 217.

అని షకారమునకుం దన్మైత్రిమైన చకారముతో యతి యున్నట్లు ముద్రిత గ్రంథములన్నిట నున్నది; తక్కిన యొండు రెండిటికిం బోలెం బాఠాంతరములైనం జూపంబడలేదు. వ్రాతప్రతులం బరిశోధింప, సరియగు పాఠము లభించినది. ఆం. సా. ప. కార్యస్థానమున నున్న కడపజిల్లాప్రతి (నెం 2644 రు) లో,

"క్షమయు శాల్పి యుండంగా దెల్లప్రొద్దు."

అని యున్నది. కావున నన్నియ యిట్లే ప్రయోగించి యుండుననుట స్పష్టము.

(చ) క్షకారాధఃస్థితాక్షరయతి:—

[illegible] క్షకారముక్రింద వేఱొక హల్లు చేరనేని యాచేరినహల్లునకే యతి గాని, క్షకారమునకు నన్నియగ్రంథమున యతి లేదు.

---

* ఈ నియమమునకు విరుద్ధమై యున్న (సభా. ప్ర. 88) "దీపిత...దమోద్యాపుర నాయకుండు జలజాప్తపురైకవిభూషణుండు విద్యా పరమార్థవేది శరదబ్జ..." అనుపద్యము ప్రక్షిప్తమని యచ్చుప్రతులలోనే యున్నది గావున నిచ్చటం జర్చింపలేదు.

"లక్ష్మీరమణుఁ డు త్తముండు జన
మేజయ." ఆది. ప్ర. 89.

"తక్ష్మరాజ్యసుఖములఁ దనిసి
మాఱుగ గంగా." ,, చ. 181.

"ఇక్ష్వాకు కులోద్భవుండు బల
వంతుఁడు." అర. తృ. 200.

పై లక్షణమునకు భిన్నముగా సభాపర్వ ద్వితీయాశ్వాసము కడపట,

"లక్ష్మీజయాభిరామ! ధర్మ-శీల!"

అని గతానుగతికములగు నచ్చుప్రతు లన్నిట నున్నది. ఇది క్షకారనియమమునకే కాక యీ నియమమునకును భంగముఁ దెచ్చుచున్నది. ఆరణ్యపర్వ ప్రథమాశ్వాసము కడపట నున్న యీపద్యమును నన్నియలక్షణము నెఱుంగని యెవ్వరో పైమార్పుతోఁ దెచ్చి యిచ్చుటఁ బడవైచినారు! సరియగు ప్రయోగ మిది:

"లక్ష్మీ జయాభిరామ! ధర్మ-మిత్ర!"
(మా. అర. ప్ర. చివర.)

(ట) జ్ఞకారయతి:—

జ్ఞకారము యతిస్థానమున నిల్చినపుడెల్ల నన్నియభట్టారకుఁడు జకార, తన్మిత్రములకే వడి నిల్పినాఁడు:

"అమ్మనుజేంద్రుఁ డైన నలు
యజ్ఞము ధర్మజా రాజసూయ యు
జ్ఞమ్ముఁ బ్రయాగఁ జేసిన ప్ర
జాపతి యజ్ఞముఁ జాతపాణియు
జ్ఞమ్మును గృష్ణుయజ్ఞము ని
శాకరుయజ్ఞము నీ మహోజ్జ్వలయ
జ్ఞమ్మును నొక్క-రూప విల
సన్మహిమంబు గురువంశవర్ధనా!" ఆది. ద్వి. 232.

మఱియు, అప్పకవి "ప్రౌఢకవులు గల్పింతు"రని చెప్పినట్లు కవర్గముతోఁ గాని,

"జ్ఞానులు పద్మగర్భపద-నంబులం."
(పావులూరి మల్లన.)

"జ్ఞేయస్వరూపమై-నెఱసి యుండు."
(నన్నిచోడకవిరాజు.)

ఇత్యాదులయందుంబోలెఁ 'దద్భవవ్యాజ విశ్రమము'గా నకారముతోఁ గాని నన్నియ విరతి ఘటింపలేదు.

(డ) ఇతరసంయుక్త యతులు :—

(౧) క్షకార మూర్ధ్వగతము గాని త్రివర్ణ సంయుక్తములకెల్ల మధ్యస్థితహల్లుతోనే యతి:

"శాస్త్రములఁ దెలిసి గఱింగితి సు-దాత్త..."
ఆది. ప్ర. 10.

"ధృతరాష్ట్రవిధాతృ నియోగమున కో-డంబడి."
సభా. ద్వి. 154.

ఈవిధియందు చేరఁదగిన,

"శార్ఙ్గవినిర్ముక్తనిశాతసాయకతతా-గ్రచ్ఛిన్నమై."
అర. ప్ర. 185.

అనుదానిలోని 'జ'కారమునకు యతియోగము లేమిం జేసి కాఁబోలు, గకారమునకే యతి కూర్పఁబడినది.

మఱియు, క్షకార మధఃస్థిత మయ్యెనేని మరల మధ్యాక్షరమునకే యతి:

"కదుఁ బ్రశస్తములు స-క్షత్త్రివంశ్యులకు."
ఆది. చ. 58.

(ఢ) హలంతపదముతో హలాది శబ్దము సమసించినప్పు డేర్పడిన సంయుక్తాక్షర

మున నుత్తరపదాద్యక్షరముతోనే యతి గూర్పఁబడినది:—

"స్వా, ధ్యవజంబున నిలిపి తొలిచి
వాగ్గణపతులకా." ఆది. ప్ర. 75.

"దివ్యవా, క్సరి తరళ్ళంగశైల నివ
సన్మునిసంఘము." ,, పం. 108.

ఇట్లే—'ఉత్, తత్, మత్, అస్మత్, చలత్,......బుక్, దిక్...' ఇత్యాది హలంత శబ్దముల కెల్లఁ బరమైనహల్లునకే విరతి పాటింపఁబడినది. మఱియు, 'అ,స్మానస; అ, న్వన నిధి'—ఇత్యాదిసమాసములపట్టునను ద్వితీయ పదాద్యలిపితోడనే యతిమైత్రి సేయఁబడినది.

పైలక్షణమునకు భిన్నముగా నన్నియ భారతమున కెల్ల నొక్క ప్రయోగము మాత్రము,

"స, త్క్రియ వది మేలు తత్క్రియ
తింబున కంటెకా." ఆది. ప. 92.

అని యచ్చుప్రతులను, నాకు లభించిన వ్రాత ప్రతుల నన్నిటఁ జూపట్టుచున్నది. ఇది యీ లక్షణమునకే కాక యింతకు మున్ను చెప్పఁబడిన త్రివర్ణసంయుక్త యతి లక్షణమునకును, ముందు చెప్పఁబోవు 'అధఃస్థిత కవర్ణ సంయుక్త యతి' లక్షణమునకును విరోధముఁ గల్పించుచున్నది. కాన,

"స, త్క్రియ వది మేలు దాని కత
కంబున కంటెకా."

అని కవి ప్రయోగించియుండు ననియు, నీ ప్రయోగ మంత ప్రౌఢముగ నుండదని నన్నియ మతము నెఱుంగని పూర్వ లేఖకు లెవ్వరో పైరీతిని దిద్దియుందురనియు నాతలంపు. ఈతప్పు పాఠ మప్పకవీయమున 'అభేదవిరతులు' అను లక్షణమున కీయఁబడిన లక్ష్యమునందును గాన వచ్చుచున్నది. ఈపాఠ మప్పకవినాఁటికే పుట్టి యున్నదో, లేక భారతపాఠమునుబట్టి దాని యందును నెవ్వరైన సవరించినారో తెలియ వలసి యున్నది. ఇంకను దాని వ్రాఁతప్రతులను, దీని వ్రాఁతప్రతులను బరీక్షించినచో సరియగు పాఠము లభియించునేమో యని నా విశ్వాసము. మఱియు,

"క. పక్షగణహితార్థముగ స
త్క్రియ సొవరింపంగ బుద్ధిగలదు."
సభా. ప్ర. 95.

అనుదానిలోని యతిని గనుఁడు! పైనియమము నకుఁ గట్టువడియే యున్నది!

అరణ్యా. చ. 116 న,

"బృహ, త్తరభుజగశరీరవేష్టితశరీరుండై."
(ఆనందభారతము.)

అనునదియు పై నియమమునకు విరుద్ధమై యున్నది. కాని, మరల "బృహత్తర" అను పాఠాంతర మీయఁబడినది.

(3) అనునాసికములు గాక తక్కిన క, చ, ట, ప వర్గములలోని యక్షర మేదియైన నేటొక యక్షరమునఁ జేరి యధఃస్థితంబై యతి స్థానమున నుండెనేని దానికే విశ్రాంతి గాని యూర్ధ్వస్థితంబునకు లేదు. మఱియు సకార మధఃస్థితంబైనను నిట్లే యతి గూర్పఁబడినది.

ఉదా:

"భృశక్రూరముల మాటలను జగత్ప్రి
కాశితమై." అర. ద్వి. 257.

"ఖడ్గముదేభాదులఁ బట్టి తెచ్చి ఘనుఁడై
కట్యాశ్రమ..." ఆది. చ. 190.

"నిష్ఠురతర దీర్ఘ దండమున
ద్రోల్లఁగ శ్రేయుచు." ,, ప్ర. 152.

"స్ఫురణన చేసి సుస్థిరతఁ
బొందు..." ,, ద్వి. 44.

"మత్సరమున వడిఁ ద్రచ్చి త్రచ్చి
జన మతి యున్నన్." ,, ద్వి 18.

ఇత్యాదుల నారయునది. *

(మ) పైని వివరింపఁబడినవి గాక తక్కిన త, థ, న, ణ, మ, వ— ఇత్యాది హల్లులతో సంయుక్తి నొందినప్పుడుమాత్రమే "సంయుక్తాక్షరమున నేహల్లునకైనను వడి గూర్పవచ్చును" అను సామాన్యవిధి పాటింపఁబడినది (నన్నయ గ్రంథమున). ఉదా:

"స్తుకమతి దీర్ఘసత్త్రి మది
తుం డొనరించె." ఆది. ప్ర. 82.

"స్తుతుల కతిప్రీత మాన
సుఁడ నైతి." ,, ,, 109.

"వృథచిత్తి సాష్టవ
స్థితుల చేయ." ,, పం. 280.

"స్థిరబలు మీఁద వంచితిరో
ఈశ్వర." ఆది. ష. 276.

"తుత్కృష్టమ్మున రక్షింపు దీని
నావచనమునన్." ,, పం. 100.

"యత్నమ్మునఁ జేయఁగా వలయుఁ
దత్పరిరక్షణ" ,, ష. 110.

"కృష్ణద్వైపాయనుఁ జేఁగుదెంచి సుత
శిష్య బ్రహ్మసంఘంబుతో." ,, ద్వి 227.

"తృష్ణము పెడి శీత మయ్యె ముని
నాథున కుగ్రతపంబు పెంపునన్."
ఆది. సప్త. 118.

"బ్రహ్మనియుక్తుండై సనత్కు
మారుఁడు మహికిన్." ,, తృ. 91.

"బ్రహ్మణ్యుఁడు ప్రాప్తషోడ్యాజల
దాసితగర్వుఁడు." ,, ష. 252.

"ఈశ్వరునకు భూషణం బయిన
వాసుకి మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్."
ఆది. ప్ర. 105.

"భీమేశ్వరకృపావిత్యప్రసాద
సౌజన్యనిధీ!" ఆశ. ప్ర. 399.

ఇత్యాదుల నారయవలయును. నన్నయ యతు లీరీతిని బరిఢవిల్లుచున్నవి.

(తక్కిన యతులను గూర్చి రాఁబోవు భారతి సంచికయందు గననగును)

---

* పైనియమమునకు విరుద్ధముగా అర. ప్ర. 62 పద్యమున "ప్రభా, స్కర తేజం బ్రభఁ గాంచి పంకజ యోఁడు పం-జాత..." అని కొన్ని యచ్చు ప్రతులందు గానంబడుచున్నది గాని మఱికొన్నిట "భాస్వక తేజుఁడ్" అని పాఠాంతర మీయఁబడినది.

తొలకరి

సంధ్య:—

అపరసముద్రవీచికల నస్తమయంబును జెందె రాజు తూ
రుపు తొలిప్రొద్దు చాటికల గ్రొంజిగిసోయగ మంటుకొన్న ద
ట్టపు జలదాంతరేఖల బెడంగు మనంబు హరింపజొచ్చె, వే
లుపు చెలువంబు భూమి నన లొత్తెడు నిత్తరి గర్షకోత్తమా!

పలుకుం దేసియ తీగగా నిగుడ భూపాలధ్వనిన్ మేలుకో!
తెలవారెం గను మార్యపుత్ర! వెన నేతె మ్మింక లెమ్మంచు న
త్కలకంఠంబుల పాడుచుండి రదె యాకర్ణింపు మీ విట్టి మే
ల్కొలుపుం బాటను పాడి చూపిన రసజ్ఞం డేమహాత్ముండొకో!

లలితవినీలమేఘశకలంబులపై మృదులారుణోదయో
జ్జ్వలనవకాంతిశోభలువిభాసిల లేత గులాబిరేకులై
మలయగ వాని దేల్చు సుకుమార కుమార సమీరవీచికా
విలసన మందగించె వినువీథుల బూర్వదిశాంచలంబునన్.

గొనబగు డాగురేకు తళుకుల్ చణుకుల్ దొళుకాడ నార వి
చ్చిన తొలిసంజచెల్వ యొక చిత్తరువై, తెరవోలె వ్రేలగ
ట్టిన యను వొప్ప; ముందర నటించెడు నచ్చరలేమ సోయగం
బెనయగజాలు మందపవనేరితకోమలమేఘమాలికల్.

పూచిన మోదుగుల్ కరగిపోసిన లోహము లంబరస్థలిన్
దాచిన రత్నమాలిక లుదాత్తరసాన్వితచిత్రసత్కళా
రోచులు సాంధ్యరాగములు రోదసి నిండె నపూర్వకౌతుక
శ్రీ చెలువార బ్రాతరుపసీనమయంబున దూర్పుదిక్కునన్.

ఒకయెడ మంకెనల్ మరియు నొక్కెడ లేతగులాబిపూవు లిం
కొకదరి నెర్రకల్వలు మరొక్కదెసన్ కరవీరమంజరుల్
రకరకముల్ ప్రసూననికరంబు లివన్నియు నొక్కమారుగా
వికసన మంది యొప్పె నుడువీథి బ్రభాతపు సందెచాయలన్.

తెరలు తెరల్ పొరల్ పొరలు తీరిచి, పేరిచి, పింజపింజగా
బరచిన సన్న పట్టువలిపంబులుపోలిన మేఘమాల లం
బరమున వ్రేల వానిపయి వ్రాలెడు నందపు నందెవన్నియల్
తెరటము లల్లుచున్ తురగలించుచు నున్నవి లే మెరుంగులన్.

కనుచెదరు లక్కరం గంతంత కెగబ్రాకి కరగి తేరినది చెంగావిచాయ
చుట్టుచెంగావిలో సుడితిరుగు నొకకొంత లలితమై మలయు గులాబిరంగు(?)
తళతళ లంతకంతకు మీరి జిగి దేరి నారింజవన్నె గానంగనయ్యె
అది వన్నె మీరుచో తుద కెరుపుడాలు కడానినిగ్గులలో నడంగిపోయె(?)
నీలిమయె నిల్చె వీని యన్నింటి వెనుక-నంతకంతకు బదునెక్కునట్టి కత్తి
యంచుపోలెను గ్రొం దళుకారుచున్న-వెలుగువెల్లువ నివి యెల్ల మునిగిపోయె.

రంగులలోన రంగు లొకరంగున వేయితెరంగులై దిశా
ప్రాంగణసీమ లేమెరుగుటద్దకముల్ దడియారునట్లుగా
చెంగులు వ్రేల నారవయిచెన్ సరిగంచుల పట్టుపుట్ట మా
"రంగులరాణి" రాణ యొనరన్ కను మెంతటి సిద్ధహస్తయో!

ఆశాతాండవకేళియో, నవయుగ ప్రారంభలీలారసా
వేశక్రీడనమో, జగజ్జనమనోఽభీష్టానమావాప్తియో
యీ శిల్పక్రియ, లీ రసాభినయ, మీ శృంగారవారాశివీ
చీశోభల్ మినుముట్టుచున్నయవి వీక్షింపందగున్ కర్షకా!

శాసనముల్, నిషేధములు, శాస్త్రము లాదిగ కల్గు బంధముల్
గోసి నటించు కృష్ణుడును గోపికలుం బలె రంగు లేకమై
రాసము లాడుచుండిన యరాచక మెంతయు రమ్యమై, మహో
ల్లాసము గూర్చుచున్నది యిలాతలమున్ గయిసేయు కూర్పులన్.

నలుపో యెరుపో పసపో-కలవర్ణము లెల్ల కలియగలిపి చదలై
జిలికిన నొలికిన నైనను-చెలువమె దళుకొత్తె, రసము చిప్పిల నదిరా!

కాళిదాసుఁడు

౧

విద్వాన్ గంటి జోగి సోమయాజి గారు,
M. A., L. T.

ఆతని కాలము, చరిత్రము మొదలగునవి

భారతదేశమునం దక్షరాస్యులలోఁ గాళిదాసుని నామధేయమును విననివా రుండ రనుట యతిశయోక్తి గానేరదు. ఇంతియ గాక యాయనకీర్తిలత లాసేతుహిమాచలమును వ్యాపించి సంస్కృతభాషాభిజ్ఞులగు పాశ్చాత్యపండితుల మూలఁగొని ఖండాంతరములయందును వ్యాపించి యున్నవి. ఆంగ్లదేశీయులు షేక్స్పియరు మహాకవి తమదేశంబునఁ బుట్టి యమూల్య నాటకరాజముల రచియించెను గదా యని యుప్పొంగునట్లే భారతీయులును గాళిదాసనంతటి ప్రతిభాశాలి మనదేశమునఁ బుట్టియుండెను గదా యని గర్వించుచుందురు. ఈ మహాకవియొక్క జీవితచరిత్రమును, నతఁడు రచియించిన కావ్యములయందలి యపూర్వ రామణీయకమును, గవితాశిల్పమును గొన్ని వ్యాసములలోఁ జర్చింపవలయునని యూహించి మొట్టమొదట నాతని జీవితచరిత్రమును గురించియు, నాతఁడు రచియించె ననఁబడుచున్న పుస్తకము లెవ్వి యను విషయమును గురించియు నీవ్యాసమునందుఁ జర్చించుచున్నాను.

కాళిదాసకృతము లని యనేకగ్రంథముల పేరులు లోకములో వినవచ్చుచున్నవి. కాని యం దేవేవి నామమాత్రములో, గ్రంథరూపముగా లభించువానిలో నేవేవి యాతనిచే వ్రాయఁబడినవో నిర్ణయించుటకు మొదటఁ బ్రయత్నింతును. కాళిదాసుఁడే రచియించెనని యనేకులొప్పుకొనిన గ్రంథము లేడు గనుపట్టుచున్నవి.

౧. అభిజ్ఞానశాకుంతలము—ఏడంకములు గలిగి శకుంతలాదుష్యంతుల వివాహాదులను వర్ణించు శృంగారరసప్రధానమగు నాటకరాజము.

౨. విక్రమోర్వశీయము—ఊర్వశీపురూరవసుల ప్రేమను వ్యక్తపఱచు శృంగారరసప్రధానమగు నైదంకముల త్రోటకము.

౩. మాళవికాగ్నిమిత్రము — మాళవికాగ్నిమిత్రులు నాయికానాయకులుగా నున్న యైదంకముల శృంగారరసప్రధానమగు నాటకము.

౪. రఘువంశము—సూర్యవంశజుల చరిత్రమును వర్ణించు పందొమ్మిది సర్గములు గల మహాకావ్యము.

౫. కుమారసంభవము—పార్వతిని శివుఁడు వివాహమాడుటయుఁ, గుమారస్వామి జనించుటయు మొదలగు విషయములను వర్ణించు పదునేడుసర్గముల మహాకావ్యము.

౬. మేఘసందేశము — ప్రవాసమునం దున్న యక్షుఁ డొకఁడు తనప్రియురాలికి నంపు సందేశమును దెల్పు నూటయిరువదినాలుగు శ్లోకముల ఖండకావ్యము.

౭. ఋతుసంహారము—ఋతువులను వర్ణించు నొక కావ్యము.

పయియేడును గాక వివిధములగు ముప్పదియొక్క కావ్యములు కాళిదాసుఁడు రచియించినట్లు తెలియవచ్చుచున్నది గాని యం దనేకములు నామమాత్రములే యై యున్నవి. ౧. అంబాస్తవము, ౨. కల్యాణస్తవము ౩. కాళీస్తోత్రము, ౪. కావ్యనాటకాలంకారము ౫. గంగాష్టకము, ౬. ఘటకర్పరము, ౭. చండికాదండకస్తోత్రము, ౮. చర్చాస్తవము, ౯. జ్యోతిర్విదాభరణము, ౧౦. దుర్ఘటకావ్యము, ౧౧. నలోదయము ౧౨. నవరత్నమాల, ౧౩. పుష్పబాణవిలాసము ౧౪. మకరందస్తవము, ౧౫. మంగళాష్టకము, ౧౬. మహాపద్యషట్కము, ౧౭. రత్నకోశము, ౧౮. రాక్షసకావ్యము, ౧౯. లక్ష్మీస్తవము, ౨౦. లఘుస్తవము ౨౧. విద్వద్వినోదకావ్యము, ౨౨. బృందావనకావ్యము ౨౩. వైద్యమనోరమ, ౨౪. శుద్ధిచంద్రిక, ౨౫. శృంగారతిలకము, ౨౬. శృంగారరసాష్టకము, ౨౭. శృంగారసారకావ్యము, ౨౮. శ్యామలాదండకము, ౨౯. శ్రుతబోధ, ౩౦. సప్తశ్లోకిరామాయణము, ౩౧. సేతుబంధము

ఆకస్మికఛాయాచిత్రములు

(SNAP SHOTS)

మొదటి మూడు చిత్రములు శ్రీయుత కే. రంగస్వామయ్యంగారు తీసినవి.

౧. మాలకరి

౧. ఊర ద్వా.

కతియవారు ట్రేడింగు కంపెనీ

జగత్ప్రసిద్ధిగల సర్వజనాదరణీయమైన తలనూనెలు, అత్తరులు

మీరు కోరిన సువాసనలు మీకు లభించగలవు

మనోహరపరిమళము గల తలనూనెలు

కుసుమాల్ హెయిరాయిలు (రిజిష్టర్డు):— తలనూనెలలో సాటిలేనిది. సంపన్నులు మెచ్చినది.

వెల సీసా 1 కి రు. 1-0-0

వైట్‌రోజ్ హెయిరాయిలు నెం. 777 (రిజిష్టర్డు):—గులాబీపువ్వులనిజసౌరభ మిందుగలదు. రోజాపూవుల కాసక్తి గలవారి కామోదమిందగును.

వెల సీసా 1 కి రు. 0-14-0

కోకోనట్ హెయిరాయిలు నెం. 777 (రిజిష్టర్డు):—కొంకాయనూనె తలనూనె కుపయోగింపవని ప్రతివానికిని తెలియును. కాని ఎట్లు సిద్ధము చేసినచో నది ప్రశస్తమో తెలియదు. ఈ 777 నెం॥ రులో (రిజిష్టర్డు) చేసిన ఈ కొంకాయనూనె శుద్ధిచేయబడి దుర్వాసనారహితముగా చేయబడి సూక్ష్మసువాసనాసంకలితముగా జేయబడినది. అందుచే అందరిచే మెప్పునొందినది. వెల సీసా 0-14-0

పుష్పమాలతీ హెయిరాయిలు (రిజిష్టర్డు)—మాలతీ పుష్పసువాసనతో అతిమనోహరమై హృదయరంజకమై మెప్పు తలనూనె యిది.

వెల సీసా 1 కి రు. 0-14-0

సువర్ణమాలా హెయిరాయిలు (రిజిష్టర్డు):—యిది సర్వజనాదరణీయమైన సుకుమార సువాసనగల తలనూనె.

వెల సీసా 1 కి రు. 0-9-0

సర్వజనాదరణీయమైన పుష్పముల అత్తరులు

ఆటో మధుకర్ నెం. 777:—ఈ అత్తరునందుగల సొగసైన పూలవాసనచే మోహితులై అనేకమంది యీ అత్తరును తమ యభిమానసౌరభముగా భావించుచున్నారు. ఒకసారి యుపయోగించినచో సర్వదా వరించినట్లగును.

వెల ½ ఔ. సీసా 1 కి 1-12-0 ¼ ఔ. సీసా 1 కి 1-0-0

ఓటో కుసుమాల్ (రిజిష్టర్డు) పరిమళములం దపూర్వచిత్రములు:—అప్పుడు కోసిన పూవులవాసన యీ అత్తరు నందు కలదని సౌరభప్రియు లందరును అంగీకరించిరి. సారా అరఖులతో చేర్చిన యితర అత్తరులను జూచి విసుగుచెందినవారి మనోభీష్టమునకు తగిన అత్తరు. నిది సుకుమారమైన సూక్ష్మసౌరభము వెదజల్లును.

వెల ½ ఔన్సు సీసా రు. 2-0-0 ¼ ఔన్సు సీసా రు. 1-0-0

నెం. 777 ఓటో జాస్మిన్, ఓటో హీనా, ఓటో రోజ్, ఓటో లిలీబ్లాజం, ఓటో మస్క్, ఓటో నిశాలీ, ఓటో బకూల్, ఓటో సురంగి ప్రతిది వెల ½ ఔన్సు సీసా 1 కి రు. 1-12-0 ¼ ఔ. సీసా 1 కి రు. 1-0-0

పాకింగు పోస్టేజి ప్రత్యేకము. రెండణాలుచీట్లు పంపినవారికి కోరిన అత్తరులలో ఒకమాదిరి సీసా లేక కోరిన తలనూనెలు ఏ రెంటినైనను మాదిరిసీసాలు ఉచితముగా పంపబడును.

నేడే వ్రాయుడు. దొంగమాదిరులను చూచి మోసపోకుడు. వీనికిబదులుగా వేనినైనను అంగీకరించకుడు. ఘనానాగల ఔషధముల దుకాణములన్నింటియందును దొరకును. లేదా,

కతియవారు ట్రేడింగు కంపెనీ, బొంబాయి (నెం. 4)

మధురలో ఏజంట్లు:—కాదర్ సాహెబు అండు సన్స్

కామినియా నూనె

వేనకువేల కుటుంబములయందు ఉపయోగించబడుచున్నది

ఎందుకు?

కామినియా నూనె

వెండ్రుకలు ఊడిపోకుండా నాటంకపరచును

కామినియా నూనె

చుండ్రును పోగొట్టును.

కామినియా నూనె

తలకు చల్లదనమును కలిగించును.

కామినియా నూనె

తలకు సంబంధించిన వ్యాధు లన్నిటిని కుదుర్చును. ఉష్ణముగా నున్న బుఱ్ఱకు చల్లదనమును కలిగించును.

కామినియా నూనె

యందు వెండ్రుకలు పెరుగుట కవసరమైన వస్తువులు, మెదడుకు కావలసిన అమూల్యవస్తువులు గలవు.

కామినియా నూనె మనోహరమైనట్టియు ఆహ్లాదకరమైన సువాసనగలది.

కామినియా నూనె శిరోజములకు ప్రాణము. ఇట్టి సుగుణము లుండుటవలననే వేలకొలది కుటుంబము లందు కామినియా నూనె ఎక్కువగా వాడబడుచున్నది.

కామినియా నూనెను ఉపయోగించునట్టివారు గనుకనే దీనిని "శిరోజములకు ప్రాణమని" దీనియందు గల లాభకారియైన సుగుణములను బట్టి తెలుపుచున్నారు.

బుడ్డి 1 కి ధర రు. 1. వి. పి. ఖర్చులు అ. 6. ప్రత్యేకము.

బుడ్లు 3 కి ధర రు. 2-10-0. వి. పి. ఖర్చులు 0-12-0. ప్రత్యేకము.

అత్తరులకు రాజైన

ఓటో దిల్ బహార్ (రిజిష్టరుడు)

హిందూదేశమం దంతటను యిది విరివిగా అమ్మబడుటనుబట్టియే దీనికి గల అసాధారణమైన శ్రేష్ఠత్వమును రుజావుచేయుచున్నది. కొన్ని బొట్లు చేతి రుమాలపైన చల్లిన సీమపుష్పములు, మల్లెపుష్పముల వాసనవలె మనోహరమైన దీర్ఘ సువాసనను గలిగించుచున్నది.

½ ఔ. బుడ్డి 1 కి రు. 2. ¼ ఔ. రు. 1-4-0. 1 డ్రా. 0-12-0.

వి. పి. ఖర్చులు అణాలు 6 ప్రత్యేకము.

3 అణాలు తపాలబిళ్ళలు పంపిన శాంపిల్ బుడ్డి పంపబడును.

కామినియానూనె ఓటోదిల్ బహారు సుప్రసిద్ధమైన స్టోరులన్నిటియందును దొరకును.

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ ఆండ్ కెమికల్ కంపెని

తపాలపెట్టె నెం. 2132 బొంబాయి నెం. 2.

అటుతరువాత నాప్రబోధను సుమారు పదిశ్లోకములలో వర్ణించి యున్నాఁడు. ఇంతకు ముందే యక్షునిచే "మిత్రమా! నీవు పోవుమార్గమునందు ప్రతిపర్వతము నందును నీకు లభింపంగల మయూరకృతస్వాగతాదులచే కాలస్యమగును గావున శీఘ్రముగాఁ బోవుటకుఁ బ్రయత్నింపవలయును సుమా" అని (శ్లో. ౨౩: కథమపి భవాన్ గంతు మాశు వ్యవస్యేత్) మేఘునిచేఁ జెప్పించిన కాళిదాసుఁడే యిప్పు డిట్లు చెప్పించుటయును, "శేషైః పుణ్యైర్హృతమివ దివః కాంతిమత్ఖండమేకమ్" అనియుజ్జయినిని వర్ణించుటచేతను పయిసంభావన యుక్తమేమో యనియును దోఁచుచున్నది. ఇంతియు గాక కవికి మాల్వాదేశమునందున్న చిన్నచిన్న నదులు, ఏళ్లు, గడ్డలు పయి తము చక్కఁగా తెలిసియున్నవని మనము గ్రంథములోని వర్ణనముఁబట్టి కనుఁగొనవచ్చును. ఇదియును బయియూహ కుపబలకముగానే యున్నది.

ఇంతియ గాక కాళిదాసుఁ డుజ్జయినీనగరమున కధినాథుఁడగు విక్రమార్కుని యాస్థానమునఁ గవిగా నుండి యాతని పోషణము నందుచుండెనని జనశ్రుతి గోచర మగుచున్నది. ఈనానుడి ననుసరించి యీక్రింది శ్లోకము నొప్పుచున్నది:

"ధన్వంతరిక్షపణకామరసింహశంకు
వేతాలభట్టఘటకర్పరకాళిదాసాః,
ఖ్యాతో వరాహమిహిరో నృపతేః సభాయాం
రత్నాని వై వరరుచి ర్నవ విక్రమస్య."

ఈశ్లోకమునుబట్టి కాళిదాసుఁ డొకప్పుడు విక్రమార్కుని యాస్థానమునందుఁ గవిగా నుండి, బాణుఁడు శ్రీహర్షుని యాస్థానమునందు గౌరవమును బొందినట్లే, గౌరవము నందుచుండెనేమో యనియే చెప్పనగును గాని, యిందలి కవులందఱును నొక్కకాలమువారు గాక పోవుటచే నంతకంటె నధికమును నిర్ణయింపఁ జాలము. ఈశ్లోకమునుగుఱించి 'కీత్'దొరగారు తమ సంస్కృత సారస్వత చరిత్రమునం దిట్లు చెప్పుచున్నారు:

"Of these Dhanvantari, as the author of a medical glossary, is older than Amarasimha, who also used K.lidasa; the fourth and fifth are mere names; Varahamihiradefinitely lived in the sixth century, and the dates of Kshapanaka as a lexicographer and of Vararuchi are unknown".

భిన్నకాలికులగు కవులనుగుఱించి కథలను గల్పించి వానికిఁ బ్రచారముఁ గల్పించుట యాంధ్రసారస్వతము నందును బహుళముగా నున్నదని నన్నయతిక్కనాదుల జీవితచరిత్రములనుబట్టి మనకుఁ దెలిసిన విషయమే కదా! శ్రీకృష్ణదేవరాయల యాస్థానమునందలి యష్టదిగ్గజముల పేళ్లను దెల్పుటయందును భిన్నకాలికులగు కవులను జేర్చి చెప్పియుండిన విషయము సువిదితమే.

కాళిదాసుఁ డుత్తమకులసంజాతుఁ డయ్యును గొన్ని కారణములచే నీచకులజులచేఁ బెంపఁబడినవాఁడయి, కాళికాదేవికి భక్తురాలగు నొక రాజతనూజను నామెను శిక్షింప నెంచిన యామెగురువుచేఁ బెండ్లి చేయింపఁబడెననియు, తరువాత నామెవలనఁ గాళికామహామంత్రంబు నెఱింగి యా దేవిప్రసాదంబున సర్వకళాపరిపూర్ణుం డయ్యెననియును లోకమునం దొకగాథ వినవచ్చుచున్నది. కవిప్రవరులని పేరొందిన రామరాజభూషణుఁడు, [illegible] ముక్తి పినవీరన మొదలగువారిని గుఱించియును నిట్టి కల్పితకథలు వాడుకయందున్నట్లు మన మందఱ మెఱిగియున్న విషయమే గదా? కాఁబట్టి పై గాథ విశ్వసనీయము గాదని చెప్పుటయం దేమియు సంశయ ముండదు. కాళిదాసుని గ్రంథములనుబట్టియే మన మాతని జీవితమును సంబంధించిన విషయములను దెలిసికొనుటకుఁ బ్రయత్నింపవలయును.

మేఘసందేశమునందలి వర్ణనలనుబట్టి యాతఁడు మాల్వాదేశమునందలి యుజ్జయినీపురమునందు నివసించి యుండెనని యూహించుటకు బలమయిన యవకాశములు గలుగుచున్నవని పైని నిర్ణయించి యున్నాము. ఈతఁడు విక్రమార్కుని యాస్థానమునందుఁ గవిగా నుండి పోషణమునందుచుండెనని లోకమునం దొకకథ బహుళముగా వ్యాపించి యున్నదనియును, దానిని పాశ్చాత్యులలో [illegible] గ్రహించి యంగీకరించిరనియును గూడ మనము తెలిసియున్నాము. అట్లుజ్జయినియం దుండిన విక్రమా-

న్యానికడ నీయుత బోధనము నందుచుండెనని మన మును నంగీకరించుచోఁ, గలుగునుపపత్తి యేమియును గనుపట్టదు. అయినను విక్రమార్కుని బోషణము నందు నుండిన యీ మహాకవి యొక్క గ్రంథములైన నాతనికిఁ గృతియిచ్చి యాతనిని బ్రశంసించి యుండలే దేలయని ప్రశ్నింపవచ్చును. ఆంధ్రకావ్యములయందు బట్టి 'కృతి యిచ్చుటలు' విశేషముగాఁ గన్పించుచున్నవి గాని సంస్కృతమం దంత లేవని చెప్పవచ్చును. అందును బ్రసంగోపకారార్థమై గ్రంథములను వ్రాసి తమ నామముల నయిన నాపుస్తకములయందుఁ జెప్పుట కిష్టగింపని ప్రాచీన సంస్కృతకవులకాలములో నిట్టి యలవా టుండలేదేమో యని తోఁచుచున్నది. విక్రమార్కునికిఁ గృతియీయక పోయినను గవి యక్కడక్కడఁ దన గ్రంథములయందు విక్రమపదమును దద్పి పెట్టినట్లు గన్పట్టుచుండుటచే నయియాహా బలపడుచున్న దని తెలియవగును. ఊర్వశీ పురూరవసుల ప్రేమమునుగుఱించి వ్రాయఁబడిన త్రోటకమును వ్రాసి కవి విక్రమోర్వశీయమని పేరుపెట్టుట యీసందర్భమున నుదాహరింపఁ దగినది. ఇంతియగాక యీగ్రంథమునకే పురూరవసునిచే రక్షింపఁ బడిన యూర్వశినిగుఱించి చెప్పునప్పుడు, 'దిష్ట్యా మహేంద్రోపకారపర్యాప్తేన విక్రమమహిమ్నా వర్ధతే భవాన్' అని చిత్రరథునిచేఁ జెప్పించియున్నాఁడు. ఈసందర్భమునఁ గూడ విక్రమశబ్దమును దనదేలిక నుద్దేశించి చెప్పఁదలఁచి కథాసందర్భమున ననుకూల మగునట్లు శ్లేషించెననియును దోఁచుచున్నది. తిరిగి మఱియొకచోట నట్టే 'అనుత్సేకః ఖలు విక్రమాలంకారః' యని కవి చెప్పించి యున్నాఁడు. "కుకుభే విక్రమాదగ్రం ప్రీడయావనతం శిరః" అనునదియును బయివానినే పోలియున్నది. పయియుదాహరణములనుబట్టి చూచుటవలనఁ గాళిదాసుఁడు విక్రమార్కుని యాస్థానమునం దుండెనను మాట బలపడుచున్నది.

కాళిదాసుఁడు బ్రాహ్మణుఁడని చెప్పుటలో నే నించుకంతయును సందేహింపను. ఆతఁడు రచియించిన గ్రంథములందలి సందర్భము లన్నియును బయిసంశయమును చెప్పకయే చెప్పుచున్నవి. ఆతనికిఁగల సంస్కృతభాషా ప్రావీణ్యమును, [illegible] యార్ష సంప్రదాయములను వర్ణించుటయును, శకుంతల పుట్టినింటినుండి భర్తృగృహమున కేఁగునపుడు కణ్వుఁడు చేయు 'శైలాసాస్త్ర్వాం వహ్నయః పావయంతు' అను నాశీర్వచనమును, విక్రమోర్వశీయమునందు పురూరవసుని కుమారుఁడగు నాయువుండిన ముఖ్యాశ్రమాచార వర్ణనమును, రఘువంశప్రథమసర్గమునందలి యాశ్రమవర్ణనమును, కుమారసంభవమందలి పార్వతీతపోవర్ణనమును, కాళిదాసుఁడు ద్విజుండనియును, వైదికమార్గపరిచితుఁడనియుఁ దప్పక నిర్ణయించుచున్నవి. కాళిదాసుని గ్రంథములయందు వేదగతములయిన యభిప్రాయములును, నలంకారములును, సంప్రదాయములు ననేకములు గ్రహింపఁబడినట్లు మనకుసూక్ష్మదృష్టిని దెలియుచున్నది గాని యవి యెక్కడెక్కడ నున్నవో, యెన్ని యున్నవో మున్ముందాతని కాలాకాలములను నిరూపించునపుడు పరీక్షింపవచ్చును.

కాళిదాసుఁడు ఛాందసుఁడగు బ్రాహ్మణుఁడు మాత్రమే గాక లౌకికజ్ఞానయుక్తుఁడును, రాజగృహములయందును, రాజుల దైనికచర్యలయందును జరుగుసంగతుల నన్నిటిని జక్కఁగా నెఱింగినవాఁడునని యును జెప్పవగును. విక్రమోర్వశీయము, అభిజ్ఞానశాకుంతలము నను రూపకములయందు విదూషకునిచర్యలను వర్ణించుసందర్భమునను, విక్రమోర్వశీయ మాళవికాగ్నిమిత్రములందు రాజభార్యల చరిత్రములను నిరూపించుటలోను, దుష్యంతుని గుఱించి 'స్వసుఖనిరభిలాషః ఖిద్యసే లోకహేతోః' ఇత్యాది శ్లోకమును, 'వస్త్రాంతవృత్తేరపిధర్మః ఏషః' అని పలికించుటచేతను, సంతానవిహీనుఁ డగు పౌరునిధనమును గుఱించిన నిర్ణయమును దుష్యంతునిచేఁ జెప్పించువవసరమునను, కాళిదాసునికిఁ గల రాజకార్యపరిచితి, లోకజ్ఞత, రసజ్ఞత మొదలగునవి యన్నియును దెలియుచున్నవి. కథయందుఁ జెప్పఁబడినట్లు కాళికా ప్రసాదముచే సంపాదించెనో, లేక గురుకులవాసాభ్యాసముచేఁ గలిగెనో గాని, మొత్తముమీఁద కాళిదాసుఁ డనేక కళాపరిపూర్ణుఁడని మాత్రము నిశ్చయింపక తప్పదు. [illegible]

లోకములో నీతఁడు లౌకికశృంగారరసప్రధానుఁడయి విటుఁడుగా నుండి వేశ్యాలోలుఁడయి తుదకుఁ దన ప్రాణమునుగూడఁ బణ్యాంగనాకుండమున వ్రేల్చెనని యును జెప్పంబడు కథనుగుఱించిన సత్యాసత్యతలను బరీక్షింపవలసినది. పై వాదమును బలపఱచు వారు కాళిదాసుని కావ్యములయందు శృంగారరస బహుళత యుండుటను దమ యభిప్రాయముల కుపబలకముగాఁ జెప్పుదురు గాని యది విశ్వాసపాత్రము గాదు. విభావాదులచేఁ బరిపుష్టమయి యాస్వాదన యోగ్యమగు నుత్తమకావ్యశృంగారమెచట, తుచ్ఛమయి నింద్యమయిన వేశ్యాసంగమెక్కడ? అశ్వమేధమునకును బ్రహ్మహత్యకును నెంతయంతరమున్నదో పయిరెంటికిని నంతటియంతరమున్నదని చెప్పవచ్చును. శృంగారరస ప్రధానములగు కావ్యములను వ్రాసిన శ్రీనాథాదులచరిత్రములు లౌకికాధమ శృంగారమున కాలవాలములు కాలేదా యని యెవ్వరైనను శంకింపవచ్చును. కాని శ్రీనాథాదులు కొన్ని కొన్ని స్థలములందు వర్ణించిన యసభ్యశృంగారమునకును, గాళిదాసుని యుత్తమశృంగారమునకును నేమైన నీవిషయమున సామ్యమున్నదా! ఇంతకును 'అనిర్వర్ణనీయం పరకళత్రమ్' అను వాక్యమును దుష్యంతునిచేఁ జెప్పించిన కవి యోగ్యమయిన మనస్సు గలవాఁడనియే చెప్పుటకు సాహసింపఁగలము గాని తదన్యము గాదు. నిశ్చయమయిన యుదాహరణము లేవయిన లభియించువఱకును గాళిదాసుని నైతికప్రవర్తనమునకు లోక మారోపించు నింద నొప్పుకొనఁ జాలము. మనమాయన వ్రాసినకావ్యములయందు లభియించిన యాధారములంబట్టి యాతఁ డుత్తమస్వభావముగల రసజ్ఞుఁడును, లౌకిక వైదికజ్ఞాన సంపన్నుఁడును ననియే దృఢముగాఁ జెప్పవచ్చును. ఇంతియ గాక మేఘసందేశమునందలి యనేకస్థలముల వర్ణనమునుబట్టియు, రఘువంశమునందలి యిందుమతీ స్వయంవరాగతరాజలోకమును వర్ణించుటనుబట్టియును గాళిదాసుఁడు హిందూదేశమునందలి యనేకభాగములందుఁ దిరిగియుండెననియుఁ గొందఱూహించుచున్నారు.

కాళిదాసకృత గ్రంథములయందలి నాందీశ్లోకములు మొదలగువానియందుఁ జేయఁబడినయిష్టదేవతానమస్కృతులను బరిశీలించిన మొదల నాతఁడు శైవుఁడని యే తేలుచున్నది.

అభిజ్ఞానశాకుంతల నాందీశ్లోకము:—

"యాసృష్టి స్స్రష్టు రాద్యా వహతి విధిహుతం
యా హవి ర్యాచహోత్రీ,
యే ద్వే కాలం విధత్తః శ్రుతివిషయగుణా
యా స్థితా వ్యాప్య విశ్వం,
యా మాహు స్సర్వభూత ప్రకృతిరితియయా
ప్రాణినః ప్రాణవంతః,
ప్రత్యక్షాభిః ప్రపన్న స్తనుభి రవతు వ
స్తాభి రష్టాభి రీశః."

విక్రమోర్వశీయములోని నాందీశ్లోకము:—

"వేదాన్తేషు య మాహు రేకపురుషం
వ్యాప్యస్థితం రోదసీ,
యస్మి న్నీశ్వర ఇత్యనన్యవిషయ
శ్శబ్దో యథార్థాక్షరః;
అంతర్యశ్చ ముముక్షుభి ర్నియమిత
ప్రాణాది భిర్మృగ్యతే,
స స్థాణుః స్థిరభక్తియోగసులభో
ని శ్శ్రేయసా యాస్తు వః."

మాళవికాగ్నిమిత్రమునందలిస్తుతి:—

"ఏకైశ్వర్యే స్థితోఽపి ప్రణతబహుఫలే
య స్స్వయం కృత్తివాసాః,
కాంతాసమ్మిశ్రదేహోఽప్యవిషయమనసాం
యః పరస్తా ద్యతీనామ్;
అష్టాభి ర్యస్య కృత్స్నం జగదపి తనుభి
ర్బిభ్రతో నాభిమానః,
సన్మార్గాలోకనాయ వ్యపనయతు స వ
స్తామసీం వృత్తి మీశః."

రఘువంశమునందలి యాదిమశ్లోకము:—

"వాగర్థావివ సంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే,
జగతః పితరౌ వన్దే పార్వతీపరమేశ్వరౌ."

కుమారసంభవమునందు శైవకథను వ్రాయుటచేతను మేఘసందేశమునందు మహాకాళనాథుని దేవాలయమును

గ్రంథమునందలి శివునిఁబార్వతిని వర్ణించుటచేతను బయి లాగా నిర్ణయమని చెప్పవచ్చును.

కాళిదాసుని కాలమును విమర్శించిన పండితులు వేఱువేఱుకాలములను సూచించియున్నారుగాని యేకాభిప్రాయులుగా నుండలేదు. వా రొనరించిన నిర్ణయము లన్నియును మూఁడు విధములుగా నున్నవి. క్రీస్తువెనుక నాఱవశతాబ్దమందు కాళిదాసుఁడుండియుండవచ్చునని కొందఱును, నాల్గవ శతాబ్దమునం దుండియుండవచ్చునని మఱికొందఱును, క్రీస్తు పూర్వము మొదటిశతాబ్దమునం దుండియుండవచ్చునని కొందఱును నూహించిరి గావున వారి యూహలనన్నిటిని విలక్షణముగ క్రింద విమర్శింతుము.

కాళిదాసుని స్పష్టముగా సూచించునవి మూఁడాధారములు కన్పట్టుచున్నవి: 1. తంత్రవార్తికము, 2. బాణకృతహర్ష చరిత్రము, 3. రెండవపులికేశియొక్క ఐహోలు శాసనము. తంత్రవార్తిక మనునది మీమాంసా శాస్త్రమునకు సంబంధించిన గ్రంథము. కుమారిలభట్టుచే వ్రాయఁబడినది. ఈతఁడు ౭౦౦-౭౫౦ సం. (క్రీ. శ.) లో జీవించియుండినట్లూహింపఁబడినది. కాళిదాసుని యభిజ్ఞానశాకుంతలమునందలి యొక శ్లోకభాగము తంత్రవార్తికములో నుదాహరింపఁబడినది.

"ఏవంచ విద్వద్వచసా ద్వినిర్గతం
ప్రసిద్ధరూపం కవిభి ర్నిరూపితం,
సతాంహి సందేహ పదేషు వస్తుషు
ప్రమాణ మంతఃకరణప్రవృత్తయః."

బాణకృతహర్ష చరితమునందు

"నిర్గతాసు న వా కస్య కాళిదాసస్య సూక్తిషు,
ప్రీతి ర్మధుర సార్ద్రాసు మంజరీ ష్వివ జాయతే."

అను శ్లోకములోఁ గాళిదాసస్తుతి వర్ణింపఁబడినది. ఈబాణుఁడు శ్రీహర్షుని యాస్థానకవియై యుండెనట్లును, శ్రీహర్షుఁడు కనోజ్, స్థానేశ్వరములను (౬౦౬-౬౪౭ క్రీ. శ.) పరిపాలించుచుండెనట్లును తెలియుచున్నది. క్రీ.శ. ౬౩౪ వ సం. కు సంబంధించిన ఐహోలె శాసనమునం దీక్రింది శ్లోకములో కాళిదాసుఁడును, భారవియును సుప్రసిద్ధ కీర్తిమంతులనియును తెలుపఁబడినది.

"యేనాయోజి నవేశ్మ స్థిర మర్థవిధౌ వివేకినా జినవేశ్మ
స విజయతాం రవికీర్తిః కాళిదాసభారవికీర్తిః."

పై నుదాహరింపఁబడిన యీ మూఁడాధారములఁ బట్టి యేడవశతాబ్దారంభమునకే కాళిదాసుని కీర్తిలతలా సేతు హిమాచలమును బ్రాఁకి సుస్థిరమూలములయి విలసిల్లుచుండినట్లు తెలియవచ్చుచున్నది.

కాళిదాసుఁ డాఱవ శతాబ్దమునం దుండియుండ వచ్చునను వారివాదమునకు మూఁడు ముఖ్యములయిన యాధారములు కలవు. (౧) కాళిదాసుఁ డుజ్జయినిలో విక్రమార్కుని యాస్థానమునం దుండినట్లు నానుడి వినవచ్చుచున్నదనియును దానికి నుపబలకముగా నొకశ్లోకమును ముందే యుదాహరించియున్నాము. ఈవిక్రమార్కునికాలమును నిర్ణయించుచు నీతఁడు ౫౪౪ (సం. క్రీ. శ.)లో నుజ్జయినికి రాజుగా నుండి సిథియనులను యుద్ధములో నోడించి పాఱఁదోలి యాయుద్ధస్మృతికిఁగా విక్రమార్కశకమును స్థాపించెననియును, నట్లు స్థాపించుటలో నాశకమునకుఁ బ్రారంభ సంవత్సరము నాఱువందల సంవత్సరములు వెనుకకుంజరపి నిర్ణయించెననియును, నట్టిశకము ౫౭ (క్రీ.పూ.)సం.నుండి ప్రారంభ మైనదనియును తెలుపుచున్నారు. ఈయూహ ముఖ్యముగా ఫెర్గుసనుదొరగారి సిద్ధాంతముపై నాధారపడియున్నది. (౨) పైసిద్ధాంతమున కుపబలకముగా పైవారు మేఘసందేశమునందలి ప్రథమాశ్వాసములోని ౧౪వ శ్లోకమునకు మల్లినాథునివ్యాఖ్యానమునుగూడ వేఱొక యాధారముగాఁ జెప్పుచున్నారు.

"స్థానా దస్మా త్సరసనిచుళా దుత్పతోదఙ్ముఖః ఖం,
దిఙ్నాగానాం పథిపరిహరన్ స్థూలహస్తావలేపాన్."

పైశ్లోకార్థమునకు మల్లినాథుఁడు (౧౪వ శతాబ్దము) "రసికో నిచుళో నామ మహాకవిః కాళిదాసస్య సహాధ్యాయః పరాపాదితానాం కాళిదాస ప్రబంధ దూషణానాం పరిహర్తా......"అనియును, దిఙ్నాగాచార్యస్య కాళిదాసప్రతిపక్షస్య"అనియు వ్యాఖ్యానము

గ్రంథాలయం
సమోప. సంఖ్య. D.25...U...
తేది 21/10/86

చేసెను. ఈవ్యాఖ్యానమునందలి దిఙ్నాగాచార్యులు వసుబంధుని శిష్యుండనియు, నాతఁడు ఐదవ శతాబ్దమునం దుండెననియును బయివాదము చేయువారి యూహ గావున నియ్యదియును మొదటిదానికి సరిపోయినది. (3) కాళిదాసుని గ్రంథములఁబట్టి యాతనికి జ్యోతిశ్శాస్త్రమునందు మంచిజ్ఞానము గలదనియు, నీజ్ఞానమును హైందవులు గ్రీకులనుండి గ్రహియించిరి గావునను నార్యభట్టు (౪౯౯ క్రీ. వె.) యిట్టి గ్రంథమును మొదట రచియించెను గావునను గాళిదాసుఁ డార్యభట్టుని యనంతరమే జీవించి యుండవలయుననియు నింకొక హేతువుగాఁ జెప్పుటచేఁ బయికాలము సమర్థింపఁబడుచున్నది.

పయి మూఁడు యుక్తులును నెంతమట్టుకు యుక్తమయినవో మన మిఁకఁ బరీక్షింతము. విక్రమార్కశకము ౫౭-వ సం. న (క్రీ.వె.) స్థాపింపఁబడిన దను వాదము సంబద్ధ మనుటకు నంతకు ముందే యీ విక్రమార్కశక మనునది మాలవశక మను పేరఁ బరఁగుచుండెనని తెలుపుచు లభియించిన శాసననిదర్శనములు ప్రబలములయినయాధారములుగాఁ గనుపట్టుచున్నవి. శకము నారంభించుటకు నాఱువందల సంవత్సరములు వెనుకకు లెక్కించి ప్రారంభించి రనుటయును నిరాధారముగా నున్నది. డాక్టరు ఫ్లీటుదొరగారు చేసిన పరిశోధనలనుబట్టి పైసిద్ధాంతము చేయఁబడినది. ఇంకొక విశేష మేమనఁగా, గుప్తవంశపు రాజులచే నింతకుమున్నె యనఁగా నూఱుసంవత్సరములకు ముందే పశ్చిమ హిందూస్థానము జయింపఁబడియుండుటచే నాఱవశతాబ్దమునందు శకవంశస్థు లచ్చటినుండి తఱుమఁబడుట యసంభవమని మెక్డొనలు దొరగారు చెప్పుచున్నారు. ఒకవేళ నీవిక్రమార్కుఁ డన్యదేశస్థులను నిం కెవ్వరినైన నప్పుడు దఱిమియుండవచ్చునేమో యని సంశయింపవచ్చునుగాని పశ్చిమ హిందూస్థానమునుండి యాఱవశతాబ్దమునఁ దఱుమఁబడిన హూణులు సైతము 'యశోధర్మన్ విష్ణువర్ధనుఁడు' అను నాతనిచేఁ దఱుమఁబడినట్లు తెలియుచున్నదిగాని విక్రమార్కుని నామధేయమే సందర్భమునను జెప్పుట కవకాశము లేదు.

ఇఁక గాళిదాసుఁడు దిఙ్నాగాచార్యునితో సమకాలికుఁ డని చెప్పు మల్లినాథునివాక్యమును మనము దృఢముగా విశ్వసింప వలను గాదు. కాళిదాసుఁ డిట్లు తన ప్రతిపక్షుఁడగు దిఙ్నాగుని గుఱించి కావ్యమునందు సూచింపఁడనియును, ప్రాచీనవ్యాఖ్యాతలచేతఁ జెప్పఁబడని యీవిషయమునందు పదునాల్గవ శతాబ్దమునం దుండిన మల్లినాథుని వాక్యములయందు విశేషము ప్రామాణ్యము నుంచ నవసరమే లేదనియును బండితు లభిప్రాయపడుచున్నారు. ఇంతియ గాక పయివాదమునందు దిఙ్నాగాచార్యునికాలమును నిర్ణయించుటలో వసుబంధుని కాలమును నాఱవశతాబ్దమని యూహించి దాని నాధారముగా గ్రహించియున్నారు. వసుబంధుని గ్రంథములు ౪౦౪ సం. (క్రీ. వె.) నకుఁ బూర్వమే భాషాంతరీకరింపఁబడినవని చీనాదేశపు గ్రంథములనుండి తెలియనగును. కావున రెండవయుక్తి యంతయును నిరాధారమని తేలుచున్నది.

మూఁడవయుక్తి యందు జ్యోతిశ్శాస్త్రగ్రంథము లార్యభట్టునకు ముందుండ లేదని యూహింపఁబడినది. ఈయూహయును నిరాధారమని యే డాక్టరు తీబో గారు సిద్ధాంతము చేసిరి. దానిని గుఱించి మెక్డొనలుగారు తమ సంస్కృతవాఙ్మయచరిత్రమునం దిట్లు వ్రాసిరి:

"But it has been shown by Dr. Thibaut that an Indian Astronomical treatise undoubtedly written under Greek influence, the Romaka Siddhanta is older than Aryabhatta, and cannot be placed later than 400A.D."

పై వ్రాఁతనుబట్టి చూడఁగా క్రీస్తువెనుక ౪౦౦ సంవత్సరములకు ముందే హిందూదేశమునందు రోమకసిద్ధాంతము జ్యోతిశ్శాస్త్రగ్రంథ మొక్కటి బయలుదేరెనని నిశ్చయమగుచున్నది గావునఁ గాళిదాసుఁ డాఱవశతాబ్దమునం దుండియుండవచ్చు ననువారి మూఁడవయుక్తి గూడ ఖండితమగుచున్నది.

కాళిదాసుఁడు గుప్తసామ్రాజ్యమునం దుండెనని యును, క్రీ. వె. నాల్గవశతాబ్దమున జీవించియుండవచ్చునని యును నూహించువారల యుక్తులను మనము పరీక్షింపవలసియున్నది. ఈగుప్తవంశపు రాజులకును గాళిదాసు

నను గాళిదాసుని రూపకములతోఁ డిపోలిక లిందును లేక పోలేదు. ఇట్టి నీపోలిక లన్నిటిని జక్కఁగాఁ బరిశీలించి కాళిదాసుఁడే యశ్వఘోషుని చూచి వ్రాసెనా లేక కాళిదాసుని వ్రాఁతలనే యశ్వఘోషుఁ డనుకరించెనా యను ప్రశ్నములకు సరియయిన సమాధానముల నొసంగ వలసినది. ఈవిషయమున సంపూర్ణమగు విమర్శనము రఘువంశాదికావ్యములనుగురించి వ్రాయఁబోవు వ్యాసములలో వ్రాయఁబడును. కీత్, మెక్డొనలు మొదలగువా రనుకొనినట్లు కాళిదాసుఁ డశ్వఘోషుని వ్రాఁతల ననుకరించె ననుటకంటె నశ్వఘోషుఁడే కాళిదాసుని వ్రాఁతల ననుసరించెనని నిర్ణయించుట సమంజసముగాఁ గన్పట్టుచున్నది. కావున పైవారు చెప్పెడి మొదటి యుక్తి ఖండితమగుచున్నది.

కాళిదాసుని గ్రంథములయందు వాడఁబడిన విక్రమపదము విక్రమాదిత్యు నుద్దేశించియే కానోపునని పూర్వమే తెలుపఁబడియున్నది. ఆవిక్రమాదిత్యుఁడు రెండవ చంద్రగుప్తుఁడు కాఁడనియును, వేఱొకఁడనియును మున్ముందు నిర్ణయింపఁబడును. ఇంతియ కాక కాళిదాసునిఁ బోషించిన విక్రమాదిత్యుఁ డుజ్జయినీ నగరమునం దుండినట్లు వినవచ్చుచున్నది గాని వేఱొకచోట నుండినట్లు వినరాకున్నది. కావున నీయుక్తియును బరిశీలనార్హము గాలేదు.

ఇఁక మూఁడవయుక్తిలోఁ జెప్పఁబడిన సముద్రగుప్తుని దండయాత్రకును రఘుమహారాజ దిగ్విజయమునకును బోలిక గలదనుటగూడఁ బరీక్షకు నిలువదు. పైరెంటికిని జాలభేదము గలదు. రఘుమహారాజు దాటివచ్చిన యనేక ప్రదేశములకు సముద్రగుప్తుఁడు పోలేదు. సముద్రగుప్తుఁడు పంజాబు మొదలగుస్థలములలో పొందినవిజయముల పోలికలు రఘుదిగ్విజయమునందు లేవు. కాఁబట్టి గుప్తవంశపురాజుల పోషణములో నుండిన కాళిదాసుఁడు తన ప్రభువుయొక్క విజయములను మనసునం దుంచుకొని రఘుదిగ్విజయమును వర్ణించెననుట యుక్తము కాదు. సముద్రగుప్తుని దండయాత్రను వర్ణించిన హరిషేణుఁడే రఘుదిగ్విజయ వర్ణనమును బఠించి యత్యుక్తులచేఁ దనప్రభుని దండయాత్రను గూడ నధికముగా రఘుమహారాజ విజయమువలెనే వర్ణించెనని చెప్పుట సమంజసము. కీతుగారు చెప్పిన పైవాక్యములలోని మిగిలిన యుక్తులు చాల ముఖ్యములు గాకుండుటచే విడిచివేయఁబడినవి.

ఇఁకఁ గాళిదాసుఁడు క్రీ. పూ. మొదటిశతాబ్దమునకుఁ జెందినవాఁడని చెప్పుటయే యుక్తముగా నున్నట్లున్నది గావున నావాదమును సమర్థించువారి యుక్తుల నీక్రింద వివరించుచున్నాను.

అశ్వఘోషుఁడు కాళిదాస గ్రంథములఁజూచి యందలి భావములనే తనగ్రంథమునందు చేర్చికొనెననుట యుక్తమని ముందే చెప్పియున్నాము. క్రీ. శ. మొదటి శతాబ్దమునందే యశ్వఘోషుఁ డుండినట్లు తెలియుచున్నది. కావునఁ గాళిదాసుఁ డంతకుముందే, యనఁగా క్రీ. పూ. మొదటిశతాబ్దమునం దుండెననుట నిర్బాధము. రఘువంశమునందు నాల్గవసర్గములోని దిగ్విజయవర్ణనమునందును, నాఱవసర్గమందలి స్వయంవర రాజలోక నిరూపణమునందును గాళిదాసుఁడు చూపించిన హిందూదేశవిభాగమును బరిశీలించి యాతని కాలమును నిర్ణయించుటకు మంచి యాధారము గన్పించుచున్నది. సుహ్మ వంగదేశములు ప్రత్యేక విభాగములుగా రఘువంశమున నాల్గవసర్గమునం దుదాహరింపఁబడినవి గాని యాదేశములు గుప్తసామ్రాజ్యకాలమునాఁటికి మగధసామ్రాజ్యములోఁ జేరి తమ ప్రత్యేకతను గోలుపోయినవి. ఇట్టి ప్రత్యేక విభాగము క్రీస్తుపూర్వము ప్రథమశతాబ్దమునం దుండుట కేయభ్యంతరమును లేదు. రఘువంశమున నాల్గవ సర్గమునందు రఘుమహారాజుత్కళుల సాహాయ్యమును గొని కళింగదేశముపై దండెత్తెనని వ్రాయంబడినది. సముద్రగుప్తుఁ డుత్కళులను, వారికి సామంతులుగా నుండిన యాటవికులను గూడ నోడించెనని తెలియుచున్నది. కాళిదాసుఁడు గుప్తవంశీయులకాలమునందే యుండినయెడల నిట్టుత్కళులు రఘుమహారాజునకు మార్గమును జూపినట్లు వ్రాసి యుండఁడు. మొత్తముమీఁద కాళిదాసుఁడు వ్రాసిన గ్రంథములయందలి హిందూవిషయవిభాగము గుప్తసామ్రాజ్యకాలమునందలి విభాగమును బోలియుండక యంతకు ముందటికాలమునకు సంబంధించిన దానివలెనే యున్నది. కాఁబట్టి రఘువంశకర్తయగు కాళిదాసుఁడు

క్రీస్తుపూర్వము మొదటిశతాబ్దమునందే యుండెననుట యుక్తముగాఁ దోఁచుచున్నది.

అట్లయినయెడలఁ గాళిదాసునిఁ బోషించిన యా విక్రమాదిత్యుం డెవ్వఁడో నిర్ణయింపవలసిన భారము మన పైనున్నది. క్రీస్తుపూర్వము మొదటి శతాబ్దమునందు కాలకాచార్యుఁ డను నాతఁడు సింధునది కావలిప్రక్కనుండి శకవంశజులను పిలిచికొని వచ్చి యుజ్జయినిని బరిపాలించుచుండిన గర్ధభిల్లుని సంహరింపఁజేసెనని జైనకథలం బట్టి తెలియవచ్చుచున్నది. ఈకాలమునందు కాళిదాసుని యుజ్జయినీ పట్టణ మన్య పరిపాలనములో నుండఁగా గర్ధభిల్లుని కుమారుఁడగు విక్రమాదిత్యుఁడు వారి నోడించి తనరాజ్యమును దిరిగి యాక్రమించెననియును జైనుల గ్రంథములనుబట్టి తెలియవచ్చుచున్నది. ఈవిక్రమార్కుని కాలమునందే కాళిదాసుఁ డుండినట్లు మన మూహింపవచ్చును. ఈతనికాలముననే విక్రమార్కశకము ప్రారంభింపఁబడినదనికూడ కొంద ఱూహించుచున్నారు. విక్రమార్కశకమును స్థాపించినవా రెవ్వరను విషయమును జెప్పుటకు చారిత్రికులపని గావున నావిషయమునుండి విరమించెదము.

రెండవ కుమారగుప్తుని కాలములో వత్సభట్టి యనువానిచే వ్రాయఁబడిన మందసరపు శాసనమునందలి రచనను బరీక్షించినయెడల నాతఁడు తప్పక కాళిదాసుని శైలిననుసరించెనని తోఁచక మానదని యనేకు లభిప్రాయపడుచున్నారు. ఈశాసనము ౪౭౪ (క్రీ. శ.) సం. న వ్రాయంబడినదని గావునఁ బయియూహప్రకారము గాళిదాసుఁ డంతకు ముందే యుండెననియును, సుప్రసిద్ధుఁడయి యుండెననియు నూహింపక తప్పదు.

పయియుక్తులను బరీక్షించి చూడఁగాఁ గాళిదాసుఁడు క్రీస్తుపూర్వము మొదటిశతాబ్దమున నుండెనని యూహించుట యుక్తముగాఁ గనుపట్టుచున్నది.

విరహవీణ

మల్లవరపు విశ్వేశ్వరరావుగారు

దూరమే నిన్ను నన్ను సుదూరమైన
వీణతంత్రుల సమ్మేళవించె నేఁడు:
నా గభీరశ్రుతిరణన్నాదమందు
నీ విమలరాగరేఖలే నిలిచి నిలిచి,
దేవి! భరమౌ నదో భావ మావహించి
లోకలోకాల నీ నిశ ప్రాకిపోవు!
ఓ మధురగానజీవి! నాదోర్మి లేవా
పొంగి యుప్పొంగి యీ రేయి పొరలిపోయి,
ఇచటి నా హృదయమ్మునం దెచటి నీ మె
డందనో నించి పూర్ణతనొందఁజేయు!

ఓ ప్రియా! రాగమాలికలేవా నేటి
విరహవీణాగళమ్మున విరిసి దూర
దూరమున కొస లే మృదుఝారభాల
సంస్పృశించు విశాల ప్రశాంతరాత్రి!

మిక్కిలి

ఆనందముగా నుండుడు.

ఎట్టి లోపములేక మచ్చలేని సీమకమలములచే తయారొనర్పబడిన నగలను ధరించి మిక్కిలి ఆనందముగా నుండుడు. అవి మీకు లాభములను, సుగుణములను తప్పక గలిగించును. దీర్ఘాయువును, ఆరోగ్యమును, ఐశ్వర్యమును నొసగుచున్నవి.

ప్రవీణులైన శిల్పులచే అప్పటమైన వెండితో తయారొనర్చబడిన వెండి సామానులచే మీ గృహముల నలంకరించిన అవి వెండిపనివారి చతురతయొక్క ఔన్నత్యమును ప్రదర్శించుట మీ కగపడును. చక్కని బరువును, పరస్పరసంబంధానుగుణమును, అమోఘమైన పనితనమును గలిగియుండును. మీ గృహములకు సౌందర్యమును గౌరవమును గలిగించును.

మాకు గల 36 సంవత్సరముల అనుభవమును మీ రుపయోగించుకొని, అందుచే లాభమును పొందుడు.

సురాజ్ మల్ లల్లూభాయి అండ్ కో.,

సీమకమలముల వర్తకులు, నగల వర్తకులు,

వెండి సామానుల తయారుచేయువారు

313, ఎస్ప్లనేడ్, మద్రాసు.

బ్రాంచి:—రాకు ఫోర్టు గేట్, తిరుచినాపల్లి.

ఏజన్సీ:—ఇన్నిస్ బిల్డింగ్సు, కాకినాడ.

యస్. వి. రామానుజంశెట్టి అండు కంపెని,

స్థాపితము 1863.

తుపాకులు, రివాల్వర్లు మొదలైనవి బందోబస్తుకు షికారికి ఉపయోగమగునవి.

ఒకటి, రెండు నాళములు గల కేపు తుపాకులు	రూ. 35	రూ. 100
వొంటినాళము తోటా తుపాకులు	రూ. 30	రూ. 250
రెండునాళము తోటా తుపాకులు	రూ. 75	రూ. 500

తోటాలు. మందు. కేపులు.

12, పాపన్న బ్రాడ్వే, క్యాటలాగు ఉచితము. మదరాసు.

శరీరమును ఇనుమువలె చేయుటకున్ను

రక్తవృద్ధికిన్ని మా

ఆతంకనిగ్రహామాత్రలను

వాడుము.

అవి యింకను, మలబద్ధకము, మెదడుకు కలిగిన అలసట, నరముల నిస్సత్తువ, మొదలగు వాటిని పోద్రోలును.

32 మాత్రలుగల డబ్బీ రు. 1-0-0

ఉచితము! ఉచితము!! ఉచితము!!!

కామశాస్త్రము

ఆరోగ్యమునకు, ఐశ్వర్యమునకు, సంపదలకు సరియగు రాజమార్గము.

ఉచితముగా పంపబడును. తపాల్ చార్జీ ఉచితము.

ఈ క్రింది అడ్రసుకు వ్రాయుడు:—

ఆతంకనిగ్రహా ఫార్మసీ,

ఇర్వ్

వెజిటబుల్ విటమిన్ ఆయిల్

రక్తము, ఎముకలు, మెదడు

వీటికి కలుగు జబ్బులకు

కాడ్ లివరు తలదన్ని నది.

ఆర్యట్ ఫార్మసీ-లేబొరేటరీ

నాగపూర్.

హిందూస్థాన్ స్వచ్ఛమైన శొకముః

అభయ మివ్వబడినది.

ఆకస్మిక ఛాయాచిత్రములు



3. రెండే ఎత్తులు

౮. హైకోర్టు (నడిరేయి)

శ్రీ పి. వి. సూర్యనారాయణరావుగారు తీసినది.

౯. సాధన

శ్రీ సి. జి. జగన్నాథదాసుగారు తీసినది.

పద్యచూడామణి—బుద్ధఘోషాచార్యుడు

పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి గారు

సంస్కృతవాఙ్మయము మన భరతఖండముననే యుద్భవించినదని కొందఱు తలంతురు. కాని ఆఫ్గనిస్థానము, టిబెత్తు, బర్మా, సయాం, సింహళము, బాలిబేటా, కాంబోడియాలలోఁ గూడ సంస్కృతవాఙ్మయ మొకప్పు డతిశయముగా వ్యాపించియుండెననియు, మహాకవులు, మహర్షులు, ఋషికల్పులు పై దేశముల యం దుద్భవించి ప్రసిద్ధి పొందిరనియుఁ బెక్కునిదర్శనములు కలవని పెక్కుండ్రకుఁ దెలియదు.

సంస్కృత వాఙ్మయమున కశ్యాంశము నాధారభూతమగు వ్యాకరణగ్రంథముఁ జేసిన పాణిని మహర్షి ఆఫ్గనిస్థానమునం దుద్భవించెను. ఆ పార్వతీక ప్రదేశముననే, ఆ మోటుజాతివా రుండు స్థలముననే, విశేష గోహత్యాపాతకు లుండుచోటుననే, పవిత్రమగు "నష్టాధ్యాయి"ని, "పాణినిశిక్ష"ను రచించెను. ఛాందోగ్య, బృహదారణ్యకోపనిషత్తులలోఁ బేర్కొనఁబడిన మంత్రకర్తలగు మునులు ఆఫ్గని, బెలూచిస్థానములు (మద్ర, గాంధార) నివాసముగాఁ గలవారని స్పష్టముగాఁ గాన్పించుచున్నది. వ్యాసమహర్షి తన భారత సంహితను హిమాలయమున రచించి శుకాదులకు హిమాలయోత్తరమునఁ బాఠము చెప్పినటులును, శ్రీశుకుఁ డచటి నుండియే పర్వతములను దాఁటి మిథిలాపురికి వచ్చినటులను మహాభారతమువలనఁ దెలియనగును. క్రీ. శ. ౪, ౫ శతాబ్దములప్రాంతమున నుండిన దిఙ్నాగాచార్యాది గ్రంథము లించుమించు నలువది త్రివిష్టప[illegible] మునందే వ్యాప్తి నొందినటులను, పెక్కుండ్రు వేదర్షులు, పురాణపురుషులు త్రివిష్టప దేశీయులుగానే యుండినటులను చరిత్రల వలనను, పురాణములవలనను తెలియనగును. "బాలిబేటా" (బలి) ద్వీపములో సంస్కృత భారతమే రీతిని వ్యాపించినదియు నిచటి భారతమునకు నచటిభారతమునకుఁ గల భేదమును, అచట నుండిన భగవద్గీతలలోని శ్లోక వివరణమును మాడరన్ రివ్యూ అను పత్రికయొక్క 1914 సం.రము జూలై సంచికలో నచటికిఁ బోయి వచ్చిన మహారాష్ట్ర దేశీయుఁడు వ్రాసియున్నాఁడు. రెండేండ్లకు ముందు ఫ్రెంచి దేశస్థుఁడును, పాలీ, సంస్కృతభాషలయందు పండితుఁడై భారతీయ వాఙ్మయమునందు మిగుల నభిమానము గలవాఁడునగు "విన్[illegible]" అను విద్వాంసుఁడు బాలిబేటాకుఁబోయి యచట నుండిన యనూచానసంపదగల బ్రాహ్మణులతో సంభాషించి, వారి వైదిక సాంస్కృతిక సంప్రదాయవిశేషములం గూర్చి చెన్నపురిలో విశేషోపన్యాసములం జేసియున్నాఁడు. ద్వీపాం

తరములలో ననూచాన వైదిక సంపద గల బ్రాహ్మణు లుండుట యెటుల సంభవించును? అది బలిద్వీపము గాన బలిచక్రవర్తితోఁ గొందఱు బ్రాహ్మణు లానాఁడే పాతాళలోకమునకుఁ బోయిరేమొ విచారింపవలసి యున్నది. ఆబలిద్వీపబ్రాహ్మణులు భారతీయ బ్రాహ్మణాచారములం దెలిసికొన యత్నించుచున్నటులు తెలియుచున్నది. ఇచటి బ్రాహ్మణసంఘములు కూడ వారిఁ దెలిసికొనుట యుక్తము కాదా? సయాము, కాంబోడియా (కాంభోజ) దేశములలో విశేషముగా సంస్కృత శాసనములును, రామాయణ గాథలును వ్యాపించి యున్నవి. కాంబోడియా దేశస్థులు రాముఁడు తమ దేశము నుండియే లంకకు సేతువుఁ గట్టెనని చెప్పెదరఁట! సయాము దేశప్రభువుల నామములు చాలవఱకు సంస్కృతనామమిళితములుగా నే యుండునఁట!

ఎచట బౌద్ధమత ముద్భవించెనో యచట నామతము నామమాత్రావశిష్టమై, టిబెటు, బర్మా, సయాము, కాంబోడియాది దేశములే తదభిజనము లని తత్తద్దేశీయులచేఁ దలఁపఁబడు స్థితికి వచ్చుచున్నది. బౌద్ధమతమునకుఁ బ్రస్థానత్రయతుల్యములుగాఁ దలఁపఁబడు "త్రిపిటకముల"పై వ్యాఖ్యాన గ్రంథములు పైదేశములలోనే వ్యాపించినవి. నేను బ్రస్తావించు "బుద్ధఘోషాచార్యుఁడు" భారతీయేతర మహాకవులలో నొకఁడై యుండెను.

బుద్ధఘోషాచార్యుఁడు

ఈమహాపురుషుఁడు దాక్షిణాత్య (బర్మా, సయాము, సింహళములు) బౌద్ధమత ప్రవర్తకాచార్యులలో ద్వితీయాచార్యుఁ డని పైదేశీయులు తలఁచి పూజింతురఁట! ఈతఁడు దక్షిణ బర్మాలోని "మార్టబాన్" అను పట్టణమునకు సమీపమునం దుండిన "థేటన్" అను గ్రామమునం దనూచాన బ్రాహ్మణ కుటుంబమునఁ బుట్టి వేదశాస్త్రములఁ జదివి ప్రతివాది భయంకరుఁడై ప్రారంభమున బౌద్ధమతమును ఖండించువాఁడుగ నుండెను. పిమ్మట బౌద్ధమత దీక్షితుఁడై తన్మతప్రచారమునకు మిక్కిలి పాటుపడెను. మధ్యవయస్సునం దాతఁడు బర్మా నుండి యోడపై వంగదేశములోని "తామ్రలిప్తి" రేవునం దిగి, గంగానదిలో పడవలపైఁ బ్రయాణము చేసి, సారనాథము, గయ మొదలగు బౌద్ధమత ప్రధానక్షేత్రములను సేవించి, యోడలమీఁదనే సింహళముఁ జేరి, "అనూరాధపురము"నం బెక్కేండ్లుండి, త్రిపిటకములతో సంబంధించిన విశేషవ్యాఖ్యానములను సంపాదించుటయే కాక సింహళములో నంతకుఁ బూర్వము బౌద్ధమత దీక్షితులు గాని యున్నత వంశజాతులకు బోధించి బౌద్ధమత దీక్ష నొసంగెను. అనూరాధపురమునం దుండిన కాలముననే "విశుద్ధిమగ్గ" అను నొక బౌద్ధమత గ్రంథమును వ్రాసెనఁట! పాలిభాషలోని కొన్ని మతగ్రంథములపై వ్యాఖ్యానములఁ జేయుటయే కాక చరమదశలోఁ ద్రిపిటకములపై బర్మాభాషలో వ్యాఖ్యానముఁ జేసెనఁట! బర్మానుండి భరతఖండమునకు, నచటినుండి సింహళమునకుఁ బోవుటకు బర్మాలోని కైలాసనాథాశ్రమాధికారి యగు "ధర్మ

పాలుఁ"డను నాతఁడు సహాయపడెనఁట! సిలోను నుండి తెచ్చిన వ్రాఁతప్రతులు "తైలాంగు" లిపిలోఁ గలవఁట! తైలాంగు లిపి యన తెలుఁగులిపి కాదా? క్రీ. శ. ౨-వ శతాబ్దమునసే సింహళమున "ఆంధ్రభాష"లో త్రిపిటక వ్యాఖ్యాన మొందు రచింపఁబడె నని యొకరు వ్రాసిరి. ౬, ౭ శతాబ్దములలో నాంధ్రులు వేంగిలిపిలో వ్రాయుచుండిరి. ఆ లిపిలో బుద్ధఘోషునిచేఁ దీసికొనఁబడిన గ్రంథము లుండెనేమో? ఈతఁడు కాళిదాస మహాకవి కించుక తరువాతను, భారవి, దండి కవుల కించుమించు సమకాలమున నుండి, క్రీ. శ. ౬, ౭ శతాబ్దముల నాఁటివాఁ డగునని యాతని గుఱించి బర్మా, సింహళ, పాశ్చాత్యదేశ పండితులు వ్రాయుచున్నారు.

కవిత్వ విశేషములు

బుద్ధదేవుని గ్రంథాదియందు నుతించిన కవి యమరసింహుఁడు మాత్రమే యని మన కింతవఱకుఁ దెలియును. ఈ మహాకవి కూడ గ్రంథారంభమున నిటులు నుతించియున్నాఁడు:

శ్లో. కారుణ్యకల్లోలిత దృష్టిపాతమ్
కందర్పదర్పానల కాలమేఘం,
కైవల్య కల్పద్రుమ మూలకందం
వందే మహః కందల మర్కబింబం.

కాళిదాసమహాకవి ననుకరింప నీకవి యెంతయేని గ్రంథారంభమునుండియుఁ బ్రయత్నించి కొన్ని యెడల నంతకంటెను గుణాతిశయములఁ జూపియున్నాఁడు. దిఙ్మాత్రముగ రెండంశములఁ జూపెదను.

గ్రంథాదిని తన్నుఁగూర్చి యిటులు వ్రాసికొనెను:

శ్లో. యస్సైక దేశం యతయోఽపి వక్తుం
నాలం బభూవు ర్నలినాననాద్యాః,
శాస్తు స్తదేతచ్చరితాపదానం
వక్తుం మనీషా మమ మౌఢ్య మేవ.

ఈశ్లోకము రఘువంశములోని
మందః కవియశఃప్రార్థీ
గమిష్యా మ్యుపహాస్యతామ్.
అనుశ్లోకము ననుకరించుచున్నది.

తథాపి తత్రాహిత భక్తిశక్త్యా
త దేత దాఖ్యాతు మహం ప్రవీణః,
తథా హి తత్పాద సమాశ్రయేణ
రజోఽపి లక్ష్మీం కురుతే హి పుంసామ్.

ఇందు కాళిదాసునకు భిన్నముగా వినయ విశేషము జూపియున్నాఁడు.

మఱియు రఘువంశమునం దేడవ సర్గలో నిందుమతితోఁ గూడిన యజమహారాజు పురవీథులఁ బోవునపుడు పౌరవనితల శృంగారావస్థల నైదు శ్లోకములలో వర్ణించి యున్నాఁడు. ఇమ్మహాకవి బుద్ధుఁడు పురవీథులఁ బోవునపుడుండిన పౌరసుందరుల శృంగారచేష్టల నటులనే యేడుశ్లోకములలో వర్ణించి యున్నాఁడు.

రఘువంశమున నీ శ్లోకము కలదు:
విలోచనం దక్షిణ మంజనేన
సంభావ్య తద్వంచిత వామనేత్రా,

తత్రైవ వాతాయన సన్నికర్షం
యయౌ శలాకా మపరా వహంతీ.

దీనికి మారుగా బుద్ధఘోషుఁడు నాలవ సర్గయం దీక్రింది శ్లోకమును వ్రాసియుండెను:

నేత్రస్య తద్దర్శన సస్పృహస్య
మాభూ దిదం రోధ ఇతీవ మత్వా,
అపాస్య కాలాంజన మాయతాక్షీ
వాతాయనం సత్వర మాయతాక్షీ.

రఘువంశ శ్లోకము:

అర్థాచితా సత్వర ముత్థితాయాః
పదే పదే దుర్నిమితే గళంతీ,
కస్యాశ్చిదాసీ ద్రశనా తదానీ
మంగుష్ఠమూలార్పిత సూత్రశేషా.

దీనికి మారుగ బుద్ధఘోషుఁ డిట్లనుకరించె:

పతివ్రతాయాః పరదర్శనాయ
యాత్రా న యుక్తేతి నిరుంధతీవ,
నితంబబింబా ద్రశనా గలంతీ
కస్యాశ్చి దంఘ్రిం కలయాంచకార.

పైబుద్ధఘోషుని శ్లోకములలోని గుణాలంకారములుహృదయంగమములుగా నున్నవి. ఇతని గ్రంథములోని పురవర్ణనము "నగస్త్యుఁడు" తన "నలకీర్తికౌముది" లో ననుకరించినటులఁ గాన్పించెను. దాని నింకను బరిశోధింప వలయును.

రామాయణము, భాగవతము, రఘు వంశములలో వర్ణింపఁబడినట్టి భగవంతుని భూమిలో నవతరింపమని కోరినరీతిగానే, "తుషిత" లోకములోని తుషితు లందఱు భూమిలో బుద్ధు నవతరింపమని ప్రార్థించినట్లు బుద్ధఘోషుఁడు వర్ణించి యున్నాఁడు. ఈతఁ డుపయోగించిన పదములు కొన్ని నామ లింగానుశాసనములోని పదములకంటె భిన్నముగా నున్నవని యీతద్గ్రంథ సంపాదకులు వ్రాసియున్నారు. దాని నింకను శోధింపవలసి యున్నది.

ఈగ్రంథపుఁ బ్రతు లీ భరతఖండమునఁ బెక్కుచోటులను లభించుచున్నవి. బర్మాలో ప్రచారమున నుండెనో లేదో తెలియదు.

భారతీయేతరుఁడు సంస్కృత భారతిలోఁ బ్రఖ్యాతి నొందె ననుటయే నా వ్యాసములోని విశేషమని విన్నవించుకొనుచున్నాను.

శ్రీ కోటిలింగేశ్వరస్తోత్రము

కీ. శే. శ్రీ మహామహోపాధ్యాయ బ్ర. కల్లూరి వేంకటరామశాస్త్రి గారు

[వారాణసీ క్షేత్రమునకుఁ బ్రతివాదియని విశ్రుతి కెక్కి దక్షిణదేశంబు నధివసించిన యీ కోటిలింగక్షేత్రంబున నొకానొక శివరాత్రి పర్వకాలంబునందు రథారూఢుం డగు కోటిలింగేశ్వరుండు తనదు దర్శనంబున నుల్లంబు నుల్లాసంబు నొందించి నన్ను స్వకీయస్తుతి విషయక మనోరథారూఢుం జేయంగ ధూర్జటిజటిలభక్తిభాసుర కవితా వితాన శాలికయ్యెలో సశేషరసజ్ఞానీమసుధా మధురంబయ్యును నశేషరసజ్ఞాటసీమ సుధామధురం బగు నట్టులు 16-6-1899 నాడు రచియింపఁబడిన పద్యరత్నంబులు.]

శ్రీ గోదావరి మాతృదేవతవలెన్ జిత్తాబ్జ మూరార్చ్చి యా
హా! గంభీరభవద్ఘనూరసముచాయుం బొంగి యజ్ఞానని
ద్రాగామి న్నను లేపుచుం దెరల బోర్కాడించి ప్రేరేప నీ
క్రేగంటం బడి కొల్తు రక్ష యిదుమీ శ్రీ కోటిలింగేశ్వరా!

నతుల న్నీ కొనరించు ధన్యుఁడు గుణాల్ నాగంబులున్ బల్లకీల్
చతురంభోనిధి మేఖలాఖిలమహీ సామ్రాజ్య మొప్పార ను
న్నతుఁడై యీ తనుకంచుకం బెడలినంతన్ గిత్తపై నెక్కి నం
చిత భిక్షుం డయి కొండకాఁ పగు బళీ! శ్రీ కోటిలింగేశ్వరా!

క్షితిపై గోష్పదతీర్థ సమ్ముఖగత శ్రీ గౌతమీతీరసై
కతవేదిన్ జలజాసనంబున నినున్ జ్ఞానాక్షి వీక్షించి స
ద్గతి చేకొన్నదె జన్మ మయ్యా యిటఁ దీర్ఘధ్వాంతముం ద్వద్దయా
ర్జిత సత్తన్ బరహంసమై పరఁగెడిన్ శ్రీ కోటిలింగేశ్వరా!

కొలువై కాశిపురంబు నివ్వటిల నీకుం బౌర సమ్మర్దసం
కులరావంబు తపోవిభూతి యనియో కోటానకోటుల్ జగం
బులఁ బ్రోవంగల కోటిలింగముల రూపుల్ దాల్చి నిశ్శబ్దతుం
దిల హర్షాస్పద మంచు నుంటివె యిటన్ శ్రీ కోటిలింగేశ్వరా!

పరిభాషావిధిశాస్త్రముల్ పదసమన్వయైకవాక్యత్వవై
ఖరితో రంజిలి కార్యకాల మను పటంబందు నున్నట్లు ని

ర్భరరాగంబున నల్లుకొన్న తమ దాంపత్యంబు ధ్యానించుచుం
డి రహిం జెందుదు నాత్మలోన నెపుడున్ శ్రీ కోటిలింగేశ్వరా!

వినుమ నీవే తలిదండ్రు లిద్దఱును గావే? యర్ధనారీశమూ
ర్తిని విశ్వంబు సృజించి ప్రోచియు నయారే! "నేహ నానాస్తి కిం
చన" యన్నట్టి శ్రుతిప్రకారమున నీ జాగ్రల్లలాటంతపా
క్షిని సర్వంబు లయింప సాక్షివి గదా? శ్రీ కోటిలింగేశ్వరా!

ఆకారాయతకుండి బల్మిమెయి నీ యారాధకున్ దూఱి చా
ర్వాకుం బోలిన వ్యాజమూర్తియు సవర్ణభ్రష్టజుం డయ్యు శ్వే
తాకీర్ణోరు విభూతియై బకతపుం డాచార్య పీఠాప్తి ను
ద్రేకింపన్ ద్విజరాజరాశి యెదుకా శ్రీ కోటిలింగేశ్వరా!

భాషానాథుని బుష్పసాయకు నణంప న్నీవు పుత్రవ్యథా
ద్వేషం బూనక శౌరి నీకు ముద మొందింపన్ జగన్మోహినీ
వేషం బొంది యుదారతన్ మెలఁగ నీ పెంపుం బ్రభావంబు ని
శ్శేషం బా సొగసు న్నుతింపఁ దరమా శ్రీ కోటిలింగేశ్వరా!

హరివంశోక్తులు శేషధర్మముల వ్యాఖ్యల్ యోగవాసిష్ఠవా
గ్ఝరి పాద్మాది పురాణగోష్ఠులు సదా చాటింప దుష్టార్తిత
త్పర శిష్టాభయహస్తదానపర సీతారామ రూపంబు దా
ల్చి రఘూర్వీశకులంబునన్ వెలసితో శ్రీ కోటిలింగేశ్వరా!

యమిరాజేంద్ర పురాణ దుందుభులు మ్రోయన్ స్వల్పనారాయణా
ర్థముతోఁ గూడిన నీ పరాంశమగు సీతారామదేవావతా
రము గంగాయమునాంశసంగమితతీర్థంబట్లు నీ చెంతఁ జే
రి మహాఘంబులు చెందుచుండును గదా శ్రీ కోటిలింగేశ్వరా!

ఆంధ్ర ముద్రారాక్షస విమర్శనము *

కీ. శే. మహామహోపాధ్యాయ వేంకటరాయశాస్త్రులుగారు, కళాప్రపూర్ణ

ఉ. ఎవ్వఁడు నిర్గుణుం డగు న
హీనశుభాచ్ఛగుణ ప్రశస్తుఁడై
యెవ్వఁ డదృశ్యమూర్తి యగు
సృష్టితవస్తు నితాంతవాసియై
యెవ్వఁ డనాద్యనాముఁ డగు
ఘృష్టితసృష్టిశుభాద్య నాముఁడై
యవ్విభు నాశ్రితార్తిపరి
హర్తను గొల్చెద మోక్షభిక్షకై.

(౧) ఆహీన; (౨) అచ్ఛ—పూ. అనచ్ఛమేని శుభ మెట్లు? 'శుభ' మనుటచే అచ్ఛత్వము లభించుచున్నది. (3) మూర్తి—మూర్తి కలదని యర్థ మగుచున్నది. సృష్ట వస్తువులయందు మూర్తి గలిగియే యున్నాఁడని యూఁ తోఁచుచున్నది. ఈపద మెత్తివేయునగు. (ర) నితాంత—పూరణము. ఎన్నిటియందునని అర్థమేని 'సర్వవస్తు'అనుట సరి. (౫) తృతీయపాదము ప్రలపితము. అనాద్యుఁడని బ్రహ్మము నకుఁ బేరు గాదు. ఆద్యమ్—ఆదౌభవమాద్యమ్—తొలి నంటుఁది. సకలమునకును ముందు ఆదియందు బ్రహ్మమే గదా యుండినది. కావున దానిని విశేషణములచేఁ జెప్పినను ఆద్యమనఁదగును గాని అనాద్యమనఁదగదు. శబ్దార్థము లెఱుఁగక ఈకవి 'అనాది' అనునర్థమున 'అనాద్య'మని ప్రయోగించికొని యుండఁబోలును (౬) సృష్టిత—ఈరూపమును రక్షింపుటకయి సృష్టిశబ్దముపయి 'తత్కరోతి' అనునర్థమున 'ణిచ్చు' చేర్చి, అపయి క్తప్రత్యయమును కూర్చినను సృష్టిత యను రూపము ధాత్వర్థోప సంగృహీత కర్మంబగుటచే నకర్మకధాతువై కర్మను చెప్పఁజాలక 'వస్తు'వునకు విశేషణము కాఁజేరదు. 'ఆచారార్థక్విప్పు' చేర్చి అటుపయి 'క్తాంతము' చేయుటకుఁ దగిన ఆచారార్థము పొసఁగనందున ఈశబ్దము పనికిరాదు. ఇది 'సృష్టించు'అను తెనుఁగు నామధాతువుంబట్టి అది నామధాతువని యెఱుంగక, రంజించు-రంజితము, ఘటించు-ఘటితము, గుణించు-గుణితము, గణించు-గణితము—ఈమర్యాదను కల్పించిన యపభ్రంశమయి యుండనోపు. (౭) ఘృష్టిత...నాముఁడై—ఇదియు సృష్టితవంటి క్తాంతమా? లేక ఘృష్టి యనఁగా వరాహము గావున వరాహత యని భావార్థక తల్ప్రత్యయాంతమా? ఈ రెండవపక్షమున అర్థసమన్వయ మెట్లు? వరాహావతారము ఆద్యము గాదుగదా! 'శుభాద్యనాముఁడై' అనుచో 'అది + అనాముఁడై' యని ఛేదమా? లేక 'ఆద్య + నాముఁడై' యనియా? ఈ ప్రయోగము బ్రహ్మైకవేద్యముగానున్నది.

తే. గీ. అధికవిస్తీర్ణ భాషామహార్ణవమునఁ
గడుపు నిండంగ సారోదకములు త్రావి
వసుమతీజన చాతక ప్రకరములను
దనివి నొందించు కవినీరదములఁ దలఁతు.

మేఘములు చాతకములను దనుపుట ఉదకముల నిచ్చుటచేఁగాని త్రాగుటచేఁ గాదు. కవులును లోకులం దనుపుట గ్రంథముల రచించుటచేఁ గాని చదువుట చేఁ గాదు.

తే. గీ. ఆది నొక్కండు మూర్తిత్రయంబు నేయ
నతని నందురుగా త్రిమూర్త్యాత్మకుఁ డని

---

* ఆంధ్రముద్రారాక్షసము (కీ. శే.) శ్రీ సుసర్ల అనంతరామయ విరచితము. ఇంటర్మీడియటు పరీక్షా పాఠ్య గ్రంథము. కళాప్రపూర్ణుల యీవిమర్శనము నిండుగ నొక్కయంకమునకే లభింపలేదు. ఉపలబ్ధమైన యీయేక దేశమునను ఈసంచికయందు కేవలము పద్యములపై విమర్శనము మాత్రమే ప్రకటించుచున్నాము. శేషము రానున్న సంచికయందు. —సం. భారతి.

కాళిదాసుఁడు సృష్టించెఁ గా త్రయంబు
నాతనికిఁ జెల్ల దే త్రిమూర్త్యాత్మకాఖ్య!

ముద్రారాక్షస కర్తను విశాఖదత్తుని ఈ గ్రంథమున నెచటను ప్రశంసింపక, అప్రసక్తముగా కాళిదాసుం బొగడుట యుక్తము గాదు.

సీ. ధరణిపైఁ దామరతంపరలై కడు
వ్యాపించి కాసారపంక్తి దుగ్ధ
నీరధి యెవ్వాని నిండుచందురుఁబోలెఁ
గని తాఁ గృతార్థతఁ గాంచి వెలసె
నవనిపాలోత్పలతతులు దారుఁడై
మెప్పొందుచు ప్రభు వితతి వలనఁ
బ్రజల నేలెడుగురు రాజాఖ్యచిరకీర్తి
కడుపార శోభను గన్నతండ్రి
తేజరిల్లెడుఁ గమలాసతీసుగర్భ
శుక్తిముక్తాఫలంబు విశుద్ధకీర్తి
యతఁడు శ్రీశ్రీనివాసరాయండు, విహిత
వర్ణపద్మాకరోదయభానుఁ డగుచు.

(౧) భూమిమీఁద వారధి వ్యాపించినం బ్రళయమే గదా; లోకనాశమే గదా! (౨) ప్రజల నేలెడు ....గన్నతండ్రి—ఇది మనుచరిత్రలోని సీసపాదంపు ననుకరణము. "కలశపాథోరాశి గర్భవీచిమతల్లి కడుపార నెవ్వానిఁ గన్నతల్లి." (౩) అతఁడు శ్రీశ్రీనివాసరాయండు etc.—ఇది "అతఁడు చెలువొందు మధుకైటభారిమఱఁది etc." అను పూర్వోక్త సీసగీతమున కనుకరణము.

సీ. అటుమాపములఁ బెంచు నుడువదియేఁడుల
స్నేహంబుఁ గూర్చి నీ చెలిమికాఁడు
తనప్రాణబంధు లందఱయందు లేనట్టి
ప్రేమంబు జూపె నీ ప్రియహితుండు
తాయూరు విడిచి యేఁ జేగఁ దఁడుకొనఁ
బోనీక యాగె నీ పుణ్యతముఁడు
నాయూరికార్తె నెన్నండైనఁ దెలుపుచో
వచ్చు మాన్పుచు ప్రీతి పన్నతండు
ఇట్టిఁడట్టిఁడనుచు నేతెఱఁగునన్నసొ,
యేకగర్భజనితుఁడైన నిట్టిప్రేమ
నెట్టి ప్రాణసఖుఁడునైన నిట్టిచెలిమిఁ
గూర్పఁ గాఁజాలఁడనుచు దనుకొనఁగవచ్చు.

(౧) తన ప్రాణబంధు లందఱ యందు లేనట్టి స్నేహంబు—స్నేహంబు లేనియెడల ప్రాణబంధువులెట్లు?

క. ఎయ్యెడ రాజసుపోంగ్రిం,
బెయ్యెడనీ చెన్నవగరమిటు గూడితి మే
మియ్యెడ సముద్రలవణము
నయ్యడవియుసిరిగకాయ యందము దోఁపన్.

(౧) సముద్రలవణము నయ్యడవి యుసిరిగకాయ యందము — లవణ శబ్దమునకు దేనితో నన్వయము? 'కాయ యందము' అను షష్ఠీ సమాసములో కాయ యున్నది. దానితో 'లవణము' అన్వయింపదు. మఱి దీని గతి ఏమి?

చ. తల నల ధన్య యెవ్వతె ? సు
ధాకరరేఖ ; మహిం వదాఖ్య నా
పాలఁతుక యొప్పునా ? యవును
మున్నె యెటింకియు నేల విస్మృతుల్ ?
పలుక సుధాంశుఁ గూర్చి యల
భామను జెల్వడి ; యింద్రు నోల్ల వా
చెలి విజయుం గనుంగొనుము
చేడియ ! నీవె యెటింగా దంచు నా
వలిమల పట్టి యొద్ద నల
జాహ్నవి దాఁచఁ దలంచి యిట్టి భా
షలు పచరించు శంకరుని
శౌర్యము మిమ్మనయంబు నోముతన్.

(౧) ఎవ్వతె—ఎవ్వతె యని స్త్రీని గూర్చి యడిగిన ప్రశ్నకు రేఖయని యస్త్రీని ఉత్తర మిచ్చుట యందము గాదు, మందమ. (౨) 'పాలఁతుక యొప్పునా' అని స్త్రీనిగూర్చియే ప్రశ్నను రూఢిచేసినపుడును 'అవును' అని సుధాకరరేఖ స్త్రీయేయని యుత్తర మొసంగుట మందతరము. (౩) మహిం—పాదపూరణము. మున్నె—యతిపూరణము. (౪)ఏల విస్మృతుల్—

చిరకాలమునుండి బాధించుచున్న మూత్రవ్యాధులకును (గనేరియా) వ్యాధికిని క్రొత్తగాకనిపెట్టబడు దివ్యౌషధము.

గనోకిల్లర్ (రిజిష్టర్డు)

ఈయౌషధము శ్రేష్ఠతమము. ఇంగ్లీషుమందులను దేశీయములగు ఔషధములను పుచ్చుకొనినను గుణము కలుగనియడలను, యింజక్షనులవలనను వాక్సినులవలననుగూడ లాభము లేకపోయినయడలను కడపటిప్రయత్నముగా మా గనోకిల్లరునుగూడ పుచ్చుకొనిచూడుడు. పెక్కు-యేండ్లనుండియున్నను లేక క్రొత్తగా కలిగినను ఏరకము లేగసంకటమైనను మరెట్టి మూత్రవ్యాధులనైనను స్త్రీలకైనను పురుషులకైనను గనోకిల్లరు తప్పక కుదుర్చును. మూత్రము ఝూరీగా వెడలును. మూత్రముపోవుచున్నపుడును కలుగుమంట తగ్గిపోవును. మూత్రనాళము నందలి వాపు తీసిపోవును. లేగవ్యాధి (గనోకోకసు) వలన మూత్రము బొట్లుగా పడుట, మేహరోగమువలన మూత్రద్వారమునుండిపోవు తెలుపు, యూరెత్రిటిసు, ప్రోస్టాటిటిసు, సిస్టిటిసు, లుకోరియా, మున్నగువ్యాధులన్నియును స్త్రీలకును పురుషులకునుగూడ గనోకిల్లరువలన కుదురును. వీర్యము (సెమను) పోవుట, స్త్రీలు గర్భవతులుగానున్నపుడు కలుగు మూత్రవ్యాధులు మున్నగునవిగూడ దీనివలన కుదురును. 50 మాత్రలుగల సీసా ఖరీదు రు. 3-0-0 వీ. పీ. చార్జి ప్రత్యేకము. ఒక్కసారి 3 సీసాలు తెప్పించుకొనిన వీ. పీ. చార్జి మేమే భరించెదము.

అడ్రసు:—డాక్టర్ డి. యన్. జస్సాని, 137 కికావీధి, గులాల్ వాడి, బొంబాయి 4.

Tel. Add. "GONOKILLER" Dr. D. N. JASAN1, 137 Kika Street, Gulalvadi, Bomday, 4.

మద్రాసు సిటి ఏజెంట్లు దాదా అండు కంపెనీ, 52, నైనియప్పనాయకవీధి, మదరాసు.

స్వల్పధర ! ఫల మధికము !! పూర్తి తృప్తి!!!

100 కి 100 గురు సంతృప్తిచెందియున్నారు

లోకామయహర కస్తూరి మాత్రలు

పిల్లలుమొదలు ముసలివారివరకు అందరి మందము, మలబద్ధము, పడిసెము, దగ్గు, గూరలు, శీతలముచే కాళ్లులాగుట, కడుపుబ్బరము, కడుపునొప్పి, పక్క-లయందునొప్పి, ఆహారజీర్ణకాలమంగు తలనొప్పి, చలిజ్వరము, జ్వరము, ప్లేగు, ఇన్ ఫ్లూయంజా ఇంకను అనేకవ్యాధులను గుణపరచును. స్త్రీలు ప్రసవించిననాడు, స్నానమునాడు (కస్తూరికి బదులుగా) ఈ మాత్రలు 4-5 ను, 2-3 తమలపాకులలో నమలి మ్రింగవలెను. సాంక్రామికరోగులతో నుండవలసినవారు, దినము 1-2 మాత్రలను సేవించిన ఆరోగ్యదృఢాంగు లగుదురు. ఈమాత్రలసీసాతోగల అనుపానపత్రమును చూడుడు. 300 మాత్రలు గల సీసా 1 కి 4 అణాలచొప్పున ప్రతిషాపులోపలను దొరకును. పోస్టుమూలకముగా 6 సీసాలు రు.1-8-0, 12 సీసాలు రు. 2-12-0, 25 సీసాలు రు. 5-8-0.

సారస్వతాసవం:—మెదడుకు బలమును కలిగించి, జ్ఞాపకశక్తిని వృద్ధిచేయును గావున, మెదడు దుర్బలమువలన గలిగియుండు సమస్తవ్యాధులను పరిహరించి నరములకు మంచిత్రాణను, రక్తవృద్ధిని కలుగజేయును. సంగీతపాఠకుల కంఠస్వరమునకు మృదుమధురత్వము నిచ్చును. పాడను పాడను ఉత్సాహము నింపును. బలహీనులైన స్త్రీలకు నెత్తినడుమ (నెత్తినోరు చాల మెత్తగా వుండుటవలన) మాట్లాడను నడువనుకాని పిల్లలకు సంజీవివంటిది.

6 ఔన్సుల సీసా 1-కి రు. 1-0-0. పోస్టుఖర్చులు ప్రత్యేకము.

శ్రీ సీతారాఘవ వైద్యశాల, మైసూరు.

ఏల 'విస్మృతుల్' అని బహువచనము? (౫) పలుక సుధాంశుఁగూర్చి యాలభామను చెల్వఁడి...ఎటింగెదు— 'నారీం పృచ్ఛామి చేందుం' అని మూలము. 'స్త్రీ నడుగుచున్నాను, చంద్రుని గాదు' అని యర్థము. 'కథయతు విజయా న ప్రమాణం యదీందుః' అని మూలము. 'చంద్రుని నమ్మకేని విజయ చెప్పును గాక!' అని యర్థము ఈ రెండు వాక్యములు నిట్లు తృతీయ చతుర్థపాదములుగా భ్రష్టీకరింపఁబడినవి. 'కనుంగొనుము'— చూడుమని సహజమయిన యర్థము. అడుగుమని గోదావరీ వ్యవహారమున నొక యర్థము. అగోదావరీయుల కిది తెల్లము గాదు. (౬) విజయా— "(a)Name of Durga; (b) Name of one of her female attendants. Mu. 1. 1." Apte. ఇందువలన విజయ యనునది దేవికి చేటి గాని చెలి గాదని స్పష్టము. ఈ చతుర్థపాదములో లి చెలి గౌరియా, విజయయా? గౌరియే ని, యసంగతముగా 'చేడియ!' యనుచో సంబుద్ధిచిహ్నములు ముద్రించుట యసంగతము. (౭) చలిమల పట్టియొద్ద నలజాహ్నవి దాఁపఁ దలంచి—బద్ధశబ్దస్వారస్యముచేత 'జాహ్నవిని పార్వతికి అప్పగింపఁ దలఁచి' అని అర్థమగును. 'దేవ్యా నిహ్నోతు మిచ్ఛోః' అని మూలము. 'జాహ్నవిని పార్వతికి తెలియనీక దాఁపఁదలఁచి' అని దాని కర్థము. కావున తర్జుమా కేవలము మూలవిరుద్ధము. (౮) ఈ పద్యమున కాఱుపాదములు.

చ. ధర తలక్రిందు లౌనని ప
దంబులు తేలికగానె యానుటన్,
గరములు చాఁచెనేని ద్రిజ
గంబులు దాఁటు నటంచు వంచుటన్,
బరపిన నెల్లవస్తువులు
భస్మము సేయు నటంచుఁ జూపు లం
బరమున నుంచుటం బ్రబల
బాధకు లోనయి దుఃఖ మొందు నా
పురహరు నాట్య మెంతయును
బ్రోచెడు మిమ్ముల నెల్ల వేళలన్.

(౧) తలక్రిందులు— 'అవనతిమ్' అని మూలము. "అవనతిః - Bending, bowing down, stooping; అవనతిమవనేః. Mu. I. 2. 38." Apte. ఇందువలన అవనతి యనఁగా వంగుట గాని తలక్రిందు లౌట గాదని తెల్లము. (౨) చాఁచెనేని— చాఁచెనను ప్రథమ పురుషరూపము ఇచ్చటసరిగాదు. దీనివలన చాఁచినవాఁడు పంచమపాదోక్త పురహరుఁడు గాఁడని అర్థమగును. (౩) త్రిజగంబులు— కర్తగా; కర్మగా? (౪) వంచుటన్— దీనికి కర్మ యేది? 'చాఁచినయెడల త్రిజగములం దాఁటునని కరములను వంచుటచేత' అని చెప్పిన నన్వయ మొండును. (౫, ౬, ౭) అంబరమున నుంచుటన్, ప్రబలబాధకు లోనయి, ఎల్ల వేళలన్— ఈ మూఁడును మూలమున లేవు. తొలిరెండును మూలవిరుద్ధములు. అంబరమున నుంచిన గ్రహనక్షత్రాదులు కాలిపోవా? ప్రబలబాధయేని వృశ్యము చేయనేల? (౮) దుఃఖ మొందు— మూలవిరుద్ధము. 'దుఃఖనృత్యమ్' అనఁగా ప్రయాసతోఁ గూడుకొన్న నృత్యమని యర్థమే కాని దుఃఖ మొందినవాఁడనియు, ఏడ్చినవాఁడనియుఁ గాదు. (౯) పరపిన...నుంచుటన్— మూ. 'దృష్టిం లక్ష్యేషు నోగ్ర జ్వలనకణముచం బధ్నతో దాహభీతేః' = "కాలం వను భయముచే లక్ష్యవస్తువుల మీఁదికి ఉగ్రదృష్టిని నిగుడ్పక" అని యర్థము. (౧౦) ద్వితీయ పాదమందు చాఁచుట ఏలకో? మూలమున 'అభినయతః' అభినయార్థమని తెలుపఁబడియున్నది. అది యిందు త్యజింపఁబడినది. (౧౧) మూ. 'ఇత్యాధారానురోధాత్'— ఇదియు నిందు త్యజింపఁబడినది. (౧౨) ఇది పంచపాది. కవి ఒకపాద మెచ్చు పెట్టుకొనియు మూలమును పూర్ణముగా నిందులకుఁ దెచ్చుకొనలేరకపోయెను. మఱికొంత వదలివేసి నాలుగుపాదములతో నిలుపరాదా! లేక మూలార్థమెల్ల మిగిలియుండుటకు పాదములం బెంచుకొనుచుఁ బోరాదా? ఈ యుభయమధ్యస్థత ఏమి? (౧౩) 'ఎల్ల వేళలన్' అను బహువచన స్వారస్యముచే ప్రాతర్మధ్యాహ్న సాయంసమయము లర్థమా? లేక రేయుంబవలు లర్థమా? లేక అన్నియు నర్థమా? ఈపదమే లేకున్న ఇంతకన్న చక్కఁగ నుండదా!

ఆ. వె. బాలిశుం డొకండు వ్యవసాయ మొనరింపఁ,
బూనుకొన్నఁగూడ భూమి మిగుల
సారవంతమైన సస్యంబు ఫలియించుఁ,
గాని, ఫాలిగుణము గాంచ దెవ్వఁడు,

(౧) .... (౨) పూనుకొన్న — యతిపూరణము. (౩) మిగుల — పాదపూరణము. (౪) కూడక — పూనుకొన్నంగూడఁ బూనుకొనకపోయిన ఫలించుట నిశ్చయమే కదా! పూనుకొన్నప్పటికిని ఫలించునని యనుభవవిరుద్ధమగు నర్థము. (౫) ఎపుడు — ఇది యేల? పాదపూరణము. వ్యావహారిక ధోరణి.

ఆ. వె. ఒకతె జలము దెచ్చె నొక్కతె గంధంబు
నీయఁ, బూలు గ్రుచ్చెఁ దెలివ యొకతె,
కోట గ్రుమ్మ మండ కోలంబకణి యొ
క్కర్తొకరిత యింపు గలుగఁ బాడు.

(౧) పూలు గ్రుచ్చు — 'విచిత్రాః' అనునది త్యజింపఁబడినది. (౨) ఒక్కర్తొకరిత — దంచిన దొకరిత, పాడినది మరియొకరిత యని యిందున్నది. ఇది మూలవిరుద్ధము. మూలమున దంచునదియే కలహుంకారముతో కోఁకటితో పాటు వేయుచున్నదని యున్నది: 'ముసలమీద మిహుంచ పాతకాలే ముహు రనుయాతి కలేన హుంకృతేన' (౩) .... (౪) ఇంపు గలుగఁ బాడు — మూలమందు కల హుంకారము చెప్పఁబడినదే కాని పాటగాదు.

ఆ. వె. చంద్రమండలమ్ము సరభసంబునఁ బూని
పాపి కేతు వకట! పట్టఁ దలఁచె
పూవుఁబోఁడి! రైన బుధయోగ మద్దానిఁ
గాంచుచుంట నద్ది కలుగ దిపుడు.

(౧) చంద్రమండలంబు — 'సంద్రమసం పూర్ణమండలమ్.' ఇందు పూర్ణపదార్థము త్యక్తము. (౨) అద్దాని — దేనిని? చంద్రమండలమునా? అపుడు 'అద్ది' కలుగదు అనఁగా చంద్రమండలము కలుగదని యర్థముగాదా! ఈ 'యద్ది' కి విశేష్యమేమి? చంద్రమండలముకాదేని, పట్టఁదలఁచుటయా, పట్టుటయా? పట్టుటయే. ఈయన్వయము పేఁకలాటగానున్నది.

క. కటకట! నందునివంశము
పటుతర నిజ కోపవహ్ని పాల్సేసిన యా
కుటిలుండు చంద్రగ్రహణం
బిటు సేసెఁ జంద్రగుప్తుఁ డేయని యెంచెన్.

(౧) ఇట — ప్రాసకరణము. (౨) కుటిలుండు ..చంద్రగుప్తుఁడే — చంద్రగుప్తునికే కుటిలుఁడు విశేషణముగాఁ దోఁచును. (౩) చంద్రగ్రహణం బిటు సేసెఁ జంద్రగుప్తుఁడేయని యెంచెన్ — చంద్రగ్రహణమే చంద్రగుప్తుఁడని యెంచెనా? లేక చంద్రగుప్తుఁడని యెంచెనా? చంద్రగుప్తునికి గ్రహణమని యెంచెనని మూలాభిప్రాయము. "చంద్రునికి గ్రహణమని సేసెఁ జంద్రగుప్తునికని యెంచెన్" అను నీరీతిని 'చంద్రునికి చంద్రగుప్తునికి' అని ఏకవిభక్తికముగ నున్నఁగదా మూలార్థమగును. 'చంద్రస్య గ్రహణమితి శ్రుతేః సనామ్నో మౌర్యేన్దోర్ద్విషదభియోగ ఇత్యవైతి'

తే. గీ. మదపుటేనుఁగు నెత్తురు నయిరి గలుగ
పంజ కెంజాయలో నున్న చంద్రుపగిది
నతికయుల్లెడు; హరి యట్టె యావులింప
నెవఁడు కోరలు పెకలింప నేర్చువాఁడు?

(౧) మదపుటేనుగు — మూ. "ఆస్వాదితద్విరదశోణితశోణశోభాం సంధ్యారుణామివ కలాం శశలాంఛనస్య; జృంభావిదారితముఖస్య ముఖాత్ స్ఫురంతీం కో హర్తుమిచ్ఛతి హరేః పరిభూయ దంష్ట్రామ్." దీని యర్థము: 'ఒకసింహము ఏనుఁగులరక్తమును అప్పుడే త్రాగి ఆవులించుచున్నది. ఆరక్తముచేత దానికోఱపల్లు సంధ్యారాగమునందలి చంద్రకళవలె ఎఱ్ఱఁగా వెలుఁగుచున్నది. అట్లావులింతలో నోరు తెఱచుకొనియున్న యా సింహమును ధిక్కరించి దానినోటిలోని యాకోఱను ఎవఁడు పెఱుకఁగోరుచున్నాఁడు.' ఇందు 'నందులు ఏనుఁగులు, సింహము చాణక్యుఁడు, సింహము నోటిలోని కోఱ చాణక్యరక్షకుఁడయిన చంద్రగుప్తుఁడు. ఇప్పుడే నందులంగూల్చి తృప్తుఁడయిన చాణక్యుఁడు మహాసమర్థుఁడు రక్షకుఁడైయుండఁగా ఎవఁడు చంద్రగుప్తుని పట్టువాఁడు' అని భావము. ఈభావముగాని, మూలపదాన్వయముగాని రాయని వారికి గోచరించి నట్లగపడదు. అందులకు జ్ఞాపిక కోఱలు అను బహువచనము. ఒకటియైన చంద్రగుప్తునికిం జెల్లును. పెక్కులయిన ప్రస్తుతమును సూచింప నేరవు. మఱియు నీతర్జుమా అంతయు మూలవిరుద్ధముగా నున్నది.

సీ. శత్రుకాంతల ముఖ చంద్రబింబంబులఁ
గడు శోకధూమంబు కలవమి గుల
నలుపారఁజేసియు నయపవనంబున
మంత్రిభూజముల భస్మంబు చేసి
బంధుమిత్రులు ద్విజవర్గంబు లేకుండ
నందవంశమునకు నాశ మొసఁగి
భస్మంబు సేయంగ వస్తుజాలం బిఁకఁ
గానమి మత్ప్రతాపానలంబు
గీ. విపినమున వహ్ని శమియించు విధము దోఁప,
శాంతభావంబు నొందె నీ చందమునకు
గాని మనమున ఖేదంబు గలిగి కాని
కరముఁ గోపింతు రరులని గాని కాదు.

(౧) శత్రుకాంతల—మూలము: "శ్యామీకృత్యాననేందూ నరియువతిదిశాం సంతతైః శోకధూమైః, కామం మన్త్రిద్రుమేభ్యో నయపవనహృతం మోహభస్మ ప్రకీర్య; దగ్ధ్వా సంభ్రాంత పౌరద్విజగణ రహితాన్ నందవంశప్రరోహాన్, దాహ్యాభావాన్న ఖేదాజ్జ్వలన ఇవ వనే శామ్యతి క్రోధవహ్నిః". (ఇట) శత్రుకాంతలు దిక్కులుగాను, వారి ముఖములు చంద్రులుగాను, శోకము ధూమముగాను, సావయవరూపకముగా వర్ణింపఁబడినవి. ఈవర్ణన క్రోధమును దావానలముగా ఈ శ్లోకమందే చతుర్థపాదమునఁ జేయఁబడ్డ కథ్యంతానుకూలముగా నున్నది. శత్రుస్త్రీముఖ దిశలని యీ తెనుఁగునఁ జెప్పనందున ఈరూపకము నసాంపుపోయినది. (౨) నయపవనంబున మంత్రిభూజముల భస్మంబుచేసి—పవనముచే భస్మముచేసెననుట యసంగతము; అనుభవవిరుద్ధము. లోకములో అగ్నితో భస్మముచేయుదురుగాని గాలితోఁగాదు. మూ: 'మన్త్రిద్రుమేభ్యో నయపవనహృతం మోహభస్మప్రకీర్య'—'నీతి యను గాలిచే తేఁబడిన అజ్ఞానమనెడు బుగ్గిని మంత్రులను చెట్ల పైఁజల్లి' అని అర్థము. 'చాణక్యుఁడు నంద రాజమంత్రులను తనకుతంత్రములు తెలియనీక, నందరక్షణార్థమై వారేమి చేయవలెనో అదియు వారికి తెలియకుండునట్లు తననీతి ప్రయోగముచేత చేసెనని తాత్పర్యము. మఱియు కథలో చాణక్యుఁడు నందరాజులను కూల్చెనుగాని మంత్రులంప లేదు. మంత్రులు రాక్షసాదులు బ్రాహ్మణులు. వారిహననము నెవ్వఁడు నేరకు యత్నింపఁడు. (౩) బంధుమిత్రులు ద్విజవర్గంబులేకుండ నందవంశమునకు నాశమొసఁగి—ఇది కేవలము భ్రష్టము. మూ: "దగ్ధ్వా సంభ్రాంతపౌరద్విజగణరహితాన్ నందవంశప్రరోహాన్." దీనియర్థము: 'దిగులుపడి పౌరులనెడు పక్షిసంఘము లెగిరిపోఁగా మిగిలి నిలిచియున్న నందరాజులనెడు వెదురు మొలకలను కాల్చి' అని. ఇదియు క్రోధము దావాగ్ని యనెడు రూపకమునకు మిగుల ప్రాపకము. దాని నిట్లు 'నాశమొసఁగి'నారు. (౪) 'ప్రతాపానలంబు'—వక్త చాణక్యుఁడు—బ్రాహ్మణుఁడు; నీతిప్రయోక్త. యుద్ధవీరుఁడు గాఁడు; రాజుఁగాఁడు. ఇతనికి ప్రతాపమనుట అసంగతము. మూలమున 'క్రోధవహ్ని' యనియున్నది. (౫) 'ఈ చందమునను—పాదపూరణము. (౬) మనమున ఖేదంబుగలిగి కాని—ఇందు ఈమనము చాణక్యుని మనమని తోఁచును. మూలమున ఖేదము క్రోధవహ్నిదిగా చెప్పబడినది. 'నా కోపాగ్ని దహించుటకు దాహ్యము లేనందున—అనఁగా సర్వమును దగ్ధముచేసివేసినందున మఱి పనిలేక ఆఱెనేకాని అలయికచేత ఆఱినదికాదు. ఇంకను దాహ్యము కలదేని దానిని ఇప్పుడు దహింప సిద్ధముగా నున్నది' అని మూలభావము; నే నలసితిని గానని మూలభావముకాదు. (౭) కరము కోపింతురరులనికాని కాదు—ఇది సొంత కల్పన; మూలమున లేదు. దీనిని మానిన నింతకన్న మేలు. పంచపాదులకు, షట్పాదులను చెప్పుట కేమిన్యాయమో త్రిపాదికి అదేన్యాయము కలుగును. గీతవలన గీతమునకు చెఱుపే కలిగినది. ఎట్లన: అరులు కోపింతురని చాణక్యుడు వెఱచునని శిశువయినను దలఁచునా! గోలీలాడిన నాయన కోపించునని బాలుఁడు భయపడురీతిగా చాణక్యుఁడు అరులు కినియుదురని భయపడుచుండును గాఁబోలు! వారిచిత్తమున కగ్గు సేయ నితఁడు వెఱచునని వారికితఁడు మిత్రమే యగును; వారు నితనికి మిత్రులేయగుదురు. అట్టివారిని అరులనుట ఎట్లు! కావున నీపాదము శిశుజల్పితసరణిం బురణించు చున్నది.

మ. కను నాఁ డాగతిఁ బట్టి నిందు సభలో
నన్ లాగి పోఁ ద్రోయఁ జా

చినవా రందఱు ఓసి కోపియను ఛీ
ఛీ యనుచు లోఁ దిట్టుచుం
గని చింతించిరి ; వారలే యిప్పు డిటం
గన్నారుగా ! యీతనున్
గినుకన్ సింగము కొండనుండి గజముం
గ్రిందం బడం ద్రోయు లా
గున నే నందుని గద్దెనుండి త్వరతోఁ
గూల్పంగ నుత్సాహినై.

(౧) నిండుసభలోనన్—ఇది తప్పు. చాణక్యుని అగ్రభోజనపీఠమునుండి ఈడ్చివేసినట్లు కథలోనున్నది; సభలోనుండి యీడ్చివేసినట్లు లేదు. మూలములో 'అగ్రాసనతః'—'అగ్రాసనమునుండి' అనియున్నది. అనువాదకులు దానినివదలినారు. అయ్యగ్రాసనమే అగ్రభోజనపీఠము. కథ చూచుకొనరు. కథను తెలుపునదైనయగ్రాసనకథనమును మాని రాయనివారు అందులకై పాదమున 'ఆగతిన్' పట్టి, 'పోఁద్రోయు' అను పదముల భరితముచేసినారు. (౨) 'అవశమ్'—'అసహాయుఁడనైననన్ను' అని భావము. దానిం ద్యజించినారు. దానికిని పూర్వోక్తమే ప్రతినిధి. (౩) చూచినవారందఱు...కని చింతించిరి—'చూచిన' పదముండఁగా పైఁగా 'కని' పదమేల? (౪) ఓసియును—'యును' పదము నెత్తివేయవలెను. 'ఓసియును....లోఁ దిట్టుచున్' అనుటచే ఓడనియెడల తప్పక లోఁ దిట్టుదురని గమ్యమగును. అట్లు చేయుదురనుట యసంగతము; ఓడరేని బహిరంగముగనే తిట్టుదురు. 'యును' పదము నెత్తివేసికొనిన ఈ యసంగతార్థస్ఫూర్తి యడఁగి ఆ సంగతార్థ స్ఫూర్తి కలుగును. (౫) ఛీ ఛీ!—వా రింత ఒత్తియుండి రేని వీనికిం దెలిసియే యుండును. ఈ దేశ్యము నిట్లనాంధ్రగ్రన్థయుక్తముగాఁ జెప్పినందులకు ఫలమేమి? వీనికిఁ దెలియుటయే? లోఁదిట్టినవారింగావున 'ఛీ! ఛీ!' అనుటయే యుక్తము. (౬) కినుకన్, త్వరతో, ఉత్సాహినై—ఇవి నిర్మూలములు. పాదపూరణార్థము పొత్తములు. (౭) ఇందు త్యక్తము లెవ్వియన: ముఖైః అనన్తైః (ముగములువంటి). కొండనుండి—(అద్రి) శిఖరాత్. (గజమున్) (౮) దేవ్ద్రిమ్, సాహ్వయమ్ (౯) లాగి—ఈయర్థమున నిట చప్పని వ్యావహారికపదము.

(౧౦) కినుకన్—కినుక (కోపము) సింగమునకా తనకా? (౧౧) ఉత్సాహినై—ఈమాట యిచట భావాభాసకరము. (౧౨) పంచపాది. అయిదుపాదములు కొనియు కథకు, అర్థపుష్టికి వలసినపదములను ఏడిటిని విడిచిపెట్టినారు.

ఉ. నందుల నందఱిం దునిమి
నాటితి లక్ష్మిని జంద్రగుప్తునం
దము మీఁదఁ బద్మము జ
లాశయమందునఁ బోలె స్థైర్యముం
బొందఁగ ; పంచినాఁడ ఫల
ము ల్సరిగాఁ గని యిర్వురందు, నా
నందునియందుఁ గోపమును
నా ప్రియశిష్యునియందుఁ బ్రేమయున్.

(౧) అందఱిన్—తొమ్మండుగురిని అని మూలమునన్నది. (౨) నందులన్—మూలమున భూదేవికి హృద్రోగము వంటి వారయిన అని నందుల కుపమానమున్నది. అనువాదకులు దానిని వదలినారు. (౩) పద్మము—పద్మము నాటుట యెట్లు? చచ్చిన వానిని పాఁతినట్లు పాఁతుటయా? పద్మము త్రుంచినపుడే చచ్చును. దానిని నాటి యది బ్రతుకుటయెట్లు? మూలమున 'నళినీ' అని తామరతీగ చెప్పఁబడినది. తీగను దుంపతో తెచ్చి నాటిన నది బ్రతుకును. మఱియు ఆ స్త్రీలింగము ఉపమేయమయిన లక్ష్మితో సామ్యార్థము ఎంత యొప్పిదముగా నున్నదో చూడుఁడు. పద్మమనుటచే ఆసామ్యమును చెఱచుటయే గాక అసంభవమునుగూడ పలికినారు. (౪) ఫలముల్—ఏఁ ఫలములు? మూలమున కోపప్రీతులయొక్క ఫలములు అని యున్నది; ఇందు తద్విసంవాదముగా. (౫) కోపమును ప్రేమయును అనుటచే కోపప్రీతులే ఫలములని వర్ణితమైయున్నది. (౬) అన్వయము — 'అందముమీఁద': ఇది దేనికి చెందును? లక్ష్మికా? పద్మమునకా? (౭) స్థైర్యముఁ బొందఁగ — ఇది నాటుటకు విశేషణము; మిగుల వ్యవహితము. పై సెమికోలను లేనియెడల ఇది ధోరణ్యనుసారముగా పంచుటకు విశేషణమగును. వక్తవ్యార్థ బోధకముగా శబ్దప్రయోగము చేసికొనలయఁ

గాని అచ్చుచిహ్నములం భిక్షించుటయు శ్లోకప్రయోగ లాలిత్యమా?(౮)'అభియుక్తేన మనసా'—దీనిని వదలినారు.

ఉ. అరయఁగ విత్తవంతుఁడగు
 నట్టినరేంద్రుని జేరియుందు రెం
దఱో ; పతి విత్తహీనుఁ డయి
 నం దను కెప్పుడో కల్గు నంచుఁ బా
యక ; పతి సెల్లిన స్వీడుప
 రాకులము న్మది దేనిఁ గోరియో!
యరుదుగ ! నిన్నుఁ బోలెడు మ
 హాత్ములు భూతలమందు రాక్షసా!

(౧) చేరియుందురు—'అర్థతః'—ధనముకొఱకు అని మూలము త్యక్తము. (౨) విత్తహీనుఁడయినన్—ఇదితప్పు. 'విపత్తిషు'—అపాయములలో పడియుండిన అని మూలము. 'తను కెప్పుడో కల్గునంగు'—ఇదియును దప్పు. 'పునస్సప్రతిష్ఠాశయా'—మరల నతనికి రాజ్యము వచ్చునను ప్రత్యాశచేత అని మూలార్థము. (౩) 'మది దేనిఁగోరియో'—ఇది అమూలకము. కారణము తెలియలేదని దీనికి భావము. కారణము మూలమునఁ జెప్పఁబడియున్నది. 'పూర్వసుకృతాసంగేన నిస్సంగయాభక్త్యా'—పూర్వము,అనఁగా ఆప్రభువు బ్రతికియున్నప్పుడు,అతనుచేసిన మేలును స్మరించి అతనియందు ఇప్పుడు ఫలప్రత్యాశ లేనిభక్తిచేత—అని మూలార్థము. ఈభాగము మిక్కిలి ప్రధానమయినది. దీనిని వీరు వదలి 'దేనిఁగోరియో' అని తెలిగించినారు. ఏదేని కోరిక గలిగి భర్తృకుల పక్షపాతము పూనినచో ఆ మంత్రియందు గొప్పతనమేమున్నది?

ఉ. స్వామికిఁ గూర్చువాఁ డయినఁ
 బ్రజ్ఞ యొకింతయు లేకయున్నచో
నేమి ప్రయోజనం బగును ?
 ఎంతయుఁ బ్రజ్ఞను గల్గియుండియున్
స్వామికిఁ గూర్పఁడేని వృథ
 భక్తియుఁ బ్రజ్ఞయుఁ గల్గువాఁడె పో
యీమహి భృత్యనామమున
 కెంతయు నర్హుఁడు;భృత్యుఁ డయ్యుఁ దా
 నీమహనీయసద్గుణము
 లేవియుఁ జెందఁడ, జాయ నాఁ దగున్.

(౧) లేక యున్నచోన్ — ఎవరికి ? (౨) లేకయున్నచోన్—లేనిచోన్ అనుటకు వ్యర్థము. (౩) ఒకింతయు...... ఇది మూలమున లేదు; అప్రయోజకము. (౪) ఏమి ప్రయోజనంబగును?—ఎవరికి? (౫) ప్రజ్ఞ యొకింతయు—ఇందు ప్రజ్ఞాహీనతను మాత్రము చెప్పినారు. మూలమున 'కాతరేణ' అని విక్రమహీనతనుకూడ చెప్పినారు. (౬) ప్రజ్ఞనుగల్గి—ఇందు ప్రజ్ఞనుమాత్రమే చెప్పినారు. మూలమున విక్రమముగూడఁ జెప్పఁబడియున్నది. (౭) ఎంతయు—ఇదియుమూలకము. (౮) భక్తియుఁ బ్రజ్ఞయు—ఇచటను మూలమున విక్రమము గూడఁ జెప్పఁబడినది. (౯) ఈమహి—యతిప్రాసపూరణము. (౧౦) ఎంతయు—అమూలకము; యతిపూరణము. (౧౧) మహనీయ సద్గుణములు—మహనీయ=సత్; ఈ రెంట నొకటిమానఁదగు. (౧౨) చెందఁడ—చెందఁడేని అని యుండవలయును. (౧౩) జాయ—ఎవరికి? (౧౪) భృత్యనామమున కెంతయు నర్హుఁడు—మూలము:'భూతయేశభృత్యాన్నృపతేః'—అభృత్యులవలన రాజునకు భూతి అనఁగా ఐశ్వర్యము కలుగును—అని యున్నది. దానిని వీరు ఇట్లు మందీకరించినారు. (౧౫) జాయనాఁదగున్—ఇచట మూలములో'సంపత్సుచాపత్సుచ'సంపదలయందును ఆపదలయందును అనియున్నది. ఈచెడఁద మనకేల యని వదలినారు. (౧౬) ఇది పంచపాది. ఏల మతియొక పుంజీపాదములయిన వేసుకొని వదలినవారి భావమును తూర్పారపట్టినట్లు చెప్పకొని పోవుచుండరాదు? త్యక్తములు ౬.

క. మనుజేంద్రుఁడును గజేంద్రుఁడు
 ననయము చింతించుచుండు రాహారంబున్
 గొనవలె దమకుం దామని,
 పనివిడి తముఁ గొల్చు భృత్యవర్గము లుండన్.

ఈపద్య మధ్వాన్నముగా నున్నది. మూలము:

"స్వయ మాహృత్య భుంజానా
బలినోఽపి స్వభావతః;

గజేన్ద్రాశ్చ నరేన్ద్రాశ్చ
ప్రాయః సీదన్తి దుఃఖితాః."

భావము:—'స్వభావముచే బలాఢ్యుఁడయ్యును తాని సంపాదించుకొని యనుభవించు రాజును, అట్లే స్వభావముచేబలాఢ్యమయ్యును తానేఆహారము సంపాదించుకొని భుజించుగజమును ప్రాయికముగా దుఃఖముచే నవసిపోవును'—దీనికిని పద్యమునకును సంబంధము స్వల్పము; విసంవాద మధికము.

క. కమలము మిక్కిలి సౌంద
ర్యము గలదియె యైన దాని యంతఃకరణం
బు మిగుల నీచం బయినది
యమలుండగు చంద్రుఁ డిట్టు నా కాకున్నన్.

(౧) 'మనోహరాణామపి' యనుటకు 'మిక్కిలి సౌందర్యము గలదియె యైన' అని—తెనుఁగు దీర్ఘముగా నున్నది. (౨) మిక్కిలి—పాదపూరణము. (౩) మిగుల, అయినది—పాదపూరణములు. (౪) దానియంతఃకరణంబు మిగుల నీచంబయినది—ఇందులకు మూలము 'రూపాద్విసంవదతి శీలమ్'—'రూపమునకు విపరీతముగా నున్నది నడువడి' అని. ఈతర్జుమాపంక్తికిని మూలపంక్తికిని సామ్యము తక్కువ. (౫) ఇట్టు నా—కమలము ఇట్టనుట ప్రల్లదము. కమలమునకు వాగింద్రియ మెక్కడిది? అట్టిట్టుట నిజమే అని యొప్పుకొందముగాక, అప్పటికయినను అది అనువాదకుల కెట్లు తెలిసినది? మూలము: 'యానిచంద్రేవిరుద్ధానిʼ- వీవి చంద్రునియందువిరుద్ధములో అనియున్నదిగాని ఇట్లు గిట్లు ఏమియు లేవు. (౬) అమలుండగు-మూలము: 'సంపూర్ణమండలేఽపి'—పూర్ణమండలముగలవాఁడయినను అని. చంద్రపరమున మండలశబ్దమునకు బింబపరముగాను, చంద్రగుప్తపరమున ద్వాదశరాజకమండలపరముగాను ప్రయోగము. వీరు ఈవిశేషణమును 'అమలుండగు'అని చప్పఁజేసినారు. ఇందు వక్త చారుఁడు. చంద్రగుప్తుని నందపరక్తులగు జనులంగనిపెట్టి ఇవని యాశ్లోకముచే సూచించుచున్నాఁడు. కమలములచే కైకసురక్తులవలె నటించుచు లోలోపల చంద్రగుప్తునిపై కుట్రలుచేయుచుండు జనులు సూచింపఁబడుచున్నారు. (౭)వచనములో కమలములు అని బహువచనముగా ఆరంభించి పిమ్మట పద్యములో ఏకవచనీకరించుట అందముగాదు. ఈఏకవచనము అపరక్తప్రజలు అనుస్ఫూర్తికి అనుకూలముగాను. బహువచన మనుకూలము.

శా. కౌలూతుం డలచిత్రవర్మ ధరణీ
కాంతుండు ; కాశ్మీరభూ
పాలుం డౌ వల పుష్కరాక్షుఁడును; నా
పై నాన్నృసింహుండు; శా
ర్వాలంకారుఁడు సింధుసేనుఁడును; మే
ఘాఖ్యుండు; నా నేపురన్
నా లేఖ న్లిఖియించెదం దుడిచి పో
నా చిత్రగుప్తుం డిటన్?

(౧) ధరణీకాంతుండు — యతిపూరణము. (౨) నాపై — నాపైకి బదులుగా మూలమున 'మలయనరపతిస్సింహనాదః' — మలయరాజు సింహము యొక్కనాదమువంటి నాదము గలవాఁడు— అని నృసింహునికి విశేషణము వేసినారు. దానికి బదులు ఈనాపై. (౩) సింధుసేనుండు-(సింగుషేణుఁడు)సింధు దేశపురాజనిమూలమున. (౪) మేఘాఖ్యుండు—ఇతనికి మూలమున 'పంచమః పృథుతురగబలః పారసీకాధిరాజః' — అయిదవవాఁడు విస్తారము గుఱ్ఱపుదండుగలవాఁడు పారసీక దేశపురాజు అని విశేషణము లున్నవి. అవియెల్ల నిందుత్యక్తములు. (౫) ఇటన్—అంత్యపూరణము.

క. కడు నిరపరాధికైనన్,
వోడిమెడఁ జాణక్యుఁ జూడఁ బోవఁగ భీతుల్
గడు నపరాధిని నే నీ,
యెడ నాతనిఁ జూడ నెట్టు లేగెదు వాఁడన్?

(౧) కడు — ప్రాస పూరణము. (౨) భీతుల్—ఈ బహువచనము నాండీపద్యములోని 'విస్మృతుల్' అను బహువచనము వంటిది. (౩) ఈయెడ—ప్రాసపూరణము. (౪) ఎట్టు లేగెదువాడన్, (౫) చూడఁబోవఁగ—మూలార్థముఁదెలిపెదు; అంతట నిండలివి బహుదోషములు స్పష్టపదును. 'కరుణాహీనుఁడయినచాణక్యుఁడు ఆకస్మికముగా పిలిపించెనేని నిర్దోషుఁడయిన

తనునికిగూడ భయముకలుగును. సదోషుఁడనైన నామాట చెప్పఁగలయునా?"

క. ఈలుములు బహుళం బన్యోక్,
బరదేశమునందు నిలిచె భామామణియుఙ్
గలచె నహి శిరసుమందుల
కొలకై చనవలె హిమాద్రి కూటంబునకున్.

మూలమున కర్థము: 'వస్తించు చున్న మేఘములగర్జన నెత్తిమీఁద; ప్రియు దూరమందు. ఏమి యిదిసంభవించినది? హిమవంతమున దివ్యౌషధులు. పాము శిరమునఁగూర్చున్నది.

చ. అరయఁ గుశాగ్రబుద్ధులు మ
హాబలవంతులు నైన మంత్రులిం
దఱుఁ జలచిత్త లక్ష్మిఁ దమ
నందునియందటు నిల్పలేకపో
యి రిపుడు చంద్రగుప్తు వరి
యించినయామెను చంద్రునుండి సు
స్థిర మగుకాంతిఁ బోలె విడఁ
దీయఁగఁ జాలుదురే యొకింతయున్?

(౧) కుశాగ్ర బుద్ధులు — 'నయశాలిభిః'— నీతిశాలులు—అని మూలము. మంత్రులకు నీతిపాటవము వక్తవ్య విశేషము. 'కుశాగ్రబుద్ధి' సామాన్యము. నీతిచేతఁగదా వారు లక్ష్మిని రాజునందు నిలుపుదురు. వారు పఠింపవలసిన శాస్త్రమునకును నీతిశాస్త్రమని పేరుగాని కుశాగ్రబుద్ధిశాస్త్రమని గాదు. 'ఆన్వీక్షికీత్రయీవిద్యాదండనీతిశ్చశాశ్వతీ'—కామందకము, 'కామందక నీతిశాస్త్రము'—శుక్రనీతిసారము. 'నేర్పరులైనవారి నీతిస్ఫురణము పరరాజునతనిభూమియు జెలుచున్'—భారతము. రాజనీతి ఇత్యాదులను తెలిసి ఎఱుంగవచ్చును. ౨. బలవంతులు—మూలము 'విక్రాంతులు'అని. విక్రమముచెప్పుటయే శ్రేయము. విక్రమముచేఁ గదా బలమునకు వినియోగము. విక్రమముచే బలము గమ్యముగాని బలముచే విక్రమము గమ్యముగాదు. (౩) మంత్రులు—మూలమున వక్రనాసాది మంత్రులని పేరుచెప్పఁబడియున్నది. నందుఁగూడ పాదములు పెంచియేని రేల చెప్పరాదు? అనావశ్యకమని తలంచిరిగావలయు. (౪) ఇందలు—అమూలకము. అందఱనుట మేలు. (౫) నందుని యందు—'నందుఁడు జీవించియుండఁగా'అని మూలము. ౬. చలచిత్తలక్ష్మి—చలించుచున్నలక్ష్మిని అని మూలము. చలచిత్తయనుట స్వభావానువాదమాత్రవిశ్రాంతమయినం గావచ్చును. చలించుచున్న యనుటచే రాజ్యము నందుని యందు స్థిరముగ నెలకొనలేదనియు, శత్రువుల యభియోగము వలుదలు కలుగుచుండెనని భావము. (౭) ఉత్తరార్థము కేవలము మూలవిరుద్ధము. ఆ వక్రనాసాది మంత్రులే చంద్రగుప్తుని నుండి లక్ష్మిని తొలఁగింపలేరని యిందుఁ జెప్పఁబడియున్నది. మూలమున 'ఆలక్ష్మిని ఇపుడు చంద్రగుప్తునినుండి యెవఁడు వేఱుసేయ నేర్చునని యభిప్రాయము. ఎవఁడు వేఱుసేయ నేర్చు ననఁగా రాక్షస మంత్రి వేఱుసేయ సమర్థుఁడుగాఁడని వక్త్రభిప్రాయము. 'మహాసమర్థులయిన వక్రనాసాది మహామంత్రులే నందరాజు జీవించియున్నప్పుడే సాధింపలేని రాజ్యలక్ష్మిని నందరాజు లేని యీకాలమున యీ సామాన్యమంత్రి రాక్షసుఁడు సాధింపగలఁడా! కొత్తగా సాధింపఁజాలఁడు' అని తారతమ్యనిబద్ధముగా రాక్షసాభియోగనిష్ప్రయోజనతాకథనము. ఇట్టియుత్తరార్థము 'కొంకాయపిచ్చికొండ' న్యాయముననున్నది. (౮) ఉత్తరార్థమున 'ప్రహ్లాదయంతంజగత్'లోకమును సంతోషపెట్టుచున్న, 'ఏకత్వ ముపాగతామ్' (చంద్రగుప్తునితో) నొకటిగా కలసిపోయిన—ఈరెండును సాగవంతములే వ్యక్తములు. ఇందు మొదటివిశేషణముచే రాజ్యస్థైర్యమునకు ముఖ్యకారణమయిన ప్రజానురాగము చెప్పఁబడినది. ప్రజానురాగము లేనందున నందునిరాజ్యము స్థిరపడలేదు. అది కలిగినందున చంద్రగుప్తునిది స్థిరపడెనని భావము. ఐక్యము చెప్పుటచే చంద్రునినుండి వెన్నెలను, సూర్యునుండి తేజమును, అగ్నినుండి వేడిని వేఱుచేయవలని గనట్లు చంద్రగుప్తునుండి రాజ్యలక్ష్మిని తప్పించుట శక్యముగాదని భావము. మూలార్థజ్ఞానముచే తర్జుమా తప్పుటయేగాక సావిశేషణత్యాగముచే అతప్పుతర్జుమాకూడా చప్పఁబడినది.

క. తన ప్రభువునకుం గిట్టని
జనులను విడనాడి యెంతొ సౌఖ్యపడక యీ

క్షుద్రుఁడు శిబిచక్రవర్తిం
దనశరణాగత భరణమువం దలపించుక్.

(౧) విడనాడి — 'పరసంవేదనే' ఇతరులను (ప్రాణి కోటి నున్నా రని) తెలుపుటచే అని మూలము. (౨) ఎంతో సౌఖ్యపడక — 'సులభేష్వర్థలాభేషు' అల్పస్పృహచూటచే సకలములు సులువుగా దొరకుచున్నను అనిమూలము. (౩) ఉత్తరార్థమునకు శిబితప్ప నిట్టి దుష్కరమును మఱియొకఁడు చేయును' అని మూలము. (౪) 'విడనాడి సౌఖ్యపడక' అనుటలో విడనాడె ననియు, అదోషమువలన సౌఖ్యపడలేఁగనియు ఒకయర్థమును, విడనాడలేదనియు విడనాడుటచే రాఁగగిన సుఖములం గోలుపోయెననియొకయర్థమును, రెండుపరస్పరవిరుద్ధార్థములు స్ఫురించుచున్నవి. (౫) మూలమున నిది అప్రస్తుతప్రశంసాలంకారముగా నిరితిన్నది: "పరులనుపట్టి యిచ్చుటచే అర్థములు సులువుగా లభింపనుండఁగా శిబిచక్రవర్తిగాక మఱి ఎవ రీకీర్తిని, ఇట్టిదుష్కరధర్మమును చేయుదురు?" ఈయప్రస్తుతప్రశంస ఎంతబలీయముగా నున్నదో, దాని యీతెనుఁగు పద్యము ప్రస్తుతప్రశంస ఎంతదుర్బలముగా నున్నదో పరికింపుఁడు.

క. తను గాపాడుటకై గద,
తనప్రాణము లిప్పు డితఁడు త్యజియించెడు? నీ
ఘనమిత్రుని విషయంబునఁ
దనప్రాణముమాత్ర మతఁడు దాఁచుకొనెడునా?

(౧) తనుఁ గాపాడుటకై — ఇందలి తనశబ్దము లెవరికిఁ జెల్లునో తెలియుంగుట సులువుగాదు. రాక్షస చందనదాసు లిరువురిలో ఇతనికే ఈతనశబ్దమని నియమ మేర్పడదు. రెండవతనశబ్దము సహజముగా తొలి తన శబ్దారంభసామర్థ్యముచేత రాక్షసునికే చెల్లును. రాక్షసుని ప్రాణములను చందనదాసుఁడు రక్షింపకయున్నాఁడని వాక్యార్థమగును. కథ తెలియక తప్ప దిద్దికొనఁదెలియదు. రాక్షసునికి 'తస్య' అని 'తచ్ఛబ్దంబును, చందనదాసునికి 'అస్య' అని ఇదంశబ్దమును వేర్వేరు సర్వనామములు ప్రయుక్తములగుటచేత మూలమున నీయనర్థము లేదు. (౨) తనుఁగాపాడుకొనుటకై చచ్చుచున్నాఁడనియు అర్థముగాదగును. అనఁగా మహాపరాధులు రాజదండన భయముచే విషభక్షణాద్యుపాయముల నీల్గినట్లు అని భావమగును. ఈపద్యమున గణబంధము తప్ప పద్యమని పించుటకు విశేషము మఱియేమియు లేదు. దీనిని వ్యావహారికశైలిలో గణబంధముతప్పించి వ్రాసెదంగనుడు. అప్పటికి నామాట స్పష్టపడును.

"తన్ను కాపాడడానికోసము తనప్రాణాలు ఇప్పుడితఁడు త్యజిస్తున్నాఁడు. ఈఘనమిత్రుని విషయంలో తనప్రాణము మాత్ర మతఁడు దాఁచుకొంటాఁడా?"

ఉ. పోయినవారు పోయినను
బోఁదగ నెంచెదు వారు నిప్పుడే
పోయినఁ గాని యింద ఱిటు
పోయి రటంచని యెంచ; నందఱుం
బోయినఁ గాని నంశకుల
ముం ధర రూపము మాపినట్టినా
యీయొకచిత్తమున్ ననుఁ ద్య
జింపక నిల్చినఁ జాలు నెప్పుడున్.

(౧) పూర్వార్ధమునకు సహజముగా నగు నర్థము: ఇప్పటికి పోయినవారిని పోయినారని ఇప్పుడు నేనెంచను; పోదలఁచినవారుకూడను పోయిన పిమ్మట నొకటేమాటు పోయిన వారందఱిని ఎంచెదను; పోయినవారుపోయిరని నే చింతిల్లను. ఉన్నవారందఱు పోయినను నేను సరకుసేయను. నేనాళితకములకన్న నెక్కుడుగా కార్యసాధికయైనదియు, నందుల నున్మూలించి తనమహిమను ప్రకటించినదియు నైన నాబుద్ధి మాత్రము నన్ను వదలకున్నఁజాలును.

తే. గీ. మహిని నేక ప్రచారంబు మదబలంబుఁ
దనరు స్వచ్ఛందగతియును దాన మహిమ
గలిగి వనగజపట్టులు మెలఁగునిన్నుఁ
బ్రజ్ఞ మెయిఁ బట్టి నృపులని మంత్రి జేయఁ
జేసెదవో లేదో చూడు సాచివ్య మీవు!

(౧) మహిని—పాద పూరణము (౨) తనరు—పాద పూరణము. (౩) చేసెదవో లేదో చూడు సాచివ్య మీవు— ఇదియాత్మగౌరవము లేని క్షుద్రవైద్యుల [illegible] అమూలకము. ౪. పంచపాది. [illegible]

భట్టబాణుని గృహాగమనము

కోమాండూరు కృష్ణమాచార్యులు గారు

ధౌతాసి ప్రతిమాంబరంబు విగళత్సౌదామనీ దామము
ద్ధూతాంభోధర మండలం బహిమరుద్దుర్వారభాస్వత్కర
స్ఫీతాంభోరుహ షండసంగత రటద్భృంగీసమారబ్ధ సం
గీతం బొప్పె శరత్సమాగమము లక్ష్మీకాంత నిద్రాంతమై.

చాతకలోక భీకరము చంద్రకశూన్య శిఖావళంబు ని
ర్ధూత సురేంద్రకార్ముకము దుర్దినకర్దమమర్దనాతపం
బాతతహంసనారసరవాకుల పాంథ జనంబు యూథికా
వ్రాత సుగంధమారుతము భాసురమయ్యె శరద్దినం బిలన్.

చారుతుషార బింబరుచి సాంద్రములున్ బరిపక్వశాలి కే
దారము లుల్లసత్తరళ తారకపంక్తులు ఫుల్లమల్లికా
హారులు మోదమాన కుముదాకరముల్ శరపుష్పరేణుసం
భార సమీరముల్ వొలిచె భాసురశారద వాసరావళుల్.

అట్టి శారదవేళ రాజాజ్ఞవడసి-బంధుతా దర్శనార్థియై బాణుఁ డరిగె
బ్రహ్మఘోషానునాదిత ప్రాంగణంబు-ప్రీతికూటంబు నిజమనః ప్రియకరంబు.

ధరణీనాయకు కొల్వుకూటమున విద్యావైభవోపార్జిత
స్థిరలక్ష్మీయుతుఁడై కులస్థవిర సంసేవాపరత్వంబునన్
జిరకాలంబున కాత్మభూమి కరుగన్ జిత్తంబు లుప్పొంగఁగాఁ
బరమప్రీతిని వచ్చి బాంధవులు సంభావించి రా బాణునిన్.

కులవృద్ధులకును గురుపద-జలజంబుల కప్పు డతఁడు సాగిలి మ్రొక్కన్
జలజల సమ్మోదాశ్రులు-పులకలు వొడమంగ వృద్ధ భూసురు లతనిన్.

దీవించి కుశల మారసి-లేవంగాఁ దిగిచి కౌఁగిలింపుచు వత్సా
నీవంటివాని కతమున-మావత్సాన్వయము రాజమాన్యం బయ్యెన్.

సేమమె చక్రవర్తికి విశేషములేమి సభాంతరంబునన్
నీమొగ మిన్నినాళ్లు గననేరక కన్నులు వాఁచిపోయెఁ దం
డ్రీ! మముఁజూచు వేడ్కఁ బరమేశ్వరు నానతిఁబూని వచ్చితే
మా మనముల్ ప్రమోదరసమగ్నములయ్యెను వంశభూషణా.

అనుచు గురుజను లగ్గింపనాత్మనలరి-బందుగులు సేయు పూజల నందుకొనుచు
నచటి వారల సేమంబు లరయఁగోరి-పలికె బాణుండు సంభ్రమస్వాంతుఁ డగుచు.

ఇంతకాలము మీరలిందఱు సుఖ మున్నవార లేకద హవ్యవాహనుండు
సప్తజిహ్వాగ్రముల్ చవులూర మంత్రసత్ కృతపురోడాశ సంతతులు గొనున
తోషిత ద్విజచక్రభూషితంబులు మహాధ్వరము లవిఘ్నమై వఱలు నొక్కొ-
ఉచితకాలంబున నుపనీతులై బ్రహ్మచారు లధ్యయనంబు సలుపువారె
జైమినీయాత్తపాదశాస్త్ర ప్రసంగ-మహిపతీరిత భాష్య వాక్యార్థగోష్ఠి
సరసకావ్య సుధారసాస్వాద సరణి-పూర్వమ్ముండినరీతి నిప్పుడును గలదె.

అనుటయు వార లిట్లనిరి:

వైతానవీతిహోత్రన-మేతులమై ప్రీతితోడ మెలఁగుచు విద్యా
చాతుర్యలీలఁ గాల మ-నాతురతం బుచ్చు మా కనామయ మనఘా.

భుజగాధీశ్వర దేహదీర్ఘభుజుఁ డాభూమీశ్వరుం డుర్వరా
ప్రజలన్ బిడ్డలకైవడిన్ మనుపఁ దత్పార్శ్వస్థపీఠంబు వి
ప్ర జనుల్ సంతస మంద నీ వధివసింపన్ మాదృశబ్రాహ్మణ
వ్రజసౌఖ్యంబుల కేకొంత గలుగున్ వత్సాన్వయగ్రామణీ.

శక్తివంచనలేక యైశ్వర్యమునకుఁ - దగినరీతినిఁ గాలంబు దప్పకుండ
విప్రజనమాన్య వైదికవిధుల నెల్ల-నొకవిధంబునఁ దీర్చుచు నుంటిమయ్య.

వరుసన్ వారల సేమ మి ట్లరసి సంభావించుచున్ హర్షభూ
వరునాస్థానములోని వార్తలు నిజాప్తశ్రేణికిన్ దెల్పుచున్
పరమప్రీతిని బాల్యచేష్టితములన్ భావించి భాషింపుచున్
జరిపెన్ బాణుఁడు కొంతప్రొద్దచట విస్రంభానులాపంబులన్.

(ఆంధ్రహర్ష చరిత్రమునుండి)

'ఏకవీర' విమర్శ

టి. కామేశ్వరరావుగారు

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారిచే రచింపబడ్డ 'ఏకవీర' అనే నవల ఆనుధ్య భారతిలో కొన్ని నెలలపాటు ప్రకటింపబడింది. ప్రకటన పూర్తి అవడం చేత అతునక లన్నిటిని కలిపి ఒకే సారి చదివి గుణా గుణాలను తెలుసుకోడాని కవకాశం కలిగింది. (అతున కలను ఎప్పటి కప్పు డెందుచేత చదువుకోకూడదు, అట్లైతే మరి తునకలుగా ప్రకటించు టెవడ మెందుకు, మొదలైన ప్రశ్నలన్నీ వేరేవిషయాలు. ఇక్కడ వాటిని గురించి చర్చ పెట్టుకోలేదు.) శ్రీ సత్యనారాయణగా రిప్పటివరకూ ఆంధ్రలోకానికి గొప్పకవులుగానే పరిచితులు. కాని వారు ఒక్క కవులే కాక గొప్పనవలా కారులని కూడా తెలుసుకోవలసి వుంది.

'ఏకవీర' కొంత చారిత్రకం, కొంత కల్పితం అని గ్రంథకర్త చెప్పివున్నారు. కల్పిత కథకు చారిత్రాంశాలు తోడు. ఈ అంశాలవల్లే కథకు ప్రస్తుత పరిణామం కలిగింది. కల్పిత కథయొక్క విషాదాంతానికి చారిత్రాంశాలే ముఖ్యకారణం. కొంతవరకూ మోదాంతంగా వుండవలసినకథ ఖేదాంత మైపోయింది.

గ్రంథనామం:

ఈకథలో ప్రత్యేకంగా కథానాయకుడనీ, కథానాయిక అనీ యేర్పరచడానికి వీలు లేదు. కుట్టాన్, ఏకవీర, వీరభూపతి, మీనాక్షి—ఈనలుగురు కథలో సమానమైన ప్రాముఖ్యం పొంది వున్నారు. వీరిలో యేవొక్కరు భిన్నస్వభావులై వున్నా, లేక యేవొక్కరు లేకపోయినా కథయొక్క మార్గమే వేరయి పోయేది. కథకు ఏకవీర ఎంత ముఖ్యమో మీనాక్షి అంతే; కుట్టాన్ ఎంత ముఖ్యమో వీరభూపతి అంతే. "ఇది యొక విచిత్రగాథా మంటపము. దీనికి మన మిద్దరము (కుట్టాన్ యేకవీరలు), మీనాక్షి, వీరభూపతులు నాలుగు స్తంభములము." అలాగయితే ఈగ్రంథానికి 'ఏకవీర' అని యెందుచేత పేరుపెట్టబడిందంటే: గ్రంథానికి 'యేకవీర' అనే కాదు, 'మీనాక్షి' అని పెట్టవచ్చు. కాని వారి తాహతులో భేద ముంది. ఏకవీర ఉత్తమ వంశసంజాత. మీనాక్షి సామాన్య వంశంలో పుట్టింది. కథలో యిద్దరూ సమానమైన నడత కలవారుగా వున్నప్పుడు వారిద్దరిలోను యెంచడం వారి అభిజాత్యమును బట్టే. ఇంకా యీనవల పేరు 'కుట్టాన్' లేక 'వీరభూపతి' అని అయినా పెట్టి వుండవచ్చు. కాని 'యేకవీర' అని పెట్టి వుండడానికి కారణం ఆమెను శ్రీ సుందరేశ్వరుడు ఆవేశించి ఒక మహాకార్యం చేయించేడు. అందు వల్లే ఈమె తక్కినవారికంటె భిన్నంగా చూడ తగింది. అందుచేతే యి గ్రంథానికి 'యేకవీ'రని పేరు పెట్ట బడింది.

ఈనలుగురు వ్యక్తులు మహాత్ములు. అవసరమైనప్పుడు జితేంద్రియులు, సంపూర్ణమైన ప్రేమగల వారు, ఏవిషయంలోను ఒకరి కొకరు తీసిపోరు. వీరిలో ఏరకమైన అవగుణాలు లేవు.

ఈకథను యీమాత్రరుగా వికటంగా నడిపినది దుర్విధే కాని యెవ్వరి యొక్క కుంతిత శీలం కాదు. దుర్విధే మిగిలిన కథా పాత్రలచేత ఈరీతిగా చేయించింది. దుర్విధి అని మనం అంటాం, ఆఖరికి ప్రతీది విధి, రాత, ఖర్మం అనేస్తాం. ఆ అర్థంలోనే యిది దుర్విధి అనవలసి వుంది. ఇది ఆధ్యాత్మిక మైన భావం. కాని నిట్టుగా మార్చిన భౌతిక కారణా లేవంటే, హిందూ సంఘంలోని దురాచారాలు. వాటికి తోడు పెద్దలయొక్క మూర్ఖత్వం, పిమ్మట కొన్ని అనివార్య ఘటనలు.

కథాసంగ్రహం:

మధురను ముసలిరాజైన ముత్తుకృష్ణప్ప నాయకుడు పాలిస్తున్నాడు. ఈయన మంత్రులలో ఉదండ సేతుపతి ఒకడు. ఈయన కొడుకే కథానాయకుడు కుట్టాన్.

కట్టాక్‌కు వీరభూపతి అనుఒక మిత్రుడున్నాడు. వీరభూపతి సామాన్య వంశానికి చెందినప్పటికీ కట్టాక్ వీరభూపతులు ప్రాణ స్నేహితులైనారు.

కట్టాక్ మీనాక్షి అనే బాలికను వరించేడు. అతనితండ్రి కీభంగతి తెలిసి కూడా నిర్లక్ష్యం చేసి కట్టాక్‌కు ఏకవీర అనే కన్యను పెండ్లి చేసేడు. కట్టాక్ యొక్క మనోవ్యాధికి మందు లేక పోయింది. అతను ఏకవీరను గాక మీనాక్షినే ప్రేమించేడు.

వీరభూపతి చరిత్ర కూడా కట్టాక్ వంటిదే. అతను యేకవీరను ప్రేమించేడు. కాని తండ్రి ఆజ్ఞను దాటలేక మీనాక్షిని వివాహమాడేడు. మీనాక్షి వీరభూపతిని గాక కట్టాక్‌ను ప్రేమించింది. కాబట్టి ఈ దంపతుల ప్రేమజీవితం పైదంపతులలాగే వుంది. ఇందులోని చిత్ర మేమిటంటే, ఒకరు వలచిన స్త్రీని ఒకరు పెళ్ళి చూడడం. కాని ఈవిషయం పాత్రల్లో ఒకరికొకరికి తెలియదు. అది తెలిసిన విధమే చాలాఘోరమైనది. ఏకవీర చచ్చి పోయింది. వీరభూపతి సన్యాసి యైపోయేడు, కట్టాక్ ఋషి అయినాడు.

పాత్రలు, పాత్రపోషణ:

పైన చెప్పబడినట్లుగా ఈకథలో రెండు జతల ప్రేయసు లున్నారు. ప్రేయసు లనడంకంటే దంపతు లంటే మేలు. ప్రేమ వున్నా లేకపోయినా దంపతులు దంపతులే కదా. కట్టాక్ యేకవీర లొకజత; మీనాక్షి వీరభూపతులు రెండవజత. ఈ రెండుజతల వ్యక్తులందరి జీవితాలు విచిత్రం. విచిత్ర మన్నంతమాత్రాన్ని వినోదం కాదు. తుదకు విషాదమే అయింది. అదెలా గంటే:—

కథానాయకుడైన కట్టాక్ యువకుడు, విద్యాధికుడు, సచ్ఛీలుడు. ఇతను మీనాక్షిని ప్రేమించేడు. అతని ప్రేమతీవ్రత యితనిచేందుకాయ పెట్టిగానున్నాకే ఉన్నాయి. మీనాక్షి తక్కువస్థితి కలవాళ్ళపిల్ల అని కట్టాక్ తండ్రి కట్టాక్‌కు మీనాక్షి నిచ్చి వివాహం చెయ్యనన్నాడు.

కట్టాక్ తనదుఃఖ మంతా తన ప్రియమిత్రుడైన వీరభూపతివద్ద చెప్పుకుని, విలపించి కొంతసుఖమనం పొందుతూవుండేవాడు. కట్టాక్ "నేనే ఒక సామాన్య సంసారములో పుట్టినచో నా కామె యింతదూర మయ్యేడిది కాదు" అన్నాడు. కాని కట్టాక్ పొరపాటుమాట పలికేడు. స్థితిభేదంవల్ల యిటువంటి కష్టాలు తగ్గుతా యనుకొన్నాడు. కాని అట్లు కాదు—అని చెప్పడానికి సామాన్యకుటుంబంలో పుట్టిన వీరభూపతి యొక్క ప్రేమభంగమే నిదర్శనం.

కట్టాక్‌కు మీనాక్షిమీద గల ప్రేమ అతని యేడ్పే చెప్తుతూంది. తాను శాస్త్రీయంగా వివాహమాడినయేకవీరను ప్రేమించలేకపోయేడు. "నేను ప్రేమించిన స్త్రీని విడిచిపెట్టి బలవంతముగా నామెడకు కట్టినస్త్రీనా ప్రేమించవలెను" అని అంటూ తనపెళ్ళినిగురించి "భగవంతుడు కాడు, నాతండ్రి చేసినాడు. భగవంతునియిచ్ఛ లేనిది నాతండ్రి యువతు చేయుటకు" అని తల్లి దగ్గిర కూర్చుని తలపోస్తున్నాడు.

ఇతని తలిదండ్రులు ఇతని వివాహ విషయంలో జోక్యం కలుగజేసుకోకుండా వుంటే యితను సుఖించి వుండేవాడు. కాని అదెలాగు జరుగుతుంది! కట్టాక్ తండ్రి కట్టాక్ ప్రణయాన్ని, వీరభూపతి తండ్రి వీరభూపతి ప్రణయాన్ని దగ్ధంచేసి వాళ్ళ జీవితాలను దుఃఖభూయిష్ఠం చేసేరు.

కట్టాక్ దుఃఖం వచ్చినప్పుడు పసిబిడ్డలాగు ఏడుస్తాడు. ఏమాత్రం ఓర్పులేదు. అంతమాత్రంచేత అతనికి ఉత్తమ గుణాలు లేక పోయే యనుకోరాదు. అతను అధికధైర్యం, అధికపౌరుషం కలవాడు, మహావీరుడు. ఇతనిలోని ప్రత్యేకత యేమిటంటే, తా నెంత ఉద్రేకం కలవాడో అవసరం వచ్చినప్పు డంత జితేంద్రియుడు. అందుచేతనే వీరభూపతి యితన్ని ఋషి అన్నాడు. కట్టాక్ యొక్క ఔన్నత్యం వీరభూపతి గ్రహించి, "ఇతడు దేనికి సమర్థుడు కాడు. ఇతడు తలచుకొనినచో పడిపోయిన విజయ నగర సామ్రాజ్యమును మరల సాధించి మధుర నాయకులచే పాలింపించునేమో" అన్నాడు. ఈవాక్యాలు బూటకాలు కావు. తిరుగ బాటుచే ధ్వంసంకానున్న మధుర రాజ్యాన్ని యితనే రక్షించేడు. ఇంకా

యితని ఔన్నత్య మెలాంటి దంటే, సాధారణంగా ఏమానవుడైనా తాను కట్టుకున్న స్త్రీమీద తనకు ప్రేమ లేనప్పుడు ఆస్త్రీపట్ల భావరహితుడుగా వుండక నిర్దయుడుగా వుంటాడు. కాని కుట్టాన్ అట్టివాడు కాడు. ఏకవీరపట్ల భావరహితుడుగా వుండ ప్రయత్నించేడు కాని నిర్దయుడు మాత్రం కాలేదు.

కుట్టాన్ యొక్క ప్రణయచరిత్ర తెలిసిన వీరభూపతి కుట్టాన్‌తో అతని తొలిప్రేయసిమాట మరిచిపోయి యేకవీరనే గాఢంగా మనస్సార ప్రేమించమని బతిమాలుకున్నాడు. దీనికి కారణం వీరభూపతి యొక్క దయాస్వాంతమే. కుట్టాన్ తాను ప్రేమింప ప్రయత్నిస్తానని మాట యిచ్చేడు.

ఏకవీర అంబాసముద్రాధిపతికూతురు. ఈమె విద్యాధికురాలు, ధర్మప్రవర్తనయం దిష్టం కలది. కాని ఉద్రేకాలకు సులభంగా లోబడిపోతుంది. ఈమెకు నైసర్గికంగా "త్వగింద్రియము యొక్క స్పర్శగుణములో మహాకోమలత్వము, స్వచ్ఛత్వము" కలవు. ఈమహాకోమలత్వ మామె చిన్ననాడెట్లా వుండేదో 79వ పుటలో వర్ణింపబడి వుంది. పయసువాడు ఈమె కోమలత్వంచేతే ఒకమారు చల్లనైన వర్ష బిందువులు మీద రాలగా ఆఆనందాన్ని భరించలేక బాహ్య జ్ఞానాన్ని పోగొట్టుకొంది. మరొకమారు వీరభూపతి పరిష్వంగసుఖాన్ని భరించలేక చైతన్యహీనురాలైంది. తుదకీమెయొక్క కోమలత్వమే ఈమెను నిర్జీవగా చేసింది—అది కుట్టాన్ ఈమెను కౌగిలించుకొన్నప్పుడే తటస్థించింది. ఇట్లీమె నైసర్గికం అద్భుతం. ఇంతకంటె అద్భుతమైనవిషయమేమంటే, జగదీశ్వరుడైన చొక్కనాథుడే ఈమె నావేశించి హిందూమతాన్ని రక్షించేడు.

ఏకవీర మొదట ఒకపురుషుణ్ణి ప్రేమించింది. అతడెవడో ఆమెకు తెలియదు. (అతడు వీరభూపతే.) ప్రేమించిందన్న మాటే గాని ఆప్రేమ గాఢంగా మనస్సులో నిలవలేదు. పైగా ఆమెతండ్రి క్రూరాత్ముడు. వానికి యిటువంటి విలాసాలు పనికిరావు. ప్రణయవిషయాల్లో స్వేచ్ఛ నిచ్చేవాడు కాడు. కాని ఈమాత్రప్రతిబంధకంచేత గాఢమైన ప్రేమ యెప్పుడూ తగ్గిపోదు. అసలు కారణమేమిటంటే: ఆమె ప్రేయసుడు సామాన్యవంశస్థుడు. ఈస్థితిభేదంవల్ల ఆమెకు వానిమీద విశేషంగా ప్రేమ కలుగలేదు. ఈకారణంచేతే ఆమె తన మనస్సును వానినుండి మళ్లించుకొన ప్రయత్నించింది.

కుట్టాన్ యేకవీరలకు వివాహమయింది. ఏకవీర తన మొదటి ప్రణయాధిపతినిగూర్చి యోచనజేస్తూ, "అతనికన్న ముందు యితనిని (కుట్టాన్‌ను) చూచిన యెంత బాగుండేది? ఇప్పుడైన నేమి? ఇతని నైన నకల్మష హృదయముతో సేవించగలను. ఇతనికి నాయందు ప్రేమ లేదు" అని అనుకొంది. పెండ్లిలోనే కుట్టాన్ ప్రేమ ఆమెకు తెలిసి పోయింది.

వీరభూపతి సామాన్యవంశస్థుడు. కుట్టాన్ యొక్క ప్రాణ స్నేహితుడు. ఇతనుకూడ విద్యాధికుడే. తన యిరవైనాలుగో యేట ఒక కన్యను ప్రేమించేడు. ఆమె ఫలానా అని అతనికి తెలియదు. (ఆమె యేకవీర.) కాని ఆమెయందే మనస్సు నిల్పివున్నాడు. "ఆమె నన్ను ప్రేమించినది" అని అతని నమ్మకం. వీరభూపతి తల్లిదండ్రుల కావిషయం తెలిసింది. ఇటువంటిది వద్దని వాళ్లు బతిమాలుకున్నారు వినకపోతే మరణిస్తామన్నారు. అందుచేత వీరభూపతి "తానారీతిని వివాహమాడ" నని తల్లిదండ్రులకు వాగ్దానం చేసేడు. అతని దుఃఖమిలాంటిది. ఈమోస్తరు దుఃఖంచేత అతను చిన్నవయస్సులోనే వేదాంతి అయిపోయేడు. జీవితంలో అతనికి సంతోషం లేకపోయింది. కొంతకాల మయినపిమ్మట అతను నిజంగా వేదాంతి అయి సన్యసించి వెళ్లి పోయేడు.

మరికొన్నాళ్లకు తల్లిదండ్రులతని కొక కన్యను చూసేరు. (ఆకన్య మీనాక్షి, కుట్టాన్ ప్రేమించినకన్య.) పెండ్లిదినం నిశ్చయంచేసేరు. అతను ఆవిషయాన్ని తన స్నేహితుడైన కుట్టాన్‌తో చెప్పేడు. కుట్టాన్ సంతోషించేడు. కుట్టాన్‌కుకూడా ఆకన్య తనప్రేయసి అయిన మీనాక్షి అని తెలియదు.

ఇంక మీనాక్షిచరిత్ర యెటువంటి దంటే: మీనాక్షి కుట్టాన్‌ను ప్రేమించింది. కాని యేమిప్రయోజనం? తల్లి

దం(డ్రు లామెను వీరభూపతి కిచ్చి పెళ్లి చేసేరు. ఆమె వీర భూపతితో తన్ను దాసీగా చూడమంది కాని భార్యగా చూడవద్దని బతిమాలుకొంది. వీరభూపతి ఆమెమనసెరిగి, "నీ వేల యోగినివి కాలే"దన్నాడు. అందుల కామె "నా తల్లిదం(డులు నామాట వినలేదు. పతులైన మీరైన నా మాట వినరాదా? నాకు సంసారవాంఛ లేదు" అంది. ఆసం భాషణలోనే వీరభూపతి "నాస్నేహితుడైన కుట్టాన్" అనడంతోనే మీనాక్షి మెరుపులా మెరిసి అక్కడనుంచి వెళ్లిపోయింది. వీరభూపతి మా(త మామె యేదో పనిమీద వెళ్లిపోయిం దనుకొన్నాడు. ఆటుతర్వాత వీరభూపతి తన భార్యయొక్క (పణయచరి(త యెరిగి వుండడంచేత, అతను తన(పణయచరి(తకూడా ఆమెకు తెలియచెప్పాలని తన(పణయిని రాసినలేఖ, ఆమె యొక్క చి(తపటం మీనాక్షికి చూపించేడు. మీనాక్షి ఆమెపేరు చూసి 'యేకవీర' అని మనస్సులో పల్లించుకొంది. ఈయేకవీర కుట్టాన్ యొక్క భార్యఅని (గహించి ఊరుకుంది కాని వీరభూపతితో చెప్పలేదు.

వీరభూపతి మీనాక్షిని (పేమించేడు. కాని మీనాక్షిమా(తం వీరభూపతిని (పేమించలేదు. అందు చేత ఇప్పటి (పణయంవల్లకూడ అతనికి దుఃఖమే కలిగింది. ఈవిషయం కుట్టాన్ తో చెప్తూవున్నాడు. కుట్టాన్ చాలా విచారించేడు. ఏదో మాటమీదమాట వచ్చి కుట్టాన్ "నీభార్యపేరే"మన్నాడు. "మీనాక్షి"అని వీరభూపతి అన్నాడు. "అమ్మో"అని కుట్టాన్ (కింద పడిపోయేడు. దుఃఖం ఆపుకోలేక అతను తనయింటికి పోయేడు.

మర్నాడు కుట్టాన్ వీరభూపతి యింటికి వచ్చి మీనాక్షికి తనరహస్యాలున్న చందుకాయ పెట్టి, పసుపు, కుం కం, చీర యిచ్చి, వీరభూపతితో తన పూర్వ(పణయాన్ని గురించి చెప్పేడు. వీరభూపతి స్తబ్ధుడై పోయేడు. తనచెలి కాని కింత(దోహం చేసేనుకదా అని అహోరా(తాలు దుఃఖించేడు. కుట్టాన్ మీనాక్షియందు తనకు గల (పేమ అంతా సోదర(పేమగామార్చేసేడు. అది చూసి వీరభూపతి "కుట్టాన్, నీవుబుద్ధిమంతుడవు. నేనింకనూమనుష్యుడనే. (తిమూర్తులకు దాసుడను. ఈశ్వరుడ విట్లనతరించినావు" అని అన్నాడు. మీనాక్షి కూడ కుట్టాన్ ను సోదరుడిగా భావించింది. అంతటితో

కుట్టాన్, యొక్క మీనాక్షియొక్క మనోభారాలు తీరిపోయేయి. కుట్టాన్ కు యేకవీరమీద సంపూర్ణమైన (పేమ కలిగింది. మీనాక్షికి వీరభూపతి మీద నిండు అను రాగం కలిగింది. కాని వీరభూపతి స్థితి యెట్లున్న దంటే: "మీనాక్షి కుట్టాన్ వలచిన స్త్రీ...శారీరకమైన సంయోగము లేకపోయినను వారిరువురు భార్యాభర్తలు. వారి జీవితము లున్నంతవరకు నిది తుడిచి వేయబడునది కాదు" అని తలచేడు. అందుచేత మీనాక్షి కౌగిలిస్తే అతడు శవం వలె వుండేవాడు. ఈమోస్తరుగా మళ్లా మునపటి స్థితి (పారంభమయింది.

కుట్టాన్ ఏకవీరను చూడాలని చాలా తొందర పడ్డాడు. కాని యింతట్లో రామనాథానికి వున్నట్లుగా (పయాణం కమ్మని తం(డిదగ్గరనుంచి వర్తమానం వచ్చింది. అందుచేత అతను తనగృహానికి వెళ్లకుండానే రామ నాథానికి బయలుదేరి పోయేడు. ముసలి రాజుకు జబ్బుగా వుండడంవల్ల కుట్టాన్ తం(డి మధురకు రావలసి వచ్చింది.

కుట్టాన్ యొక్క తం(డి మధురకు వచ్చేడు. ఒక నా రాతడు వీరభూపతి యింట్లో భోజనం చేస్తూవుండగా వీరభూపతి కుట్టాన్ యొక్కచరి(త అంతా సంక్షేపంగా అతనికి తెలియజేసేడు. మీనాక్షిని చూసి, "కన్యా, అన్నకు నామీద యెంత (పేమ యుంచుకొంటిరి" అంది. తనకుమారుని సంసారానికి మంచిరోజులు వచ్చేయని కుట్టాన్ తం(డి సంతోషించి,"ఇప్పుడు కొడుకును,కోడలిని విడిగా వుంచరాదు"అని అనుకొన్నాడు.

ఏకవీరకు మీనాక్షికి స్నేహం (కమ(కమంగా వృద్ధి అయింది. ఇద్దరూ ఒకరి మహలుకు వొకరు వచ్చి పోతూవుండేవారు. "ఆమె (ఏకవీర) రహస్యము (తన భర్తయొక్క (పణయిని అని) తనకు తెలిసి యుండుట చేసి యేకవీర యనిశయేకవిధమైనలోకువ...ఆరహస్యము తెలిసినమీనాక్షికి నేకవీరతో జనవు సహజముగా బుట్టినది. ఈ సంగతి తెలియని యేకవీర కావనపు భాగ మువగతము కాలేదు". మీనాక్షి ఆరహస్యాన్ని యెందుకు దాచి వుంచిందో. వీరభూపతితో గాని, ఏకవీరతో గాని చెప్పి వుంటే కుట్టాన్ తనమీది (పేమ యెలాగైతే సోదర(పే మగా మార్చి వేసేడో అలాగే వారిరువురూ కూడా తమ

ప్రేమను సోదరీ సోదరుల ప్రేమగా మార్చుకొని వుండే వారు. కాని మీనాక్షి రహస్య మట్లే దాచివుంచింది. ఇందులో ఆమె ఉద్దేశమేమో? దుర్మార్గమయి వుండదు. అమాయికత్వమే కావాలి. ఈరహస్యాన్ని వెలిపుచ్చక పోవడంవల్లే గ్రంథాంత మిట్లయింది. ఈగ్రంథాంత మిట్ల వడానికి కొంతవరకీమె కూడ కారకురాలే అని మన మనుకోవలసి వస్తూంది. అమాయికత్వం వల్లే ఆమె దాచి వుంచితే వుండవచ్చు. అట్లు చెప్పకపోవడం చేత ఈమెను నేరస్థురాలుగా భావించ వలసిందే.

ఒకమారు కుట్టాన్ ఏకవీరతో తనకు మీనాక్షి అను ఆమెయందు కల ప్రేమనుగురించి చెప్పి, "ఆమెకు వివాహము కానున్నది. (వరుడు వీరభూపతి అని అతనికి తెలియదు.) ఆమెమీద నాకున్న ప్రేమ పూర్తిగా నాశనము చేసెదను. అప్పుడు నిన్ను ప్రేమించెదను" అను మాట యిచ్చి కొండేళ్లయింది. మీనాక్షిమీద కుట్టాన్ కుగల ప్రేమ సోదర ప్రేమగా మారి పోయినసంగతి ఆమెకు తెలియదు. ఈవిషయాన్నిగురించి కుట్టాన్ ఆమెకు చెప్పడానికి వీలు లేక పోయింది, వెంటనే రామనాథం పోవలసివచ్చింది. మీనాక్షిఅయినా ఈవిషయాన్ని ఆమెకు చెప్పివుంటే మెరుగై వుండేది. అలాగుకూడా జరగ లేదు. కుట్టాన్ యిచ్చిన కొండేళ్ల గడువు దాటి పోయింది. అతని మాటలయందు ఏకవీరకునమ్మకం పోయింది. అతని మీది అనురాగంకూడా క్షీణించి పోయింది. అంతట "ఆమె తొల్లింటి ప్రేమమూర్తి (వీరభూపతి) కనులకు కట్టినట్లుండెను." ఈవిధంగా ధర్మప్రేమ తగ్గిపోయి మధురప్రేమ పెరిగింది.

రామనాథంలో కుట్టాన్ సంగతి యెట్లున్న దంటే: తనరాజనీతి చేత, పరిపాలన దక్షతచేత అక్కడి తిరగ బాట్లను కుట్టాన్ తగ్గించి వేసేడు. తిరగ బడినవారిని తననిపుణత్వంచేత తనసైన్యంలో చేర్చు కొన్నాడు. అట్లు తాను స్వతంత్రించి చేసిన పనిని మహారాజు సమ్మ తిస్తాడో లేదో అని సందేహపడుతున్నాడు. ఇట్లుండగా అతనికి యేకవీర జ్ఞాపకం వచ్చింది. ఆమె కొకవుత్తరం రాయబోయేడు. ఎన్నిమార్లు రాసినా నచ్చక పోవడం చేత వాటిని చింపివేసి తెల్లవార్లూ ఆమెనే ధ్యాని స్తూ కూచున్నాడు. కుట్టాన్ యేకవీరకు తనప్రణయాన్ని గురించి ఉత్తరం రాసివుంటే బాగావుండేది. ఆవుత్తరంతో ఆమెకుగల అపోహలు తీరిపోయేవి కథతీరు మారిపోయేది.

జబ్బుతో వున్న ముసలిరాజు అస్తమించేడు. అతనికుమారుడు మధురరాజ్యానికి పట్టాభిషిక్తుడయేడు. ఈకొత్తరాజు కుట్టాన్ రామనాథంలో తిరగబడిన వారిని సైన్యంలో చేర్చుకుని అల్లరులు లేకుండా చేసి నందుకు సమ్మతించి సంతోషించేడు.

ఏటేట మీనాక్షిసుందరేశ్వరుల కల్యాణోత్స వం మధురలో జరుగుతుంది. ఆవుత్సవదినాల్లో కూచి పూడివారు భాగవతం కడతారు ఈవినోదాలు చూద్దామని మీనాక్షి యేకవీరను పిలిచింది. ఏకవీర ఒప్పుకుంది.

భాగవతం మొదలు పెట్టేరు. గొల్లకలాపం ప్రా రంభ మయింది. కొంతసేపటికి విరహిణి అయిన సత్య భామ తెర వీడి వచ్చి విప్రలంభ శృంగార మభినయిం చింది. ఏకవీర తాను కూడా అలాంటి స్థితిలోనే వుండ డంవల్ల ఆదృశ్యాన్ని భరించలేక మీనాక్షి మహలులోకి వెళ్లిపోయింది. విధియేర్పాటుచేత అక్కడికే వీరభూపతి కూడా రావడం తటస్థించింది. ఇద్దరూ వర్తమాన స్థితిని మరచి తమభూతస్థితిని జ్ఞప్తికి తెచ్చుకుని, మరివ్వంగ సుఖంలో పడిపోయేరు. ఏకవీర తనకోమలత్వంచేత చైతన్యహీనురాలైంది. ఏకవీరను వెతుకుచూ వచ్చిన మీనాక్షి ఆసమయమందే అక్కడికి వచ్చి, సంగతి తెలుసుకుని, వీరభూపతితో "ఆమె కుట్టాన్ భార్య" అని అంది. వీరభూపతి పిడుగు అడిచినట్లైపోయేడు. ఆమె తొలుత తాను ప్రేమించిన స్త్రీ అనే అనుకున్నా డు. కాని కుట్టాన్ ఆమెను వివాహమాడేనని యెరగడు. ఈసంగతి యెరిగినతత్క్షణమే అతడు కుట్టాన్‌కు కావిం చిన అపకారాలను భరించలేక విరాగియై ప్రపంచాన్ని త్యజించి సన్యాసి అయిపోయేడు.

ఏకవీరకు తెలివి వచ్చినతర్వాత మీనాక్షి యేక వీరతో "ఈయనయే నాపతి; కుట్టాన్ మహారాజు ప్రాణ స్నేహితుడు." అని, తర్వాత కుట్టాన్ తనను ప్రే మించుట, పిమ్మట సోదరినిగా చూచుట మొదలుగాగల

కథ అంతా చెప్పి, "పాపము కుట్టాక్ నాడుగా నీమీది ప్రేమచే పరిభ్రమించుచున్నాడు. కాని రాచ కార్యము లతనిని నీనుండి దూరము చేసినవి. ప్రేమోద్వేగి యైన యతడు నీకు వచ్చునో లేవు వచ్చునో" అన్నది. ఈమాటలవసర మిప్పుడా? ఈకథ అంతా మొదటే ఏకవీరకు చెప్పకుండావుండడం మీనాక్షియొక్క తప్పు. ఇంకా "నీయంతఃపుర వర్తనము వీరభూపతి! నీవకు కుట్టాక్ భార్యాత్వము తెలియనీయ లేదిన్ని సంవత్సరములు" అంటూంది. దీన్ని మీనాక్షియొక్క తుంటరితనంగా భావించవలెనా యేమి? ఈవిషయం తెలియనిస్తే తనభర్త గాని లేక ఏకవీర గాని చెడిపోదు రని భయపడిందా యేమి? కాదు; ఇది అమాయికత్వం వల్ల ఈమె చేసిన పొరపాటే అయివుండవచ్చు. ఏలన, ఈమె దుర్గుణాలు కలదిగా కథలో యెప్పటను కనబడదు. కథ ఈరీతిగా పరిణమించడానికి సంగతే ఆఖరు కారణం. ఏమైనా ఈమె అమాయికత్వమే ఈమెను నేరస్థురాలుగా చేసింది.

ఏకవీర తాను గావించిన ప్రమాదం తెలుసుకుంది. తనగృహానికి పోయింది. వీధిలోకి రాగానే యెదుట నున్న శ్రీసుందరేశ్వరు డీమె నావేశించేడు. అంతట ఆమె తత్వ ముపదేశించ మొదలుపెట్టింది. ఈవిషయ మెరిగి డి నోబిల్ అనుక్రైస్తవ మతవ్యాపకుడు ఆమెను క్రైస్తవమతంలో చేర్పడానికి వచ్చేడు. కాని ఆమెతో వాదించలేక వోడిపోయి తర్వాత దేశం విడిచి పోయేడు. ఏకవీర 'సృజా మ్యహం' అని విరుచుకు పడిపోయింది.

ఈమోస్తరుగా చొక్కనాథు డామెలో ప్రవేశించి క్షీణించుచున్న హిందూమతాన్ని పునరుద్ధారణ చేసేడు. ఏకవీరయొక్క చదువు ఈరీతిగా ఫలించింది. ఈమె కింతకు పూర్వం ఈశ్వరజ్ఞానం లేక పోయిందనుకోరాదు. ఒకమారీమె ఎదురుగా గోడమీద మీనాక్షీ దేవి వస్త్రం శ్రీసుందరేశ్వరు డపహరిస్తూన్నట్లు చెక్కబడిన విగ్రహం చూసి, "ప్రభూ! సుందరేశ్వరా! నీవుగూడ నీ మోహపాశము వదలలేవా! తన మనస్సు సంతోషమునకై మనుష్యుడే నిన్ని విధముగా వ్రాసినాడు" అంటూంది. ఇంతే కాదు. ఈమె ధర్మప్రవర్తన చూడండి, ఈమె మనస్సులో యెప్పుడూ 'అరం చేయ విరుంబు' (ధర్మం చెయ్యి); 'ఆరవదుశినం' (కోపపడవద్దు)—అనే ధర్మవాక్యాలు మారు మోగుతూవుండేవి. వీటిని ఆచరణలో పెట్టడానికామె చెయ్యగలిగినన్ని ప్రయత్నాలు చేసింది. కాని సహజంగా వుద్రేకం హెచ్చు. స్వర్ణగుణంలోని కోమలత్వమధికం. వీటిని వశపరచుకోలేకపోయింది. కాని వశపరచుకొను ప్రయత్నం మాత్రం విడువలేదు. అందుచేతే శ్రీసుందరేశ్వరుని కీమెయందు ప్రీతి గలిగి, ఆవేశించి, దేశోపకారం చేసేడు.

ఏకవీర పూర్వస్థితికి వచ్చింది. ఆమెను మీనాక్షి ఆమెగృహానికి తీసుకు వెళ్లింది. కుట్టాక్ తండ్రి రామనాథానికి కబ్లదంచేత కుట్టాక్ తాను యింటికి వస్తూన్నట్టుగా వర్తమానం పంపేడు. కుట్టాక్ వచ్చేడు. ఏకవీరను చూడడానికెంతో తొందరపడుతున్నాడు. కాని యేకవీర కట్టుకుఅతన్ని చూడడానికిభయపడుతూంది— వీరభూపతిని కౌగిలించుకోడంచేత. కుట్టాక్ దృష్టిలో పడకుండ యేకవీర తప్పించుకొంటూంది. కాని అత నామెను మానేడు. ఏకవీర పరుగెత్తుకుపోయి వైగై నదివొడ్డు చేరింది. తోవలో సన్యాసిఅయిన వీరభూపతి యెదురు పడ్డాడు. కుట్టాక్ భయపడ్డాడు. ఏకవీర జరిగినకథ అంతాకుట్టాక్‌కు చెప్పి, "మీ రునన్ను ప్రేమింతురా" అంది. కుట్టాక్ ఆమెను కౌగిలించుకొన్నాడు. ఆమెత్యాగింద్రియం చైతన్యరహితమైంది. తన కౌగిలిలోని నిర్జీవ పదార్థాన్ని కుట్టాక్ వాక్కి తోసేడు.

కథ ఈమోస్తరుగా అంతమయింది. ఋషిఅయిన కుట్టాక్‌కు విచార మేమిటి? "నీవు ఋషివి. నే నింకను మనుష్యుడనే" అన్న వీరభూపతికూడా ఋషిఅయిపోయినాడు. మీనాక్షి తన తెలివితక్కువకు తగిన అనుభవం పొందింది.

మానవాతీతం:—

కథలో నున్న మానవాతీతవిషయం, అనగా శ్రీసుందరేశ్వరుడు ఏకవీరను ఆవేశించి ధర్మోపదేశం చేయించడం, సమంజసంగానే వుంది. ఇది సాధారణంగా కవులు చేసేటట్లు అనవసరంగా కాని, అసందర్భంగా గాని, లేక విపరీతంగా గాని కల్పించబడిన విషయం కాదు. ఇది కథలో అతి సహజంగా వుండి ఏరకమైన సందేహాన్ని లేపెట్టడం లేదు.

ఈకథలో అన్ని విషయాలు అతిసహజంగా వర్ణించబడ్డాయి. పాత్రపోషణలో లోపాలు కానరావు. మీనాక్షి స్త్రీకదా. ఆమెదోషాలు స్త్రీజనానికి సహజమే. ఏకవీరలాంటిదోషిణి కాని అంతకంటె అధికం కాదు. ఇట్టిదోషాలు మనుష్య స్వభావాన్ని తెలియజేస్తాయి. మనుష్యుడు అమానుషుడు కాడుగదా. కనుకనే ఋషిఅయిన భట్టాచ్ కూడా ప్రమాదాలు కావించి వున్నాడు.

ప్రేమ లేని దంపతులజీవితాలు కథలో గొప్ప భావనతో చిత్రించబడ్డాయి. ఇది కేవలం వూహించి రాసింది గాక కవి కంటితో చూసి రాసినాడా అన్నట్లు అతి స్వల్పమైనఅంశాలు కూడవిడిచివేయబడక పొందించబడ్డాయి. భట్టాచ్ ఏకవీరలయొక్క మనఃకల్లోల వర్ణన అద్భుతంగా వుంది. అడుగడుగున పాత్రలయొక్క మానసిక తత్వం బాగా విశద మవుతూంది. ఈపాత్రలు కేవలం పాత్రలు గాక రక్త మాంసాలు కలవా రనిపిస్తోంది.

ఈకథలో హెచ్చు పాత్రలు లేవు. ముఖ్య పాత్రలు లెక్కకు నాలు గున్నాయి. చిల్లరపాత్రలవిషయాని కేమి. తక్కువ పాత్రలని కథా కల్పనలో జిగి లేక పోలేదు. కథ దట్టంగాను, అధికరసవంతంగాను, హృదయాకర్షకంగాను వుంది. ఏఘట్టంలోను కూడావుత్సాహం తగ్గదు.

దీనిలో సంభాషణ లతిదీర్ఘాలు కావు పాత్రలలో వాచాలత లేదు. అతిక్లిష్టంగాను మాటాడువారు కారు. సమయానికి అవసరమైనంత మాటాడి వూరుకుంటారు. కార్యశూరులు. వివేకులు జ్ఞానవంతులు

ఇది కేవలం ఒక్క కథగానే చూడదగింది కాదు. ప్రస్తుతకాలానికి ఈకథ బోధించే విషయా లున్నాయి. కథాకాలం నాటి సంఘస్థితి, ఇప్పటి సంఘస్థితి వైవాహికవిషయాల్లో భేదించడం లేదు. ఇట్టివివాహాలదుఃస్థితి కథలో విశదంకదా. కనుక నేటి కాలపు వివాహాలలోను, ప్రణయాల్లోను అవసరమైన సంస్కరణ ఈకథ తెలియజేస్తూవుంది. ప్రణయవిషయాల్లో యువతీయువకులకు స్వాతంత్ర్య ముండాలి. తల్లిదండ్రులు లా విషయాల్లో జోరబడి తమ ఇష్టం వచ్చినట్లు చేయకూడదు. అలాగ చేసినందువలన దోషమగునో కథే చెప్తూంది. ఈకాలంలో వివాహవిషయం కొంతప్రాముఖ్యానికి వచ్చింది కదా. అదియెట్లు నవలలో కథ బోధిస్తూంది. ఈరీతిగా ఈనవల ఇప్పటి సంఘాని కొక సందేశ మిస్తూంది. ఇంతే కాక హిందూమతంయొక్క ఔన్నత్యాన్ని తెలియజేసి మతాంతరంలోకి ప్రజలు పోనవసరం లేదని, ప్రజలకు యిక్కట్లు కలిగినప్పుడు శ్రీకృష్ణభగవానునిచే భగవద్గీతలో చెప్పబడినట్లు భగవంతు డవతరించి రక్షిస్తాడని కూడ చెప్తూంది. ఈరీతిగా మత విషయకమైన సందేశంకూడా గ్రంథంలో వుంది. ఇలాగ ఈగ్రంథం సందేశసహితమైనది.

ఈనవలలో ప్రకృతివర్ణన లతిరమ్యంగా వున్నాయి. ఒకప్పుడు ప్రాచీన ధోరణిని, మరొకప్పుడు ఆధునికరీతిని ప్రకృతి వర్ణించబడింది. ప్రాచీన ధోరణి అనగా సహజోక్తి లేని భావనా వర్ణనలు. ఆధునిక ధోరణి అనగా సహజ వర్ణనలు. ఈరెండూ కూడా గ్రంథమందలి ప్రకృతి వర్ణనలలో కన బడుతున్నాయి. ఉదా:— 39, 69 పుటలు.

గ్రంథంలో ఆకాలం నాటి దేశ సాంఘిక రాజీ రెంటి విషయాలు బాగా నిరూపించ బడ్డాయి. గ్ర[illegible]కి నెక్కువ లలిత కళల్లో గల అభిరుచి పుస్తకంలో గోచర మవుతూంది.

శైలి:—

గ్రాంథికం. భాష సామాన్యంగా సరళం. కాని ఒకొకప్పుడు సంస్కృతపదాలు, సమాసాలు కుప్పించి వేయబడతాయి. ఇవొక వింతే. అర్థగాంభీర్యం పోకుండా ఆవిషయాన్నే సాధారణ పదాలతో చెప్పవచ్చు. సంస్కృత సమాసాల అవసరం కనబడదు. వాక్యాలు సాధారణంగా చిన్నవి; నిరాడంబరమైనవి; భావగాంభీర్యానికి తగినవి.

ఈవిధంగా ఈనవల రెంతో మెచ్చదగింది. దీనిలోని అపారమౌలికత్వమే (originality) ఈనవలకు

ముఖ్యకారణం. ఆధునికనవలావాఙ్మయంలో ఇది ఒక అద్వితీయనవల. ఈరకమైన గొప్పనవలలు శ్రీసత్య నారాయణగారు మరికొన్ని రాస్తే ఆంధ్రభాషా దేవి యొక్క ఆనందం చెప్ప నలవి కాదు.

(ఈనవల పుస్తకంగా వేయబడేటప్పుడు గ్రంథ ముఖాన్ని దేశపటమును ముద్రించి చదువరులకు కథ లోని స్థల విషయాలను గురించినసౌకర్యం కలుగజేస్తా రని కోరుతున్నాను)

అనలా శ్రుషోడశి

(ప్రథమాష్టకము)

ప్రతివాదిభయంకరం రంగాచార్యులుగారు

స్వప్నభంగము

తలమున మూసి, గొళ్లె మిడి దాటిన విప్పటి కేండ్లు కొన్ని నా
తలపుల యంధకారమును; దాచిన పున్నము జారగొన్న వీ
తలుపులు; నామనోనియతి దప్పి యెరుంగవు నేటి కైన నం
కులతయె రూపుగా మనసు కూలిన దీ పవన ప్రఘట్టనన్.

దాచితి నాదు చీకటిని; తప్పదు, దీనికి చీకటింటిలో
నే చనగావలెన్ బ్రతుకు; నే నిక వెల్గులరాజ నంచు సం
కోచము వీడి, భావములకూటమి నేరక శబ్దవాహినీ
వీచికలందు మున్కలిడు వెట్టి కవిత్వమనై చరించితిన్.

పవనపదాహతిం దగిలి భగ్నములై తలుపుల్ సహస్రధా
జవమున నంధకారములు సాచు కరమ్ములు లక్షలక్షలై
భువి దివి నేకమై, వెలుగుపూలు దివాంధములై భయంకరా
రవవికటాట్టహాస పరిరక్షితమా చెర నేను ఖైదినై.

కను లొకసారి విచ్చుటన కాంచితి, రక్తపు చిందులన్ మదీ
యనయనగోళముల్ మునుగ, నచ్చట నిచ్చట 'స్వప్నభంగ' మన్
కనకనలాడు నగ్నికణకల్పితమా నొక నక్షరంపుపం
క్తిని; నది నాదు చూపునన తేలి విలీనత నొందె దానిలో.

చీ క టి బ్ర దు కు

భంగము భంగమన్న నొకపాటియు భీతిల గాని 'స్వప్న' మ
య్యెంగద యింతలోన, యిటనే యనుభూతము సర్వ? మెట్లుగా
భంగము జెందకున్న దిది పాడు మొగమ్మున నాదుతోట; యు
త్తుంగదవాగ్నికీల కెటు దూరము గా నిలువంగ జాలెనో.

ఈవనమందె కాదె వసియించుదు నిన్ని దినమ్ము లేను? నా
జీవనపత్రశోభనత చీకటినిప్పుల బూడిదైన, ని
ర్జీవపుమ్రాకు లేల యిటు చేతులు మొండితనాన చాచి యే
దోవిధమైన జాలు, బ్రదు కుండు టె కావలె నంచు నేడ్చెడిన్.

మొదటనె చేర్చి పెంచితిని; మోడయి పోయిన పోవు గాక, నే
వదలను నాదు వృక్షముల; వాని వియోగపు శుష్కహానమే
బ్రదు కగు గాక నాకు నిక; భస్మపురాసులలోన నిల్చి మా
కదలని కౌగిలింతలు యుగాంతరసంధుల జీల్చు గావుతన్.

ఇదియైనన్ .సహియింప నోపవె? కృపాహీనత్వమే కాక,యా
మది సేచక్కిలిగింత యే నెపుడు సంభావింపనే లేదొ? సం
పద నా పూర్వపు దింత యిమ్మనుచు నే ప్రార్థింపగా రాను! నా
వదన మ్మిట్టులె పైన నుంచుము, మహాభాగ్య మ్మదే చీకటీ!

(ద్వితీయాష్టకము)

తి ర స్కృ తి

ప్రాయు నక్షరముల వంకర లవి నీవె-చదువు మాటలలో నపస్వరము లీవె
పాడు పాటలలో రాగభంగ మీవె-ఆడు నాటలలో నజయమ్ము నీవె.

నవ్వుచూపుల నశ్రుకణమ్ము లీవె-విడుచు నిట్టూర్పుగాడ్పుల వేడి నీవె
నడచు నడుగుల వడి తడబడుట లీవె-కుడుచు ముద్ద,గొంతున దిగబడమి నీవె.

నిదుర నిర్దయవీక్షణనిచయ మీవె-కూరుచుండిన ముల్లు గ్రుచ్చుకొనుట నీవె
పడకపై దోచు మిట్టయు పల్ల మీవె-పిలుపు పలుకుల గర్జించు పిడుగు నీవె.

నా వినయశీలమును దుర్వినయి నొనర్చి-నా విచక్షణ నగ్నికణమ్ము వెట్టి
నాడు ప్రేమదీపిక వెల్గు నూదివైచి—ఓ తిరస్కృతి! నా కెటకో పయనము?

అ శ్రు భి క్ష

చెల్లనికాని యయ్యొ నను చింతకు స్థానమె లేదు; దేహభో
గోల్లసనప్రసక్తి మన సోపన ఱోపదు; వెంట నున్న యీ
యెల్లభరంబు దీర్ప గతి యేదని కుంద, భరంబె సున్న; ఝల్
ఝల్లని గుండెపై వెరపు జల్లులు మాత్రము తాండవించెదుర్.

వెలుపు క్షణక్షణంబునకు వెఱ్ఱిని వేయివిధాల బెంచగా
నరచి మనస్సులోన గల దంతయు గ్రుక్కకు మించకుండ నే
త్వరిత మొనర్ప నెంచి యొకసారి గళమ్మటు లూచి యెత్తిన&
దిరుగటబడ్డ గింజ లటు దీర్ణములౌ తలపుల్ సహస్రధా.

చుక్కలహోయిలోని యొకచుక్కయు సాధ్యము కాదొ నా కటం
చెక్కిన చూడ్కినే మరల నెక్కగ ద్రోయుచు కన్ను మిన్ను నే
నొక్కెడ కట్టివైచి చెయి యొగ్గిన, నింతటి యగ్నివాహినిన్
దక్కెనె మాదు హోయి యని దవ్వున చుక్కలు లేచి పారెదుర్.

దినములు మాసము ల్దొరలె; తీరదు మీఁదవహనప్రదాహ;మీ
వనజము రేక లన్ని యవె భస్మకణమ్ములు; మీకుగాన నే
వనసుఖ మెంచి యీగతి విభాగ మొనర్చితి; భిక్ష బెట్టి, నా
యనుగుదళ మ్మిదొక్కటిని, నస్రువులార! యనుగ్రహింపుడీ.

ద్రావిడభాషలు—సంధి

(Euphonic Combination)

కోరాడ రామకృష్ణయ్యగారు, యమ్. ఏ.

భాషల పరస్పర సంబంధమును నిర్ణయించుపట్ల యందలి పదముల సాదృశ్యముకంటె, వాని నిష్పత్తిక్రమము, నందలి వాక్యసంఘటనారీతులు మొదలగు వ్యాకరణ విశేషములందలి సాదృశ్యమే యెక్కుడు సాహాయ్యకారి యగునని శబ్దశాస్త్రవేత్తల మతమైయున్నది. కావున దక్షిణ హిందూదేశ భాషలకు పరస్పరమును నితర భాషలతోడను గలసంబంధమును నిర్ణయించుటకు పూర్వమిందలి వ్యాకరణ విషయములను పరిపోల్చి పరిశీలింపవలసిన యావశ్యకత యెంతేనియు కలదు.

సామాన్యముగా పూర్వకాలమం దేభాషలోనైనను ప్రసిద్ధమగు కవిత, అనగా- లక్ష్యగ్రంథములు బయలుదేరిన పిదప గాని యాభాషకు లక్షణ మేర్పడి నట్లగపడదు. ఒకభాషకు లక్షణ మేర్పరచుట యద్దానిని వ్యాకరించుటచే సాధింపనగును. భాషను వ్యాకరించుట యనగా సంపూర్ణభావమును వ్యక్తీకరించెడి యందలి యఖండవాక్యములను గొన్నిటిని గ్రహించి వాని నొండొంటితో పోల్చిచూచి యా యా వాక్యములలో నే యే భాగముల కెంతెంత యర్థమో, ఏభాగ మెట్టి యుపయోగముకలదో, యొకభాగముతో మఱియొక భాగమునకు కల సంబంధ మెట్టిదో, యను నిట్టి విషయములను పరిశీలించి, యా యఖండవాక్యమును భేదించి దానిలోనీ యీ భాగము, దాని పూర్ణభావములో నీయీ ఖండభావమును సూచించుచున్నది యని నిర్ధారణచేయుటయే యైయున్నది. సంపూర్ణార్థబోధకమగు నఖండవాక్యమే భాషకు ప్రధానమనియు, ప్రకృతి ప్రత్యయములున్నగునవన్నియు కాల్పనికములే యనియు శబ్దశాస్త్రజ్ఞుల మతము. "వ్యాక్రియంతే వివిచ్య ప్రదర్శ్యంతే అనేన శబ్దాః ఇతి వ్యాకరణం" దీనియందు భాషలోని శబ్దములు విడగొట్టబడి దానిరూప నిష్పత్తిక్రమము చూపబడుచున్నది గావున నిది వ్యాకరణమగుచున్నది. అని వ్యాకరణశబ్దమును భాష్యకారుడు నిర్వచించియున్నాడు. ఇట్లాయా భాషలయందలి యఖండవాక్యములను భేదించి యందలి యవయవములను విడదీసి, యా దేయవయవ మెట్లేర్పడి యెట్టిభావము కలదై యితరావయవములతో నెట్టి సంబంధముకలదో వ్యక్తముచేయుచు తద్భాషాతత్త్వజ్ఞులు లక్షణ మేర్పఱిచినచో, నాయా భాషాసంప్రదాయములను బోల్చిచూచి వానికి క సంబంధమును నిర్ణయింప సుకరంబగును.

ప్రపంచమునందలి భాషలన్నియు గూడ పుట్టుకలో సంకేతరూపములు, ధ్వన్యాత్మకములునై, అ కరణము సుఖదుఃఖాది భావావిష్కరణము మొదల కారణములచే బయలుదేరినవే యగుటచేతను సహజము మానవప్రకృతి భూభాగమందంతటను సమానము నొక్కరీతి గలదై యుండుటచేతను, అతిదూరస్థముల జనసంఘముల భాషలలో గూడ గొన్ని సామాన లక్షణములు కనబడిన కనబడవచ్చునుగాని, యా అరంటి సంఘములు కేవల సంజ్ఞాత్మకభాషను (Gestu... guage) వదలి ధ్వన్యాత్మకభాష నవలంబించినప్పటినుండి క్రమక్రమముగా వృద్ధి నొందుచుండిన తమ భావము వ్యక్తధ్వనిరూప భాషలో (Articulate Speec... చెప్పుటకుగా నవలంబించిన పద్ధతుల (Devices) యం సామ్యము భేదమును బట్టియే యా యా భాషల సా త్త్యము వైజాత్యము నిర్ణయింపబడుచున్నది. అనగా సంపూర్ణభావమునందలి భాగములను ఒక సంపూ వాక్యమునందలి యవయవములు వ్యక్తము చేయుటక నావాక్యమునందలి యెట్లుగూరి యున్నవి; భావభేదము సూచించుటకుగా నెట్టిమార్పుల నొందుచున్నవి దానిని బట్టి నిర్ణయింపబడుచుండునని. దీనికొకటి యుదాహరణమును గ్రహింతము. సెమిటిక్ భాషలనందలిధాతువులలోని హల్మధ్యస్థములగు నచ్చు

గలుగు మార్పే యాధాత్వర్థభేదమును సూచించుచున్నది. ఇందలి ధాతువులు సామాన్యముగా మూడేసిహల్లులతో గూడియుండును. 'క్ ట్ ల్' (K t l) అను నదొక ధాతువు. దీనికి 'చంపు' అనునది సామాన్యార్థము. చంపుట—కొటెల్ (Kotêl) వాడు చంపెను = కాటల్ (Kâtal), చంపుటకు = క్టోల్ (K'tol), చంపబడెను = కాటూల్ (Katûl). ఇట్లాధాతువునకు సంబంధించిన కాలాది భేదములు హల్లులమధ్యను జేర్పబడు వివిధము లగు నచ్చులమూలముగా వ్యక్తము చేయబడుచున్నవి. కాని ద్రావిడభాషలలో ధాతువులు సామాన్యముగా నేకాక్షరధాతువులైయుండుటయే గాక యందలి భావభేదము లొక మూలధాతువుపై చేర్పబడు భిన్నధాతువుల సహాయముచే వ్యక్తము చేయబడుచున్నవి. ఉదా—'చా' ధాతువు= చా + (ఉ) తు = చచ్చు.

చా (ఉ) తు + ను = చచ్చును.

చచ్చు + ఉతు + ను = చచ్చుదును—చత్తును.

చా + అన్ + కల + (వా)డు = చావగలడు.

పో + ఉతు + ఉన్న + వాడు = పోవుచున్నాడు.

ఇట్లొకధాతువుపై మఱియొక ధాతువును జేర్చి భిన్నార్థములను సూచించుభాషలు సంశ్లిష్టపద (Assentinative languages) రూపభాషలని చెప్పబడుచున్నవి.

కాని భాష యెల్లపుడు నొక్కరీతిగా నుండునదిగాదు. సర్వజీవద్వస్తువులవలెనే యదియును ననవరతము మార్పులకు లోనగుచునేయుండును. నిత్యవ్యవహారమున భాషారూపములు జనులనోళ్లలో బడి నలుగుచుండుటచేత నాయా జనుల యుచ్చారణ వైఖరినిబట్టి యొక్కొక్కప్పుడొక కాలమున నొకరూపము కలదైయున్నను మఱి కొంతకాలమున మాఱు రూపు చెందుచుండును. ఒక కాలమునందలి యా భాషాస్వరూపమెట్లుండెనో యట్లనే గ్రహించి దానిని వ్యాకరించి లక్షణము చెప్పినచో నది యాకాలమందలి భాషాలక్షణమగును. మఱి కొంతకాలమునకు మార్పుచెందిన యా భాషనే గ్రహించి వ్యాకరించినచో నద్దానికే మఱియొక లక్షణ మేర్పడును. ఇట్టి లక్షణము లాభాషకు తాత్కాలిక లక్షణములు లేదా వ్యాకరణములు (Deseriptive Grammars) అని చెప్పబడును. దీనికి కాలభేదమును బట్టిగాని, యాయా కాలములం దన్యభాషలతో గలిగిన సంసర్గమువలన గాని, భాషారూపములలో గొంతమార్పు కలిగినను, సామాన్య సంప్రదాయములలో మాత్రము భేదమేర్పడుట కవకాశము లేదు. ఒక్క భాషకే కాలభేదమునుబట్టి యనేక వ్యాకరణములు బయలుదేరుచు నద్దాని తాత్కాలికావస్థను దెలుపుచుండును. ఇక నాయాకాలములం దాభాషకేర్పడిన భిన్నములగు లక్షణములను సరిపోల్చిచూచి యా భాషారూపములలో నేవి యే క్లిష్టకారణములచే మాఱినవో, వానికి గల పరస్పర సంబంధ మెట్టిదోయను విషయములను పరిశీలించుచు నాభాషయొక్క పరిణామ క్రమమును మొదటినుండియు నిరూపించినచో నది తద్భాషాచరిత మనియు లేదా చారిత్రక వ్యాకరణ (Historical Grammar) మనియు జెప్పబడును. ఒకభాషయొక్క లక్షణము నితరసన్నిహిత భాషల లక్షణములతో పోల్చి, వానికి గల పరస్పర సంబంధమును నిరూపించినచో నది 'తద్భాషావ్యాకరణ తత్వపరిశీలనము' (Comparative Grammar) అని చెప్పదగియుండును. సజాతీయము లయ్యును భిన్నరూపముల జెంది ప్రత్యేక భాషలుగ బరిగణింపబడుచున్న వీనియందలి వ్యాకరణ విశేషములను సరిపోల్చి చూచినచో నా ప్రత్యేకభాషారూపముల యొక్క పూర్వచరితము వెల్లడి యగుటయే గాక, వీనికి సహజములు సమానములునగు సంప్రదాయము లెట్టివో తెలియవచ్చుచుండును. అప్పుడివి యే యితర కుటుంబభాషలతో నెట్టి సంబంధము కలిగియున్నవో కనుగొనుట కవకాశమేర్పడును. కావున ప్రస్తుతము దక్షిణదేశభాషలలో ముఖ్యములైయున్న యాంధ్ర తమిళ కన్నడ భాషలలోని సంధి లక్షణముల నించుక పరిశీలించి వీనికి సమానములగు సహజసంప్రదాయము లేవో తెలిసికొన యత్నింతము.

ప్రథమముననే సంధి యనగా నేమి యను ప్రశ్న కలుగక మానదు. సంధియనగా కలయికయని సామాన్యార్థము. భాషలో నుచ్చారణ సౌలభ్యముకొఱకు శబ్దము మఱియొక దానితో గలియుటయే సంధియగును. అనగా చిరకాలము క్రిందటనే సంపూర్ణార్థబోధకమగు నఖండ వాక్యము విడగొట్టబడగా నేర్పడినవియు, నామాఖ్యాతాది సంజ్ఞలచే వ్యవహరింపబడుచుండినవియు నగు నాయఖండ వాక్యభాగములకు, మరల నా యా కాలము లందలి జనులు సంపూర్ణార్థబోధకమగు వాక్యముగా సమకూర్చునప్పు డుచ్చారణసౌకర్యమునకై యొకదానితో మఱియొకదానిని జేర్చి పలుకుపద్ధతియే సంధి విధానమగుచున్న దన్నమాట. అఖండవాక్యము విభాగింపబడి భాష కొకమాఱు లక్షణ మేర్పడినపిదప, నావిభాగింపబడినపదములు కాలక్రమమున ననేక రీతుల మార్పుచెందుట తటస్థించునుగావున, ప్రాచీనవాక్యము నకును దానిలక్షణమునకును, తరువాతికాలమందలి పదములతో గూర్చిన వాక్యమునకును దానిలక్షణమునకును గొంతభేద మేర్పడవచ్చును. ఇట్టి భేదమును గూర్చి తెలిసికొనుటకు దగిన యాధారముకూడ చాల స్వల్పమే గాని, సజాతీయభాషారూపముల నొండొంటితో బోల్చి చూచినపుడు ప్రాచీనభాషాలక్షణములు కొన్ని బయలుపడుచుండుననుటకు సందేహము లేదు. ప్రాచీన భాషాఖండవాక్యములు కొన్ని జన్యభాషలలోనికి సంక్రమించియుండగా దరువాతికాలమున నాయా భాషలను వ్యాకరించినవైయాకరణులు, వారివారికిదోచిన రీతిని వానిని సమర్థించి లక్షణముకల్పింప యత్నింతురు. కావున నాయా భాషలలోని విశేషలక్షణములను సరిపోల్చి పరిశీలించినచో నాయాభాషలయందలి విశేషములు సమన్వయమగుటయు, ప్రాచీనస్థితి పొడగట్టుటయు దటస్థింపవచ్చును. దీనికొకటి రెండు నిదర్శనములను జూపెదను.

సంస్కృతభాష తక్కిన యిండో యూరపియను సోదరభాషలనుండి విడిపోయిన తరువాత నతిచిరకాలము నకుగాని పాణిన్యాదు లీభాషను వ్యాకరించి లక్షణ మేర్పఱచుట తటస్థింపలేదు. వీరిలక్షణమునుబట్టి ద్వితీయా బహువచనమున తచ్ఛబ్దము 'తాన్' అను రూపముగలదై యున్నది. వ్యవహారమునందు నదియట్లేయున్నది కాని యొకవాక్యమునందు 'తాన్' శబ్దమునకు మఱియొక 'తాన్' శబ్దముగాని, లేదా 'తారయతి' యను క్రియా పదముగానిపరమైనపుడు, ఆవాక్యములు 'తాన్ + తాన్ = తాంస్తాన్' అనియు, తాన్ + తారయతి = తాంస్తారయతి యనియు నాపదములు మధ్యనొక 'సకా' రమును జేర్చి పలుకబడుచున్నవి. తాన్ + తాన్, అనుపదములకు కలయిక-(సంధి) కలిగినపుడవి "తాన్తాన్" అనిగాని, లేద సరళానునాసికతోడిసంయోగముచే 'త' కారము సరళత్వమును జెందినచో "తాన్దాన్" అనిగాని కావలసియుండగా నాపదములమధ్య 'స' కారమువచ్చిచేరుట విలక్షణముగ గనబడక మానదు. అయినను ఆవాక్యము నట్లే వ్యవహారము గానవచ్చుచున్నది. ఈచిక్కును దొలగించుటకే పాణిని 'న'కారాంతశబ్దములకు చ ఛ, ట ఠ, త థ, వర్ణములు యందు గల పదములతో గలయిక కలిగినచో మధ్య నొక సకారమువచ్చును అని 'నశ్ఛవ్యప్రశాన్' అను సూత్రముచే 'స' కారమును విధించి యారూపము సాధించినవాడైనాడు. పాణిని యిచ్చట వ్యవహారములో గనబడుచున్న 'స' కార మా యా సందర్భములలో వచ్చును, అని చెప్పియున్నదానిని సాధించినాడేగా 'స' కారమునకు 'త' కారముపరమైనపుడును, ఆ రెంటి కలిపి యుచ్చరించునపుడును సంధిలో నీ రెంటికి గల దగ్గర సంబంధములేని 'స' కారము మధ్యవచ్చుట గారణమును దెలుపలేదు. అది యాతనిపనియునుగాదు కావున తాన్ + తాన్, తాన్ + తారయతి అను ముల కారూపములతో మాత్రమే కలయిక గలిగినచో 'తాంస్తాన్, తాంస్తారయతి' యను వాక్యము లేర్పడు టకవకాశము లేదు గావున, నిది ప్రాచీనభాషకు చెందిన యఖండవాక్యస్వరూపమునే సూచించు చున్నదని యూహింపవచ్చును. ఇట్లు నూతనముగా వచ్చిచేరిన తలంపబడుచుండిన సుడాగమాదులు నిజముగా ప్రాచీన భాషకు చెందినవి గావుననే, శబ్దశాస్త్రజ్ఞులివి యాయా భాషల ప్రాచీనచరిత్రకు సంబంధించి వీనిలో నింక మిగిలియున్న చారిత్రకచిహ్నము(Historic Surviva లని తలంచుచున్నారు. ఈసకారము సంధివలన వచ్చినదే యనరాదా? ఇది ప్రాచీనాఖండవాక్యము

సంబంధించినదే యని యెట్లు చెప్పవచ్చునను ప్రశ్న కలుగవచ్చును. ఈవిషయ మితరసజాతీయభాషారూపములతో బోల్చిన మనకు తేటపడగలదు. సంస్కృతముతో సజాతీయములని తలంపబడుచుండిన గ్రీకులాటిన్ భాషలలోని తచ్ఛబ్దద్వితీయా బహువచనరూపములు 'తాన్స్' (tons) అని నకార సకారసంయోగమంత్యమందు గలవై వ్యవహరింపబడుచున్నవి. ఇచ్చట నివియు సంధివశమున వచ్చినవేమోయనియు, "తాంస్తారయతి" అనువాక్యమును వారు 'తాన్స్ + తారయతి' యని విభాగించుటచే నట్లేర్పడియుండుననియు తలంచుటకవకాశము లేకపోలేదు గాని, సంస్కృతభాషలో సంయోగాంతశబ్దములు సామాన్యముగా లేకుండుటచేతను, ప్రక్రియాసందర్భమున పదాంతమందట్టి హల్సంయోగము వచ్చినచో "సంయోగాంతస్య లోపః=సంయోగాంతం యత్పదం తదంతస్య లోపః స్యాత్" అను సూత్రముచే తుదిహల్లును లేదా ఒక్కటి కంటె మిగిలిన హల్లుల నన్నిటిని లోపింపజేయుటయే వ్యాకరణపద్ధతియైయుండుటచేతను, ద్వితీయాంతతచ్ఛబ్దపదము ప్రాచీనభాషలో సంయోగాంతమైయుండ, సకారలోపమిటీవలి కాలమున జరిగినదనియు, గావున, "తాంస్తాన్, తాంస్తారయతి" యనునవి ప్రాచీనభాషకు జెందిన యఖండవాక్యములై యుండుననియు, సంస్కృతభాషలో 'స'కారము లోపించినరూపమె తచ్ఛబ్దద్వితీయాబహువచనముగా గనబడుచుండుటచే, 'స'కారము సంధివశమున వచ్చినదని పాణిన్యాదు లద్దానిని విధించి, 'తాంస్తాన్' రూపమును సాధించిరనియు, మనము నిశ్చయింపదగియున్నది.

పాణిని సకారవిధానమును బోలినదే తెలుగున నుగంతతద్ధర్మార్థవిశేషణముల కచ్చు పరమగునపుడు 'ను' గాగమవిధాన మొకటి కలదు. చేయు + అతడు, అని యుండగా నీపదములమధ్య 'ను' గాగమ ముచ్చారణార్థముగా వచ్చినదేమోయని తలంచుట కవకాశమున్నను, నిజముగ నది యట్లువచ్చినదిగాక యసమంజస విభాగము వలన నేర్పడినదేయని పరిశీలించిన తెలియగలదు. ఆంధ్రమున సామాన్యముగా విశేషణములు ద్రుతాంతములు కాకుండుటచే, చేయున్ + అతడు అను శబ్దముల సంయోగముచే నేర్పడిన 'చేయునాతడు' అను పదబంధమును చేయు + న్ + అతడు అని విడదీసి, చేయు అనునదే క్రియా విశేషణమనియు, నచ్చుపరమైనపుడు 'న్' ఆగమమనియు దెలిపిరి. చేయుచున్న, చేసిన అను వర్తమాన భూతకాలికరూపములవలె నకారాంతమైన భావి క్రియావిశేషణరూపము ప్రాచీనకాలమున భాషలో లేదు. ఇటీవలికాలమున 'చేయగల' అనునదేర్పడిన నేర్పడియుండును గాక. కావున నాకాలమున 'చేయును' అను తద్ధర్మార్థకరూపమే భావిక్రియారూపముగను, నదియె యొక్క నామమునకు బూర్వస్థాన మాక్రమించినపుడు విశేషణముగను వాడుకొనబడినది. భాషలో నిది యతి ప్రాచీనంబగు రూపంబగుటచే నాకాలమున నిది క్రియారూపముగను, క్రియావిశేషణరూపముగను గూడ వాడుకలో నుండెడిది. దీని కజాదిశబ్దముపరమైనపుడు (చేయున్ + అతడు) నకారము తరువాతి యచ్చుతో గలసి 'చేయునాతడు' అని యగుటయు, హలాదిశబ్దము పరమగునపుడు (నీ భాషలలో సామాన్యముగా భిన్న హల్సంయోగము వారింపబడుచుండుట స్వాభావికమై యుండుటచే) నకారము జారిపోవుటయు దటస్థించి యుండును. తమిళమునగూడ సంపూర్ణక్రియా రూపంబగు 'శెయ్యుం' అనునదే 'పేరచ్చం' అనగా క్రియావిశేషణముగా గూడ వ్యవహరింపబడుచుండుటయే, యీపై వాదమున కుపబలకము గానున్నది. 'అదు శెయ్యుం' అది చేయును, అనునప్పుడు సంపూర్ణక్రియగాను, 'శెయ్యుం మనిదన్=చేయు మనిషి' యన్నప్పుడు క్రియావిశేషణము గాను 'శెయ్యుం' అనుమకారాంతశబ్దమే వ్యవహరింప బడుచున్నది. "ఈ శెయ్యుమ్" అనునదే యందలి తుది 'మ'కారము 'న'కారముగామారుటచే 'చేయున్' అనియు, ఊతగా చివర నొక 'ఉ' కారమును జేర్చికొనుటచే 'చేయును' అనియు రెండురూపముల తెలుగున గానవచ్చుచున్నది. ప్రత్యేకార్థము నేమియు బోధింపక హలంతశబ్దములపై కేవలమూతగావచ్చిచేరిన యీ 'ఉ'కారము, అచ్చుపరమైనపుడు నిత్యముగా లోపించుచుండును. కావుననే యీభాషలో నుత్తున కచ్చుపరమైనపుడు సంధి నిత్యముగా నగుట తటస్థించినది. ఇంతేకాదు, "ప్రాక్యపర

పంతులు-కొడుకు

డాక్టరు, గుళ్లపల్లి నారాయణమూర్తిగారు L.M.S.

పాత్రలు

సుందరరావుపంతులు—వకీలు

వసంతరావు—అతనికొడుకు

జగన్నాథం—వకీలుగుమాస్తా

కామేశ్వరమ్మ—వకీలు తోబుట్టువు, పూర్వ సువాసిని;

రమణమ్మ—వకీలుకూతురు-బాలవితంతువు;

చంద్రకాంతం—వకీలుకోడలు

అంకమ్మ—దాసి.

స్థలము-విశాఖపట్నము

౧ వ రంగము

[వకీలు ఇంట్లో విశాలమైన భోజనాలగది; గదిలో నుండి పెరట్లోకి, ముందటివాకిట్లోకి ద్వారాలున్నాయి; కామేశ్వరమ్మ కాళ్లుచాపుకొని విస్తళ్ళు పత్తులుచేస్తూంది. ౫౫ సం. వయస్సు; దృఢమైనశరీరం; మెళ్లో బంగారు కట్టుగల రుద్రాక్షతావళమున్నది. పెరట్లో, స్నానానికి నీళ్లుకాగపెట్టి, కుంపటితో నిప్పులుపట్టుకొని రమణమ్మ ప్రవేశించింది. ౨౦సంవత్సరాలవయస్సు; చామనిచాయ; తెల్లచీర, రవిక ధరించింది; చేతులకు మెళ్లోను స్వల్పంగా నగలున్నాయి; తలదువ్వుకొని జుట్టు ముడేసుకుంది. చాలా తెలుగు గ్రంథాలు చదివిన విద్యావతి;]

సమయం-ఏప్రిలు ౨వ తేది శనివారం ఉదయం ౧౦ గం.

రమ—ఇంకా ఇంటికి రాలేదా?

కామే—ఎవరు? మీనాయనా?

రమ—ఇంకెవరు అనుకున్నావు?

కామే—ఏమో! నువ్వు ఊరూపేరూ లేకుండా మాట్లాడుతావు! ఎవరో ఏమి తెలుస్తుంది!

రమ—(జవాబు చెప్పకుండా పెరట్లోకి వెళ్లబోతుంది)

కామే—మళ్ళా వెళ్లిపోతావేమిటి? కుంపటిమీద నెయ్యిపెట్టి మరీవెళ్లు! ఎప్పుడూ సగంసగంపనే! అం… లోనే మరుపు!

రమ—జ్ఞాపకం ఉంది! మరచిపోలేదు! ఇప్పటి నుండీ కుంపటిమీద పెడితే గిన్నె కాలిపోదూ?

కామే—ఇక్కడ నేనున్నా ననుకున్నావా చచ్చేననుకున్నావా? ఇంకా ఎక్కడున్నాయమ్మా! బుద్ధి… తనంరాలేదు నీ ధర్మమా అని! మీ అందరికీ అలాంటి కోరికుండేమో కాని;—సరే! వె! నేనే చూసుకుంటాగా వెళ్లు!

రమ—(నేతిగిన్నె తెచ్చి కుంపటిమీద పెట్టబోతూండగా కొంత నెయ్యి ఒలుకుతుంది.)

కామే—నేను చూసుకుంటాను వెళ్లవే తల్లీ! అ… సంతికి పనెక్కువా! లోభికి ఖర్చెక్కువా.

రమ—(గుడ్డతెచ్చి నెయ్యి ఒలికినచోట శా… చేస్తుంది)

కామే—నీళ్లుకాగే యేమో చూడు! అదేమి చినుకులుపడుతున్నా యేమిటి? నీళ్లుకాగకుండా నీ పొయ్యి ఆరిపోతుంది కాబోలు.

రమ—(తొందరగా పెరట్లోకివెళుతుంది.)

చంద్ర—(ప్రవేశం; చక్కని విగ్రహం; 18సంవత్సరాలు వయస్సు; తలదువ్వుకొని కొటుకబొట్టుపెట్టుకుం… కొంత ఖరీదు గల చీర ధరించింది. వంటిని విస్తారం నగలేవు. కొడుక్కి పూలు టోపీ అల్లుతూవచ్చి) పెర… బట్టలేమైనా తడిసిపోతున్నాయా?

కామే—(మాట్లాడదు) చంద్ర—పెరట్లోకి వె… తుంది.

కామే—ఎలాగుందే నీళ్ల పొయ్యి?

చంద్ర—పొయిట్లోంచి తీసి వరండామీద పె… తూంది వదినె.

కామే—తల్లీ పొద్దటినుంచీ ప్రణాళిక్షన్నమా?

రమ—(పెరట్లోనుండే) నీళ్లు చాలా మట్టుకు కాగేయి.

కామే—తొందరగా కాగబెట్టు వచ్చేవేళయింది.

రమ—(పెరట్లోనుండే) ఇక్కడ ఆడుకోలేదు లేమ.

కామే—ఆఁ హాఁ! ఆడుకుంటున్నావను కున్నావు. మాటకు మాట చెప్పడం గుణం మాత్రం పోయింది కాదు.

రమ—(వినబడీవినబడకుండా) కాళ్లు చాపుకు కూర్చుని పాటలు పాడుకుంటూ వత్తులుచేసుకోడమను కుంది కాబోలు.

చంద్ర—(నవ్వుతుంది)

కామే—వచ్చినట్లు అన్నిపనులు చేసేచేసుకో వాలి. ఏమిటిపరిహాసాలుగా ఉంది వీళ్లపని! (లోపలికి వస్తూన్న చంద్రమ్మనుచూసి) అనీళ్లపొయ్యితో ఇలాగు కంటాలు పడుతూండకేదా! ఈవిడగారు కాస్త సాయం చేస్తే అరిగిపోతుందా?

చంద్ర—(కొంచెంతడిసిన పిల్లబట్టలు, తనబట్టలు తీసుకుని ప్రవేశించి)

నావల్ల కాదమ్మా! నాకు పిల్లడితనితోనే తీర కుండాఉంది!

కామే—అవున్నా మేనుకుంటూ ఆ పిల్లడిగుడ్డ లన్నీ భోజనాలింట్లోంచే తీసుకురావాలా?

చంద్ర—కని, పెంచేవాళ్లు అసహ్యపడితేఎలాగ?

కామే—అదేదెప్పే! ఎలాగయితేనేమి కన్నావు తొంటపిల్లలాగు ఒకపిల్లడిని!

(చంద్ర—సిగ్గుపడిమిస్తుంది. వసంతుం అప్పుడే వీధి లోనుంచి వచ్చి భోజనాలింట్లోకి వెళ్లబోతాడు. పన్నెం డేళ్ల ప్రాయంగల విగ్రహం! ౧౫ సం. వయస్సు! కొంచెము పొట్టిగా! చొక్కా—పంచెపట్టుత్తరీయం! కాళ్లకు బూట్సు తొడుక్కున్నాడు. జుబ్బాకు కిర్లీ చేతిలో డ్రాయింగు పుస్తకం, పెనసలు.)

వసం—అత్తా! వంటయిందా!

కామే—ఆ! అయింది; నాన్నింకారాలేదేమి కచేరీగదిలోంచి? అదేమిట్రా ఆదారుణం! జోళ్లతోనే భోజనాలింట్లోకి?

వసం—మరచిపోయేనే! ఆకలేస్తూంది; (దూరం గావెళ్లి జోడువిప్పివచ్చి మేనత్తదగ్గరగా కూర్చుంటాడు).

కామే—ఇల్లో కూచుంటావేమిటి? బాగానే ఉంది! ముట్టుకోకుమా! మళ్లా స్నానంచేయలేను!

వసం—గోనాకి అయినారుస్నానాలు చేస్తావు! నీకూకష్టమే! తల ఆరాలని బాధలేదుకద!

కామే—నోరుమూయి!

వసం—నాకు ఆకలవుతూంది. అన్నం పెట్టు.

కామే—నాన్న రాకుండానే?

వసం—నాన్న రాకపోతే పెట్టవేమిటి?

కామే—ఊహూఁ! పెట్టను!

వసం—పెట్టకపోతే నేనే పెట్టుకుతినేస్తాను.

కామే—ఏమిట్రా మరీ పెంకితనం! నాన్నతో చెప్పాలేమిటి?

వసం—చెప్పు! చెపితే ఏంచేస్తారు! నాలుగు తిట్టుకుంటారు? అంతేనా! ఇంకా ఏముంది?

కామే—మొండి! సబబులేమిటి? అటుచూడు! నీపెళ్లాం నవ్వుతూంది! మరీచిన్నతనం వస్తూందేమి ఒక నాటికొకనాడు?

వసం—ఎప్పుడూ చిన్నవాళ్లుగా ఉంటే మంచిది. కావలిస్తే నువ్వు చిన్నదానివయిపో.

కామే—ఆ, అవతాను ఇంకా చిన్నదాన్ని! పనీపాటు లేకుండా పడ్డలాగు తిరగడం! పెద్దవాళ్లతో హాస్యాలున్నూ.

౨ వ రంగం-వసంతుంగది

(ఒక పట్టిమంచము, పరుపు, ఒక కుర్చీ, బొమ్మల బీరువా, ఈ రయ్యాలలోను నిద్రపోతూ నరిటిపిల్లడు; వసం తం చొక్కా విప్పుకొని విడిచి మంచంమీద విశ్రమిస్తాడు.

చంద్రమ్మ టోపీ అల్లుతూ మంచంమీద ఒక వార కూర్చుంటుంది.)

చంద్ర—మధ్య ఈవిడపోరు వచ్చి పడిందేమిటి మనకి ?

వసం—ఊరికే, సరదాకి లే !

చంద్ర—సరదాకాదు; ఆవిడ నామీద కూడా అధికారం చలాయిస్తోంది.

వసం—డబ్బున్నాదని గర్వం !

చంద్ర—మనపని ఎప్పటికీ ఇంతేనా ?

వసం—ఇంతే కేమి ?

చంద్ర—ఇంతేకాక మరేమిటి ? ఇప్పటికి నేను కాపరానికివచ్చి నాలుగేళ్లయింది; ఒక్కలాగుంది; ఒక పనీ, పాటు, ఉద్యోగం, ఏమీ కనపడదు. మీమావాన మీరూరుకుంటారు; మీ నాన్నగారికి ఆయనప్రాక్టీసు, ఆయనడబ్బు—అప్పులు చేసయినా భూములు కొనడం, ఆయనగొడవ ఆయనదే ! ఇంట్లో బ్రతికేరో చచ్చేరో ఊసేలేమీ అక్కరలేదు ఆయనికి !

వసం—ఆయన కూడబెడుతూన్న ఆస్తంతా మనదికాదూ ?

చంద్ర—ఏమో ఆయన ఏంచేసుకుంటారో ? మీ యిద్దరికీ పొత్తుంటేనా ? ఆయనికి మీమీద అభిమానం, మీకు ఆయనమీద భక్తీ ఉంటేనా ? మీకాళ్లమీద మీరు నిలబడే ప్రయత్నంచేసుకొన్న పాటివస్తుందా ?

వసం—శేవమయిన మాటన్నావు ? (డ్రాయింగు పుస్తకంతీసి ఒకచిత్రంచూపి) ఇదిచూశావా ? భార్యను విడిచిపెట్టి సన్యాసంపుచ్చుకోడానికి వెళుతూన్న సిద్ధార్థుడు ! ఆ భార్యముఖంలో అమాయికత్వం ! అతనిముఖంలో కనబడుతూన్న మనస్తాపం చూసేవా ? భార్యను విడిచిపెట్టవద్దనే ఇంద్రియాలకీ, సన్యసించి స్వేచ్ఛా స్వతంత్రత అనుభవించమని ప్రబోధిస్తూన్న ఆత్మకీ జరుగుతూన్న యుద్ధం అతనిముఖంలో కనబడలేదూ ? (ఇంకొకటిచూపి) ఇది సారనాథ్‌లో బుద్ధుని ప్రథమోపన్యాసం. ఆముఖానికీ, ఈముఖానికీ తేడా చూడు ! అప్పటికి ఇంద్రియాలని జయించేడు ! ఈ [illegible]న్ని చూసేవా ?

చంద్ర—బాగానే ఉన్నాయికాని, వీటివల్ల డబ్బు రావడ మేలాగ ?

వసం—అదీ పెద్దప్రశ్నేనా ? ఇంతప్రయత్నము వ్యర్థమే అనుకుంటున్నావేమిటి ? క్రొత్తఢిల్లీలో ఇలాగే ఫ్రెస్కోలు (Frescoes) తయారుచేసేనంటే ఒక్కొక్కదానికి వేయిరూపాయలకి తక్కువ ఇవ్వరు ! చిత్రలేఖనం అంటే తమాషా అనుకుంటున్నావేమిటి ? సరుకు కొని లాభానికమ్ముకొనే వర్తకంకాదిది; కవిత్వం, చిత్రలేఖనం, సంగీతం, ఇలాంటి కళలలో బుద్ధివికాసానికే విలువ.

చంద్ర—ఏమో నాకేమీ నమ్మకంలేదు. స్వంత ఖర్చులకేనా పనికివచ్చేలాగు ఏ ఉద్యోగమో చేసుకుంటూ సరదాకి ఇలాగ బొమ్మలు వ్రాసుకున్నా ఫర[illegible] మొన్న చూడండి ! ఈ టోపీకోసం ఊలుకొనడానికి మూడుపావలాలకోసం మూడురోజులు రమణమ్మ నా[illegible]యించి అడిగించవలసివచ్చింది.

వసం—నాజ్ఞానశక్తిని వినియోగించి స్వతంత్రజీవనం చేసుకునేవాడిని, నాఖర్మం కాలితే మరొకడిదగ్గర నౌకరీచేయమంటావేమిటి ? నాకుమాత్రం ఎల్లకాలం అస్వతంత్రంగా వీళ్లమీదఆధారపడి కాలక్షేపంచేయాలని ఉన్నాదనుకొన్నావా ? రెండునెలలు ఓపికపట్టలేవూ ?

చంద్ర—అప్పుడేదేనా రాజ్యానికి పట్టాభిషేకం చేస్తారా ?

వసం—మరేం ఈవ్వుతప్పకుండా రాణీవవుతావు "నేరయ్యరాజంట పేరల్లి రాణంట (పాడుతాడు)"

చంద్ర—(నవ్వుతూ) ఎప్పుడూ వెటకారం [illegible]శమే !

వసం—ఉద్యోగంతో సంబంధం లేకుండా హాయిగా కాలుమీద కాలువేసుకొని, దర్జాగా—

చంద్ర—అవాళ్ళ ఏళ్లగవుందుకు పుట్టించేడో కా మిమ్మలని—అతిశ్చింత, అవిశ్వాసం, ఆత్మైర్య[illegible] కిభావ్—ఇవాళ్ కిల్లీ ఎవరిచ్చారు !

వసం—వాళ్ళూడు అబద్ధమనుకుంటున్నావేమిటి?

చంద్ర—మీమాటలకి అబద్ధం నిజం అంటూ రెండు రకాలుంటే!

వసం—చెప్పితే ఇలాగుంటే! ఇంకా ఇంత వేగం చెప్పదలుచుకోలేదుకాని, అయినా చెబుతాను! (చేతిలో [illegible] ఒట్టుపెట్టుకొని, చెవిలోరహస్యంచెబతాడు)

చంద్ర—నిజంగా ఎంత డబ్బువస్తుంది?

వసం—ఎంతో తెలియదు! అయిదువేలు మొదలుకొని లక్షరూపాయలలోగా ఎంతయినా రావచ్చును.

చంద్ర—ఎక్కడనుంచి?

వసం—లాటరీ! ముప్పదిరూపాయలిచ్చి డర్బీస్వీపుకు మూడుటిక్కెట్లు కొన్నాను.

రమణమ్మ—(ప్రవేశించి) ఏమిట్రాఅన్నయ్యా?

వసం—ఇంకొక రెండునెలలలో మనకి లాటరీలో డబ్బువస్తుంది; మనకంటే నాకేసుమా!

రమ—నాకేమిస్తావు?

వసం—నీకేమిటి నాకేమిటి! దర్జాగా ముందు మాటలుకాదు కొనేయవచ్చు. మళ్లీసి మాటకడతా నను కొన్నావేమిటి నాన్నలాగు!

రమ—ఇప్పటి నుంచీ గాలిమేడలు కడతాడు అన్నయ్య!

చంద్ర—లాటరీలో డబ్బు రావడమేమిటి పోనిద్దురూ!

వసం—విధిగా రెండునెలలలో నాకు ధనయోగం ఉంది; అనుమానించినాదే కట్టేను.

చంద్ర—ఎవరన్నారు?

వసం—జగన్నాథం జ్యోతిషం చెప్పేడు.

రమ—ఎవరూ! (పరధ్యానంగా విన్నట్టునటించి)

చంద్ర—ఏమీ—(పెదవికరచుకొని తప్పు అపుతుంది. రమణమ్మ చంద్రమ్మవైపు తీక్షణంగా చూస్తుంది. వసంతం చూడనట్టు నటిస్తాడు.)

చంద్ర—జగన్నాథానికి జ్యోతిషం కూడా వచ్చునా?

వసం—చాలాగొప్పవాడు తెలుసునా?

చంద్ర—రూపాయలెక్కడివి?

వసం—జగన్నాథమే ఇచ్చేడు. అతనిద్వారానే కట్టించేను. అంటే నాపేరనేసుమా! వచ్చినదానిలో అయిదోవంతు అతనికివ్వడానికి ఒప్పందం.

చంద్ర—జ్యోతిషంచెప్పినందుకూ పెట్టుబడిపెట్టినందుకూనా!

వసం—(అంగీకారసూచకంగా తల ఊపుతాడు)

చంద్ర—అతని కింకా పెళ్లి కాలేదేమండీ?

వసం—ఈలాటరీలో డబ్బు వస్తే పెళ్లాడుదామనుకుంటున్నాడు

(చంద్రమ్మ రమణమ్మవైపు చూస్తుంది; రమణమ్మ తలవంచుకొంటుంది. జోడుచప్పుడు వినబడుతుంది)

చంద్ర—మామగారు వచ్చేసేరు.

రమ—(తొందరగాపైకి వెళుతుంది)

(తెరపడును.)

3 వ రంగము

(తిరిగి భోజనాలగది—పీటలు విస్తళ్లువేసి వడ్డన తరవాయిగా సిద్ధంగా ఉన్నాయి. పంతులుపీటదగ్గర వెండిచెంబు పళ్లెం జపంకోసం పెట్టిఉన్నాయి.)

పంతు—(పీటమీద జపానికి సిద్ధంగా కూర్చొని) ఇక్కడ ఉద్ధరిణ ఏదీ?

కామే—అమ్మాయి ఎక్కడోపెట్టింది కాబోలు!

పంతులు—ఎప్పుడేస్తేనా ఎక్కడో అనీ, కాబోలు అనే ఏడ్చారు—ఎక్కడివస్తువ అక్కడ ఉంచమని ఎన్నిసార్లు చెప్పేను దీనికి?

రమ—(తొందరగా వెండిఉద్ధరిణె తెచ్చి ఇస్తుంది)

పంతులు—పొడుంకాయ ఎక్కడుందో చూసి ఇలాగతగలేయి.

రమ—(పొడుంకాయతెచ్చి ఇస్తుంది. పంతులు చేతిలో పొడుంవేసుకోబోగా దానిలో పొడుంలేదు.)

స్వరంబులకుం బరస్వరం బేకాదేశం బగుట సంధియనం బడు”నని బాలవ్యాకరణకర్త పరస్వరైకాదేశమే సంధికి లక్షణముగా జెప్పుటకుగూడ నిదియే ముఖ్యకారణము. ఈ ఆంధ్రభాష చాలవఱకజంతభాష. అందు ముఖ్యముగాను కారాంత శబ్దములే మెండుగానుండును. ఇట్లగుటకును గారణము లేకపోలేదు. ప్రాచీనభాషలోని శబ్దములు పెక్కు హలంతములు. కావుననే తమిళ కన్నడాది యితర ద్రావిడభాషలలోగూడ హలంతపదములే విశేషముగా గనబడుచున్నవి. ఈ హలంతపదము లన్నియు ముఖ్యముగా తెనుగునను కొంతవఱకు కన్నడమునను గూడ నొకానొక కాలమున తుదినుకారమునూతగా గొన్నవగుటచే నీభాషలలో నుకారాంతశబ్దము లైనవి. తమిళ మిప్పటికిని చాలవఱకు హలంతభాషయే యైయున్నది. హళకన్నడమున హలంతపదములే హెచ్చుగానున్నవి హొసగన్నడమున నజంతపదములే హెచ్చుగ నుండును. తెలుగజంతభాషయే యని చెప్పగియున్నది. ఈభాషలో ప్రాచీనహలంతపదములపై నూతగాజేరిన ఉకారమంతమందుగల పదముల కజాదిపదములు పరమైనపు డా నూతగావచ్చిన ‘ఉ’ కారము మరల దానంతట నదే లోపించిపోయి ప్రాచీనపదస్వరూపము నప్పట నిలుపుచుండును. అపుడు పూర్వపదాంత్యహల్లు పరపదాద్యచ్చుతో నెనయుట సంభవించుట తటస్థించును. ఇట్లు కారాంత సంధియనునది నిజముగా పూర్వమందు నిలచిన హల్లు పరమందున్న యచ్చుతో నెనయుచుండుటేగాని యేకాదేశసంధికాదని దీనివలన స్పష్టమగుచున్నది. ఈ యేకాదేశముసంస్కృతసంధికి జెల్లినదిగాని తెలుగుసంధికి జెందినదికాదు. గంగ + ఉదకం అని యున్నపుడు “అద్గుణః—అవర్ణాదచిపరే పూర్వపరయోరేకోగుణాదేశస్స్యాత్” అని పూర్వపరస్వరంబులకు రెంటికిని గలిపి గుణాదేశమువచ్చినది. అనగా అ + ఉ=ఓ అయినదన్నమాట. నిజముగా అ + ఉ కలిసినచో అ ఉ అనియో లేదా ‘అవు’ అనియో కావలసియుండగా ‘ఓ’ కారము

నచ్చుటగూడ నసందర్భముగానే కనబడును. దీనిసమన్వయమునకుగూడ నీభాషల ప్రాచీనచరిత్రమునకు బోవలసినదే. ప్రాచీన ఇండో యూరపియన్ భాషలో నిపుడు సంస్కృతములో నిలిచియున్న సంధ్యక్షరముల కంటె నెక్కుడు సంధ్యక్షరములు (diphthongs) కలవు. అంద అ ఇ, ఎ ఇ, ఒ ఇ; అఉ, ఎఉ, ఒఉ, అను హ్రస్వాక్షరములును, ఆఇ, ఏఇ, ఓఇ, ఆఉ, ఏఉ, ఓఉ, అను దీర్ఘాక్షరములునుగలసి పండ్రెండు సంధ్యక్షరములుగలవు అవికాలక్రమమున జనులయుచ్చారణవశమున మార్పుచెం అఇ, ఎఇ, ఒఇ, అను మూడును సంస్కృత భాషల “ఏ’ కారముగను, అఉ, ఎఉ, ఒఉ, అనునవి ‘ఓ’కారముగను, తక్కిన యారింటిలో మొదటి మూడు ఐకారముగను, తరువాతి మూడును ‘ఔ’కారముగను, నిలి నవి. కావుననె గంగ + ఉదకం—అనునది ‘గంగవుదక అనియొ కావలసియుండగా, ప్రాచీనకాలముననె ‘అ అనున దీభాషలో ‘ఓ’గా మాఱుటచే నాపద సంధి మున నోకారమె కనబడును ‘గంగోదకం’ అనియ హరింపబడుచున్నది గాని, ‘గంగఉదకం’ అని య లేదు. ఈ విషయము భాషలప్రాచీన చరిత్రకు సం ధించినది గాని కేవల సంస్కృతమునకు సంబంధిం మాత్రమే కాదు. తరువాతికాలమున భాషను వ్యా చిన పాణిని అకార ఉకారములకు సంధి గలిగిన ‘ఓ’కారము, అకార ఇకారములకు ‘ఏ’కారము చుండుటను గనిపెట్టి—గుణైకాదేశమును సంధికార్యమ విధించినాడు. ఇట్లాయా భాషల ప్రాచీనచరి పరిశీలించుటచే నూతన విషయములు బయలుపడుచ టెగాక, ఒక భాషయొక్క తాత్కాలిక వ్యాకర (Descriptive grammar) న తెలుపబడిన వి సంధికార్యములు (తెలుగువంటి నుగాగమ యుగాగ గాగమాదులు) సమన్వయముగుచుండుట తటస్థించును. గూర్చి మఱియొకమాఱు పరిశీలింతము.

మానవ ప్రకృతి—౧



పంతులు—పీపాలో పొడుం కాస్త దీనిలో పోసి తేవాలని తెలియదూ? దీనికి ఏళ్లొచ్చిన కొద్దీ బుద్ధి వెన కాడుతూంది!

రమణ—పొడుముందనుకొని తొందరగా తెచ్చేను.

కామే—ఎప్పుడూ చీవాట్ల బ్రతుకే అయింది దీని బ్రతుకు!

రమ—(పొడుంకాయ తీసుకొని వెళ్లి నింపి తెచ్చి ఇచ్చి తిరిగి వెళ్లిపోతుంది).

(కొంతజప మయేక)

కామే—ఇవాళ కోర్టుకు వేళమించిందికాబోలు?

పంతులు—ఇవాళ మూడో శనివారం; కోర్టులేదు.

కామే—ఆమాట నాకు గుర్తేలేదు సుమా! ఏమిచెప్మా ఇంతఆలస్యమయిం దనుకున్నాను.

పంతులు—వెంకట్రాజుగారిభూములు కొనాలని కాదూ ప్రయత్నం! ఆగోడవలో ఆలస్యమయింది.

కామే—కుదిరినట్లేనా?

పంతులు—అంతా పరిష్కారమైనట్టే! ఇరవై వేలు క్రయం! నిన్ననే బ్యాంకులో ఉన్న పదివేలూ తెచ్చేను. ఇంకొక పదివేలకి అప్పుమాట్లాడేను. వడ్డీదగ్గర తగాయిదాగా ఉందికాని, కుదిరినట్టే! ఈరాత్రి రాజు గారిఊరు వెళ్లి పురోణీ కట్టుకోవాలి.

కామే—భూ మేపాటిది?

పంతులు—వెయ్యో, పన్నెండువందలో వస్తుంది, సాలీనారాబడి ఆమరకంచేస్తే!

కామే—అన్నట్టు చిన్నవాడేమిటి ముప్పయి వేలో నలభైవేలో వస్తాయని గెంతుతున్నాడట?

పంతులు—అదెక్కడనుంచి!

కామే—నీకు తెలియదూ! ఎక్కడో లాటరీ వేసేడట!ముప్పయిరూపాయలిచ్చి టిక్కట్లుకొన్నాడట!

పంతులు—వాడిమొహంలాగుంది; కాగితాలకనీ, రంగులకనీ పుచ్చుకొన్న డబ్బిలాగు తగలేస్తున్నాడేమిటి?

కామే—అదేమో అమ్మాయి నాతో చెప్పింది. జగన్నాథంజ్యోతిషం చెప్పేడట తప్పకుండా వస్తుందని.

పంతులు—జగన్నాథమే చెప్పేడా? అదే నిజ మయితే విధిగానమ్మవలసినదే! జగన్నాథం జ్యోతిషం చాలాదాఖలా సుమా! ప్రశ్న భాగంలో చాలా ఘట్టివాడు!

కామే—దానికేంగాని, జగన్నాథాన్ని మాత్రం ఇంట్లోకి రానీకు.

పంతులు—ఏమీ?

కామే—అలాగ!

పంతులు—అంటే?

కామే—ఎందుకు, నలుగురు నాలుగు మాటలూ అనడానికి? కావలస్తే కచేరీగదిలో కూర్చోపెట్టి పని చేయించుకోగాని ఇంట్లోమాత్రం అడుగు పెట్టనీకు.

పంతులు—ఏమిటో చెప్పకూడదు?

కామే—ఏముంది చెప్పడానికి! (నలుదిక్కులా చూచి) ప్రొద్దున్న కొళాయిదగ్గరకు వెళుతూంటే, ఇద్దరు అమ్మలక్కలున్నారు. ప్లీడరు గుమాస్తాలగురించి సంభాషిస్తూ ఎవరో అంటే ఎవరో అనుకొని కొంతసేపటికి కామేశ్వరమ్మ మేనకోడలు రమణమ్మమాటే అంది ఒకావిడ—నాఒళ్లు చచ్చిపోయిందంటే నమ్ము! ఇంతట్లో నన్నుచూసి ఎంచక్కా సంభాషణ మార్చేసేరు. ఎంత పనిమంతురాలమ్మా రమణమ్మ! మేనత్తను కూర్చోపెట్టి పనిపాట్లు చక్కగా చేసుకుంటుంది! అనిస్తోత్రపాఠాలు ఆరంభించేరు. నేనువినిపించుకోనట్లు రెండుచెంబుల మం నీళ్లు తీసుకొని చక్కావచ్చాను.

పంతులు— పాలసముద్రములో హాలాహలం పుట్టిందీ! ఏమిచెప్మా దీనికొచ్చిన వినాశకాలం!

కామే—ఇప్పుడట్టే తరవకు. అబ్బాయీ! ము కట్టుకురా!

(కామే—వడ్డిస్తూండగా రమణమ్మ చేయి క స్తుంది. పంతులు ఒక్కసారి తీక్ష్ణంగా రమణమ్మ వైపు చూసి ఊరుకొంటాడు. వసంతంకూడా భోజనాని వస్తాడు. కొంత భోజన మయేక)

పంతులు—ఏమోయి! నీ బొమ్మ లేమేనా క ట్టేయా!

వసం—ఇంకా ఉన్నాయి.

పంతులు—కాగితాలకి రంగులకీ తాలకి పదిరూపా యలుఖర్చు కనబడుతూంది. కాతిక్తెల్లం వంటిమీద కొచ్చే యి. ఒక్కకానీ సంపాదించడానికి ప్రయోజకత్వం లేదు. నీ యీడుకు నాకు నెలకు రెండువందల రూపా యలు జీతం వచ్చేది తెలుసునా?

వసం—(జవాబు చెప్పడు)

పంతులు—కాస్త శ్రద్ధగా చదివి ఆ వెధవ పరీక్ష యినా ప్యాసవు!

వసం—(మాట్లాడడు.)

పంతులు—ఇప్పటికి మూడుసార్లు ఫేలయేవు ఆపాటిదానికి రేపటపరీక్షకు దరఖాస్తుకూడా ఎందుకు కట్టడం. చిన్నాయన కొడుకు చూడు, అన్నిపరీక్షలూ ఎక్కడా ఫేలుకాకుండా ఎలాగ ప్యాసవుతున్నాడో?

వసం—అదృష్టవంతుడు.

పంతులు—నీ దురదృష్ట మనుకో కూడదు?

వసం—నాకేమీ దురదృష్టానికి? ఎల్లకాలం ఇక్కడ చీవాట్లుతింటూ డబ్బుకి ఏగానికీ మీమీద ఆధా రపడి కూర్చుంటా ననుకున్నారేమిటి?

పంతు—ఆమాత్రం పౌరుషముంటే మంచిదేకాని ఏమిటిచెప్మా ఆచేసే ఉద్యోగం?

వసం—నా యేర్పాట్లు నాకూ ఉన్నాయి.

పంతు—ఏమిటో కాస్త చెప్పుదూ, విని సంతో షిస్తాను.

వసం—చెప్పేదేమిటి?

పంతులు—క్రొత్తఢిల్లీకి Fresco చేస్తే వెయ్యి రూపాయలొస్తాయి. అదేనా ఆశ?

వసం—వెధవవెయ్యి ఒక పెద్దేనా?

పంతు—ఓహో! వెధవవెయ్యి అనేదాకా వచ్చిందీ?

రమ—అన్నయ్యకి చాలా డబ్బువస్తుందట • లాట రీలో?

పంతు—అదేమిటోయి?

వసం—అదుగో అమ్మాయి చెపుతూందికామా

పంతు—ఏలాటరీకి వేసేవు?

వసం—డర్బీస్వీపు.

పంతు—డబ్బెక్కడిదీ?

వసం—జగన్నాథం ఇచ్చేడు.

పంతు—జగన్నాథానికి పెట్టుబడి పెట్టడాని! కూడా డబ్బుందీ?

వసం—తప్పకుండా వస్తుందని జాతకరీత్యా అత నికి నమ్మకం కలిగింది. పెట్టుబడి పెట్టేడు.

పంతులు—ఎవరిపేర వేసేవు?

వసం—నా పేరనే వేసేను.

పంతు—టిక్కెట్లో?

వసం—ఉన్నాయి.

పంతు—తే! నాదగ్గర దాస్తాను.

వసం—అక్కరలేదు జగన్నాథందగ్గర దాచేను.

పంతు—అక్కర లేదేమిటి? నాదగ్గర దాస్తా నిమ్మంటూంటే?

వసం—అక్కర లేదు; జగన్నాథం దగ్గర జాగ్రత్త గానే ఉంటాయి!

పంతులు—నే నిమ్మంటే అక్కర లేదంటావు? నాకంటె గుమస్తాగాడిమీద ఎక్కువ నమ్మకమా? ఇదేనా నీపద్ధతి? నేనెవరో? నీకూ నాకూ ఉన్న సంబంధమేమిటో, వాళ్ళ నీకుండే లాభమేమిటో ఏమ యినా గుర్తుండే మాట్లాడుతున్నావా?

వసం—ఆమాత్రం గుర్తు లేకుండా మాట్లాడలేదు.

కామే—ఏమిట్రా అలా వాదిస్తావు? చిన్నా పెద్దా లేకుండాను.

పంతు—ఆ గుర్తున్నవాడవయితే టిక్కెట్లియ్యి వేమి!

వసం—ముందుగా ఇరవైవేలు ఎవరిస్తే వారి కిస్తాను.

పంతు—ఏమిటీ! అమ్ముతావు? నాకేనా? అంతేనా?

వసం—ఆఁ, ఎవరికైనా అంతే!

పంతులు—ఇదేకాదూ నీపద్ధతి! నిన్ను కని పెంచి పెద్దవాణ్ణి చేసినందుకు ఇదా ప్రతిఫలం!

వసం—నన్ను కనవలసినదని నేనేమీ ప్రార్థించలేదు.

పంతు—నీకు పుట్టిన కొడుకు నిన్ను ప్రార్థిస్తేనే కన్నావేమిటి?

వసం—మీరు చెప్పించిన చదువు నాకేమీ ఉపయోగించలేదు.

పంతు—నీ దురదృష్టం; నేనేం చెయ్యను?

వసం—అందుకే నా అదృష్టం బాగుపడే మార్గం చూసుకుంటున్నాను.

(కొంత నిశ్శబ్దం)

పంతు—అయితే ఇదే నీపంథా! ఇన్నాళ్లూ కష్టపడి డబ్బు పోగుచేసి, భూములూ తోటలూ దొడ్లూ సంపాదించినదంతా ఎవరికో తెలుసునా?

వసం—మీదృష్టిలో జీవితపరమావధి ఇంతే కాబోలు.

పంతు—ఆఁ, నాకు జీవిత మంటే ఇంతే బోధపడింది. కడుపునిండా తినడం! పిల్లలని కనడం! చేతనయినకాడికి డబ్బు పోగుచేయడం. చచ్చేటప్పుడు నీలాంటివాళ్లకు అప్పచెపితే, శ్మశానంలో ఆరడుగుల నేల ఇనాము వస్తుంది.

వసం—ఇంతేనా?

పంతు—ఆఁ. ఇంతే! నువ్వుకూడా నా కొడుకువైనందుకు ఈమార్గమే అవలంబించాలి. లేకపోతే బ్రతికి నన్నాళ్లయినా సుఖంలేకండా దరిద్రమోడుతూ అడుక్కు తినిపోవాలి.

వసం—నాకలాగు బోధపడలేదు. జీవితమంటే, మీ రీలాగు శ్రమపడి సంపాదించిన డబ్బు వినియోగించి ప్రకృతిసౌందర్యం, కళ, అందులో ఉన్న ఈశ్వరలీల, ఇవన్నీ శోధిస్తూ, వాటిని అభివృద్ధిలోకి తెచ్చి మేథాశక్తి కల మానవత్వం సార్థకపరచుకోవడం నా ఉద్దేశం.

పంతులు—నా ఆస్తిఅంతా [illegible]వని తెలుసునా? అందులో ఒక్కదమ్మిడీ నీకు ముట్టకుండా చేయడానికి వీలుందని తెలుసునా?

వసం—ఆ భయంచేతనే టిక్కెట్లెవరికైనా ఇరవై వేలకమ్ముతానన్నాను.

పంతు—ఓరి దౌర్భాగ్యుడా! నీ తండ్రికేనా నువ్వు అమ్ముతావుకాదూ! టిక్కెట్లు ఇస్తావా ఇవ్వవా! ఆఖరుమాట చెప్పు. మంచీ చెడ్డా ఆలోచించుకో.

వసం—మీరు బలవంతాన్ని తీసుకుందామను కొన్నా నాదగ్గర లేవుగా!

పంతులు—సరే! అవి రానప్పుడు చూస్తాను కాదు? (భోజనం ముగించిలేస్తాడు.)

వసం—అవి వచ్చినప్పుడు చూస్తాను.

(తెరపడును.)

రెండవ రంగము

(మేడమీద పంతులు గది—గడియారం మూడు గంటలు కొట్టింది; పంతులు ఏవో కాగితాలు చూసుకుంటూ పడకకుర్చీలో కూర్చొని, మధ్యమధ్య పచ్చి ద్రాక్షపళ్లు ఒక్కొక్కటే నోట్లో వేసుకుంటూ ఉంటాడు. గింజలు ఉమ్మడానికి ఒకచిన్నపళ్లెం క్రింద ఉన్నది. కామేశ్వరమ్మ ఏదో పెట్టి సవిరిస్తూ గదిలో ఉంటుంది. క్రిందనుంచి "అయ్యొన్నారా అమ్మా!" అని కేక.)

పంతు—ఎవ రది?

కామే—అంకి కాబోలు! దాని కొడుకుని పని లోంచి మానిపించేసేవని ఏడుస్తోంది.

పంతు—వెధవ, నావాచీ కాజేసి ఎవరికో రెండు రూపాయలకమ్ముకుని తాగేసేడట!

అంకమ్మ—(మేడమీదకువచ్చి గుమ్మందగ్గర నిలచి) ఏటిబాబూ! నా కొడుకుని పనిలోకి రావద్దన్నారట!

పంతు—అలాగ వదలిపెట్టినందుకు సంతోషించ లేమి ?

రమణ—(మేడెక్కి వారికి కనబడకుండా మెట్లచాటున నిలబడి సంభాషణ వింటుంది.)

అంకి—ఏంచేసేడు బాబు ?

పంతు—ఇంకా తెలియనట్లు మాట్లాడుతావేమి ? పద్ధెనిమిదిరూపాయలవాచీ కాజేసి, పందుంరూపాయిల కమ్ముకొని తాగేసిన వెధవని ఇంకా పనిలో ఉంచ మంటావా ?

అంకి—ఎవరన్నారు! ఏటిబాబు! ఇలాటి మాటలు; మాసిన మొగా డేసిబాబు! ఇంత గుంటకాడ నుండీ మీయింట్లో ఉండి మీపిల్లలనందరినీ సంకనెత్తుకు తిప్పి ఇన్నాళ్లున్నాను గదా! ఎప్పుడేనా ఉంది బాబూ ఇలాటిమాట! మాయింటాయంటా లేదు ?

కామే—నువ్వు మంచిదానవేనే! నీ కొడుకు మాట చెప్పు!

అంకి—అదుమాత్రమేటమ్మా! మాసిన మొగా డేడీ అంటా!

పంతు—మాగుమాస్తా చెప్పేడుకాదూ!

అంకి—ఆ అయ్యచూసేడట బాబూ! మామంచి గుమాస్తాను సంపాదించినారు (కామే—పంతులు—తెల్ల బోతారు)

పంతు—చూసిన మనిషి అతనితో చెప్పేడట!

అంకి—ఏదీ రుజువు చెప్పించండి! మ ాడేనా ఉండాలి, సాక్షేనా ఉండా లేదెబ్బలోటి!

పంతు—నీకు రుజువుకూడా కావాలి? వెధవ వేషాలు! తాగుబోతు వెధవని వెనకేసుకుని మాట్లాడు తావేమిటి ? నీ కొడుకు తాగితే ఒకవాడు చేసుపట్టు కొని చూపించాలికాదూ ?

అంకి—తాగుబోతేటి బాబు ? పండుగకీ పబ్బా నికీ ఒకదు కుక్కుకొంటారు మా కులంవోళ్లు. మాటిమాటికీ తాగుబోతంటారేటి ?

పంతు—నాతో వాదించడానికొచ్చేవేమిటి ? పో! అవతలకిపో! నువ్వుకూడా పనిలోకిరాకు. ఇవాళ నుంచి; తెలిసిందా ? ప్రతిపుండాకోరుకీ నోరు ఎగు స్తూందేమిటీవాళ ? పాములన్నీ తలెత్తితే వానపామూ తలెత్తిందని !

కామే—ఇవాళ వాడిమనసు చికాకుగా ఉంది అల్లరి పెట్టకపో!

అంకి—నామనసూ చికాకుగానే ఉంది. పనిలేక పోతే పోయింది, ప్యేక్టరీలోకిపోతే వల్లమాలినపని! దొంగతనంకడితే ఊరుకుంటానేటి ?

కామే—ఊరుకోక ఏంచేస్తావే? రంకుముండా! మహా తెగులుగా ఉంది ?

అంకి—ఏటమ్మా రంకుముండా అంటావు! ఎవ ర్తమ్మా రంకుది? రంకులన్నీ మీయింట్లోనే ఉన్నాయి. గొప్పోరింట్లో రంకులు రంకులు కావు ?

కామే—ఏమే నీకొచ్చిన రోగం ? మా యింట రంకేమిటే ? నోటి కొచ్చినట్లు పేలుతున్నావు!

అంకి—ఆఁ! ఎరికి లేదు ఎవరికీన్నీ ? మామంచి గుమాస్తాను సంపాదించినారు లెండి. ఇలాటాటికే పని కొస్తా డాయన ?

పంతు—అట్టే ప్రేలక పోతావా ? తన్న మన్నావా?

అంకి—ఏటయ్యా తంతావు ? ఒంటిమీద పెయ్యియ్య వరి! ఆపోరుంటాదేమో ? నీపనీ, నాకాలి మీదగోరూ ఒకటి. (కోపంగా మెట్లుదిగి పోతుంది.)

కామే—ఓరా! చూసేవా? అందరికీ తెలుసును. మన పీ గుడ్డివాళ్లము. ఇంకిది ఊరంతా చాటుతుంది!

పంతు—ఒక్కసారి తలపట్టుకో- కళ్లు చీకట్లు కమ్ముతున్నాయి. (కామే-అట్లుచేస్తుంది)

పంతు—(కొంతనిశ్శబ్దం) నాకొంపకి నిప్పంటిం చిందీ! నా కీర్తి, ప్రతిష్ఠా మంట కలిపేసిందీ! ఇంక తలె త్తుకు తిరగనివ్వదూ ? నాదగ్గర నౌకరీకున్న గుమాస్తా తోనా! రొమ్ముమీద కుంపటిని ఎలాగ భరించడం ?

కామే—నేను క్రిందికి పోతాను. రాత్రిప్రయాణ ముంది కాదూ?

పంతు—(అవుననితలఊపుతాడు. కామేశ్వరమ్మ మేడదిగిపోతుంది. పదినిమిషాలు పంతులు కళ్లు మూసుకొని కూర్చున్నాక, జగన్నాథంవస్తాడు. 30 సంవత్సరముల వయస్సు; సాధారణమైన వేషం; అందమైన విగ్రహం.)

పంతు—(కళ్లు తెరచి, జగన్నాథంతో) కూర్చో'

జగ—పురోణీ మసోయిదా వ్రాసి తెచ్చేను' (ఇస్తాడు)

పంతు—(తీసుకొని చూస్తూఉంటాడు)

జగ—రాత్రి తమప్రయాణ మందా?

పంతు—(తలఊపుతాడు.)

జగ—సెలవుతీసుకుంటాను.

పంతు—కూర్చో, చిన్నసంగతి మాట్లాడాలి.

జగ—(వినయంగా క్రిందకూర్చుంటాడు)

పంతు—మావాడు లాటరీవేసేడటేమిటి?

జగ—చిత్తం.

పంతు—నిజంగా వస్తుందా ఏమిటి?

జగ—విధిగా వచ్చితీరుతుం దని నానమ్మకం.

పంతు—ఆ టిక్కట్లు నీ దగ్గరే ఉన్నాయట కాదూ?

జగ—చిత్తం!

పంతు—ఆ టిక్కట్లు అడుగుదామనే ఉండమన్నాను.

జగ—అవి అబ్బాయిగారి వండి!

పంతు—అవును! అబ్బాయిగారివని తెలిసే అడుగుతున్నాను.

జగ—ఆయనకేలవుకానిదే నే నిలా గిచ్చేదండి!

పంతు—ఏమిటోయి! మహా శాస్త్రోక్తముగా మాట్లాడుతున్నావు? నాకొడుకుటిక్కట్లు నే నడగ కూడదు?

జగ—అడగవచ్చును కానండి, ఒక్కగంట క్రిందటే ఆయన వచ్చి టిక్కట్లు ఎవరడిగినా ఇవ్వవద్దని మరీమరీ చెప్పినారు.

పంతు—పెట్టుబడి నువ్వే పెట్టేవట! నుండగా నాకొడుక్కి నువ్వు పెట్టుబడిపెట్టడము కమర్యాదా కాదు!

జగ—స్నేహితుడుకదా అని సహాయంచేసేను.

పంతు—నాకొడుకు నీకు స్నేహితుడా? మానికొడుకుతో స్నేహం చేసి ఇలాంటి పను చేస్తున్నావా? నీభూతిదశ ఒక్కసారిమాసుకో! ఒకసారి దృష్టిపోనీ! నీతండ్రినాదగ్గర వంటబ్రాహ్మడుగా ఉండేవాడా? ఆ అభిమానం చేత నిన్ను ఇరవైయో ఏ నుండీ చేరదీసి తరిఫీదుచేసి ఉద్యోగమిచ్చి బాగుచే నందుకు ఇదా నువ్వుచేసే ఉపకారం?

జగ—తమ రలాగు మాట్లాడడం భావ్యంగా ఇందులో ఉపకారాని కేముందండి? అబ్బాయి రిమ్మంటే ఈక్షణ మిచ్చేస్తాను.

పంతు—ఇప్పుడు కొనేభూమికి పదివేలు అ చేస్తున్నానుకదా! ఆ అప్పు తీరడ మెలాగో చెప్పు!

జగ—ఆసంగతి తమరూ అబ్బాయిగారూ పరిష్కరించుకోవాలి.

పంతు—అదనంగా ఇరవైవేలిచ్చినవాడి క తాడట దౌర్భాగ్యుడు! నా కెదురు తిరుగుతాడ తండ్రికి కొడుకు అమ్మడమా? ఈ ఆదాచేసే అంతా ఎవరికోసమో అనే జ్ఞానంలేదేమి?

జగ—ఆసంగతి తమ రతనికి నచ్చచెప్పాలి.

పంతు—వాడు పట్టి తెలివి తక్కువ దద్ద పుత్రులో ఏమీ లేనిదే?

జగ—అతను చాలా తెలివైనవాడని నా ప్రాయం.

పంతు—ఈవినయంమాత్రం వాడి బుర్ర కెక్క నీవూ వ్యవహారజ్ఞాన మున్నవాడవు కదా? ఒక్క లోచించు. ఆటిక్కట్లు, ఏకాడికో ఏపుల్లలు

ఎల్లయ్యకో అమ్మేసి అకాస్తా, తగలేసినతరువాత చిప్ప ట్టుకు బయలుదేరుతాడు. నాకు కోపమువచ్చి నాస్వార్జితంలో వాడికి హక్కు లేకుండా నాయిష్టం వచ్చినట్లు వినియోగిస్తాను. నాకు క్రూరత వాడికి క్రూరత! నిజంగా వాడు నీకున్నేహితుడై నువ్వు వాడిశ్రేయస్సు కోరినవాడవయితే అటికక్కట్లు నాకిచ్చేసి వాడికిరావలసిన ఆస్తి వాడికి నిలబెట్టు. తెలిసిందా? అదీ ప్రభుభక్తి.

జగ—(పంతులుముఖం చూస్తూ ఆలోచిస్తాడు)

పంతు—చూడూ! జేబులో ఉన్నాయేమో!

జగ—లేవు! ఇంటిదగ్గర మరచిపోయేను.

పంతు—చప్పునవెళ్లి తీసుకురా.

జగ—(లేస్తాడు.)

పంతులు—ఇదుగో! నువ్వు వచ్చేదాకా వీధి గుమ్మంలో నిలబడతాను—చప్పునరావాలి.

(ఇద్దరూ మేడదిగి క్రిందకు వస్తారు.)

(తెరదిగును)

---

౫ వ రంగం

(డాబామీద పడక కుర్చీలో పంతులు కూర్చుంటాడు. రమణమ్మ తలవంచుకొని ఎదుట నిలబడుతుంది. కళ్లంటనీళ్లు చిమ్ముతాయి.)

పంతు—ఎన్నాళ్లనుంచి తల్లీ, ఈవ్యవహారం?

రమ—(వెక్కి వెక్కి ఏడుస్తూ, తండ్రివంక చూస్తూ జవాబుచెప్పదు)

పంతు—చెప్పవేమి?

రమ—మూడునెల్లయింది.

పంతు—ఏనాడికి వచ్చింది?

రమణ—పెళ్లి చేసుకోడానికే నిశ్చయించుకొన్నాము.

పంతు—మీయిద్దరికీ సమావేశ మెలాగయింది?

రమ—(వెక్కి వెక్కి పడుతూ) అత్త కోడిళ్లో వెళ్లేది. అన్నయ్య షికారు వెళ్లేవాడు. మీరు కళ్లజ్జు పెళ్లిపోయేవారు. సాయంకాలమప్పుడు.

పంతు—ఇంట్లో ఇంకెవరూ ఉండేవారుకారూ?

రమ—వదినె ఒక్కర్తే ఉండేది.

పంతు—దానికి తెలుసునా?

రమ—ఆవిడదగ్గరే మాట్లాడేవాళ్లము. ఆవిడకు వితంతువివాహమంటే యిష్టమే.

పంతు—నౌఖర్లుండేవారా?

రమ—వాళ్లకీ తెలుసును.

పంతు—అందుచేతనే ఊరంతా ప్రాకిపోయింది. ఔరా! దౌర్భాగ్యుడా! చిన్నప్పటినుండీ చేరదీసి ప్రయోజకణ్ణి చేసినందుకు ఎంతపనిచేసేవురా!

రమ—అతని తప్పులేదు. అతన్ని ఏమీ అనకండి.

పంతు—ఉద్వాసన చెప్పేసేను.

రమ—అతన్ని ఉండనీండి. అతికూడా నాకే చెప్పండి.

పంతు—నీకూ ఉద్వాసనే. రేపుఉదయం నేను ఊరినుండి వచ్చేలోగా నువ్వూ ఇంట్లోంచి దయచేయాలి. తెలిసిందా?

రమ—మనసు మళ్లించుకొంటాను; అతన్ని ఉండనీయండి.

పంతు—ఇప్పుడేమిలాభం? అతన్ని పాడుచేసావు. మీమనసులు కలిసేయి ప్రపంచమందరికీ వెల్లడయింది. ఎంతతెలివైనవాడు! అతనివల్ల ఎంత ప్రాక్టీసు వచ్చేది? నాక్రింద నౌఖరీకున్న వాడితోనా నీ వికారాలు? ఉదయానికింట్లో ఉండకుండా లేచిపోతావా?

రమ—అలాగే! (మెల్లగానడిచివెళ్లపోతూ ఆగి) లేచిపోయేక అప్రతిష్ఠ పోతుందా?

పంతు—కొంత మనశ్శాంతి కలుగుతుంది.

రమ—అయితే సంతోషమే! విధిగా లేచి పోతాను.

పంతు—ధైర్యంతెచ్చుకొని తలెత్తుకొని బాహాటంగా తిరుగుతావు కాబోలు చేసినపనికి గర్వపడుతూ?

రమ—అపకీర్తిని కూడా సహిస్తాను.

పంతు—అపకీర్తి నాదీ. ఫలానా సుందరరావు పంతులు పెద్దకూతురు ఫలానా గుమాస్తాతో లేచి పోయిందంటే ఆ అప్రతిష్ఠ నాదికాదూ?

రమ—అపకీర్తి తప్పించడాని కేంచెయ్యమంటే అది చేస్తాను. నూతిలోపడి ప్రాణాలువిడిచేదా!

పంతు—దోషము ఒప్పుకొన్నాక నువ్వుచేయ వలసిన దేమీ లేదు. నూతిలోను గోతిలోనూ పడి కొంప మీదకి తీసుకురాకు.

రమ—దోషమా! నేను దోషి ననలేదే! మీ అపకీర్తి తప్పించడానికి అవసరమయితే ఏత్యాగమైనా చేస్తా నన్నాను. మీకు కనికరంలేదూ? మీకు జాలిలేదూ? నాకు ఇరవైసంవత్సరాల వయస్సు వచ్చింది. ఇంత కాలమూ మీరుచెప్పినట్లు విని, మీయింటెడు చాకిరీ చేస్తున్నందుకు సంతోషిస్తున్నారా? నాహృదయమెంత దహించుకుపోతూందో ఆలోచించేరా? అన్నగార్నీ, వదినా, సరదాగా ముచ్చట్లాడుకుంటూంటే నామనసు మరిగిపోయేదే! పిల్లడునవ్వుతూ, కేరుతూ ఆడుకుంటూంటే ఒక్కొక్కచేప్ప శూలంలాగు నాహృదయంలో పొడుచుకొనేదే? మీ ఆచారాలూ, పట్టింపులూ పెట్టి నన్నిక్కడ నిర్బంధించి, పైగా దోషము నాదంటారా?

పంతు—పెళ్లి చేసుకోడమే మంచిదని తోస్తే నాక్రింద నౌఖరీకున్న గుమాస్తానా దొరికేడు?

రమ—బీదవాడనా? నాకు బీదతనమే యిష్టం. బీదవాళ్లను చూస్తే నామనసు కరిగిపోతుంది. ఒకళ్ల చేత అన్యాయంగా చాకిరీచేయించుకోకుండా వాళ్లుస్వయంగా కష్టపడితింటారు. అందులో బ్రహ్మానంద మున్నది. అతన్నినేను, నన్నుఅతడు ఈశ్వరసాక్షిగా ప్రేమించిన తరువాత, ఇంక బీదతనంతోను, గొప్పతనంతోను సంబంధం లేదు. నన్నుఇంట్లోంచిపొమ్మన్నారు నాకు మహానంద మయింది ఇన్నాళ్లూ ఈచెరలోఉండి, దొంగతనంగా మాట్లాడుకుంటూ, ప్రేమా అభిమానమూ లేని మీకుచాకిరీ చేస్తూ, ప్రజలకి భయపడి తలవంచుకుంటూ, ఘోరనరక మనుభవించేను. ఈచెరనుంచి విముక్తి చేసినందుకు పదివేల నమస్కారాలు.

(తొందరగా క్రిందికి దిగిపోతుంది. పంతులు నిశ్చేష్టుడయి కుర్చీలో వెనక్కి కూలబడతాడు.)

(తెరదిగును)

౩వ రంగం

(రాత్రి 9½ గంటలయింది పంతులు ఊరికివెళ్లేరు. కామేశ్వరమ్మ ఎక్కడో నిద్రపోతూంది. వసంతంగదిలో రమణమ్మ పెట్టె సర్దుతూంది. చంద్రమ్మ ఆమెదగ్గర కూర్చొంది.)

చంద్ర—వదినా! వెళ్లక తప్పదూ?

రమ—ఉదయానికి ఆయన ఇంటికి వచ్చేసరికి నేను కంటికి కనబడకూడదు. నాపేరు ఈయింట్లో వినబడ కూడదు.

చంద్ర—అబ్బ! ఆమాటలు చెప్పకమ్మా! నా కేడుపు వస్తుంది.

రమ—ఈప్రపంచంలో ఈప్రాణిమీద ఏమాత్రమేనా జాలికలదానవు నువ్వొక్కర్తవే కనబడ్డావు.

చంద్ర—నేనెలాగ ఉండడం ఈయింట్లో? ఇక మీద నాకు యమయాతనే.

రమ—అలా విచారించక పోతే, ఈ చెర నాకు తప్పిందనీ, ఈ అరవచాకిరీలు తప్పిపోయాయనీ, ఎప్పుడ అవకాశం చిక్కుతుంది ఎప్పుడు మాట్లాడుతానని, పంచప్రాణాలు అతనిమీద పెట్టుకొని, బరువెక్కినహృదయముతో అతనికోసం ఎదురుచూసేరోజులు గడచేయని, నువ్వు అనుభవిస్తూన్న సంసారసుఖంలో నేనుకూడ కొంత స్వేచ్ఛగా అనుభవింప వచ్చుననీ సంతోషించకూడదూ? సుఖజీవనం చేతులూపుతూ పిలుస్తూంటే ఇంకా విచార మెందుకు వదినా?

జగన్నాథం—(పైనుండి) వసంతం గారూ! అని కే

రమణ—(తొందర గా గది వెలుపలికివచ్చి) జగన్నాథం!

జగ—మీ అన్నగా రున్నారా?

చంద్ర—(గదిగుమ్మములో నిలబడి) భోజనంచేసి వీధిలోకి వెళ్లేరు. వచ్చేవేళయింది.

జగ—ఆయనతో అత్యవసరంగా మాట్లాడాలి.

చంద్ర—చెప్పమంటే ఇంటికిరాగానే చెపతాను.

జగ—ఆయనతో స్వయంగాచెప్పవలసిన విషయం.

రమ—(జగన్నాథం ప్రేలుపట్టుకొని) నాతో చెప్పవలసినదేదీలేదు?

జగ—మనం చెప్పుకొనేవి నేన్నాళ్లక్రిందటే చెప్పుకున్నాము.

రమ—నీకు పని తీసేసారటకాదూ?

జగ—పనిలోనుంచి తగిలేసారను. పదేళ్లనుండి చేస్తూన్న సేవ! ఒక్కక్షణంలో ముగిసిపోయింది.

రమ—లేదు, మళ్లాపిలుస్తారు. నువ్వులేనిదే ఆయన పనిసాగదే?

జగ—వట్టిమాట! ఆలోచించి నిశ్చితాభిప్రాయంతో చేసినపనే. ఆయనచేసినది న్యాయమైనదని కూడా నమ్మకం.

రమ—మనిద్దరికీ అయాచితంగా స్వేచ్ఛాదానం చేసారు

జగ—అంటే.

రమ—ఉదయంలోగా నన్నుకూడా వెంట్లోంచి పొమ్మన్నారు. మనసంగతి ఆయనకి తెలిసింది.

జగ—అనుమానం వదిలిపోయింది! అయినా నన్నొక్కడినే పొమ్మనవలసినదే?

రమ—అదే ఆయనచేసిన ఉపకారం ఇకమీద ఏజంకూ లేకుండా స్వేచ్ఛగా బ్రతకమన్నారు.

జగ—దైవానుగ్రహమది. పదిసంవత్సరాలనుండి చేస్తూన్న సేవ. చూసేవా, ఒక్కక్షణంలో.

రమ—ఏ ప్లీడరేనా నెత్తిమీదపెట్టి తీసుకొంటాడు. చేతిలో పని ఉన్నవాడవు నీకేమిభయం?

జగ—ఈసేవ ఇంకచెయ్యను. పనిమానిపించినా ఆయనే నాకు యజమాని. ఆంధ్రాభిమ్యూరెన్సుకంపెనీలో ఏజంటుగా ప్రవేశిస్తాను. అందాకా దగ్గర రెండువందలున్నాయికదా, కాలక్షేపానికి? ఆరునెలలగ్రాసం.

(వసంతంరాగా రమణమ్మ గదిలోకి వెళ్లిపోతుంది)

వసం—ఏమోయి, ఇలాంటప్పుడు వచ్చేవు?

జగ—తొందరగా మాట్లాడాలని. (కొంచెందూరం వెళ్లి) మీనాన్నగారికి టిక్కట్లు ఇచ్చేసాను.

వసం—నిజంగా?

జగ—నిజంగానే.

వసం—పోవోయి! నీహాస్యాల కెక్కడికి?

జగ—హాస్యం కాదు, నిజమే.

వసం—నువ్విచ్చేవంటే నేను నమ్మతాను?

జగ—ఈశ్వరసాక్షిగా చెబుతున్నాను. ఇవాళ సాయంత్రమే ఇచ్చేసాను.

వసం—ఆయన బలవంత పెట్టేడా, నువ్వే ఇచ్చేసావా?

జగ—నేనే ఇచ్చేసాను—ఇవ్వడమే మంచిదని తోచి.

వసం—ఏమిటీ?

జగ—మీ మేలుకోసమే.

వసం—పోవోయి—ఇంకా మాట్లాడుతా వేమిటి?

(రమణమ్మ—వదినెగారికి నమస్కరించి, చిన్నపెట్టె చేతిలోపట్టుకొని సన్నసన్నంగా వీధిలోకి నడుస్తుంది. జగన్నాథం కనిపెడతాడు.)

వసం—మిత్రద్రోహం చేస్తావు కాదూ? నువ్వు, ఆయనా కలసి నన్ను మోసంచేసి ఆ డబ్బు పంచుకు తింటారా? నీ కొక్క దమ్మిడీ పుట్టదుసుమా!

జగ—నా స్వలాభంకోసం కాదు. కేవలం నీ మేలుకోసం, ఆప్రకారం చేయకపోవడం పాపమనితోచి.

వసం—ఛీ! నీమొగం చూడకూడదు. పెద్దపెద్ద సంజాయిషీ లిస్తా వేమిటి? పో నాయెదుటనుంచి పో! ఇంక నీతో మాట్లాడను.

జగ.—నాసమాధానం విన్నారు కారు. నిజం తెలిసీక మీరే విచారిస్తారు. (నిష్క్రమిస్తాడు.)

---

౭ వ రంగం

(వసంతం తొందరగా మేడమెట్లెక్కి తండ్రి గదిలోకి వెళతాడు. చంద్రమ్మ వెంటబడుతుంది. వసంతం తండ్రిటేబిలుసొరుగు బలవంతంగా ఊడలాగి, తాళాలు తీసి ఇనపపెట్టి తీస్తాడు.)

చంద్ర—వద్దుసుమండీ! ఆయనడబ్బు ముట్టుకో వద్దు.

వసం—నీకు తెలియకపోతే ఊరుకో. నాకు వచ్చేడబ్బు ఆయన కాజేసాడు కాదూ? (నోట్లకట్ట తీసి, లెక్కపెట్టి) సరిగ్గా పదివేలరూపాయ లున్నాయి. నా టిక్కట్ల ఖరీదులో సగం వచ్చింది. పోనీ, ఎక్కడి కక్కడే లాభం.

చంద్ర—నామాట వినరూ? ఉంచేయండి

వసం—(ఉత్తరం వ్రాస్తూ, నా డ్రాయింగు పుస్తకాలూ బొమ్మలూ ఉన్న చిన్నపెట్టె తీసుకురా.

(చంద్రమ్మ తొందరగా క్రిందికి వెళ్లి పెట్టె తెచ్చి)

చంద్ర—నే నెప్పుడూ మిమ్మల నేదీ కోరలేదు. ఈ ఒక్కమాటా వినరూ?

వసం—నువ్వు నోరు మూసుకుంటావా లేదా?

చంద్ర—ఎలాగ నోరు మూసుకుంటాను? మన పిల్లాడిమొహం చూడండి; అల్లరిపడకండి.

వసం—ఈ డబ్బు నాది. నా టిక్కట్లఖరీదు అతినిపల్ల ఈవిధంగా రాబట్టమని భగవంతుడు చెప్పేడు. ఇది దొంగతనం కాదు. నాహక్కు. తనకు హక్కులేని నా టిక్కట్లు అపహరించడ చేత ఆయన చేసినదే దొంగపని. తెలిసిందా?

చంద్ర—అయితే నామాట వినరూ? అల్లరి పడతారా?

వసం—ఈరాత్రి ఒంటిగంటరైలులో ప్రయాణం. ఈ అస్వతంత్రజీవనం ఇవాళతో సరి. ఇకమీద స్వేచ్ఛా, స్వతంత్రతాను.

చంద్ర—వద్దుసుమండీ! చాలాదిక్కులు సంభవిస్తాయి. వాళ్లతోపాటు మనమూ నలుగురి నోళ్లలోనూ పడతాము. అబ్బాయిమ్మదికి గుండె జారిపోతుంది, ఈదెబ్బ కూడా తగిల్తే.

వసం—నీకు బోధపడకపోతే నోరు మూసుకు ఊరుకో. పదివేలరూపాయలూ, స్వతంత్రజీవనం: ఇంకా బోధపడదూ?

చంద్ర—ఇక్కడే కనిపెట్టుకుంటే అంతకు పదింతలు లాభిస్తుందే!

వసం—అస్వతంత్రతతో లక్షరూపాయలకంటె, స్వతంత్రతతో పదివేలు నయం.

చంద్ర—జగన్నాథాన్ని పనిలోంచి తీసేసేరు. రమణమ్మను ఇంట్లోంచి పొమ్మన్నారు. మీరుకూడా వెళ్లిపోతే ఇంకా ఆయన బ్రతకడ మెలాగ?

వసం—నువ్వుకూడా నాతో వచ్చేస్తే మరీస్వేచ్ఛగా ఉంటాడు.

చంద్ర—ఆపసిగ్రుడ్డును తీసుకొని రమ్మంటారా?

వసం—అయితే నీ యిష్టము వచ్చినప్పుడు రా. ఈలోగా తగిలేస్తే నీపుట్టింటికి వెళ్లు (ఉత్తరం టేబిలు మీదనుంచి, చిన్నపెట్టె పట్టుకొని బయలుదేరుతాడు.)

చంద్ర—ఇప్పుడే వెళ్ళడం? సామానో?

వసం—త్రోవలో కావలసినంత సామాను కొనుక్కో వచ్చును. ఉత్తరాలుమాత్రం వ్రాస్తూవుండు.

చంద్ర—డబ్బు బహుజాగ్రత్త సుమండీ! మీకు చాలా అశ్రద్ధ. (చంద్రమ్మ వీధి గుమ్మందాకా వెళ్లి దిగబెట్టగా వసంతం వెళ

తెలుగు విశ్వవిద్యాలయ
గ్రంథాలయం
ప్రవేశం సంఖ్య ...024

౮ వ రంగము

(మరునాటి ఉదయం ౮ గంటలకి. పంతులు ఊరినుండి వచ్చి మేడమీదకి వెళ్లాడు. చంద్రమ్మ, కామేశ్వరమ్మ మేడెక్కి గదిగుమ్మంలో నిలబడతారు.)

పంతు—(టేబిలుమీద ఉత్తరం చదువుకొని) ఇంట్లోంచి లేచి వెళ్లిపోయేడూ!

చంద్ర—రాత్రి వెళ్లిపోయేరు.

పంతు—ఎక్కడికి?

చంద్ర—ఏమో, చెప్పలేదు

పంతు—ఇదేమిటి, ఇనపపెట్టె తీసున్నాది?

చంద్ర—ఇనపపెట్టెలో రూపాయలు తీసుకున్నారు.

పంతు—ఎన్ని?

చంద్ర—పదివేలు.

పంతు—ఆఁ! పదివేలా నా? ఓరి దౌర్భాగ్యుడా? నువ్వు కూడా పోలేక పోయేవూ, వాడితోపాటు! పిశాచంలాగు నువ్వెందు కున్నావు?

చంద్ర—నేను వెళ్లదలచుకోలేదు.

పంతు—ఏమిటి చేయడం? పోలీసు వాళ్లకు చెపుదామనుకున్నా ఎక్కడికి వెళ్లాడో తెలియదు. ఎన్ని ఊళ్లకని టెలిగ్రాము లివ్వడం?

కామే—దారుణం. రాత్రికి రాత్రే రూపాయలు తీసుకొని ఇంట్లోంచి వెళ్లిపోయేడట. నాకూ తెలియ లేదు.

పంతు—మొగుడూ, పెళ్లాం కలిసే చేసారు; ఎందుకు తెలియనిస్తారు?

చంద్ర—నేను వద్దని చాలా బ్రతిమాలేను.

పంతు—బుద్ధిమంతురాలవనీ' ఇప్పుడా భూమి ఎలాగు కొనడం! పురోణీకూడా ఏడ్చాము, అయిదు [illegible]. (కొంతసేపాలోచించి)

పాపిష్ఠి! కొగలకార్యం గంధర్వాలే తీర్చేశా. [illegible] వాళ్ళ లేకుండా చేయాలని తలుచు కున్నాను. ఆ అభిప్రాయం వాడే బలపరుచుకున్నాడు, నేనుమాత్రం సుఖపడలేనూ! నేనూ అప్పులుచేసి తగ లేస్తాను. ఈఆస్తంతా ఎవడో కొనుక్కొని అనుభవిస్తాడు.

చంద్ర—నేనొక్కమాట చెప్పేదా? ఇంతకాలం ఎప్పుడూ మీయెదుటబడి మాట్లాడలేదు. ఇవాళ చెప్ప తలుచుకొన్నాను.

పంతు—అయితే ఏదో కొంప మునిగింది.

చంద్ర—(మాట్లాడదు.)

పంతు—చెప్పేదో! పెద్దదిక్కువి చెపతానం టున్నావు.

చంద్ర—ఇన్నాళ్ళూ మీ కాపురము సుఖంగా గడిచి పోయింది. ఇప్పుడా వేళ మారిపోయింది రమణమ్మ ఇంటిలో నుంచి వెళ్లిపోయింది. మరి రాదుకదా! మీ కొడుకు వెళ్లిపోయేరు; మరి రారుకదా! మీకు కుటుంబసౌఖ్య మేముంది?

పంతు—కుటుంబసౌఖ్యం భార్యతో నేపోయింది.

చంద్ర—మీరు కష్టపడి పోగుచేసిన ఆస్తి మీకు నచ్చినట్లూ ఖర్చుచేసినా, ఇంకొకరు కొనుక్కున్నా మరొకడిపేరు మోసుకొంటుంది కాని మీ పేరూ ఊరూ ఉండదుకదా! పంకాంకురం మీ మనుమ డొక్క డున్నాడు. వాడిమొగం చూసి ఆలోచించుకొండి. ఒక్క పదేళ్లపాటు నేను సంరక్షించి, అటుపైని మీయిష్ట ము వచ్చినట్లు చేసుకోడానికి మీకు ఒప్పచెపతాను.

పంతులు—నీకుకూడా లోటు లేకుండా కాల క్షేప మవుతుంది.

చంద్ర—ఇంట్లో చాకిరీచేసే మనిషి మీకు లభిస్తుంది కాదు—నా చాకిరీని, నా కొడుకుని మీ ఆస్తికోసం అమ్ముతున్నా ననుకొండి.

పంతు—ఇదొక బేరమా? నీకూ ఖరీదు పుచ్చు కోడపు దురుద్దేశమే కలిగింది? సరే, కానుంది వెళ్లు.

---

౯ వ రంగము

(జూన్ ౧౧ వ తేది మధ్యాహ్నం 3 గం. మేడమీద లాటరీటిక్కట్లు చూస్తూ పంతులు పక్క కుర్చీలో కూర్చుంటాడు. కామేశ్వరమ్మ పసంకం కొడుకుని ఒడిలో కూర్చోబెట్టుకొని ఆడిస్తూ కూర్చుంటుంది.)

పంతులు—Draws—June 7th. Races on 9th. Results to be published on 10th— ఇవాళ పదోతారీఖే?

(నౌఖరొకడు పరుగెత్తి వచ్చి వార్తాపత్రిక ఇస్తాడు.)

(పంతులు ఆత్రముతో కాగితాలు తిరగేస్తాడు. వేళ్లు వణుకుతూ ఉంటాయి.)

పంతు—గెల్చినవుర్ర మిదా? బొమ్మలో బాగానే ఉంది! (చూసిన కాగితమే చూస్తూ ఉంటాడు. మొగం క్రమంగా తెల్లబారుతూ ఉంటుంది.)

కామే—ఏమయింది చెప్మా!

పంతు—జ్యోతిషం కొంప ముంచింది.

కామే—ఆఁ!

పంతు—ఎంత మోసపోయేను, వీడిజ్యోతిషాన్ని నమ్మి!

(నౌఖరు టెలిగ్రాము ఇవ్వగా పంతులు చదువుతాడు.)

Safe. Lottery failed; condolences.
Vasantam.

కామే—ఆ దెక్కడ నుంచి?

పంతు—అబ్బాయిగారు ఢిల్లీలో కులాసాగా ఉన్నారట! లాటరీ తప్పినందుకు విచారిస్తున్నానని నన్ను ఎటకారంచేస్తూ టెలిగ్రాము.

కామే—ఏమి వీడిదారుణం!

పంతు—(కుర్చీలోనుండి లేచి) వీడి పెళ్లాన్ని కూడా ఇంట్లోంచి తగిలేస్తేగాని వీడికి తెలివి రాదు. లేకపోతే ఆడబ్బుకూడా తగలేసి మళ్లా ఇంటిమీద వచ్చి పడతాడు.

కామే—వద్దు, వద్దు. నామాట విను. అయిందేదో అయింది. చిన్నవాడు పరాయివాడు కాడు గదా? వీడిమొహం చూడూ! నీ మనుమణ్ణి చూడూ! వీడిని తగిలేయడానికి నీచేతు లెలాగ వస్తాయి.

పంతు—(తిరస్కార దృష్టితో మనుమడివైపు చూసి) ఇంత బ్రతుకూ బ్రతికి ఆఖరికి వీడికి లొంగవలసివచ్చిందా?

(కుర్చీలో కూలబడతాడు. కామేశ్వరమ్మ మనుమణ్ణి పంతులు ఒడిలో కూర్చోబెడుతుంది.)

(తెర దిగును.)

సమాప్తము.

మా చందాదారులకు

మా కార్యాలయమునకు వ్రాయు ఉత్తరములు మొదలయినవానియందు తమ 'చందాదారు' సంఖ్య వ్రాయవలెను. లేకున్న ప్రత్యుత్తరములు మొదలయిన పనులను జరుపజాలము. చందాదారులసంఖ్య భారతి కవరుకాగితముపై తమ విలాసమునకు ముందున్నది. చందాదారులకు భారతి ౧౦-వ తేది లోపల అందకపోయిన యెడల వెంటనే తపాలువారికిని, మా కార్యాలయమునకును తెలుప గోరెదము.

మేనేజరు, 'భారతి.'

మాతరో*

దువ్వూరి రామిరెడ్డి గారు

గమనాయాసమునన్ హయంబు లొరగెన్; గంపించెఁ జక్రంబు; క
ర్దమనిర్మగ్నము లాయెఁ జక్రములు; చేరన్ లేదు గమ్యస్థలం
బు; మహిం జుట్టెను జీఁకటుల్; రథము నో మాఁ పొత్తి పై కెత్తఁగన్
గుమిగూడించవె పుత్రరత్నములఁ, మోకుల్ పట్టఁగన్ మాతరో.

తలుపుం దీయుమ, బాలభానురుచి నిద్రాశయ్య వెల్గించి నీ
తలఁపుల్ ఫుల్లజలేజపుంజకళలన్ దర్శింపఁ జేయంగ; రా
త్రుల వర్షాగమలక్ష్మి దీర్ఘములుగాఁ దోఁపించునే కాని, యు
జ్జ్వలచండార్కకరప్రచారముల నాఁపంజాలునే మాతరో.

తరుణార్కుం డిదె వచ్చువాఁడు; తమముల్ తగ్గండి; పొ ల్పేదె మీ
హారువుల్ నాఁగ వచించు శుక్రునటు దివ్యాదేశహోమాగ్ని యీ
తరుణాబందఁ ద్వదీయపుత్రహృదయాంతర్వర్తియై శోభిలెన్;
సరగన్ స్వాప్నికబంధముల్ వొలఁగి స్వేచ్ఛన్ మేలుకో మాతరో.

ఆకుల్ ద్రుంచియుఁ, దీవలం జదిపి, యా యావాపముం బూడ్చి, పై
పోక ల్వాపఁగ నల్లు దించియు, నెటుల్ పొక్కించియుం, గ్రొంబువుల్
రాకల్ మాపున మోకలం దెవఁడుఁ జైత్రశ్రీ విశేషింప, నా
యాకాలంబున కవ్వి గూడు ననివార్యప్రాప్తమై మాతరో.

ప్రిదులన్ ధూమయుతాగ్ని పర్వతము, దిగ్వేదండకర్ణోత్థ భీ
ప్రద ఝుంఝానిల మట్టె పీవఁ, దటఘూర్ణ స్ఫూర్తి సంభోధి శుం
భదనంతోర్మికరాళదంష్ట్రల ధరన్ భక్షింప నెవ్వారు కా
పిది యా నం చెదు రొడ్డు వారు విలయంబే కోరుచున్ మాతరో.

* ఈ పద్యములు ౧౯౨౬ సంవత్సరము ప్రాంతమున వ్రాయఁబడినవి.

ఏకలవ్యుడు

విద్వాన్ నారసింహశాస్త్రి గారు

...ద్యాల...యం
నమోదు సంఖ్య 025......
తేది 21-10-86......

పూర్వకాలంలో హిరణ్యధనుడనే యెఱుకల రాజుండేవాడు. అతనికి ఏకలవ్యుడను ముద్దులకొడుకు ఒకడు ఉన్నాడు. ఆకుఱ్ఱవాడికి విద్యంటే చాలా యిష్టం. అందులోను విలువిద్యంటే మరీ యిష్టం.

ఆ కాలంలో కౌరవపాండవులకు ద్రోణుడు చదువు చెప్పుచున్నాడని యీ బాలుడు విని, తండ్రితో గూడి పయనమై వెళ్లి తనకు విలువిద్య నేర్పుడని చిన్ని చేతులు జోడించి ఆ గురువుగార్ని కోరెను. గురువు ఆ బాలుని కోర్కె దీర్చలేదు. మేము క్షత్రియులపిల్లలకే గాని మీవంటి యెఱుకలకు మొరకులకు జదువు చెప్పేవారం గాము — అని యేమేమో నిష్ఠురంగా పోట్లాడినట్లు మాట్లాడి పొమ్మన్నాడు. దానితో, పాపం, తండ్రీ కొడుకులు సిగ్గుపడి యింటికి వచ్చేశారు.

తర్వాత ఏకలవ్యుడు మాత్రం నిరుత్సాహంపడక ఏవిధంగానైనా విలువిద్య సాధించాలని గట్టిపట్టు పట్టాడు. చెప్పేవారు లేరు, ఎలా వస్తుంది? పిమ్మట ఆచిన్న బాలుడు ఒక వుపాయం పన్నుకొన్నాడు. గురువు మనకు లేకపోవడం ఎందుకు? గురువును మనమే చేసికొందాం. అని రేగటి మట్టితో తల, కాళ్లు చేతులు మొదలయిన అవయవాలు పెట్టి ద్రోణుని విగ్రహం తయారు చేసి దాన్ని ద్రోణునిగానే భావిస్తు విలువిద్య ఆరంభం చేసేప్పటి అతని కందులో గొప్పశక్తి కుదిరింది. యీ సాధన దినముల్లో ద్రోణశిష్యులకు అతనికి సమావే

కూడా ఆ అడవిలోనే జరిగింది. అసలు ద్రోణాచార్యునిదగ్గర చదివే విద్యార్థులు ద్రోణాచార్లదగ్గర చదవే మన ఏకలవ్యునికి ఉప్పుకు ఊరగాయికి కూడా కాకుండా పోయారు. అప్పుడందులో అర్జునుడనేవాడు మన యెరుక బాలుని ఊరు, పేరు, గుట్టు, మట్టు అన్నీ తెలిసికొని ఆచార్యునిదగ్గర కెళ్లి గోలపెట్టాడు.

ఎవరు నేర్పందేనే శబ్దవేధి బాణాలు వేయడం నేర్చుకొన్నాననే గర్వం గురువు లేకుండానే విలువిద్య నేర్చుకున్న యెఱుకపిల్లవాని చూచేప్పటికి వానికి ఎక్కడిదక్కడ ఎగిరిపోయింది. అప్పుడు ద్రోణాచార్యులవారు కూడా ఆశ్చర్యపడి అర్జునుడు వగయిరా కొందరు విద్యార్థులతో ఆ బాలుని చూడవచ్చాడు. అది తెలిసి యేకలవ్యుడు ఎదురుగుండా వెళ్లి తనవూరూ పేరూ జెప్పి మీకు శిష్యుడనని చెప్పి దణ్ణంపెట్టాడు. అందుపయి ద్రోణాచార్యుడు నాకు గురుదక్షిణ యివ్వాలంటూ ఆరంభించాడు. "మొదట చదువు చెప్పమన్నప్పుడు వల్లగాదని తోసేశాము; తెలివితేటలచేత తనంతట తాను పైకి వచ్చి మన పేరు చెప్పుకుంటోంటే విశ్వాసానికి సంతోషించాలిగాని యిది తగునా?" అని ఆయన ఆలోచించలేదు. ఏలాగైనా ఆ కుఱ్ఱవాణ్ణి అడుక్కుదొక్కాలనే ఆలోచించాడు. యీయన ఆలోచన ఇది గాని బాలుడు నిర్మలభావంతోనేవుండి, "బాబూ, మీకు గురుదక్షిణ యివ్వడమంటే నాకు చాలా యిష్టం. నాకు రాజ్యం వుంది, భూము లున్నాయి, ఋద్రులున్నాయి, పరిచారకు లున్నారు; ఇంకా యేమేమో వున్నాయి. మీ కేమి కావాలో కోరుకోండి. కావాలన్న దిస్తా" నని కుఱ్ఱవాడు నవ్వుమొగంతో చెప్పేసరికి ఆచార్యుడు తగుదునమ్మా అని మరేమీ అడుగక ఆ బాలుని కుడిచేతి బొటనవ్రేలు కోరెను. మరెవడేనా అయితే అతనిని అప్పుడేమన్నా అనవలసిందే కాని ఏకలవ్యుడు ఏమీ అనలేదు. తీసికొమ్మని



వ్రేలుమాత్రం ముందర పెట్టాడు. గురువు ఆ వ్రేలు నరికి తీసికొన్నాడు.

దానితో ఏకలవ్యుడు విలుకాండ్రలో ముందరకు రాలేదు. ఆచార్యుడు మంచివారిలో ముందరకు రాలేదు.

శివసముద్రము

శర్మ

౧

అనేక వందల సంవత్సరాలికి పూర్వం ఒక రాజు వుండేవాడు. అతని పేరు గంగ రాజు. అతను శివసముద్రము (ద్వీపము) లో కావేరీజలపాతమువద్ద ఒక నగరాన్ని నిర్మించి దాన్ని రాజధానిగా చేసికోవాలనుకొన్నాడు. స్థలదేవతను అనుజ్ఞకోసం ఆరాధించాడు. దేవత కలలో కనపడి యిట్లా అంది: 'ఓ రాజా! రేపు మీరు అంతా తయారుచేసుకొని సిద్ధంగా వుండండి. అప్పుడు ఒకశంఖధ్వని వినపడుతుం వెంటనే శంఖుస్థాపన చెయ్యండి' అని. మరా డంతా తయారు చేసుకొని రాజు సిద్ధం వున్నాడు. దారేపోతున్న బిచ్చగాడొకడు శంఖాన్ని పూరించాడు. అదే అనుజ్ఞాసూ మైన ధ్వని అనుకొని శంఖుస్థాపన చేసారు. దేవతకు కోపం వచ్చింది. కట్టబోయే న స్థలదేవత యొక్క ఆగ్రహానికి గురి అయి

తరువాత అనుజ్ఞాసూచకమైన ధ్వని అయింది. రాజుగారు భయపడ్డాడు.

స్థలదేవతను ఆరాధించాడు. ప్రత్యక్షమయింది. తప్పు క్షమించమని మొత్తుకున్నాడు. దేవత మనస్సు కొద్దిగా కరిగింది. 'మూడు తరాల వరకూ బాగానే వుంటుంది. తర్వాత పాడు పడుతుంది' అని చెప్పి అంతర్హితురాలయింది. గంగరాజు హాయిగా పరిపాలించాడు తన రాజ్యాన్ని. అతనిమరణానంతరం అతనికొడుకు నందిరాజు రాజ్యానికి వచ్చాడు.

౨

కొత్తరాజు చాలా రాజ్యాలు సంపాదించాడు. రాజ్యాన్ని తన కొడుక్కి అప్పగించాడు. తాను అలంకరించుకొని తన గుఱ్ఱాన్నెక్కి బయలుదేరాడు, జలపాతం వైపుకు. భార్యకూడా వస్తానని వెంటపడింది. భార్యను కూడా అలంకరించుకొని రమ్మన్నాడు, పెళ్లికి వెడుతున్నట్టు. భార్య అలంకరించుకొని వచ్చిన తర్వాత ఇద్దరూ కలిసి బయలుదేరారు. అశ్వానికి గంటలు కట్టి, జలపాతం వైపుకు పరుగెత్తించారు.

* * * *

౩

తర్వాత నందిరాజు కొడుకు రెండవ గంగరాజు రాజ్యానికి వచ్చాడు. శివధనుస్సును ఎవ్వరూ సంధించ లేక పోయేవా రట. అట్లాగే రెండవ గంగరాజు యొక్క ధనువును కూడా యెవ్వరూ వంచలేక పోయేవారు—అని చెప్పితే చాలు అతనికీర్తి విషయంలో. నగరానికి చాలా మాన్యతని ప్రసాదించాడు. వైభవోపేతంగా రాజ్యాన్ని పాలించాడు. తన క్రింద వున్న యిద్దరు రాజులకు తనయిద్దరు కూతుళ్లనూ ఇచ్చి పెళ్లిచేశాడు. ఈపిల్లలికి గర్వం ఎక్కువ. వారు తమ నాయనగారి వైభవమంతా వర్ణించి చెప్పి తమ భర్తల్ని కూడా అంత వైభవాన్ని సంపాదించుకోమని చెప్పి బాధించేవాళ్లు.

ఆ రాజు లిద్దరూ కలిసి తమ మామగార్ని చంపి వెయ్యాలని ఆలోచించుకొన్నారు.

వాళ్ల సైన్యమంతా పోగు చేసుకొని బయలుదేరారు శివసముద్రానికి. పన్నెండేళ్లు కాచారు. కోటలో ప్రవేశించటానికి సాధ్యం కాలేదు. చివరికి విసిగి వేసరిల్లి ప్రధానమంత్రికి లంచ మిచ్చారు. ఆ విశ్వాసఘాతకుడు కోట వద్ద ఉండే కాపలావార్ని తొలగించాడు. దివాణంలోకి వెళ్లి రాజుగారితో చదరంగం ఆడటం మొదలు పెట్టాడు. కొంతసేపటికి వాకిట్లో వివిధములయిన ధ్వనులు వినిపించాయి. రాజుగారు 'అదేమిటి?' అని ప్రశ్నించారు. 'పిల్లలు ఆడుకొంటున్నారు' అని ఆ విశ్వాసఘాతకుడు జవా బిచ్చాడు. వెంటనే ద్వారానికి కట్టి ఉన్న తెరగుడ్డలు తొలగింపబడ్డాయి. ఆయుధపాణులయిన సైనికులు లోపల ప్రవేశించారు. వెంటనే ఒరలోంచి కత్తి తీసి చేత బట్టుకొని అంతఃపురంలోకి పరిగెత్తుకొని వెళ్ళాడు. భార్యల్ని పిల్లల్ని చంపి మళ్ళా వచ్చాడు శత్రువుల్ని ఎదిరించటానికి. వారితో పోట్లాడి వీరస్వర్గమునకు దారి పట్టాడు. కూతుళ్లు వచ్చి తండ్రిశవాన్ని చూశారు. నిలవలేకపోయారు. జలపాతం వైపుకు దారితీసారు. తమ తాత చేసినపనే చేశారు. జలపాతం దగ్గర కెళ్లి, అగాధమైన జలపాతంలో పడి ప్రాణాలు వదిలేసారు.

ఇదంతా చూసి ప్రజలు మూటా ముల్లె కట్టి బయలుదేరారు, ధనమంతా తీసికొని, ఆ ప్రదేశాన్ని విడిచేసి.

ఇట్లా ఆ పట్టణం అప్రతిహతమైన స్థల దేవతశాపానికి గురిఅయి పాడుపడిపోయింది.

శ్రీ సూక్తి సుధానిధి

శ్రీ వేంకట పార్వతీశ్వరకవులు

(శ్రుతివీథి) — ప్రణయతరంగము

౧

చపలవిలోలలోచనలఁ జంపఁ దలంచిన మృత్యుమూర్తులో
విపులకృపాంబురాశి యగు వెన్నుని తిన్నని సోగ కన్నులో
యపుడె వికాస మందిన నవాంబురుహంబులవోలెఁ దోఁచి న
న్నపు డడలించుచున్నవి కదే సఖులార! యిఁకేమి సేయుదున్.

౨

నెచ్చెలులార! నన్నిటులు నింద యొనర్చుచు బాధ పెట్టఁగా
వచ్చిన దేమి మీకు! సురవల్లియొ కాక తదంకురాగ్రమో
ముచ్చిలి వెన్న దిన్న యల ముద్దులకృష్ణుని దివ్యనాసయో
యిచ్చను దోఁచి దీపశిఖ యేపున నన్నడికించుచుండఁగాన్.

౩

పగడమో వింతఫలమొ నాపాపఫలమొ, తెలియకున్నది; మోహనజలదమూర్తి
యధరబింబమెల్లెడలఁ బ్రత్యక్షమగుచుఁ, బ్రాణము నేచుచున్నదో పడఁతులార

౪

అనదల నదల్చు నీలశరాసనములొ, అలరు విల్తుని యిక్షుశరాసనములొ
స్మరగురుని భ్రూలతావిలాసము లవేమొ, కాని నన్నేచుచున్న వో కాంతలార

౫

కొనగోటన్ గిరిఁ దాల్చి పొల్చు మురళీగోపాలు చిర్నవ్వులో
నునుముత్యాలసరంబులో, విశదకాంతుల్ దోఁపఁగా నిల్కడం
గని చూపట్టుమెఱుంగులో యెఱుఁగ; నన్ బాధించి వేధించెడిన్
మనఁగాఁ జాలను తల్లులార! యిఁక నన్ మన్నించి వీడ్కొల్పరే!

౬

ఎలమిని గోరుకాంతలకు, నీసున దూరుఖలాళికిన్ భ్రమం
గొలిపి వెలుంగుచున్ మకరకుండలలీలలఁ గ్రాలుపల్లవం
బులొ? ఫణిరాజతల్పునవమోహనకుండలకాంతులీనుపూ
నులొ! కనుదోయి నాఁగి మది నొవ్వఁగ నెవ్వఁగఁ గూర్చుచుండెనే!

౭

అవె కన్గొమ్మనఁజాలఁ గాని చెలువా! యర్ధేందురుగ్జాలమో?
హృది నాసించెడివారి పాలిటి విహోద్రిక్తౌషధీమూలమో?
సుదతీమోహనుఁ డౌచతుర్భుజుని కస్తూరీస్ఫురత్ఫాలమో?
మదిలోఁ దోఁచి, విరాళి నేచి యలయింపం జూచు నేమందునే!

౮

చెలువమ్మొ తిమసామ్మునా వెలయు రాజీవమ్ము, చాపమ్ము, క్రొం
దలిరుం దీవియ విద్రుమం బలరు ముత్యంబున్ సుధాబింబమున్
జెలువందంగల కాంతిమండలము లక్ష్మీజాని దివ్యాస్యమం
డలమై మిన్నులఁ దోఁచి పాపములకొండన్ నన్ను మాడించునే!

౯

ఎనసి జగత్త్రయంబు గ్రసియించు గభీరతమిస్రగోళగ
ర్భనిభవినీలతంతునికరంబులు గా వవి శ్యామసుందరాం
గుని వారినీల నీలమృదుకుంతలవల్లులు గాని; పుష్పవా
నసఁ గని యైనఁ బోల్చుకొనఁ జాలక నన్నలయింతు రేటికే?

౧౦

'ఇలువడి మేర మీఱి నగునే! కులకాంతలు వీథి కెక్కి—నన్
నలుగురు నవ్వుపోరె?' యని నన్నరికట్టెద రమ్మలార! యు
జ్జ్వలమణికాంతులన్ భువన జాలము రంజిలఁ జేయు శౌరిని
ర్మలమకుటంబుపైఁ దవిలి రాదు మనం బిఁక నేమి చేయుదున్?.

స క్షి తీ ర ము

ఛాయాచిత్రకారుడు: టి. కేశవరావుగారు, శాంతినికేతనము.

౧

"ఏం చేస్తున్నావు?"

"ఏం?"

"కాస్త సున్నం కావాలి."

"దొడ్లో కుండలో వుంది కాదూ?"

"నా కా సంగతి తెలుసును. కాస్త తెచ్చి పెట్టమన్న మాట."

"నే నిప్పుడు కుండ ముట్టుకో నన్న మాట కాదూ?"

"ఏమీ?"

"మడి కట్టుకున్నాను."

"ఎందుకూ?"

"దాసీదానికి అంట్లు పడెయ్యాలి."

"తరవాతా?"

"పొయ్యి అలుక్కోవాలి."

"ఆ తరవాతా."

"వంటిల్లు అలకాలి"

"అలికి?"

"ముగ్గు—"

"పెట్టి?"

"సడే. నీళ్లు పోసుకోవాలి."

"పోసుకుని?"

"ఎసరు—"

"పెట్టి?"

"కుంభం వుడకెయ్యాలి కాదూ మరి? ఏది తప్పినా అది తప్పదు మనకి. మూడు పూట్లా ఆరగింపయితే గాని తిరువీథులు వేంచెయ్యడానికి స్వామికి శక్తి వుండొద్దూ?"

"........"

"నేను వెడుతున్నాను మరి. అచ్చాలు కనిపెట్టుకుంది."

"కాస్త సున్నం కావా లంటే అంత దండకం విడెయ్యడం యెందుకూ?"

"వొక్క అడుగు దొడ్లోకి వేస్తే సున్నం వచ్చీదానికి నా దండకాన్ని మీ రంత సాగ తియ్యడం యెందుకూ?"

"........"

"పొద్దెక్కిపోతోంది. మీ కేం, చెబుతారు కబుర్లు. సున్నం కావడమో, అక్కర్లేక పోవడమో తేల్చుకుంటే తలుపు వేసుకోవాలి."

"ఇంకా బారెడు పొద్దేనా యెక్కలేదు కదా, అప్పుడే మడేం నీకూ?"

"ఇంకా మొగమేనా కడుక్కోలేదు కదా అప్పుడే సున్నమేం మీకూ?"

"నా సున్నాని కివాళ కొత్తా యేమిటి?"

"నా మడికి మాత్రం కొత్తా యేమిటి?"

"..................."

"తొరగా తెముల్చాలి. రెప్ప వెయ్యకుండా చూస్తూ కూచుంటే కాదు."

"వెంకి జవాబులు చెబితే మాత్రం అవు తుందా యేమిటి? సున్నం పట్టుకురా ముందు."

"కూచోండి అలా గేను."

"పెడతాపు కాదూ? సున్నం తేవూ?"

"లేవరు కాదూ? సున్నం తెచ్చుకోరూ?"

"ఇదిగో చూడూ, తీరా కూచున్నాను."

"ఇదిగో వినండీ, తీరా మడికట్టుకున్నాను."

"చెప్పిన మాట వినవు కాదూ?"

"వినీ మాట చెప్పరు కాదూ?"

"................"

"................"

"నరే వెళ్లు."

"పోనీ కూచోండి."

"నా అవసరం రాకపోతే చూస్తాను కానియ్యి."

"నా పని లేకపోతే మాట్లాడతాను పోని య్యండి."

"................"

"ఊ! పోసుకోలు కభుర్లు నాచేత కాదు. పట్టీకోనమే కదా యీరాయన మంటాను?"

"........"

"సావకాశంగా చూసుకోండి."

"........"

"........"

"వెళ్లిపోయింది. దీనిచేత సున్నం తెప్పిం చలేకపోయాను...... మొదటే నేను తెచ్చు కుంటే యీపాటికి మూలపిల్లి భాగ్యముగును."

౨

"వో మా టింటోకి రావాలి."

"........"

"మిమ్మల్నే."

"........"

"వినపడదూ!"

"ఏం?"

"త్వరగా వస్తే చద్దన్నం పెడతాను. లేక పోతే నావల్ల కాదు."

"అంటే?"

"ఆలస్యం చేస్తే మీరు పెట్టుకోవాలి."

"ఇంతకంటే అదే నయం. వెళ్లి నీపని నువ్వు చూసుకో."

"కంచం కూడా మీరే కడిగేస్తారా యేమిటండీ?"

"అదేమిటి?"

"పొయిలో నిప్పు పడేశాను. అది రాజిం దంటే నీళ్లు పోసుకుని మడి కట్టుకుంటాను. ఇక చద్దికుండ ముట్టుకోను. కంచం కేసి చూడ నేనా చూడను."

"పోనీ, మధ్యాహ్నం కడుగుదువు గాని లే నువ్వు."

"అంతే గాని మీ రిప్పు డన్నానికి లేవ రన్న మాట."

"................"

"లోకంలో తీరి కూచుని అన్నానికి పొద్దు పోగొట్టుకోవడం యెక్కడా చూడలే దమ్మా, యిదేం నడనమో కానీ."

"..................."

"భూమిమ్మీద మాఅమ్మా, మాపిన్నీ—ఇద్దరే పెట్టిపుట్టారు."

"ఎంచేత్తో?"

"మా పిన్ని అల్లుడు అనాచారం కలిసి పోతుం దేమో అని మా రత్తిని కూచోపెట్టి స్వయంగా వండుకుంటాడు అన్నం. మా అమ్మ పెద్దల్లుడు కభుర్లు మించిపోతా యని పొద్దెక్కే దాకా కూచుని అన్నం తిన్న కంచం స్వయంగానే కడిగేసుకుం—"

"నోరు ముయ్యి."

"నాది మడిబట్టండీ."

"టాట్!"

"అబ్బో! దర్దుఫారానికే యింత యింగ్లీ షయితే బి. యే. అయితే యిక భూమే కన పడకపోవు నేమో?"

"........."

"........."

"గిల్లి కజ్జా పెడుతుంది భడవ. నాలుగు వాయిస్తే బుద్ధి వచ్చును; గానీ—అయినా—యికముందు ప్రతీ పనీ సకాలంలో స్వయంగా చేసేసుకునీపద్ధతి ఆలోచించుకోవాలి."

3

"ఏమిటి వంట యివాళ ?"

"అన్నం వార్చాను."

"ఆధారం యేమిటని అడుగుతున్నాను."

"మూడు సోలల గిన్ని."

"........."

"దాని కేమో పొయ్యి."

"........."

"దానికి పుడకలూ, పిడకలూనూ."

"................."

"దానికి అగ్గిపెట్టి."

"మాట్లాడితే గరిగమ్మ వాటం. సిగ్గు లేక పోతే సరి."

"సిగ్గెందు కుండాలీ నాకూ? మీరు తెచ్చిన కూర్లన్నీ కుళ్లిపోతున్నా యనా?"

"అచ్చాలిని వండమన్నాను కాదూ సంతకి?"

"నేను మిమ్మల్ని వెళ్లమన లేమూ?"

"అదై తేం?"

"మీరై తే యేమీ?"

"సంతలోనుంచి కూరలు నేను మోసుకు రానా?"

"పొయి దగ్గిర కూచుని వంట నే స్వయంగా చెయ్యనా?"

"................."

"మీరు వీధిలో చీట్లపేకా, నే నింట్లో గవ్వలూ ఆడుతూ కూచుంటే యెంత దర్జాగా వుంటుందో యెప్పుడేనా ఆలోచించారా?"

"మాట్లాడిస్తే నువ్వు హద్దులో వుండవ్ ఛీ."

"వెళ్లిపోతా రేమండీ?"

౪

"వంట అయింది."

"మా ఆట కూడా అయిపోయిం దన్న మాట. ఇక రెండెత్తుల్లో విస్సిగాడిఆట కట్టూ. నువ్వు వద్దనప్రయత్నంలో వుండవచ్చు."

*   *   *   *

"వంట అయింది."

"అయిందా? వొస్తున్నాను. వొక్క క్షణం—యీ వెధవ గుర్రం అడ్డు వచ్చింది; గాని లేకపోతే యీపాటికి సగంభోజనం మైపో యివుండును."

*   *   *   *

"వంట అయింది."

"వొక్క పదినిమిషాలు వోపిక పట్టు. ఈ లోపుగా నాకు కంగారు పుట్టించకు. వీడి ఆట యీమాటు తప్పకుండా కట్టితీరాలి."

*   *   *   *

"వంట అయింది."

"వేపుకుని తినేస్తున్నావేమిటి, మంచి రస కందాయపట్టులో వచ్చి? కాస్సేపు వూరుకో లేవూ? ఇప్పుడేనా చద్దన్నం తిన్నానూ?"

*   *   *   *

౫

"వడ్డించవచ్చు."

"దక్కమాలిన భోజనం యెప్పుడూ వుండేదే. ఈమాత్రం మహాభాగ్యానికి ఆట కట్టి పెట్టుకుని రావాలా యేమిటి పాపం?"

"........"

"మీ రిలా రావడంచేత విస్సన్న చిన్న పుచ్చుకున్నాడో యేమిటో. తొరగా వెళ్లి పిలుచుకు రండి."

"........"

"మీకోసమే చెబితే అలా తళుకుబెళుకు లన్నీ చూపిస్తా రేమి టండీ చూపుల్లోనూ?"

"వడ్డించ మంటే యీ వుపన్యాసం యే మిటీ?"

"నంచున్న పళంగానే వడ్డించాలి కాబోలు. అవునా? అంతతొందరగా వుందా?"

"తీరి కూచుని పొద్దు పోగొట్టుకోవడం యెందుకూ?"

"పోయిన పొద్దెలాగా పోయింది. ఇంకో ఆట—"

"ప్రాణాలు కొరికెయ్యక నన్నిలా బతక నియ్యి. విస్తట్లో నాలుగు మెతుకులు పడేశా వంటే నువ్విక కాశీ వెళ్లక్కర్లేదు."

"మీ మాటో మరి?"

౬

"నీళ్లు పోసుకోరా యేమిటి?"

"శీతాకాలంలో రోజూ పోసుకోకపోతే మునిగిపోదు లే."

"అక్కడికి నిన్న పోసుకున్నట్లు."

"రేపు తప్పకుండా పోసుకుంటాను, నీళ్లు కాచు."

"అయితే నీళ్లపొయిలో నిప్పేసి వస్తాను, వొక్క క్షణం కూచోండి పీటమీద."

*   *   *   *

"పప్పేదీ?"

"కూరలో వుంది చూసుకోండి."

"దేని కది వేరే వండకూడదూ?"

"అరాద్ధాంత సిద్ధాంతా లన్నీ యిందా కానే అయిపోయాయి. ఇక వండింది నేను వడ్డించడమూ, వడ్డించింది మీరు తినడమూనే తరవాయి."

* * * *

"అబ్బా! పెరుగు పులుపు రొడ్డూ. నాలిక చిల్లడిపోతోంది."

"నిన్న చప్పగా వుం దని వంకలు పెట్టారు కాదూ మరీ?"

"కమ్మగా వుండీలాగ తోడు పెట్ట గూడదూ?"

"చప్పనకి ప్రతిమాట పుల్లన కాని కమ్మన కాదు."

౭

"ఎక్కడికో ప్రయాణం?"

"ఏం?"

"ఏ నుంది."

"ఏ దేనా పురమాయిస్తావా యేమిటి?"

"పాలమూరు వెళ్లి మక్తాధాన్యం పట్టించుకు రావాలి."

"చంపేశావు."

"వచ్చాక చీట్లో, చదరంగమో ఆడితే సరి, మళ్లీ బతికవచ్చు."

"........"

"ఇవాళ తప్పదు మీ కిది."

"........"

"వెళ్లి తీరాలి."

"........"

"ఈ నెల్లాళ్లూ కష్టపడితిరా పదిపుట్ల ధాన్యమూ, అయిదువందల రూపాయలూ చేతికి వస్తాయి. మళ్లీ సంవత్సరందాకా మీ స్వేచ్ఛ. అదృష్టజాతకం. పెట్టి పుట్టారు. వుంటి నా, లే దనా?"

"........"

"కొత్త శిస్తులు వస్తే గాని యిక అన్ వాన్య వెళ్లదు. యాభై రూపాయలికి పైగ మీ పొగాకే తగలేసింది."

"అన్నట్టు పొగాకు అయిపోయింది ఇవాళ వొక రూపాయ యివ్వాలి."

"ముందు పాలమూరు వెళ్లి వచ్చి తాం వాత అడగడం."

"రైతు లిప్పుడు కనపడతారా?"

"ఏం కనపడరా?"

"పొలాలు వెళ్లరూ?"

"మీరూ పొలాలే వెళ్లండి. వద్దన్నా రెవరు?"

"........"

"చెయ్యి చాప నక్కర్లేదు. ఇస్తా నంటే నిర్వ్యసనమే. అయితే తొరగా వెడితేనే రూపాం ఆలస్యం చేస్తే అర్ధరూపాయే. వెడుతూ వె తూ యెక్కడేనా చీట్లు ముట్టుకున్నా రం మాత్రం పావలే. తెలిసిందా?"

౮

"దిక్కుమాలిన శిస్తులూ గానీ—"

"అదేం కర్మ మండీ?"

"వడగొట్టేసింది."

"చలిచేత. కదూ?"

"చచ్చి వస్తే—"

"ఎలా వచ్చారండీ పాపం?"

"........"

"మీ ఆపసోపాల కేం గాని వసూళ్లే మాత్రమో చెబుదురూ."

"కసిన్ని మంచినీళ్లేనాయిస్తూముందూ."

"ఏనా అంటే?"

"ఇలాం టప్పుడేనా కాస్త కాఫీ చేసి యివ్వగూడదూ?"

"కాస్త మినపరొట్టె కూడా చేసిపెట్టనా?"

* * * *

"నా కక్కర్లేదు."

"ఏం?"

"ఇందాకానే పులుపు చిచ్చుగా వుంది. ఈపాటికి బురబుర యెత్తే వుంటుంది."

"అయినా కాస్త పుచ్చుకు చూడండి."

"ఉప్పు వేసి తెచ్చావా యేమిటి?"

"అబ్బే."

"మరేం చేశావూ?"

"నిమ్మకాయ పిడిచాను."

* * * *

"మూడు బొత్తులు. దబ్బయి అయిదు రూపాయలు."

"........"

"ఇది నూరురూపాయల నోటూ."

"........"

"ఇది యాభై"

"........"

"ఇవి నాలుగు పదులు."

"........"

"మూ డైదులు."

"........"

"రెండువందల యెనభై రూపాయ లన్న మాట. ఏబాప తిది?"

"ఇది అరటితోట శిస్తు. చెరుకుతోట శిస్తు అమావాస్య వెళ్లాక వస్తుంది."

"ధాన్యమో?"

"తెల్లారేటప్పటికి వస్తాయి బళ్లు."

"రూపాయ వెనక్కి తీశారెందుకూ?"

"ఇందాకా—"

"ఇలా యివ్వండి చెబుతాను."

"................"

"ఇవ్వండి ముందు."

"నా చేతిలో నుంచి నీచేతిలోకీ, నీ చేతిలోనుంచి నా చేతిలోకీ—ఎందుకూ యీ గుంట తిరుగుళ్లూ?"

"మాట్లాడ వద్దు. ఇవ్వండి."

"................"

"ఇప్పు డాలస్యం చేసినా యిందాకటి మాటే."

"అబ్బా! చంపుతావు నువ్వు. మరి పుచ్చుకో."

"ఇదిగో పట్టుకు వెళ్లండి."

"దానికి సిగ్గోసిన పట్టుదల. నీ చేత్తో యివ్వాలనీ."

"నా చేత్తో కాకపోతే—? చేతిలోది చేతిలోంచే యెగరేద్దా మనుకున్నారు కామోసు పాపం. దిగండి గుర్రం."

౬

"మిమ్మల్ని దయ తలచ కూడ దండీ."

"ఏం అపరాధం చేశానూ?"

"వూ రంతా తిరిగితే గాని దొరికేరే కాదుట."

"ఎందుకోసము?"

"అవునా కాదా?"

"ఇవాళ బరిసావిట్లో వేశారు మకాం కుర్రాళ్లంతానూ."

"ఇప్పుడు రావడానికి వీల్లే దని కూడా అన్నారుట కాదూ?"

"అన్న మాట నిజమే. కానీ—"

"ఇక కానీ యెందుకూ? వెళ్లండి పాపం. ఎంత కష్టంగా వుందో యింటికి రావడం అంటే మీకు."

"ఇంతకీ ప నేమిటో చెప్పావు కాదు".

"చెబితే మాత్రం వస్తుందా యేమిటి యింతకంటే నరసం?"

"..................!"

"ఎండపడి రావడమే కాకుండా నోరు చేసుకుని అడిగారు కూడానూ అని—వొక్క తుణమేనా యిల్లు పట్ట రమ్మా యేం పాపమా కానీ!"

"..................."

"పోనీ అని చేసి యిస్తే మాత్రం? మళ్లీ యెప్ప టాటే. చెయ్యి కడుక్కోవడం తరవాయి."

"ఏమేనా ఫలహారం తయారు చేశావా యేమిటోయ్!"

"ఫలహారం కాదు, బండలు."

"ఏదీ తొరగా పట్టుకురా."

"అవతల మించిపోతోందా యేమిటి?

"మించి పోతోందా అంటే వాయువే మనోవేగాలమీదే. మహా నిక్కచ్చిగా నః స్తోంది దశావతారీ. అసలు రావడాపకే మ స్సు వొప్పింది కాదు. ఇక నువ్వు తరవాం అట్టేపెట్ట వని—"

"మీ కివ్వకుండా అంతా మింగే: ననుకున్నారా యేమిటండీ?"

"........."

"........."

"కాఫీ చేశావా? దీనికి సాయం రెం పకోడీలు కూడా వుంటేనా?"

"నో రూరుతోందా?"

"మెల్లిగా అడుగుతున్నావా?"

"తింటూన్నట్టే వుంది కామోసు."

"వొక్క దెబ్బని."

"ఇక చెయ్యడం యెందుకూ పని చే!

* * * *

"పోనీ వెళ్లండి నా కేం?"

"ఇంకా యేదో తరవాయి అట్టే పెట్టావా?"

"వెళ్లండి."

"వెళ్లను. రా మరి."

"మీా రిక్కడ ఆలస్యం చేశా రంటే వాళ్లు గ్గాంటేస్తారు సుమండీ."

"వాళ్ల మొహం! నా సరదా కోసం నేను వెడతాను కానీ—వోహో! అదా? తాంబూలదానంబు తప్పక—"

"ఆడా మొగా భేదం తెలియదా యేమి టండీ మీాకూ?"

"పద్యం దిద్దేయ్యనూ? అలాగే వుండ నిస్తా ననుకున్నావా? వా! తమలపాకులు కా ౨౨. వెన్నాకులు."

"......పోక చెక్క లేమిటో?"

"కలకండ పలుకులే. అయితే తాంబూ ౦ం తరవాత యేమిటో జ్ఞాపకం వుందా?..."

"దీని తరవాత యేమిటో యెరుగు ంరా?........"

"అంతే, అంతే. ముక్తాయింపు బులబులా తేలిపోవాలి గానీ—మరి సెలవ్రా."

"దీల్లో మాత్రం పండితులే — ఇదిగో! ాలు పెట్టేటప్పటికి రావాలి యింటికి."

౧౦

"అన్నకాడికి ఆలస్యం అయినట్టా నట్టా? అదిగో, గుడిదగ్గర మనుష్యులు కన బడుతూనే వున్నారు. వేళ తప్పలేదు. అయితే దీపాలు పెట్టడం అంటే పొద్దు గూకడమా? చీకటి పడడమా?........అట్నుంచి నరుక్కు వద్దాం....."

"................"

"వినపడలేదు. మళ్లీ........"

"................"

"చిటపటచినుకులు దుప్పటి—"

"................"

"ఇదిగో. ఇక్కడ యింతసేపు నుంచో పెట్టి ఆలస్యం అయిం దని పేచీ పెడితే నేను వొప్పుకోను."

"రేచీక టేనా పెట్టాడు కా దమ్మా దేముడూ."

"నా కళ్లు పోవా లని వుందా?"

"నే నడిలిపోయి మంచం పట్టా లని వుందా?"

"ఇంతట్లోకే?"

"ఇంకాస్త పెందరాడే వస్తే యేం?"

"రేపణ్నుంచి సరిగ్గా వస్తాను రిస్టువాచీ కొని ఇయ్యి మరి."

"రిస్టువాచీలు అమ్మేవాళ్లు బుద్ధికూడా అమ్ముతారా?"

౧౧

"ఆకు ల్లేవు."

"కంచం పెట్టు."

"చీకట్లో నేను కడగలేను బాబూ."

"నాకు మాత్రం చీకటి కాదూ ఆకులు కొయ్యడానికి?"

"మరి పగలంతా యేం చేశారూ?"

"ఇప్పుడు చెప్పిన మాటను వ్వెప్పుడే యెందుకు చెప్పావు కాదూ?"

"ఇంట్లో యేం వుందో యేం లేదో కాస్త చూసుకోనక్కర్లేదూ మీరూ?"

"నువ్వు చెప్పింది తేవడమే నా పూచీ."

"అయితే ఆకు లుంటేనే వడ్డించడం నా పూచీ."

*   *   *   *

"కూర లేదన్న మాట."

"ఇది కొబ్బరికాయ పచ్చడండీ."

"చారు కాచావా?"

"మిరియా లయిపోయాయి."

"మజ్జిగేనా తోగిచావా?"

"మీరు వాము తెచ్చారా?"

"అయితే పొడిపిడచలు మింగ మంటావా?"

"పోనీ పప్పుపులుసుతో తడుపుకోండి."

*   *   *   *

"నెయ్యి బాగా కాగలేదు."

"రేపట్నుంచి మీమట్టుకు బజారు నెయ్యి తెప్పించుతాను లెండి."

*   *   *   *

"ఇది మజ్జిగా పానకమా?"

"అదీ కాదు యిదీ కాదూ."

"మ రేమిటీ?"

"మాణికం."

"అంటే?"

"రెండూ కలిశా యన్న మాట."

"ఎవ రేనా మజ్జిగలో పంచదార వేసుకుంటారా?"

"ఎవ రేనా నిక్షేపం లాంటి పెరుక్కి ఇలాగ వంకలు పన్నుతారా?"

"ఏం?"

"ఏ మంటే? ఎప్పుడేనా యింటి మజ్జిగ తాగిన పాపాన్ని పోతేనా?"

*   *   *   *

"ఇక లేవ మంటావా?"

"ఇంకా కూచో మని మాత్రం అన్నానా యేమిటి నేను?"

౧౨

"అదృష్టవంతుడైన మొగాడికి, భోజనం చేసి లేచాటప్పటికే తములపాకుల చిలక లందించే పెళ్లాం దొరుకుతుంది."

"పెట్టి పుట్టిన ఆడదానికి తినతోటే తాంబూలం వేసుకునే మొగుడు దొరుకుతాడు."

*   *   *   *

"పక్క దులుపుతావా?"

"అప్పుడే తొక్కేశారా యేమిటండీ?"

*   *   *   *

"కళ్లు మూసుకుపోతున్నాయి."

"అంత అతిశయం అయితే మొలగండీ?"

౧౩

"చలి వొణికించేస్తోంది."

"శాలువమీద బూర్నీసు కూడా కప్పనా యేమిటి?"

"అలా పోయేది కాదిది."

"కుంపటి యెత్తుకురానుందండి."

"................"

"................"

"పోనీ నా కొక్కడి కేనా యేమిటి?"

"ఆమాటమీద నిలవండి."

దుర్యోధనునకై సహదేవవాక్యము

మాగంటి రామకృష్ణశాస్త్రి గారు

చెలిమిన్ బాండవకౌరవుల్ మనుటయే శ్రేయమ్ము; మున్నాడిన
ట్లిలలో సామిడి రాజ్యము న్నొలిపితో మిమ్మారీతి గాదేని సం
కులసంగ్రామమునన్ సగర్భ్యసుతసంక్షోభంబు చేకూరెడిం
గులనాశమ్మున కర్థనాశమున కీకో నేల దుర్యోధనా!

క్రొత్తడికట్టుఁజుట్టములఁ గ్రూరత విప్పుట గాదు, ఈరసం
బెత్తి విషాశనం బొనఁగి, యింట శిఖిం దరికొల్పి, దాయలన్
మిత్తి కొసంగఁజూచు నవినీతియుఁ గాదు, కిరీటి గాండివం
బెత్తి శిరంబు నాటుతటి నీవ యెఱిఁగెదు తత్ప్రభావముల్.

కపటమునం జయంబుఁ గొను కౌతుక మింతటఁ గట్టిపెట్టు, మా
ద్రుపదతనూజఁ గీడ్వడుప ధూర్తతఁ జూపిన క్రొవ్వు, నాఁటినే
రుపుఁ గొససాగ వింక, కల రూపు వచించితి మేలుకొమ్ము, జూ
దపుకిటుకుల్ రచింప విఁక ధర్మవిరోధము పానిఁ గూర్చదే?

మునుపటిరీతి గాదు మొగమోటమి యుద్ధమునందు లేదు, ఏ
మనవులు చెల్లనీదు పగ, మక్కువ యెక్కడ సాగి రావు, ఈ
చనవులు కాన రా వచట, జాతియు ఖ్యాతియు కాఁపు గావు సు
మ్మనిఁ దలపడ్డఁ బాండుసుతు లన్నలు, దమ్ములు నంట సాగునే?

తీఁపురముల్ ఘటింపఁ దగు దేబెలుఁ గాలము ప్రాపుగల్గ, నీ
పూఁ పటు చెల్లెఁ గాక! మగపోఁడిమియే, కను భ్రామి సంపదం
దోఁచిడిసేఁత; సాధుగురు దూషణ మూరక చన్నె? కష్టముల్
గాఁపురముండునే? పగలు గల్గదె? రాతిరి యట్టె యుండునే ?

ఖండన మన్న భానుసుతుబాహుబలం బొకకొండఁ జేసి యా
తండు గలం డటంచు బలదర్పమునం గడు విఱ్ఱవీఁగె దా
ఖండలసూతికిన్ హరుని గా దనిపించి వరంబుఁ గొన్న శ్రీ
గాండివ ధన్వికిన్ సరకఖండను నెచ్చెలి కడ్డు గల్గునే?
తులువతనానఁ బెన్గొఱవితోఁ దల గోఁకికొనం దలంచె దా
బలరిపుసూతి విక్రమవిపాకము గోగ్రహణంబునాఁ డవే
తెలిసియుఁ, బాండవేయబలదీప్తదవానలకీలలం గటా
శలభముభంగిఁ బిట్టుఱుక జాల్ముఁడ వందురు కౌరవేశ్వరా.

అగ్గాండీవి యొకండ నిష్ఠురరణవ్యాపారపారీణుఁడై
పగ్గ ల్వాల్క సుయోధనున్ ఘనచమూప్రాగ్రేసరుం బోరిలోఁ
బెగ్గిల్లం దురపిల్లఁజేసె నిదె, రేపే క్రీడిపై నత్తిపో
సిగ్గేలా యిసుమంత లే దనుచు నిన్ జీకొట్టరే భూజనుల్.

ధర్మసంభవుక్రోధదావాగ్ని దరికొని యేఁచి నీసేన దహించునపుడు
భీముగదాభీలపృథుతరప్రహతి నీ వక్షఃస్థలము బీఁటవాఱునపుడు
గాండీవనిర్ముక్తఘనశిలీముఖపంక్తి నీదుమర్మము లంటి నెగడునపుడు
మాద్రేయభుజ విక్రమాభీలశక్తి విజృంభించి నిన్నుఁ గారించునపుడు
పాండవకృపాణ దారుణ పన్నగాళి - చెలఁగి నీప్రాణవాయు వాసించునపుడు
తెలిసెదవు నాడు విహితోపదేశఫలము - నేఁడు రుచియించునే నీకు నాఁడు గాక!

పేరంటం

సూరి అరుగు చివర కూర్చుని కాళ్లు వెళ్లాడవేసుకొని ఊపుతూ, ఎదురుగుండా గడ్డి మేస్తున్న మేకపిల్లల కేసి చూస్తూ పాడుకుంటోంది.

"అమ్మా నాకు తల దువ్వే
కాళ్లకు గజ్జెలు కట్టవులే
పేరంటానికి వెడతాను
కాళ్లకు పసుపూ పూస్తారు
చుట్టూ పారాణి పెడతారు
శనగల వాయనం ఇస్తారు
అప్పుడు ఇంటికి వస్తాను;
పశువులు ఇంటికి వచ్చాక
పాలూ బువ్వా తింటాను."

సూరి తెల్లపువ్వుల ఎర్రపరికిణీ కట్టుకొంది. తెల్ల [illegible] తొడుక్కొంది. మెడలో ఒక చిన్న కాసులపేరు ఉంది. కాళ్లకు వెండికడియాలు పెట్టుకుంది. చేతులకి బంగారం మురుగులున్నాయి. అప్పుడే తల దువ్వుకొని కాటుకా బొట్టూ పెట్టుకొంది.

ఇంట్లో వాళ్లమ్మ వాళ్ల చెల్లాయిలిద్దరికీ తల దువ్వుతోంది. సూరికి ఎనిమిదేళ్ల వయస్సు. చామనచాయగా, బక్కపలచగా ఉంటుంది.

అసలు సూరిపేరు సూర్యకాంతం. తను బళ్లో చదివే రెండో వాచకపుస్తకం మీద 'సూర్యకాంతం' అని తన పేరు వ్రాసుకొంది. అసలు పేరు సూర్యకాంతం అయినప్పటికీ వాళ్లమ్మ దాన్ని ఎప్పుడూ 'సూరి' 'సూరి' అని పిలుస్తూవుంటుంది. వాళ్లమ్మ పిలవడం చూచి వాళ్ల నాన్న కూడా సూరి సూరి అనే పిలుస్తూ ఉంటాడు.

వాళ్లమ్మ వంట చేసుకొనే టప్పుడూ, నీళ్లకు వెళ్లినప్పుడూ సూరి తన చెల్లెళ్లనిద్దరినీ ఆడిస్తూ ఉంటుంది.

ఆవేళ పేరంటానికని అందరూ ముస్తాబు అవు తున్నారు. ముందుగా సూరి ముస్తాబై అరుగు మీద కూర్చుని పాట పాడుకొంటూ ఉంది.

ఇంతట్లోకే గుమ్మంలో నిలబడి ఒకపిల్ల

"సూరీ సూరీ చుం చెలక
మా ఇంటి కొస్తే మంచెలక
సూరీ సూరీ చుంచెలక
మా ఇంటి కొస్తే మంచెలక"

అని పాడుతూ చేతులు తట్టుతూ నవ్వుతూ సూరిని ఉడికించింది.

ఈ పిల్ల సీతి.

సీతి అసలు పేరు సీతారాముడు. వాళ్ల నాన్నా అమ్మా ముద్దుకోసం సీతి అని పిలుస్తూ ఉంటారు. సీతికి ఆరేళ్ల వయస్సు. తీరైనముఖము. చేరెడేసి కళ్లు. ఎర్రగా ఉం టుంది. కొత్త తెల్లపరికిణీ కట్టుకొని, పువ్వుల చొక్కా తొడుక్కొని, గళ్లరుమాలు చేత్తో పట్టుకొని పేరంటానికి సిద్ధంగా ఉంది.

సీతికి మెళ్ళో చిన్న కంటె, చేతులకు గాజులూ, కాళ్లకు కడియాలూ ఉన్నవి. అందాకా వాళ్లమ్మ కాసులపేరు మెళ్ళో వేసు కొంది.

"సూరీ సూరీ చుంచెలక
మా ఇంటి కొస్తే మంచెలక"

అని సీతి సూరిని చూచి అనడం సూరి విని మూతి ముడిచి, "అమ్మతో చెప్పనా" అంది.

"చెప్పు నాకేం భయమూ ఏమిటి ?"

"సరే లే జ్ఞాపకం ఉంచుకో; నిన్ను పేరంటాని తీసుకొని వెళ్లుతానేమో ఉండు" అంది సూరి

"నేను అమ్మతోనే వెళతాను" అంది సీతి

సూరి నవ్వి "నేనుమాత్రం అనలే ననుకున్నా వా ఏమిటి" అని,

"సీత పీత
ముంజకాయ మూత
కొడవ లెట్టి కోత
సీత పీత
ముంజకాయ మూత
కొడవ లెట్టి కోత"

అని సీతిని ఉడికించడం మొదలుపెట్టింది. సీతి ఉడుకుబోత్తనం వచ్చి, "అమ్మా, చూడవె అక్కయ్యా" అంది.

"నన్నెందు కనాలి ముందు" అంది సూరి.

"నన్నెందుకు పేరంటానికి తీసుకెళ్ల నన్నావు" అంది సీతి.

"చూశావా, చూశావా అబద్ధాలు. ముందు నేను తీసుకెళ్ల నన్నానా?"

సీతి నవ్వి పారిపోయింది. ఇంతట్లోకే ఇంట్లోం మూడేళ్ల చిన్నపిల్ల వచ్చి సూరి వెనక్కా నిలబడింది. దీనిపేరు వెంకి. అసలుపేరు వెంక రమణ. వాళ్ల అమ్మా నాన్నా వెంకి అని పి స్తారు. అంచేత అందరు వెంకి అని పిలుస్తా వెంకి పొట్టిగా ఉంటుంది. ఎర్రగా ఉంటుం మెళ్లోచిన్నికంటెపెట్టుకుంది. చేతులికిగాజులు కాళ్లకు కడియాలూ ఉన్నవి. ఎర్రపువ్వుల కె పరికిణీ కట్టుకొంది. పట్టుజుబ్బా తొడుక్కొం

బొట్టూ కాటుకా పెట్టుకొని పేరంటానికని
గళ్లరుమాలు చేత్తో పట్టుకొని వచ్చింది.

"రావే, వెంకీ, ఇక్కడ కూచో" అని సూరి
తన పక్కను వెంకిని కూచోబెట్టుకుంది. వెంకి
పరికిణీ మాసిపోకుండా పొందికగా ఎత్తి పట్టు
కొని సూరి పక్కని కూర్చుంది.

ఇంతట్లోకే సీతి మళ్లీవచ్చి గుమ్మంలో నిలబడి,
వెంకిని చూచి:

"వెంకి డొంకి
ఏడు మూళ్ల దుప్పటి
కప్పుకుంటె చాలదు
కందిపప్పు పచ్చడి
వెంకి డొంకి
ఏడుమూళ్ల దుప్పటి
కప్పుకుంటె చాలదు
కందిపప్పు పచ్చడి."

వెంకికి పాపం ఉడుక్కోవడం తెలియదు.

"ఎందుకే, గయ్యాళి, దాన్నంటావూ? అమ్మ
తో చెపుతా నుండు" అంది సూరి.

"చెప్పు, చెప్పు, నాకాళ్లకు బంగారు చెప్పులు
కుట్టించు" అంది సీతి.

"అలాగే ఉండు. అమ్మ రానీ" అంది సూరి.

"సూరి సూరి చుంచెలక
మాఇంటి కొస్తె మంచెలక"
అంది సీతి.

"సీత పీత
ముంజకాయ మూత
కొడవ కట్టె కోత"
అంది సూరి.

"వెంకి డొంకి
ఏడుమూళ్ల దుప్పటి
కప్పుకుంటె చాలదు
కందిపప్పు పచ్చడి"
అంది సీతి.

"సీత పీత
ముంజాయ మూత" అంది వెంకి.

ముగ్గురూ కలిసి ఒకళ్ల కంటె ఒకళ్లు గట్టిగా
అనడం మొదలుపెట్టారు.

"అన్నా, అన్నా, ఏమిట్రా ఆ అల్లరి" అంది,
లోపలనుంచి వాళ్లమ్మ.

"చూడవే అమ్మా మరి. నేనూ వెంకీ ఇక్కడ
కూచుంటే ఈసీతి" అంది సూరి.

"అవునే సీతీ" అంది వాళ్లమ్మ.

"కాదే, అమ్మా. నన్నే ముందస్తిగా అందే
సూరి" అని సీతి నవ్వింది.

"సూరీ, నువ్వుకూడా అల్లరి చేస్తున్నావా"
అంది వాళ్లమ్మ.

"కాదే అమ్మా. సీతి, అన్నీ అబద్ధాలే. నేను
ఇక్కడ కూచుంటేను, తనొచ్చి నన్ను సూరీ
సూరీ అందే" అంది సూరి.

"లేదే అమ్మా అన్నీ ఉత్తమాటలే" అంది
సీతి.

"మరి వెంకి నెందుకన్నావు" అంది సూరి.

"వెంకి నన్నందు కంది, మణీ" అంది సీతి.

"పాపం. అదందా, ముందర నువ్వన్నావా. అబద్ధాలాడితే ఆడపిల్లలు పుడతారులే" అంది సూరి.

"నీకే అందరూ ఆడపిల్లలు పుడతారు" అంది సీతి.

"ఊరుకోరు గాదూ, వస్తున్నా ఉండండి" అని వాళ్లమ్మ కేకేసింది.

అందరూ ఊరుకొన్నారు. వాళ్లమ్మకూడా ముస్తాబై వచ్చింది. సీతి మెళ్ళో కాసులపేరు తన మెళ్ళో వేసుకొంది.

"అబ్బాయీ, మే మొచ్చిందాకా ఇంటి దగ్గర ఉంటావు కాదూ" అని వాళ్లమ్మ వాళ్లన్నతో చెప్పి పేరంటానికి బయలు దేరింది.

వాళ్లమ్మ ముందు నడుస్తోంది. ఆవిడ వెనకే సూరి నడుస్తోంది. సూరి కుడిచెయ్యి సీతి పట్టుకుంది. ఎడమ చెయ్యి వెంకి పట్టు కొంది. "ఎత్తుకోనా వెంకీ" అంది వాళ్లమ్మ "నే నడుత్తా" నంది వెంకి. అందరూ కలిసి అవతల వీధిలో ఇంటికి వెళ్లారు. వాళ్లింట్లో వాళ్లమ్మాయి పుట్టిన రోజు. ఆ అమ్మా యికి రెండోఏడు. తలంటి నీళ్ళోసి పట్టు చొక్కా తొడిగి ముస్తాబు చేసి కుర్చీలో కూచోబెట్టారు. పేరంటాళ్లందరూ వచ్చారు. సూరీ, సీతీ, వెంకీ ఆ అమ్మాయికేసి చూస్తూ నిలబడ్డారు.

ఆ అమ్మాయి తల్లి పేరంటాళ్లందరికీ పసుపు పారాణీ రాసింది. సూరికీ సీతికీకూడా రాసింది వెంకికి చిన్నపిల్లని రాయకపోతే సూరితో

చెప్పి రాయించుకొంది.

తరవాత ఆ అమ్మాయికి అందరూ కలి హారతి ఇచ్చారు. హారతిపళ్లెం సీతి వెం కూడా పట్టుకుంటామని పట్టుకొన్నార పేరంటాళ్లు మంగళారతిపాటలు పాడార సూరినికూడా పాడమన్నారు గాని సూ సిగ్గుపడి పాడింది కాదు. తరవాత అం రికీ శనగల వాయనం, తాంబూల ఇచ్చారు. సీతికీ వెంకికీ కూడా ఇచ్చార సీతి శనగలూ, వెంకి శనగలూ సూ మూటలు కట్టిపెట్టింది. తన శనగ కూడా మూట కట్టుకొంది. తరవా వాళ్లందరూ ఇంటికి ప్రయాణమయ్యార

"అమ్మా, మన వెంకి ఎప్పుడే పుట్టి రోజు" అంది సీతి.

"శ్రావణమాసం" అంది వాళ్లమ్మ.

"అమ్మా, వాళ్లమ్మాయి మరి మన వెంకిలాగ నడవలేదేమే" అంది సూరి.

"వాళ్లమ్మాయి మన వెంకి కన్న చిన్నది కాదుటే" అంది వాళ్ళమ్మ

"అమ్మా, నన్నెత్తుకోవూ" అంది వెంకి.

"రా, అమ్మా, రా. ఎత్తుకుంటాను రా. ఎంత దూరం నడిచిందో నా చిట్టితల్లి" అంది వాళ్లమ్మ.

"అమ్మా నన్ను కూడా ఎత్తుకోవూ" అంది నవ్వుతూ సీతి.

"నిన్ను కూడా ఎలా ఎత్తుకోనే? ఆ మాత్రం నడవలేవుటే" అంది వాళ్లమ్మ.

అందరూ వాళ్లింటికి చేరారు. వాళ్ల నాన్నగారుకూడా అప్పుడే కచేరీ నుంచి ఇంటికి వచ్చారు.

"నాన్నగారికి కాళ్లు కడుక్కోడానికి నీళ్లియ్యావే సూరీ" అంది వాళ్ళమ్మ.

సూరికంటె ముందుగానే సీతి పరుగెత్తుకు వెళ్లి వాళ్ల నాన్నగారికి నీళ్లు తీసుకువచ్చి ఇచ్చింది. వెంకికూడా చిన్ని చెంబుతో వాళ్ల నాన్నగారికి నీళ్లు తెచ్చిపెట్టింది.

"వెంకి మీకు కాళ్లు కడుక్కోవడానికి నీళ్లు తెచ్చింది చూశారా" అంది వాళ్లమ్మ.

వాళ్ల నాన్నగారు "నువ్వూ తెచ్చావుటే వెంకీ" అని వెంకిని ఎత్తుకొని ముద్దెట్టుకొన్నారు.

"నాన్నా, నాన్నా, మేమేం, పేరంటానికి వెళ్ళి శనగలు తెచ్చాం" అంది సూరి.

"మీ అమ్మ అన్నం వండుతుంది గాని నువ్వు శనగలు నేతిలో వేయించి ఉప్పూ కారం చల్లగలవా" అన్నాడు వాళ్ల నాన్న.

"వేయిస్తా వేయిస్తా" అని సూరి సంతోషాన్ని గంతులేసింది.

"అదెందుకూ? చెయ్యి కాల్చుకొంటుంది. నే వేయిస్తాను లెండి" అంది వాళ్లమ్మ.

"చెయ్యి కాల్చుకోను, నాన్నా, నే వేయించొద్దూ" అంది సూరి.

"దాన్ని వేయించనియ్యవే, పాపం" అన్నాడు వాళ్ల నాన్న.

"సరే మీ ఇష్టం" అంది వాళ్లమ్మ.

సీతి వెంకీ పక్కనే కూచున్నారు. సూరి కుంపటి మీద శనగలు వేయించింద. అందరూ అన్నాలు తిన్నాక సూరి వేయించిన శనగలు ఫలారం చేశారు. ఎంత నిద్ర వచ్చినా వెంకి నిద్ర పోకుండా ఆగి శనగలు తిని మరీ నిద్ర పోయింది. సూరీ సీతి ఒక మంచంమీదే పడుకొన్నారు. కథలు చెప్పుకుంటూ నిద్రపోయారు. వెంకి వాళ్లమ్మ దగ్గిర నిద్దరోయింది.

పిట్టకథలు

రుబ్బుగుండు

అనంగానంగా ఒకవ్వూరు. ఆవ్వూళ్లో ఒక్కటే బ్రాహ్మణ్ణిల్లు. ఆయింటాయన చాలా మంచివాడు. ఆయన పెండ్లాము చాలా కఠినురాలు. ఊపిరిపోతూన్నా కూడా ఎవరికీ ఇన్ని మంచినీళ్లైనా పోసేది కాదు.

ఒకనాడు ఝాంపొద్దు అయింది. అప్పుడో ముసలాయన ఎక్కణ్ణుంచో ఎక్కడికో పోతూ ఎండెక్కినందువల్ల యింక పోలేక ఆవ్వూళ్లో పిలిచి భోంచేసిపోదామని వాళ్లింటికివచ్చి వాకిటితిన్నెపైన ‘ఇశ్శబ్బా’ అని కూచున్నాడు. ఇంటాయన వాకిట్లోకివచ్చి ఈ ముసలాయన్ను చూచి మర్యాదచేసి ‘అయ్యా, లేచి స్నానం చేయండి. భోంచేదాము’ అనిచెప్పి తాను స్నానానికి పోయినాడు.

ఇంటామె యీసంగతంతా తలుపు మరుగున నిలుచుకొని వినింది. ఎట్లయినా ముసలాయన్ను అన్నంపెట్టకుండా పంపేయాలనిచూచింది. ఇంటిముంగిట్లో వుండే రుబ్బురోటికి రుబ్బుగుండుకు పసుపుపూసి కుంకంబొట్లు పెట్టి అక్షింతలూ పూలూ పెట్టింది. రోట్లో నానపోసిన మినపప్పుపోసి రుబ్బుతూ ఉన్నది.



‘అయ్యా! లేచి స్నానంచేయండి. భోంచేదాము’

ఇంతట్లో ముసలాయన స్నానం చేసివచ్చాడు. ఇదంతా చూచాడు. ఏమిటని ఆమెను అడిగాడు. ‘అయ్యా, ఏం చెబుదాను! మాయింటాయన ఎప్పుడూ ఏవో మంత్రాలు చెప్పుకుంటూవుంటాడు. ఇట్లా ఎవరయినా

మీవంటివాళ్లువస్తే భోజనానికి నిలవమంటాడు. నన్ను ఇట్లా చేయమంటాడు. తర్వాత తాను



ఏమిటని ఆమెను అడిగాడు.

వచ్చి యీ రుబ్బుగుండును తీసుకొని తలపగల గొట్టావుంటాడు. ఎన్నో ఇట్లా అయినాయి. ఇదీ[illegible]. తాతయ్యా! పెద్దవాడవు. నీపైన నాకు జాలివేస్తూంది' అని ఆమె అన్నది.



ఆమాట వినేటప్పటికి ముసలాయనకు తారు పుట్టింది. భోజనం లేకపోతే పోయింది, బతికి పోతే చాలనుకొని మడిసంచి చంకలోపెట్టు కొని పరిగెత్తిపోయినాడు. ఆమె పిండిరుబ్బు కుంటూ వున్నది.

కొంత సేపటికి ఇంటాయనవచ్చి 'ముసలా యన ఇంకా రాలేదా' అని ఆమె నడిగాడు.

'చాల్లెండి! మహా మంచిబ్రాహ్మణ్ణి సంపాయించారు. నేనేదో మొక్కుబడికోసం పూజచేసి పిండిరుబ్బుకొంటూవుంటే రుబ్బు గుండు నాకిస్తేనేకాని భోజనానికివుండనన్నాడు. నే నివ్వనన్నాను. ఆయనపోయినాడు. ఎవ రయినా భోజనం పెడతారుగాని ఇంట్లో వస్తు వులు గూడా ఇచ్చేస్తారా' అని ఆమెచెప్పింది.

'అయ్యో వెఱ్ఱిదానా, ఆ ముసలాయన ఇంతయెండలో పస్తుపోయి బతుకుతాడా? ఆయనచస్తే ఎంతపాపం! రుబ్బుగుండు ఇచ్చేస్తే ఏంపోయింది!' అని రుబ్బుగుండును తీసుకొని ముసలాయన కిచ్చి భోజనానికి పిలుచుకొద్దా మని బయలుదేరి వాకిట్లోకి పరుగెత్తుకొచ్చాడు. దూరాన ముసలాయన కనపడ్డాడు. 'ఇదుగో నయ్యా రుబ్బుగుండా' అని అరుస్తూ వెంట బయలుదేరాడు. ఈ అరుపును ముసలాయన విని 'ఓయమ్మో తరుముకొస్తున్నాడురా' చంక



గెత్తాడు అదిచూచి ఇంటాయన కూడాపరిగెత్తాడు. ముసలాయన మరీ పరిగెత్తాడు. ఇంటాయన ఇంకాపరిగెత్తాడు. ఇట్లా ముందు ఆయనా, వెనక ఈయనా ఇంకా పరుగెత్తుతూనేవున్నారు మనం ఇంట్లోనే ఉండిపోదాం.

'మనోహరం'

పిల్లల పాటలు

గోపరాజు రాజన్నగార

౧

ఉఱుములు మెఱుములు - ఉటాపులీగెలు
గాలికొయ్యలు - గంధపు చెక్కలు
మేలిమొగ్గలు - మెల్లనిమాపులు
చల్లని సూర్యుడు - చక్కగ కదలెనే.



౨

కాకీకాకీ కలవలకాకి
కాకినిపట్టుకెళ్లి గంగలో ముంచి

గంగా నాకు గంధమిచ్చి
గంధం పట్టుకెళ్లి ఆవుకు రాసి
ఆవు నాకు పాలు యిచ్చి
పాలు పట్టుకెళ్లి అమ్మ కిచ్చి
అమ్మ నాకు జున్ను పెట్టి
జున్ను పట్టుకెళ్లి అయ్యవారికిచ్చి
అయ్యవారు నాకు చదువుచెప్పి
చదువు పట్టుకెళ్లి మామకిచ్చి
మామ నాకు పిల్ల నిచ్చి.



3

ఉడత ఉడత హూత్
ఎక్కడ కెళ్లావు హూత్
వంక కెళ్లాను హూత్
ఏమిటి తెచ్చావు హూత్
కజ్జం తెచ్చాను హూత్
ఎవళ్ల కిచ్చావు హూత్
అమ్మ కిచ్చాను హూత్
ఎక్కడ తన్నింది హూత్
పక్కలో తన్నింది హూత్
ఎక్కడ పడ్డావు హూత్
పొయ్యిలో పడ్డాను హూత్
ఎక్కడ కాలింది హూత్
మీసం కాలింది హూత్.

మా వ్యాసకర్తలకు

వ్యాసములు చిన్న సైజు కాగితములపై ఒకవైపున మాత్రమే విశదాక్షరములతో బంతులు దూరదూరముగా, దిద్దుబాట్లు లేకుండ, తిన్నగా వ్రాసి వర్ణక్రమమునను తప్పులు లేకుండ మాకని పంప వేడికోలు. లేకున్న ముద్రణకార్యములయందు మిగుల కష్టము కలుగుటయే కాక తప్పులుకూడ నిలిచిపోవునని మనవి.

సంపాదకుడు, 'భారతి'.

ఫెడరల్ విధానము
(FEDERAL CONSTITUTION)

మామిడిపూడి వెంకటరంగయ్యగారు, యం. ఏ.

మన దేశమందలి ప్రస్తుతపు రాజకీయ పరిస్థితుల గమనించుచుండువా రందరు "ఫెడరల్" విధానమన నేమియో తెలిసికొనుట కుత్సాహపడుచున్నారు. దీనికి కారణము లేక పోలేదు. మహాత్ముని నాయకత్వమున కాంగ్రెసువారు ప్రారంభించి నడుపుచుండు ఉద్యమము స్వరాజ్యసంస్థాపనమునకని అందరుఎరిగి యున్నారు. కాంగ్రెసుతో నేకీభవించనివారు కూడ "డుమినియన్" విధానమునైన మన దేశమందు నెలకొల్పవలయునని చెప్పుచుండిరి. రౌండుటేబిల్ సభకు ఇచటనుండి వెళ్లిన ప్రతినిధులందరు "డుమినియన్" విధానమును ఏకగ్రీవముగ కోరుటయేగాక అందుకై పాటుబడుట తమ విధి యని గొంతెత్తిపలుకుచుండిరి. ఇట్టి సందర్భములో "స్వరాజ్య" విధానము, "డుమినియన్" విధానము మొదలగువాటిని గురించి ప్రశంసింపక, "ఫెడరల్" విధానమను నొక నూతనవిషయమును గురించి రౌండుటేబిల్ సభవా రాలోచింపబూనుకొనుటయు, అందుకై వారొక ప్రణాళికను తయారు చేయుచుండుటయు అనేకులకు వింతగను దుర్గ్రాహ్యముగను ఉన్నది. "డుమినియన్" విధానమునకును "ఫెడరల్" విధానమునకును సంబంధ మేమైన కలదా, ఏకారణముచేత "ఫెడరల్" విధానమున కిప్పు డింతటి ప్రాముఖ్యము కలిగినది అని చాలమంది ఆలోచించుచున్నారు. "డుమినియన్" విధానము నేర్పరచుటకై వెళ్లిన ప్రతినిధులు దానికై పాటుపడక "ఫెడరల్" విధానమను నేదియో ఒక క్రొత్త పరిపాలన క్రమమును తెచ్చిపెట్టి దానిమూలమున మరికొన్ని చిక్కులేమైన కల్పింతురేమో యని భయపడువారుకూడ కొందరు కలరు. కావున "ఫెడరల్" విధానముయొక్క ముఖ్యలక్షణము లేవియో తెలిసికొనుట దేశక్షేమమును కోరువారందరి అత్యావశ్యకము.

"డుమినియన్" విధానము

"డుమినియన్" విధానమునకును "ఫెడరల్" విధానమునకును ఉద్దేశమందు భేదమున్నది. ఇంగ్లండు దేశమునకును, మన దేశమునకును ఉండవలసిన సంబంధమును నిర్ణయించుటయే "డుమినియన్" విధానముయొక్క యుద్దేశము. అట్లుగాక మన దేశమందలి "కేంద్ర" ప్రభుత్వమునకును (Centra Government) రాష్ట్ర ప్రభుత్వములకును (Provincial Governments) ఉండవలసిన సంబంధమును నిర్ణయించుట "ఫెడరల్" విధానముయొక్క ముఖ్యోద్దేశము. ఇప్పుడు ఇంగ్లీషువారు మన దేశముపై సర్వ స్వాతంత్ర్యము కలిగి యున్నారు. మన దేశపు ప్రభుత్వ

వారి చేత జరుపబడుచున్నది. ఆంగ్లేయ సామ్రాజ్యములో చేరిన మరికొన్ని దేశముల స్థితి ఇట్టిది కాదు. కనడా, న్యూఫౌండ్లాండు, ఆస్ట్రేలియా, న్యూజీలండు, దక్షిణఆఫ్రికాలు ఈ సామ్రాజ్యములోనివే; కాని, చాలవరకు ఈ దేశములను వానిలోని ప్రజలే పాలించుకొనుచున్నారు. ఐర్లెండుకూడ ఇట్టి స్థితియందే ఉన్నది. పేరునకు సామ్రాజ్యమందున్నను నిజముగ తమతమ వ్యవహారములను తామే చక్కబెట్టుకొను హక్కును ఈ దేశముల వారనుభవించుచున్నారు. ఈ అర్థము స్ఫురించుటకై ఈ దేశములకు "డుమినియన్" లను పేరు వాడుకలోనికి వచ్చియున్నది. డుమినియన్ విధానమనగా కనడా మొదలగు దేశములు ఆంగ్లేయ సామ్రాజ్యమం దెట్టి స్థితియందున్నవో, వాటికిని ఇంగ్లండునకును ఎట్టి సంబంధమున్నదో తెలుపు విధానము. ఆవిధానము గల ఈ దేశములన్నియు సంపూర్ణ స్వాతంత్ర్యము ననుభవించుచుండక పోయినను చాలమట్టుకు స్వాతంత్ర్యమును కలిగియున్నవి. అట్టి స్వాతంత్ర్యము మనదేశమునకుండవలెననియు, ఇప్పటి ఆంగ్లేయ సర్కారు కాధికారము పోవలెననియు చెప్పుట "డుమినియన్" విధానమును కోరుటయే.

ఫెడరల్ విధానము

ఫెడరల్ విధానమున చర్చనీయముగు విషయ మిది కాదు. ఇంగ్లండునకును మనదేశమునకును ఉండవలసిన సంబంధమును నిర్ణయించుట దానియొక్క ఉద్దేశము కాదు. మన దేశములోని కేంద్ర ప్రభుత్వమునకును రాష్ట్ర ప్రభుత్వములకును ఉండవలసిన సంబంధములను నిర్ణయించుటయే దానియొక్క ఉద్దేశము. ఇది దేశముయొక్క ఆంతరంగిక వ్యవహారములకు సంబంధించినది. డుమినియన్ విధానము దేశముయొక్క బాహ్యవ్యవహారములకు సంబంధించినది.

ప్రస్తుతపు విధానము

రాజకీయముగ మన దేశమిప్పుడు రెండు భాగములుగ విభజింపబడియున్న దనుమాట అందరు ఎరిగినదే. ఒకభాగము ఇంగ్లీషువారి సొంతపరిపాలనక్రింద ఉన్నది. దానినే బ్రిటిషు ఇండియా అని వ్యవహరించుచుందురు. రెండవ భాగము సంస్థానాధీశుల అధీనమందున్నది. బ్రిటిష్ఇండియాను పరిపాలన సౌకర్యమునకై (1) మద్రాసు (2) బొంబాయి (3) పంజాబు (4) సంయుక్తరాష్ట్రములు (5) బీహారు - ఒరిస్సా (6) బంగాళము (7) అసాం (8) మధ్యరాష్ట్రములు అని ఎనిమిది గొప్ప రాష్ట్రములుగ విభజించియున్నారు. వీటిలో ఒక్కొక రాష్ట్రముపై ఒక ప్రభుత్వమున్నది; ఆ ప్రభుత్వమందు "గవర్నరు" ముఖ్యస్థానమును వహించి యున్నాడు. ఈ ప్రభుత్వములకు "రాష్ట్రప్రభుత్వము" లనిపేరు. ఇవిగాక దేశమంతటిపై మరియొక ప్రభుత్వమున్నది. అందు వైస్‌రాయ్ - గవర్నరు జనరలు ముఖ్యస్థానమును వహించియున్నాడు. దీనికే కేంద్ర

(Central) ప్రభుత్వమని పేరు. బ్రిటిషు ఇండియాలోని ప్రతిమనుష్యుడును ఈ రెండు ప్రభుత్వములకు లోబడి యున్నాడు. దేశములోని ప్రభుత్వమును (1) కేంద్రప్రభుత్వము (Central Government) (2) రాష్ట్రప్రభుత్వములు (Provincial Governments) అని విభజించు ఆచారము అన్ని దేశములయందు కనబడుచున్నది. ఇందులో విశేషమేమియు లేదు.

కేంద్రప్రభుత్వముగాని రాష్ట్రప్రభుత్వముగాని చేయుపని ఎట్టిదో అందరికి తెలిసియున్నది. ఏవియో కొన్ని విషయముల గురించి చట్టములను చేయుట, ఆ చట్టములను అమలులోనుంచుట—ఇదియే ప్రతిప్రభుత్వము యొక్క కార్యము. రెండువిధములగు ప్రభుత్వములు దేశమందున్నప్పుడు ఏ ప్రభుత్వము వారు ఎట్టివిషయముల గురించి చట్టము చేయవచ్చునో నిర్ణయించుట అత్యావశ్యకము. అట్టి నిర్ధారణ లేనియెడల ఒకేవిషయమును గురించి కేంద్రప్రభుత్వమువారొక చట్టమును నిర్మించుటయు రాష్ట్రప్రభుత్వమువారు దానికి భిన్నముగ మరియొక చట్టమును నిర్మించుటయును, ఈ రెంటికిని పరస్పర విరోధముండుటయును, అందుచే ప్రజలకు ఇబ్బందులు కలుగుటయు సంభవించును. ఎవరెవరు ఏయేపనుల చేయవలెనో తీర్మానించుట చాల అవసరము. అందుచేతనే మన దేశములో ఇప్పుడు అట్టి విభజనయున్నది. దేశరక్షణ, సైన్యము, నౌకాదళము, ఆకాశవిమానములు, విదేశవ్యవహారములు, ఇనుపదారులు, పోస్టు, టెలిగ్రాఫ్ వ్యాపారములు, వ్యాపారపు సుంకములు, బ్యాంకీలు, చెలామణి (Currency) లోనగు విషయముల గురించి కేంద్రప్రభుత్వమువారు మాత్రమే చట్టముల చేయవచ్చును. వీటిపై రాష్ట్రప్రభుత్వమువారి కెట్టి అధికారము లేదు. మునిసిపాలిటీలు, లోకల్ బోర్డ్లు, ఆసుపత్రులు, విద్య, వ్యవసాయము, సహకారము, త్రాగుడు, భూమిపన్ను, రిజిస్ట్రేషన్, పోలీసు, సామాన్యపు కోర్టులు—లోనగు విషయముల గురించి మాత్రము రాష్ట్రప్రభుత్వములవారు శాసనముల గావింపవచ్చును. ఈ విధముగా రాజకీయ విషయము లన్నిటిని (1) కేంద్రవిషయములనియు (2) రాష్ట్రవిషయములనియు విభజించియున్నారు. రాష్ట్రప్రభుత్వముల వారు తమకై నిర్ణయింపబడిన విషయములందు మాత్రము జోక్యముకలిగి యుందురు. తక్కిన విషయము లన్నియు కేంద్రప్రభుత్వమువారి అధీనమందున్నవి.

కాని ఈవిభజనయందు మరియొక సూక్ష్మమున్నది. ఈవిభజనను చేయువారు కేంద్రప్రభుత్వమువారు. అందుచేత వారేదైన మార్పు చేయగోరినయెడల, అట్టిమార్పు చేయకూడదని రాష్ట్రప్రభుత్వమువారు వారి నడ్డుపెట్టుటకు వీలులేదు. ప్రస్తుతమున "విద్య" రాష్ట్రవిషయములలో చేర్చబడి యున్నది. కాని కేంద్రప్రభుత్వమువారు దానిని ఆ విషయములందుండి తీసి తమ అధీనమం

ఉంచుకొనవచ్చును. ఇదిగాక, రాష్ట్రవిషయములలో చేర్చబడిన వాటినిగురించి శాసనములను చేయు అధికారము కేంద్రప్రభుత్వము వారికి లేకపోలేదు. కార్యసౌకర్యమునకై వానిని రాష్ట్రప్రభుత్వములకు వదలియున్నారే గాని వారికా విషయములపై అధికారము లేకపోవుటచేత కాదు. రాష్ట్రప్రభుత్వములకు మాత్రము కేంద్రవిషయములలో ఎట్టి హక్కును, అధికారమును లేవు. వారియొక్క విశేషముకూడ ఈ సందర్భమున గమనింపవలెను. తమకై నిర్ణయింపబడిన విషయములను గురించి చట్టములను చేయవలసివచ్చినపుడు కూడ రాష్ట్రప్రభుత్వములవారు కేంద్రప్రభుత్వమువారి అంగీకారమును పొందవలసియున్నది. భూమిశిస్తు విషయము రాష్ట్రప్రభుత్వములకు చెందియున్నను మద్రాసు ప్రభుత్వము వారు దానినిగురించి ఏదైన చట్టము చేయగోరినయెడల వారు మొట్టమొదట గవర్నరు జనరలుయొక్క అంగీకారమును పొందవలసియున్నది. కావున రాష్ట్రప్రభుత్వములవారు చేయవలసిన పనులను నిర్ణయించుటకును, చేయదలచుకొను పనుల యుక్తాయుక్తములను నిర్ణయించుటకును కేంద్రప్రభుత్వమునకు సర్వాధికారము కలదు. అనగా ప్రస్తుతము మనదేశములోని కేంద్రప్రభుత్వమునకును రాష్ట్రప్రభుత్వమునకునుగల సంబంధము యజమానునికిని నౌకరుకును గల సంబంధమువంటిది. రాష్ట్రప్రభుత్వములకు స్వాతంత్ర్యము లేదు. అవి కేంద్రప్రభుత్వమునకు లోబడి పనిచేయుచున్నవి. పేరునకు రెండుప్రభుత్వములున్నను సర్వాధికారము గల ప్రభుత్వము కేంద్రమందున్నదియే. కావున దీనిని "ఏకైక" (Unitary) ప్రభుత్వవిధానమని చెప్పవచ్చును.

ఫెడరల్ విధానముయొక్క లక్షణములు

ఇట్టి "ఏకైక" (Unitary) ప్రభుత్వమును మార్చి, "ఫెడరల్" లేక "ద్వంద్వ" ప్రభుత్వమును స్థాపించుట కిప్పుడు ప్రయత్నములు జరుగుచున్నవి. ఈప్రయత్నములు సఫలములైనయెడల రాష్ట్రప్రభుత్వములకును కేంద్రప్రభుత్వమునకును గల సంబంధము మారిపోవును. ఈ మార్పుయొక్క స్వరూపమును, దానివలన కాగల మరికొన్ని మార్పులును మనము తెలిసికొనవలెను.

(1) ఇప్పటివలెనే ఫెడరల్ విధానమందు కూడ రాజకీయవిషయములు రాష్ట్రవిషయములనియు కేంద్రవిషయములనియు విభజింపబడును. కాని ఈవిభజనను చేయువారు కేంద్రప్రభుత్వమువారు కారు. పార్లమెంటువారు చేయుచట్టమునందే ఈవిభజన నిర్ధారణ చేయబడును. ఒకపర్యాయము నిర్ణయింపబడిన విభజనను మార్చుటకు పార్లమెంటుకే గాని కేంద్రప్రభుత్వమున కధికారముండదు. రాష్ట్రవిషయములందు రాష్ట్రప్రభుత్వములు కేంద్రప్రభుత్వమునకు లోబడక సర్వస్వతంత్రము కలవైయుండును. పార్లమెంటువారు చేసిన చట్టమొక్కటియే రాష్ట్రప్రభుత్వముల వారిపై అధికారము కలదియగును. కేంద్ర

ప్రభుత్వపు అంగీకారమును పొంది రాష్ట్రవిషయములను గురించి చట్టములచేయు ఆవశ్యకత రాష్ట్రప్రభుత్వముల కుండదు. కావున ఫెడరల్ విధానములో ప్రతిరాష్ట్రప్రభుత్వము కొన్ని (అనగా రాష్ట్ర) విషయములందు స్వతంత్రముకలదియగును. రాష్ట్రవిషయములగు భూమిశిస్తు, కోర్టులు, పోలీసు, మొదలగువాటిని గురించి వారెట్టిచట్టములు చేసినను కేంద్రప్రభుత్వమువారు "ఏల అట్లు చేసితిరి" అని అడుగుటకుగాని, ఆచట్టములను రద్దుచేయుటకు గాని వీలుండదు.

(2) దీనిని బట్టి బ్రిటిషుఇండియాలోని ప్రజల స్థితియందుకూడ ఒకమార్పు కలుగును. ప్రస్తుతము మన దేశమున కేంద్రప్రభుత్వమొక్కటియే స్వతంత్రప్రభుత్వము. రాష్ట్రప్రభుత్వములు దానిననుసరించినడుచు నౌకర్లు. కావున నిజముగ మనమెల్లరము ఒకస్వతంత్రప్రభుత్వమునకే లోబడియున్నాము. ఫెడరల్ విధానమందు మనపై రెండు స్వతంత్రప్రభుత్వము లేర్పడును. కొన్ని విషయములందు మనము రాష్ట్రప్రభుత్వమునకును కొన్నిటియందు కేంద్రప్రభుత్వమునకును లోబడవలసినవారమగుదుము.

(3) ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వమువారేదైన ఒకవిషయము గురించి చట్టముచేసినయెడల ఆ విషయము రాష్ట్రప్రభుత్వమునకు సంబంధించినదను అనుమానము కలవారు అట్టిచట్టము క్రమమైనది కాదనియు, దానిని చేయుటకు కేంద్రప్రభుత్వమువారి కధికారము లేదనియు వాదించుటకు వీలులేదు. కేంద్రప్రభుత్వమువారు చేయు చట్టములన్నియు క్రమమైనవనియే మనమనుకొనవలసియున్నది. వాటి నన్నిటిని మన మనుసరించి నడుచుకొనవలెను. ఫెడరల్ విధానమున ఇదంతయు మారును. రాష్ట్ర విషయములను గురించి కేంద్రప్రభుత్వమువారేదైన చట్టము గావించిరని మనకు తోచినపుడు అది క్రమమైనచట్టము కాదని మనము దానిని ఉల్లంఘించవచ్చును. అట్లే రాష్ట్రప్రభుత్వము కేంద్రవిషయమును గురించి ఏదైన చట్టమును గావించినపుడు అది అక్రమమని మనము దాని నుల్లంఘింపవచ్చును. దేశమందు స్వతంత్రప్రభుత్వములు రెండు ఉండుటవలన ఇట్టి సంశయములకును విమర్శలకును అవకాశ మేర్పడును.

(4) కేంద్రప్రభుత్వము వారుగాని, రాష్ట్రప్రభుత్వము వారుగాని చేసినచట్టములు అక్రమములని ఎవరికైన తోచినపుడు అంతమాత్రముచే వాటిని ఉల్లంఘించుటయా? అవి నిజముగ అక్రమమైనవా? అని నిర్ణయించు అధికార మెవరికైన నుండవలదా? అను సంశయము కొందరికి కలుగవచ్చును. ఈకారణముచేతనే ఫెడరల్ విధానమున మన దేశమందు ఉన్నతన్యాయస్థాన మొకటి ఏర్పడవలసియుండును. ప్రభుత్వములవారు చేయు చట్టములు సక్రమములా అక్రమములా అనువాదమును పరిష్కరించుటయే ఈ న్యాయస్థా

నము యొక్క ముఖ్యధర్మమగును. ప్రస్తుత కాలమున అట్టి న్యాయస్థానము మన దేశమందు లేదు. ఏకైకవిధానమందు (Unitary state) అట్టిదానికి అవకాశము కూడ లేదు.

గనుక (1) రాష్ట్రవిషయములు ఫలానవనియు కేంద్రవిషయములు ఫలానవనియు విస్పష్టముగ విభజింపబడుట, (2) రాష్ట్రవిషయములందు కేంద్రప్రభుత్వమున కించుమాత్రము లోబడక రాష్ట్రప్రభుత్వములు పరిపూర్ణస్వాతంత్ర్యము కలిగియుండుట, (3) చట్టములు క్రమములైనవా కావా యను వివాదము సంభవించినపుడు అట్టి వివాదమును పరిష్కరించుటకు ఉన్నత న్యాయస్థానమొకటి యుండుట—ఈమూడును ఫెడరల్ విధానమునకు ముఖ్యలక్షణములని స్పష్టమగుచున్నది.

ఫెడరల్ విధానమును వరించుటకు కారణములు

తీవ్రమగు రాజకీయాందోళన మనేకసంవత్సరములనుండి మన దేశమున జరుగుచుండినను, ఇంతవరకు విశేషముగ చర్చింపబడని ఈ ఫెడరల్ విధానము ఇప్పుడింతటి ప్రాముఖ్యమును వహించుటకు కారణములెవ్వి? ఇందువలన కలుగు ప్రయోజనమెద్ది? అని కొందరడుగ వచ్చును. వారికి సమాధానము చెప్పవలసి యున్నది.

(1) మనమిప్పుడు కోరుచుండునది స్వరాజ్యము. స్వరాజ్యమనగా ప్రజలకు లోబడిన రాజ్యము. అందు ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రతినిధులు దేశమును పాలింతురు. రాష్ట్రప్రభుత్వమున గవర్నరును, కేంద్రప్రభుత్వమున గవర్నరు జనరలును ఇంగ్లండునుండి వచ్చినను నిజమైన అధికారము వారిచేతనుండక, వారి మంత్రులయందుండును. ఈమంత్రులెల్లరు ప్రజాప్రతినిధులై యుందురు. అనగా పరిపాలనాధికారమంతయు ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రతినిధులయందుండును. స్వరాజ్యము యొక్క ప్రధానలక్షణ మిదియే.

కాని ఇట్టి పరిపూర్ణస్వరాజ్యమున కింకను మనమర్హులము కామనియు, సమర్థులగు ప్రతినిధుల నెన్నుకొనుటకు వలయు తెలివితేటలు సామాన్యప్రజలకు లేవనియు, పక్షపాతబుద్ధిలేక శక్తిసామర్థ్యములతో దేశమునంతను పాలించగల ప్రతినిధులు ప్రస్తుతము దేశమందు లేరనియు కొందరి అభిప్రాయము. పరిపాలనభారమునంతను భరింపగల మనువారికిని, ఎంతమాత్రము ప్రజాప్రతినిధులు దానిని భరింపజాలరని వాదించువారికిని సామరస్యము కుదురుట ఎట్లు? ఈరెండుపక్షములవారికి కొంత రాజీకుదిరిన కాని దేశములోని రాజకీయాందోళనమును దానివలన కలుగుచుండు కష్టనష్టములును తొలగజాలవు. ఫెడరల్ విధానమువలన అట్టి రాజీకుదురునని కొందరి అభిప్రాయము. దీనిమూలమున ప్రజలయందు కొంత శాంతి కలుగ వచ్చునని వీరి నమ్మకము.

స్వరాజ్యము కావలయునను వారిని ఫెడరల్ విధాన మెట్లు తృప్తి పరుపగలదు? అను

సంశయము కొందరికి కలుగవచ్చును. తృప్తి పరుపగలదని అనుకొనువారందరు ఈ క్రింది విధముగ వాదించుచున్నారు. దేశమునంతను పాలించుట సామాన్యమైనది కాదు. దేశసంరక్షణ, సైన్యముల నేర్పరచుట, విదేశములతో నేర్పరులై వ్యవహారముల గావించుట, మొదలగు కేంద్రవిషయములను చక్కగ నిర్వహించుటకు తగిన సమర్థులు దేశమునందు లేరు. ఈ పనులనుచేయుట కెంతో అనుభవము కావలెను. కావున కేంద్రవిషయములందు ప్రజాప్రభుత్వ మిప్పటిస్థితిలో అననుయోగ్యము. అచట నిరంకుశాధికార ముండవలసినదే. కాని రాష్ట్రవిషయము లట్లుకావు; అవి అంత క్లిష్టములు కావు. ఆ విషయములను సమర్థించుకొనుటలో ఏవైన కొన్ని పొరపాట్లు జరిగినను దానిమూలమున విశేషమగు ముప్పు రాజాలదు; కొంత ఉపద్రవము కలిగినను చక్కబెట్టుకొనుటకు వీలుండును. కావున రాష్ట్రప్రభుత్వములను కేంద్రప్రభుత్వమునుండి చాలవరకు వేరుచేసి, ప్రతి రాష్ట్రమునకును స్వతంత్ర ప్రభుత్వమును కల్పించినయెడల ప్రజాపరిపాలన ముండవలయునని వాదించువారి ఆశయములు కొంతవరకైన నెరవేరగలవు. ప్రతి రాష్ట్రమందును ప్రజాప్రతినిధులతో గూడిన స్వతంత్ర ప్రభుత్వములను స్థాపింపవచ్చును. వీటిని నడుపుటయందు ప్రజలు తమ తెలివితేటలను చూపినయెడల కాలక్రమమున కేంద్రప్రభుత్వమును కూడ ప్రజల అధీనము చేయవచ్చును.

ఫెడరల్ విధాన ముండినగాని రాష్ట్రములకు స్వాతంత్ర్య ముండజాలదు. రాష్ట్రవిషయములందైనను స్వరాజ్యమును స్థాపించినగాని దేశమందు శాంతి నెలకొనజాలదు. ఇప్పటివలె "ఏకైక" (Unitary) విధానమునందే రాష్ట్రములలో స్వరాజ్యమును స్థాపింపకూడదా యనిన అట్లుచేయుటకు వీలులేదనియే చెప్పవలసియున్నది. ప్రజాప్రతినిధులతో గూడిన రాష్ట్రప్రభుత్వమును నిరంకుశాధికారము గల కేంద్రప్రభుత్వమునకు లోబడునట్లు చేసినయెడల ఈ రెండు ప్రభుత్వములకు నెల్లప్పుడు కలహములు కలుగుచుండును. వానియొక్క దృక్పథము వేరువేరగుటయే దీనికి కారణము. ప్రజాప్రతినిధులు గల రాష్ట్రప్రభుత్వములు నిరంకుశాధికారి యగు కేంద్రప్రభుత్వమున కెన్నడు లోబడజాలవు. లోబడునట్లు చేయజూచుట అసాధ్యకార్యమును తలపెట్టుటయే కావున ప్రజాస్వామికమగు రాష్ట్రప్రభుత్వములను కేంద్రప్రభుత్వముతో సంబంధము లేకుండ స్వతంత్రాధికారము కల వానినిగ మార్చుటయే మంచిది. ఇదియేకదా ఫెడరల్ విధానము.

రాష్ట్రములందే కాక కేంద్రమందు కూడ ప్రజాప్రభుత్వమును నిర్వహించుటకు మనదేశములోని వారికి సామర్థ్య మున్నదను విశ్వాసము గలవారు పై వాదము నంగీకరింపక పోవచ్చును. అట్టి విశ్వాసము లేని వారు మనలో అనేకు లున్నారు. ఆంగ్లేయు లెవ్వరికి కూడ అట్టివిశ్వాసము లేదు. కావున వారంద

రికి ఫెడరల్ విధానము శరణ్యమైనది. దాని మూలమున "సోపాన" వాదము (Theory of Gradual Stages) గెలుచుచున్నది. మొదట రాష్ట్రప్రభుత్వమందు స్వరాజ్యసంపాదనము; తర్వాత కేంద్రప్రభుత్వమం దట్టి సంపాదనము. ఈ రెండును పూర్తిగ లభించువరకు ఫెడరల్ విధానముండి తీరవలెను.

(2) ఫెడరల్‌విధానము ఇప్పు డింతటి ప్రాముఖ్యమును గాంచుటకు మరియొక గొప్పకారణమున్నది. ఈవిధానము మూలమున స్వదేశసంస్థానములకును బ్రిటిషుఇండియాకును గల సంబంధము బలపడుననియు, భరతఖండమున కంతకు కాలక్రమమున ఒకేప్రభుత్వము స్థాపింపబడుటకు వీలగుననియు కొందరి అభిప్రాయము. కావున స్వదేశసంస్థానాధీశులు, వారికిని ఆంగ్లేయ పాలనకు లోబడిన మనకును గల సంబంధమును బలపరచనెంచు వారందరు ఫెడరల్ విధానమును వరించుట సంభవించినది.

మైసూరు, హైదరాబాదు, బరోడా మొదలగు సంస్థానములు మద్రాసు బొంబాయి మొదలగు రాష్ట్రములవలె మన మాతృదేశమగు భరతఖండమందలి భాగములే. అయినప్పటికిని రాజకీయవిషయములందు సంస్థానాధీశులును ఆంగ్లేయరాష్ట్రములలోని వారును ఒకచోట కలసి తమ కష్టసుఖములను గురించి ఆలోచించుకొనుట కవకాశ మిప్పుడు లేదు. మనము కోరునది రాష్ట్రములయొక్క శ్రేయస్సుమాత్రమే కాదు. భరతఖండమంతటి యొక్క శ్రేయస్సును కోరుచున్నాము. అట్లే స్వదేశసంస్థానములలోని వారుకూడ దేశమంతటియొక్క యోగక్షేమములను కోరవలసియున్నది. ఆంగ్లేయరాష్ట్రములయొక్క ఐశ్వర్యమే మన ఆదర్శమైనయెడల సంస్థానములతోటి సంబంధము మన కక్కర లేకపోయి యుండును. సంస్థానములయొక్క మేలును మాత్రమే వారు కోరువారైనయెడల రాష్ట్రములలోనివారితో వారికి సంబంధ మక్కరలేక పోవును. ఇప్పటివరకు వారును మనమును వేరనుబుద్ధితో మనము చరించుచుంటిమి. ఇప్పుడట్లుగాక వారును మనమును ఒకతల్లిబిడ్డలమనుభావ మంకురించియున్నది. ఈభావమును బలపరచుటకు ఫెడరల్‌విధానముకంటె మరియొక సాధనములేదు.

ఇదియొకభావము మాత్రమేనా? లేక స్వదేశసంస్థానములకును రాష్ట్రములకును గల సంబంధము బలపడుటవలన లాభమేమైన కలదా? ఎట్టి సంబంధములేక నూరు నూటయేబది సంవత్సరములనుండి కాలక్షేపము చేయుచుంటిమిగదా? ఇప్పు డొకసంబంధమును కల్పించుకొనుట ఏల? అని కొందరడుగవచ్చును. సంస్థానములును బ్రిటిషు ఇండియాలోని రాష్ట్రములును రాజకీయ విషయములందు వేరువేరుగ నుండుటచే అనేకనష్టములు కలుగుచున్నవి. బ్రిటిషుఇండియా ప్రభుత్వము వారు దేశసంరక్షణమున కని గొప్ప సైన్యము నొకదానిని ఏర్పరచి దానికై ఏటేట అరువది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టుచున్నారు. ఈ సైన్యమువలన బ్రిటిషు ఇండియాలోని రాష్ట్రి

ములే గాక స్వదేశసంస్థానములు కూడ రక్షింపబడుచున్నవి. కాని ఇందుకై కావలసిన ద్రవ్యమంతయు రాష్ట్రములలోని ప్రజ లిచ్చుచున్నారేగాని సంస్థానాధీశు లొక కాసైన నిచ్చుట లేదు. విదేశవస్తువులపై బ్రిటిషు ఇండియా ప్రభుత్వమువారు సుంకములను విధించి కోట్లకొలది ద్రవ్యము నేటేట సంపాదించుచున్నారు. ఈవస్తువులలో కొంతభాగము స్వదేశసంస్థానములకు వెళ్లుచున్నను సుంకములనుండి వచ్చు ఆదాయములో సంస్థానాధీశ్వరుల కేమియు లభించుట లేదు. ఇట్లే కొన్ని సందర్భములందు రాష్ట్రములలోనివారికిని మరికొన్నిటియందు సంస్థానములకును నష్టము కలుగుచున్నది. దీనికి కారణము దేశమంతయు ఒకే పరిపాలన విధానమునకు లోబడక యుండుటయే.

ఇట్టి నష్టములు తొలగుటకును, సంస్థానములును, రాష్ట్రములును ఒకమాతృదేశములోని భాగములనియు వానిలోని ప్రజలు సోదరభావముతో మెలగవలయు ననియు తలచువారి కోరిక సఫలమగుటకును దేశమునకంతకు ఒకపరిపాలనవిధానముండుటయు, ఆ విధానమున సంస్థానములును రాష్ట్రములును చేరుటయు అత్యావశ్యము. ఎట్టి విధాన మున్నయెడల ఇట్టి సంబంధ మేర్పడును? అని ఆలోచించితిమేని ఫెడరల్ విధాన మొక్కటియే దీని కనుగుణమైనదని చెప్పవలసి యున్నది.

స్వదేశసంస్థానములలో నొక్కొకటియు ఇప్పుడు విస్తారమగు స్వాతంత్ర్యము కలిగి యున్నది. అందులోని ప్రజలు ఆయారాజులు చేయుచుండు చట్టములకు లోబడి యున్నవారేగాని, సంస్థానమున కావలనుండు బ్రిటిషు ప్రభుత్వమువారు చేయుచట్టములకు లోబడిన వారుకారు. ప్రతిసంస్థానాధీశుడును (ఏవియో కొన్ని విషయములందు తప్ప) రాజకీయ విష విషయములందన్నిటను స్వాతంత్ర్య మనుభవించుచున్నాడు. ఇష్టమువచ్చిన పన్నులను విధించుటకును, సివిల్ క్రిమినల్ చట్టములలో ఇష్టమువచ్చిన మార్పులు చేసికొనుటకును, బ్యాంకీలు, వర్తకము, విద్య, భూమిశిస్తులు, వ్యవసాయము లోనగు విషయములందు యథేచ్ఛగ సంచరించుటకును సంస్థానాధీశుల కిప్పు డధికార మున్నది. ఇట్టి సంస్థానములు బ్రిటిష్ ఇండియా రాష్ట్రములతో కూడ మరి యొక పరిపాలనమునకు లోబడవలయునని ఆ పరిపాలనము సంపూర్ణాధికారము గల “ఏకైక” ప్రభుత్వముగ నుండుటకు వీలులేదు. వందలకొలది సంవత్సరములనుండి స్వాతంత్ర్య మనుభవించుచుండు సంస్థానములు తమ అధికారము నంతను కోల్పోయి, “ఏకైకప్రభుత్వము” క్రింద సామాన్యరాష్ట్రములుగ మారుట కంగీకరింపజాలవు. ఏవియో ప్రధానములును దేశమునకంతకు అత్యావశ్యములు నగు కొన్ని విషయములందు మాత్రము తమ అధికారమును విడనాడుటకు సంస్థానాధీశు లంగీకరింపవచ్చును. అనగా అనేకవిషయములందు వారు స్వతంత్రులై యుండవలె ననియే వారు కోరుచుందురు. ఇట్టి సందర్భములో దేశమంతటికిపైన

అధికారమును చెలాయించు కేంద్రప్రభుత్వము పరిమితాధికారము కలదిగ నుండవలసి యున్నది. కేంద్రప్రభుత్వము పరిమితాధికారముకలిగి యుండుటయు రాష్ట్రములు స్వతంత్రము ననుభవించుచుండుటయు "ఫెడరల్" విధానము యొక్క ముఖ్యలక్షణమని మన మిదివరకే గ్రహించియున్నాము. కావున స్వతంత్రాభిమానము కలిగినట్టియు, ప్రస్తుతము విస్తారముగ స్వతంత్రము ననుభవించుచుండునట్టియు సంస్థానాధీశులు "ఫెడరల్" ప్రభుత్వమునకు లోబడ గలవారలే గాని "ఏకైక" ప్రభుత్వమునకు లోబడి తమ స్వాతంత్ర్యము నంతను పోగొట్టుకొనజాలరు.

(3) ఫెడరల్ విధాన మిప్పుడు ప్రాముఖ్యము గాంచుటకు మరియొక కారణ మున్నది. మన దేశమందలి మహమ్మదీయులలో ననేకులు ఈ విధానమువలన తమకు విస్తారమగు లాభము కలుగునని దృఢముగ నమ్మియున్నారు. అందుచేత మహమ్మదీయ నాయకులందరు ఇట్టి విధానము నే తాము అంగీకరింతుమనియు, దీనికిభిన్నమగు "ఏకైక" విధానమునకు తామెన్నడు సమ్మతింపజాలమనియు చెప్పుచున్నారు. ఫెడరల్ విధానమువలన మహమ్మదీయులకు కలుగనుండు లాభ మెట్టిది?

స్వరాజ్యమనగా ప్రజాపరిపాలన మని అందరికి తెలిసినదే. ప్రజాపరిపాలన మనిన ప్రజలందరు ఏకగ్రీవముగ విషయములను నిర్ధారణ చేయుట అని అర్థము కాదు. బహు సంఖ్యాకులు (Majority) దేనిని నిర్ణయింతురో దానికి లోబడి అందరు నడుచుకొనుట యని అర్థము. మన దేశములోని ప్రజలలో హిందువులు బహు సంఖ్యాకులుగను మహమ్మదీయు లల్పసంఖ్యాకులుగను ఉన్నారు. కావున కేంద్రప్రభుత్వమందును, కేంద్రశాసనసభలందును హిందువులసంఖ్య అధికముగను మహమ్మదీయుల సంఖ్య అల్పముగను ఉండుట తప్పదు. స్వరాజ్య స్థాపనమైన తర్వాత ఇప్పటివలెనే కేంద్రప్రభుత్వము రాష్ట్రప్రభుత్వములపై సంపూర్ణాధికారము కలిగియుండినయెడల స్వరాజ్య మన అధికసంఖ్యాకులగు హిందువు రాజ్యమనియే చెప్పవలసియుండును. మహమ్మదీయు లందరు హిందువులకు లోబడవలసియుందురు. ఇట్టి యనర్థమునుండి తమ్మును కాపాడుకొనుట కొక ఉపాయము కలదని మహమ్మదీయుల విశ్వాసము. కేంద్రప్రభుత్వమున కేదియో కొన్ని విషయములందు మాత్రము అధికారమిచ్చుటయు తక్కిన విషయము లన్నిటియందును రాష్ట్రములకు స్వతంత్రాధికారమిచ్చుటయే ఈయుపాయము. ఈయుపాయము వారి కను కూలించుట ఎట్లు?

మొత్తముమీద దేశమం దంతట మహమ్మదీయుల సంఖ్య అల్పమైనను బంగాళము పంజాబు సింధురాష్ట్రములందు వారి సంఖ్య హిందువుల సంఖ్యకంటె అధికముగ నున్నది. ఈరాష్ట్రములందు స్వరాజ్యమనిన మహమ్మదీయరాజ్యమనియే చెప్పవలసియుండును. ఈరాష్ట్రములలోని ప్రభుత్వమందును, శాసనసభలందును వారే బహుసంఖ్యాకులుగ నుం

దురు. కావున రాష్ట్రములకు స్వాతంత్ర్యమున్నయెడల ఈ మూడు రాష్ట్రములందును మహమ్మదీయులు ఆస్వాతంత్ర్య మనుభవించువారగుదురు. దేశమునంతను పాలించు కేంద్ర ప్రభుత్వమున తామెన్నడు బహుసంఖ్యాకులగుట సంభవించక పోయినను కొన్ని రాష్ట్రములందైనను తమ అధికారము పూర్తిగ సాగించుటకు వా రుత్సాహపడుచున్నారు. వారి అభీష్టము కొనసాగవలయుననిన రాష్ట్రములకు స్వాతంత్ర్య ముండవలెను. అట్లు గాక ఇప్పటివలె రాష్ట్రములు కేంద్రప్రభుత్వమునకు లోబడి యున్నయెడల బంగళము పంజాబులోనగు రాష్ట్రములు తక్కిన రాష్ట్రములవలె హిందూబాహుళ్యము గల కేంద్రప్రభుత్వమునకు లోబడి యుండుటయు, ఈరాష్ట్రములందు వారు బహుసంఖ్యాకు లగుటచే వా రపేక్షించులాభము వారు పొందకపోవుటయు సంభవించును. ఈకారణముచేత మహమ్మదీయులనేకులు రాష్ట్రస్వాతంత్ర్యము మూలసూత్రముగ గల ఫెడరల్విధానమును కోరుచున్నారు.

పైన పేర్కొనిన మూడుకారణములచేత "ఫెడరల్" విధాన మిప్పు డెంతో ప్రాముఖ్యము గాంచి, రౌండ్ టేబిల్ కాన్ఫరన్సులోని చర్చనీయాంశములన్నిటిలో అగ్రస్థానమును వహించినది. ప్రజాపరిపాలనము కేంద్రము (Centre)న స్థాపించుటకు వీలులేదని విశ్వసించువారును, స్వదేశసంస్థానాధీశులును, మహమ్మదీయులును ఈవిధానమం దెక్కువ యుత్సాహమును కనబరచుచున్నారు. ఇట్టి విధానమును ఆచరణలో నుంచుటయందు మన మెట్టి కష్టముల నెదుర్కొనవలయునో, వాని నెదుర్కొని తొలగించుటకు ఎట్టిమార్గములు గలవో మనము విమర్శింపవలసి యున్నది.

పౌరుషేయచిత్రము

చిట్టాప్రెగ్గడ సీతారామాంజనేయులుగారు

[శ్రుతి. ఏకమేవాఽద్వితీయం బ్రహ్మ—శివా దన్యం నకించన—నేహనానాస్తి కించన—బ్రహ్మణోన్యం నకించన—శివఏవ కేవలః— న ఏవహిపరబ్రహ్మ తద్బ్రహ్మోహం న సంశయః, జీవ శ్శివ శ్శివో జీవ స్సజీవః కేవల శ్శివః—]

౧

పురుషుం డంచును, పౌరుషేయ మనుచున్ భోక్తృత్వ మంచున్ వితర్కారవంబుల్-భ్రమసాంద్రవీచికలె గాకన్! సర్వ మద్వైత మ

తుర మేకైకసహస్రశీర్ష శివచిత్సంకల్పనాట్యాంతరాం
తరవిన్యాస మిదన్య మెట్లగు! సనంతా! భక్తమూర్తీ! శివా!

౨

పురుషుం డెన్నిటనో ప్రయత్నపడ; దేవుం డం దొకం డారయన్
బాటియున్ లాభమటన్న భేదమెవఁ డుద్బోధించె లోకాన! నీ
పురుషుండెవ్వఁడు దేవుఁ డెవ్వఁ డరరే! పూర్ణాద్వితీయైకభా
స్వరసుప్రాప్య 'శివోహ' మేమయిన దీశా! భక్తమూర్తీ! శివా!

౩

తన కష్టమ్మునకున్ ఫలం బొరునివా స్తంబీయ నౌనంట కే
మని స్వారస్యమొ! విశ్వచిత్రమున మిథ్యావ్యాప్తితో లోకమం
దనిమిత్తంబగు బానిసీములను జేయన్ జెల్లె! నిర్వ్యాజ ని
ర్గుణ లీలారభటిన్ వికారమిటు లెక్కున్! భక్తమూర్తీ! శివా!

౪

బహు సంకల్పము లల్లిబిల్లిగొనుటన్, ప్రారబ్ధమైనన్ జయా
వహమై తోఁచదు; ఖేదనాట్య మిది! దైవప్రాపులేకన్ ఫలం
బహితంబైనదె, పౌరుషంబున కిటన్! బ్రహ్మైక సత్యం బెటుల్
వహియించున్ పరమార్థభేదముల దేవా! భక్తమూర్తీ! శివా!

౫

ఎదియున్ త్వద్వ్యతిరిక్తమన్న దొకఁడున్నే! భావనాలీలలే
గద! శాస్త్రార్థము లెల్ల నీకు! శ్రుతివాక్యంబేది లక్షించినన్
త్వదనన్యత్వరహస్యగర్భితమె! విశ్వంబంచు నిన్నే వె పో
ల్చెదుగా! చిన్మయద్వంద్వభావ రసలాసీ! భక్తమూర్తీ! శివా!

బ్రిటిష్ సామ్రాజ్యసభ

హిందూదేశపు ఆర్థికస్వాతంత్ర్యము

డా. వెం. హనుమంతరావుగారు, M. A.

ప్రస్తుతము లండనులో జరుగుచున్న సామ్రాజ్యసభా (Imperial Conference) సమావేశము నందు ఆలోచనకువచ్చు ముఖ్య విషయములలో సామ్రాజ్యాంతర దేశముల ఆర్థికవిషయములు ప్రముఖస్థాన మాక్రమించును. ఆ ఆర్థికవిషయములలో కూడ సామ్రాజ్యమందలి వివిధదేశముల మధ్య వర్తకపు టొడంబడికలు ఏర్పాటుచేసికొనుటను గూర్చి తీవ్రప్రయత్నములు జరుగునని యూహింపవచ్చును. హిందూదేశము కూడ సామ్రాజ్యమందలి దేశములలో ఒకటిగ నుండుటచే మన దేశపు ప్రతినిధులుకూడ ఈ ఆలోచనల యందు పాల్గొనుట కవకాశములు కల్గింపబడును. హిందూదేశపు ప్రతినిధు లనగా హిందూదేశపు ప్రజలచేగాని భారతసామ్రాజ్య శాసనసభవారిచేగాని ఎన్నుకొనబడిన వారు కాకపోవచ్చును. కాని అట్లు ప్రతినిధులుగా నేర్పాటు కాబడినవారు మన దేశము తరఫున మాట్లాడుట కధికారము కల్గియుండుటచే వారా ఏర్పాట్ల నామోదించిన హిందూదేశమంతయు వాటి నామోదించినట్లే పరిగణింపబడును కాన, వారిని హిందూదేశప్రతినిధులని పిలువవలసి వచ్చినది. ఈ సామ్రాజ్యసభయందు హిందూదేశమునకు ఎట్లు సంబంధ మున్నదో పై విషయములవలన స్పష్టమగును. ఈ సందర్భములలో మన దేశప్రతినిధులమని చెప్పుకొనువారు చాల ఏమరియుండి హిందూదేశ లాభనష్టములే మదియం దుంచుకొని పని చేయవలసి యున్నది.

* * * *

ఇప్పుడు ప్రపంచమం దన్ని దేశములలోను పారిశ్రామికదుస్థితి చాల ప్రబలముగ నున్నది. ఆ దుస్థితిలో ఇతర దేశములతోబాటు బ్రిటిష్ సామ్రాజ్యమందలి దేశములు కూడ చిక్కుబడి యున్నవి. ముఖ్యముగ పరిశ్రమలపైననే ఆధారపడియున్న ఇంగ్లండు దేశములో ఇది మిక్కిలి ఎక్కువగ కాన్పించుచున్నది. ఈ దుస్థితినుండి బయటపడి, తిరిగి ఆ యా దేశములకు పారిశ్రామిక, ఆర్థిక బలములు చేకూరవలెనన్న సామ్రాజ్యాంతర దేశము లన్నియు ఏకీభవించి కలసి పనిచేయుట ముఖ్యము. అట్లు చేసిననే లాభ ముండును. ఎందువల్లననగా పరిశ్రమలచే తయారు చేయబడు వస్తువులయందును, పరిశ్రమలకు కావలసిన వస్తువులను పండించుటయందును బ్రిటిష్ సామ్రాజ్యపుదేశములు వాటిలో అవి సరిపెట్టుకోగల్గుట కవకాశము లున్నవి. కాన ఆయా దేశములు కలసిమెలసి సహాయము చేసి

కొనుట కిష్టపడిన పైన చెప్పబడిన దుస్థితినుండి బయల్పడుట కష్టము కాదు. అట్టి పరస్పరసహాయమున కనుకూలించునట్లు ఒడంబడికలు చేసికొనుటకు ప్రయత్నించునపుడు, బ్రిటిష్ సామ్రాజ్య దేశములం దన్నిటియందును గొప్పదియు, పెద్దదియు ప్రజాబాహుళ్యముకలదియు నగు హిందూదేశపు అనుకూలాభిప్రాయమును సంపాదించుకొనుట కవసర మెంతేని కలదు.

* * * *

కాని హిందూదేశ మీ అంతరసామ్రాజ్య వర్తకపు టొడంబడికల కనుకూలముగ నుండుటకు ముందు మన దేశమునకు వాటి వలన ఎంతవరకు లాభముండును అను సంగతి ముఖ్యముగ ఆలోచనీయము. ఇట్టి ఆర్థికవిషయమును గూర్చి చర్చించునపుడు ఆర్థికముగ లాభనష్టములే గ్రహింపవలెను కాని ఇతరవిషయములను దీనియందు చొప్పించుటపాడిగాదు. కొంతమంది (మన దేశస్థులే) హిందూదేశమునకు బ్రిటిష్‌వారు రాజకీయముగ కొన్ని సదుపాయములుచేయుట కిచ్చగించిన, మన దేశము బ్రిటిష్‌వారికి ఆర్థికముగ కొన్ని సదుపాయములు చేయుట కంగీకరింపవచ్చునని సూచించుచున్నారు. వారుచేసిన సూచన దురాలోచనతో చేసిరనుకొనుట కెంతమాత్రమవకాశము లేదు. కాని ఇట్టి ఆర్థిక రాజకీయములగు బేరములన్ను, దేశమున కంతకును సంబంధించు ప్రధాన మూలసూత్రములలో ప్రవేశపెట్టుట చాల పొరపాటు. మన దేశమునకు స్వరాజ్యము జన్మహక్కు. దాని నెవరును తీసివేయ లేరు. స్వరాజ్యమిచ్చిన ఆర్థికముగ సదుపాయములను చేసెదమని బ్రిటిష్‌వారిని మభ్యపెట్ట జూచుట వారికికాని మనకుగాని శ్రేయస్కరము గాదు స్వరాజ్యము వచ్చిన తరువాత హిందూదేశ మేవిధమగు ఆర్థికవిధానము నామోదించునో ఇప్పుడే ముందు నిశ్చయింపజూచుట కేవలము మన కాళ్లకు మనమే బంధములు తగిలించుకొనుట యగును. ఇంగ్లండునకును, సామ్రాజ్యమందలి ఇతర దేశములకును సదుపాయములు చేయుటయు, వారి సరకులను హిందూదేశములోనికి ఇతర దేశముల సరకులకన్న తేలిక దిగుమతి పన్నులతో రానిచ్చుటయు, ఈ మొదలగు విషయములు మన దేశస్థులు తరువాత ఆమోదించిన ఆమోదించవచ్చును కాని ఇప్పుడే ఆ ఆలోచనలు పెట్టుకొనిన ప్రధాన సూత్రములను మరచిపోవుట తటస్థించును.

* * * *

హిందూదేశమునకు సామ్రాజ్యపు టొడంబడికల వలన లాభ మున్నదా లేదా, యను విషయము ఇదివరలో అనేకసార్లు చర్చకు వచ్చినది. ౧౯౦౮ వ సంవత్సరములో ఇంగ్లండు దేశపు ప్రధానమంత్రిగ నుండిన జోసెఫ్ చాంబర్లేనుగారు ఇండియా ప్రభుత్వమువారి నీ విషయములో వారి యభిప్రాయమును గూర్చి ప్రశ్నించినప్పుడు ఇండియా ప్రభుత్వమువారు అట్టి ఒడంబడికలకును, అట్టి విధానములకును వ్యతిరేకాభిప్రాయమును తెల్పి యుండిరి. హిందూదేశ మప్పటినుండియు కూడ ఏవిధమైన Imperial Reference విధానమునకు

గాని ఎప్పుడును ప్రతికూలముసే వ్యక్తీకరించు చున్నది. ఎందువల్లననగాహిందూ దేశపు విదేశ వర్తకవ్యాపారము సంవత్సరమునకు సుమారు ౫౦౦ కోట్లుండగా దానిలో సుమారు ౧౧౫ కోట్లు మాత్రమే ఇంగ్లండు దేశముతో చేయు వ్యాపారముయొక్క విలువమై యున్నది. ఇతర దేశములకు ఎగుమతులు చాల ఎక్కువగా నున్నవై యున్నవి. ఇంగ్లండు దేశమునకు మనము ఎగుమతి చేయువస్తువులు చాలవరకు పారిశ్రామికముగ వారికి కావలసినవై యున్నవి. హిందూదేశము ఇంగ్లండు నుండి దిగుమతి చేయు ప్రత్తి, బట్టలు, ఇనుము, ఉక్కు మొదలగు వస్తువులపైన ఇతర దేశములనుండి దిగుమతి చేయబడువాటికన్న తక్కువ దిగుమతి పన్నులను విధించుచున్నది. సామ్రాజ్యాంతర భాగములమధ్య ఒడంబడికల మూలమున హిందూ దేశము ఇతర దేశముల దిగుమతులపై ఎక్కువ పన్నులను విధించిన మనకు ధనమూలకముగ ఎక్కువగ లాభములేదు సరిగదా, మన వస్తువులను ఇదివరకు పన్నులు లేకుండ దిగుమతి చేసికొనుచున్న ఇతర దేశములు మనకు నష్టమువచ్చునట్లుగ ఎక్కువ పన్నులను విధించుటకు మొదలిడును. దానివలన మనవిదేశవర్తకమునకు తీరనినష్టము వాటిల్లును మనము ఇతర దేశములకు ప్రస్తుతము ఎగుమతిచేయు వస్తువులకు బ్రిటిష్ సామ్రాజ్య భాగములలో ఎక్కువ అమ్మకముకాని, చెలామణీకాని లేకపోవుటచే పైన చెప్పబడిన నష్టమును ఇతరవిధముగ పూర్తిచేసికొనుట కూడ కష్టము. కాన సామ్రాజ్యాంతర వర్తకపు టొడంబడికలు మొదలగు పద్ధతులవలన మన కేమియు లాభములేదు. ఈవిషయములే ఇదివరకు ప్రభుత్వమువారుకూడ అనేకసార్లు వెల్లడించి యున్నారు. ౧౯౦౭ వ సంవత్సరములో అధినివేశ రాష్ట్రముల సభ జరిగినప్పుడు ఈవిషయమై చర్చజరిగినది. దానియందు ఇండియాప్రభుత్వమువారును, హిందూదేశమంత్రివర్గమువారును కూడ సామ్రాజ్యాంతరవర్తకపు టొడంబడికలకు తమ తీవ్రప్రాతికూల్యమును వెలిబుచ్చియుండిరి.

* * * *

హిందూదేశమునకు ప్రస్తుతము ముఖ్యముగ కావలసినదియు, మన దేశస్థులు ప్రధానముగ కోరునదియు ఆర్థికస్వాతంత్ర్యము. ఆర్థికస్వాతంత్ర్యమనగా ఏ ఆర్థికవిధానమునేర్పాటు చేసికొనవలసినది, ఎట్లు మన దేశాభివృద్ధిని సమకూర్చుకొనవలసినది—ఈవిషయములన్నియు చర్చించి నిర్ణయించుటకు మన దేశ ప్రతినిధులకే సంపూర్ణాధికార ముండవలెను. సంపూర్ణబాధ్యతాయుతప్రభుత్వము వచ్చినను రాకపోయినను, ఆర్థికముగ స్వాతంత్ర్యము మనకలవడిన చాలలాభము కల్గుననుటకు సందేహము లేదు. ఇట్టి అధికారమును ఇంగ్లండుదేశము వారు మన కిచ్చినప్పుడు హిందూదేశస్థులు సామ్రాజ్యాంతరపు టొడంబడికలనుగూర్చియు, సామ్రాజ్యమందలి దేశములకు వర్తకములో సదుపాయములు కల్గించుటను గూర్చియు

ఆలోచించుటకు వీలుండును. హిందూదేశమున కిదివరలోనే అధినివేశ పరిపాలనా విధానము కలదని జెన్నుగారు (ఇండియామంత్రి) చెప్పుట వలనను, వర్తకపుటేర్పాటు (Fiscal Convention) వలన హిందూదేశమున కార్థిక స్వాతంత్ర్యము ప్రసాదింపబడినదని చెప్పుట వలనను, భారతీయులకు తృప్తి కల్గునని తలంచుట వట్టి పొరపాటు. నిజమైన స్వాతంత్ర్య మీయబడి, భారత దేశము యొక్క అభిప్రాయములు పూర్తిగ గమనింపబడినప్పుడే అట్టి తృప్తికల్గుటయు, హైందవీయులు అభిమానమును చూపుటయు జరుగుట కవకాశము లున్నవి.

*   *   *   *

పైన చెప్పినదానినిబట్టి ఆర్థికస్వాతంత్ర్య మీయబడగానే భారత దేశస్థులు సామ్రాజ్యాంతర-వర్తకపు టొడంబడికలను ఒప్పుకొందురని అర్థము చేసికొనరాదు. అట్టి ఒప్పుదల కాస్వాతంత్ర్య మొకసోపానము మాత్రము కాగలదనియే మాయభిప్రాయము. కాని ఆ యొప్పుదలకూడ దేశాభ్యుదయమున కెంతవరకు తోడ్పడునో విచారించకుండ ఈయబడు నని తలంచుటకు వీలులేదు. హిందూదేశపు స్వదేశ పరిశ్రమల నభివృద్ధి పర్చుకొనుట కీయొడంబడికలు ఏవిధమైన ప్రతిబంధకమును గాని కల్పించునని తోచిన మన దేశీయులు వాటికి సమ్మతింపకయే పోవచ్చును. మన పరిశ్రమలకు బలము చేకూర్చుకొనుటయు, వాటిని ఇతర దేశముల పరిశ్రమలతోపాటు సమానముగ తులతూగునట్లు చేయుటయు, వాటిని స్థిరముగ దేశమునందు వ్రేళ్లు పాతుకొని యుండునట్లు చేయుటయు ప్రస్తుతము చేయవలసిన ప్రధానవిషయములు. దానికి కావలసినది రక్షణపద్ధతియే యని ఇదివరలో అనేకసార్లు చెప్పబడినది. ఈ సందర్భములో సామ్రాజ్యసభానమావేశమునందు హిందూదేశమునకు ప్రతినిధిగా నున్న సర్ జెఫరీ కార్బెట్ గారు చెప్పినవిషయములు గమనించదగినవి. "హిందూదేశము నిశ్చయముగ బ్రిటిష్ సామ్రాజ్యమందలి వివిధ దేశములమధ్య వర్తకము నభివృద్ధిచేయుట కేర్పాటుచేయబడు ఏవిధానమును గూర్చి కాని అనుకూలముగ విచారణసల్పుట కెప్పుడును వెనుదీయదు. కాని ప్రస్తుత మమలునందున్న రక్షణవిధానమును మాత్రము విడనాడుటకు ప్రస్తుత మొప్పుకొనదు. కాన అంతరసామ్రాజ్య వర్తకపు టొడంబడికలనుగూర్చి హిందూదేశము వెంటనే ఎట్లుగాని ఒక నిశ్చితాభిప్రాయమునకువచ్చుట కా దేశస్థులు సమ్మతించిరి. ఒక్కొక్క విషయమును గూర్చి అప్పటికప్పుడు విచారించి నిశ్చయించుటకు వారికి స్వేచ్ఛ యుండవలెను."

ఈమాటలు చెప్పినవారు ఇంగ్లీషు దేశస్థులే యని జ్ఞాపకముంచుకొనుట ముఖ్యము. భారతీయుడే హిందూదేశ ప్రతినిధిగ నుండిన ఇంతకంటె స్పష్టముగ ఆతడు మాట్లాడియుండునని తలంపవచ్చును. ఏది ఎట్లున్నను కార్బెట్టుగారి ఉపన్యాసధోరణిని ఇంగ్లండు దేశస్థులును, అధినివేశ దేశప్రతినిధులును తప్పక గమనించెదరుగాక! భారతీయుల ఇష్టములేకుండ ఏదైన ఒక

విధానమును వారిపై రుద్దజూచుట కికముందు అవకాశములు లేవని వారు గ్రహించవలెను. ఏవిధానమైనను హిందూదేశస్థులచే ఆమోదింపబడినపుడే వారు దానిని అనుసరించెద రని కూడ వారు కనుగొనుట మంచిది.

*   *   *   *

హిందూదేశమును చేర్చుకొనని ఏసామ్రాజ్యపు ఒడంబడిక గాని లాభముగనుండదని ఇదివరలో చెప్పియున్నాము. హిందూదేశమునకు సంపూర్ణ ఆర్థిక రాజకీయ స్వాతంత్ర్యము లేనినాడు అట్టి ఒడంబడికల కొప్పుదు నని అంగీకరించ దని కూడ చెప్పి యున్నాము. సామ్రాజ్య సభలో ఆర్థిక స్వాతంత్ర్యమును గూర్చియు, దానితరువాత జరుగనున్న రౌండు టేబిల్ సమావేశమునందు రాజకీయ స్వాతంత్ర్యమునుగూర్చియు, చర్చించబడును. అప్పుడు బ్రిటిషు ప్రతినిధులును, అధినివేశ రాజ్యముల ప్రతినిధులును హిందూదేశపక్షమును బలపరిచి, రెండువిధములగు స్వాతంత్ర్యములను హిందూదేశమునకు వచ్చునట్లు సహాయము చేసిన అందరకును లాభముగ నుండును.

భారతీ స్తవగీతములు

విమర్శకాగ్రేసర బ్రహ్మశ్రీ కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రిగారు

ప్రవిమలాక్షర విభవంబు ప్రబలుచుండ
స్వచ్ఛ దివ్యాకృతి వినుతి నందుచుండ
సరసఫణితినిఁ జదువుల సాగఁజేయు
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

జ్ఞాన భానుప్రతాపవిస్తరతఁ బఱపి
అజ్ఞతాంధ తమసమును నణఁచివేసి
సరస హృదయాంబుభవవికాసంబుఁ గూర్చు
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

విమల శతపత్ర కలితత వెలయుచుండ
కరము పుస్తకసంపద గ్రాలుచుండ
హృద్యవిద్యావినోదంబు లెనఁగఁజేయు
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

ఎంతొ తమిని బ్రహ్మానంద మెలమి నొసఁగి
కరుణ సుమనః ప్రబోధంబు కలుగఁజేసి
దయను మానవమోదంబు తనరఁజేయు
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

సత్యలోకవికాసంబు సరవిఁ గూర్చి
విబుధలోక వినోదంబు వెస ఘటించి
మనుజలోకంబు నంతయు మనఁగఁజేయు
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

చిత్రరుచి మించి నేత్రవైచిత్రిఁ గూర్చి
చిలుకపలుకులఁ జక్కెర లొలుకఁజేసి
భావగంభీరత రసానుభవముఁ గూర్చు
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

గీతనీతుల ఖ్యాతుల కలిమిఁ దెలిపి
సారజాతుల చేఁతల సొంపునింపు
స్ఫీతరీతుల ఖ్యాతిగ విపులపఱచు
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

వీణఁ గైకొని గాణత విశదపఱచు
జాణతనపు విన్నాణంబు రాణఁ దెలుపు
పాణిపల్లవ చాతురి వ్యక్తపఱచు
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

పూతభారత దేశ విభూతిఁ బెంప
నూతనోత్సాహ మూని యనూనగతులఁ
జతుర సారస్వతశ్రీల సంఘటించు
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

మంచిపెద్దల నరసెదు నంచితంపు
మార్గముల నెల్ల బోధించు మహితమైన
జ్ఞానధనము దిశల వెద చల్లుచున్న
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

మిత్రతం గొని చక్రసమ్మేళన మిడి
కువలయాప్తత గొని కళల్ కూర్మిఁ బెంచి
సత్త్వముం బూని సన్మార్గ సరణిఁ దెల్పు
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

రాజహంసలభాతి విభ్రాజితముగ
సకలదేశ సంచారంబు సలిపి సలిపి
వస్తు సారవివేకంబు పరఁగఁజేయు
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

ఒక్కప్రక్కను శాస్త్రార్థ మొప్పుచుండ
నొక్కదిక్కునఁ గావ్యోక్తు లొలయుచుండ
నొక్కచక్కి విమర్శనం బొనరఁజేయు
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

శాంతవీరాదిరసవిశేషములఁ జూపి
హాస్యశృంగారభావాదు లమరఁజేసి
చోట్లఁ బెక్కట నవరస స్ఫూర్తిఁ గూర్చు
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

ధ్వనుల సౌభాగ్య మెంతయో వఱలుచుండ
సారతరపరిష్కారముల్ చాల మెఱయు
నర్థ సంపద నేయెడ నలరఁజేయు
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

శ్రావ్యకావ్యవిభేదంపు సొరుఁ జూపి
దృశ్యకావ్యరహస్యంపు తేజు నింపి
ఊహ్యాభావాళి యోచించు నోజఁ జూపు
భారతీ, నీప్రచారమ్ము భవ్యతమము.

భారతి యతిమహిమాధ్యల
శ్రీరమణిని శక్తిఁ గూడఁ జేకొని నీలో
భారత భూరతుకునై
కారుణ్యం బొప్పుచుండఁ గడఁగుము సతమున్.

హరిద్వారము

మిగుల రమణీయములగు నైసర్గిక సౌందర్యముల కాలవాలములై ప్రతిసంవత్సరము లెక్కకు మిక్కిలిగ యాత్రికజనుల నాకర్షించు పుణ్యక్షేత్రములలో ప్రస్తుతము హరిద్వారముకూడ నొకటి. ఇది ఆగ్రా, అయోధ్యా సంయుక్త ప్రాంతమందలి సహారన్‌పూరు జిల్లాలో నొక ముఖ్యపట్టణము. గంగానది యొక్క దక్షిణ పార్శ్వమున గట్టబడియున్నది. ఇతిహాసమునకు గోచరముగాని మిక్కిలి పురాతనకాలమున నిచట కపిలమహర్షి వసించుచుండెననియు, నందుచే నీప్రదేశము కపిలమను పేర బరగుచుండెననియు నొక జనశ్రుతి కలదు. ఇప్పటి హరిద్వారపు రైలుస్టేషను కొకమైలు సుమారు దక్షిణముగ మాయాపురియు, మాయాదేవి మందిరమును ఉన్నవి. ఈమాయాపురీ మాహాత్మ్యములో హరిద్వారము గంగాద్వార మను పేర వ్యవహరింప బడియున్నది. క్రీ. శ. ఏడవ శతాబ్దియందు భారతవర్ష భ్రమణార్థ మేగు దెంచిన హయానుత్సి యాంగ్ అను చీనాదేశపు చరిత్రకారుడు అచట మయూలో లేక మయూరా నామక నగరముండెననియు, దానికి బూర్వోత్తరముగ గంగాద్వారమను పేరుగల బ్రాహ్మణుల దేవాలయ ముండెననియు వ్రాసియున్నాడు. ఈతని మయూలో మాయాపురమని తలపబడుటచేత దన్మాహాత్మ్యమున వర్ణింపబడిన లాగు అచట గంగాద్వార మనుస్థాన ముండెననుట స్పష్టము. హిమాలయపర్వతశ్రేణులందలి యగాధములగు లోయలగుండ బ్రవహించుచు వచ్చి గంగ ఇచటనే పర్వతావాసమును వదలి సమతలమును బ్రవేశించి యున్నది. డేరాడూను నగరము మొదలుకొని ఇంతవరకు వ్యాపించి యున్న పర్వతసమూహము లన్నియు శివాలిక్ పర్వతములని పిలువబడుచున్నవి. కాని హరిద్వారము దగ్గర గంగకు వామభాగమున నున్నకొండలు చండీపర్వతములని కాని లేక నీలపర్వతములని కాని వాడబడుచుండును. ఇందులకు కారణము ముందు విశదము కాగలదు.

వామదిశయందలి యీపర్వతములును, దక్షిణపార్శ్వమందలి శివాలికుల అంతిమభాగములును బ్రహ్మాండములగు ద్వారబంధములుగ నేర్పడ నిచట నొక మహాద్వారముయొక్క ఆకృతియే కన్పించును. కావుననే ఈప్రదేశము గంగాద్వార మను సార్థకనామధేయము కలిగియుండెను. కాని కాలక్రమమున నీపేరు మారిపోయి ముసల్మానుల ఆగమనానంతరము కావచ్చును హరిద్వార మను పేరు కలిగినది. ప్రస్తుతము శైవమతస్థులందరు దీనిని హరద్వారమని పిలుచుచుందురు. ఎందుచేతనన కేదారనాథ మనునది హిమాలయపర్వతపుణ్యక్షేత్రములలో నొకటి. ఇందలి ప్రధానదైవము కేదారేశ్వరమహాదేవుడు. ఈ క్షేత్రమునకు బోవలయువారిని నీమార్గముననే పోవలయును. కాబట్టి శైవులందరు హరద్వారమనుచుందురు. ఇక కేదారనాథమునకంటె నెక్కువ రాకపోకలుగల ప్రసిద్ధమగు బదరీనారాయణమునకు బోవలసివచ్చినను ఈదారినే పోవలయును. కావున వైష్ణవులందరు హరిద్వారమని పిలుచుచుందురు. అదిగాక దీనికి స్వర్గద్వారమని వేరొక పేరుకూడ గలదు. ఇదియును దీనికి అక్షరశః సార్థకమనియే చెప్పవగును. సహజసౌందర్యమున కావాసములైన హిమాలయపర్వతారణ్యప్రదేశములన్నియు కేవలస్వర్గతలములే కాని వేరుకాదు. ఈకారణముననే మనప్రాచీనులీ యుత్తరఖండమందలి పుణ్యభూములను స్వర్గసీమలనియు, దక్షిణఖండభాగములను పృథివియనియు వాకొనుచువచ్చిరి. ఈ ఖండద్వయమునకు సరిహద్దుగనుండినది స్వర్గద్వారము. కాని మహమ్మదీయులు వచ్చినపిదప హరిద్వార మను పేరుగాంచి నేటివరకు నదియే వ్యవహరింపబడుచున్నది. కాళిదాసు మేఘదూతకావ్యములో యక్షునిద్వారా మేఘునకు రామగిరినుండి అలకానగరమువరకు గల మార్గమును నిరూపించి వర్ణించు నవసరమున కనఖలపురమును మాత్రము పేర్కొనియున్నాడు. ఈ కనఖలపురము

ప్రస్తుతపు మాయాపురము నంటుకొని గంగాతీరమునకే గలు మైలువన్నెర దక్షిణముగ వ్యాపించియున్నది. కాబట్టి మిక్కిలి ప్రాచీనకాలమున జనావాసయోగ్యములగు గృహములేమియును లేక కేవలము గంగాద్వారమనుపేర గుడియొకటి మాత్రముండెననుట స్పష్టము. గాని యాస్థలము చుట్టుప్రక్కల నొప్పు రమణీయ ప్రాకృతికసౌందర్యముచే ఆకృష్టులై సంసారవిముఖులైన యోగులు, తపస్వులు, మౌనులు లోనగు ఏకాంతవాసాభిలాషులు వారి వారి కనువగు ప్రదేశములలో పర్ణకుటీరముల నిర్మించుకొని ధర్మాచరణముల సలుపుచునుండి వచ్చిరి. ఈ మహాత్ముల దర్శించి వారినుండి హితోపదేశముల బడయుటకై సాధారణ గృహస్థులే కాక సంస్థానాధీశులు, రాజులు, మహారాజులుగూడ వచ్చుచుండిరి. ఈ దర్శకబృందములు గావించు ప్రబంధములవలననో లేక రాజ్యవ్యవస్థలమూలమునో ఆశ్రమవాసులగు వారికి జీవనోపాయము నిర్విఘ్నముగ జరిగిపోవుచువచ్చినందున వీరలు వేరొండు చింతలేక అనన్యపరాయణులై కేవలము దైవచింతనలయందే కాలముగడుపుచువచ్చిరి. ఇట్టి విధానము హిందూరాజుల ప్రాబల్య ముండినంతపర్యంతము ఉండియుండవచ్చును. దేశమంతయు ధనధాన్యపరిపూర్ణమై యుండినందున ఆశ్రమవాసులుగాని, ఆ ప్రాంతములో నివసించుగృహస్థులుగాని, మహాత్ములదర్శింపబోవు యాత్రికులుగాని ధనధాన్యసంగ్రహణలోభమునకు చిక్కియుండలేదు. కేవలము ధర్మరతి, ధర్మచింతనము, ధర్మానుష్ఠానములు లోనగు ధార్మికవిషయములే యప్పటివారల కర్తవ్యములై యుండెడివి.

కాని కాలక్రమమున భారతవర్ష మెట్లు రూపాంతరమందినదో యదేవిధమున నచటి గంగాతీరమందలి పర్ణశాలలును మహారాజవాసములుగ మారి ప్రస్తుతహరిద్వారముగ బరిణమించినది. ఈమార్పుకలిగినది మహమ్మదీయుల భారతవర్షాక్రమణానంతరమని చెప్పవచ్చును. ముసల్మానుల రాజ్యకారణమున బ్రాహ్మణుల కనేకులకు జీవనోపాయములు నష్టమయిపోయినవి. అట్టివారందరకు వేరొండువిధములగు జీవనోపాధుల నమకూర్చుకొనక శరీరయాత్రల గడపుట కష్టతరమయ్యెను. కావున మహాత్ముల సందర్శనార్థమై వేలకువేలుగ జనుదెంచు యాత్రికులద్వారా వీరలు తమమనోరథముల బూర్తిజేసికొన సంకల్పించుకొనిరి. నూతనప్రదేశమునందు నవాగంతుకులకు సరియగు వసతులు దొరకకపోవుటవలన నట్టివారలు కొన్నియిబ్బందులకు లోనగుట సహజమే. అట్టి తరుణములందు వీరలకు గావలసినవసతిసౌకర్యములజేకూర్చి తత్ప్రతిఫలముగ స్వజీవనార్థము దానరూపమున గొంత ధనమును స్వీకరింప నేర్పాటుజేసుకొనిరి. జీవనోపాయములుపోయిన బ్రాహ్మణుల కిందువలన బ్రదుకు తెరువు లభించుటయు, పరదేశీయులకు క్రొత్తస్థలములం దేవిధమైన కష్టములు కలుగకుండుటయు సంభవించెను. తీర్థసంవాసులగు బ్రాహ్మణు లెంతకాలమువరకు లోభస్వార్థములకు లోనుగాక పరోపకారపరాయణతనే ధ్యానమందుంచికొని కేవలము జీవనమునకుమాత్రము అవసరమగు ద్రవ్యమును యాత్రికుల కేవిధమైనకష్టము గాని కలుగకుండని మార్గమున గ్రహింపుచువచ్చిరో యంతపర్యంతము వీరలవలంబించినమార్గము న్యాయసంగతమై యుండెననియే తలపవచ్చును. కాని తరములు గడచినకొలది, దేశమున దారిద్ర్యము ప్రబలినకొలది, ఈపండాలసంతతులకు లోభస్వార్థములు రెండును మితిమీరి పెరిగిపోయినవి. అట్టిచో నేప్రకారమైననుసరే, ధనమును రాబట్టుకొనుటయే వీరికి ప్రధానకర్తవ్యమయ్యెను. అందుల కనుకూలమగురీతి దూరదేశములనుండి వచ్చుయాత్రికులతో మరికొన్నిస్థిరనియమముల గల్పించుకొని వారి కా హరిద్వారప్రాంతప్రదేశము లన్నియు ముక్తిదాయకములని బోధించి తరచుగ నచటికి వచ్చునట్లు ప్రోత్సాహము గావించిరి. వీర లేర్పాటుజేసికొనినక్రొత్తనియమములప్రకారము పండాలకును, యాత్రికులకును వంశపారంపర్యముగ నడచు సంబంధ మొకటి యుత్పన్నమగుట కవకాశము కలిగెను. ఎట్లనగా మొట్టమొదటి పర్యాయమే బ్రాహ్మణుడు ఏయాత్రికునకు గావలసిన వసతిసౌకర్యముల గావించి యతనిచేత తీర్థవిధుల నన్నింటిజేయించునో ఆబ్రాహ్మణు డతనికిపురోహితుడు అనగాయజ్ఞాదికర్మలచేయించువాడును, ఆయాత్రికుడతనికి యజమాని అనగా యజ్ఞాదిధర్మకార్యముల చేయు

వాడును నగును. ఈకట్టుబాటువలన సాధారణముగా నొక యజమాని తన పూర్వపురోహితుని వదలి వేరొక బ్రాహ్మణుని బురోహితునిగ జేసికొనుటకు వీలులేదు. ఒక యజమానిని మరియొక పురోహితుడు స్వీకరింపనే స్వీకరింపడు. మరియు నీ నియమము ఒక్కతరముతో గడచేరునది కాదు. ఈపురోహితయజమానుల సంబంధము వంశపారంపర్యముగ నుండునదే. ఒక యజమాని యొక్క మనుమడు అతని తాతగారేర్పరచిన పురోహితునో, లేక యతని సంతతి వాని నెవనినో పురోహితునిగ గ్రహింపవలయును గాని వేరొకని స్వీకరింప వీలు లేదు. తన యజమాని వేరొకని దగ్గరకు బోకుండుటకును, ముందురాగల యతని సంతతివారు సైతము మరియొకని స్వీకరింప కుండుటకును పండా తన చిట్టా పుస్తకములో నామధామ సమేతముగ బ్రథమయజమానిచేతనే కొన్ని ప్రతిజ్ఞా వాక్యములను వ్రాయించుకొనును. ఎట్లనగా:- క్రొత్త యజమాని యొకడు "ఫలాని ఫలాని వారి మనుమడు, మనుమడు, కొడుకు నగు నేను ఫలాని శుభదినమున నీగంగా తీరమందు ఫలాని పండాను బురోహితునిగ స్వీకరించితిని కాన ముందు నావంశీకు లెవ్వరిచటికి వచ్చినను వారందరు ఈతనినే పురోహితునిగ నంగీకరింపవలయు" ననియు, లేక ప్రాత యజమాని సంతతి వాడగువాడతనిచేత "ఫలానివారి కుమారుడను నేను ఫలాని పండా దగ్గరి చిట్టాలో నాపూర్వ పురుషుని ప్రతిజ్ఞా లేఖనమును జూచుటచే నీతనినే పురోహితునిగ జేకొంటిని కాన ముందురాగల నావంశీకులు నట్లే చేయుదురు గాక" యనియు వ్రాయించుకొందురు. పూర్వపురుషుల బాగుగ నెరుగని ఎవని వంశవృత్తమైన దెలిసికొనుట కీచిట్టా లత్యంతోపయోగకరము లనుటకు సందేహము లేదు. కాని దేశమునందు దారిద్ర్యము హెచ్చగుచున్న కొలది ఈపురోహితుల పంక్తులకును దురాశాపూర్ణములైన లోభస్వార్థములు హెచ్చుపెరుగు చుండుటచే యజమానులకు ప్రస్తుతము నూతనప్రదేశములందు సౌకర్యములు, సౌఖ్యములు కలుగుటకు మారుగ కష్టములనే యెదుర్కొనవలసి వచ్చుచున్నది. లక్ష్మీసంపన్నుల కచటికి బోయినను ఏకొరతయు నుండదు కాని బీదలకు, మధ్యమశ్రేణి వారలకే యెక్కువ కష్టములు కలుగుచుండును. ఇది యీహరిద్వారమందే కాదు. ప్రస్తుతము భారతవర్ష మందలి సమస్త పుణ్యక్షేత్రములందును యాత్రికుల కిట్టి కష్టములు సంభవించు చుండుట మిక్కిలి విచారకరము. ఈపండాల స్వార్థభూయిష్ఠములగు కార్యములు కొండంత భక్తితో తీర్థయాత్రల కేగువారి శ్రద్ధాభక్తులను గూడ రూపుమాపుటకు గారణము లగుచున్నవి. యాత్రికు లెంత యెక్కువగ ధనమిచ్చిన నంత యెక్కువగ వారికి సౌకర్యములు లభించుచుండును. బీదలగు వారికి దేవస్థానములందలి బంట్రోతుల ధిక్కార పూర్వకములైన త్రోపుడు, పూజారుల విముఖతలు, పండాల చేతులలో అగచాట్లు, అవమానములు దప్ప వేరుగతి లేదు. అంతర్యామియగు భగవంతుడే వీరి దుఃఖితాంతఃకరణములకు శరణ్యుడు. హరిద్వారమందు సాక్షాత్కృతయగు భాగీరథీదివ్యశీతలజలావగాహనమే యబాధల హృదయముల జల్లబరచునది. ఈ పండాలయొక్క ద్రవ్యాశాతృష్ణలను సంతృప్తిజేయ నోడియే యిప్పుడు కెవ్వరు ప్రాంతములకు జెందిన శ్రీమంతు లనేకులు గంగా తీరమున నుంచి మేడలగట్టించి తామచట గంగా సేవనము జేయుటయే కాక పండాలతో వేగలేని కొందరు గృహస్థులకును ఉచితముగను వసతిసౌకర్యముల నేర్పరచి యున్నారు.

హరిద్వారమునందీవిధమున మార్పుచెందినది పండాలసంతతులే కాదు. మహాత్ములును జాలవరకు ప్రస్తుత భారతవర్షమునకు దగినట్లు పరివర్తనము గాంచిరని వ్రాయుట కెంతయు చింత కలుగుచున్నది. హిందూదేశమునందంతట నిశ్శంకముగ నాబాలగోపాలము నావేశించినది ధనతృష్ణ. మహాత్ములీమాయనుండి దూరముగనుండుట యటుండ దత్ప్రవాహమున నీదులాడు చుండుటయే ధర్మముగ భావించియున్నారు. ఇవన్నియు నధర్మములు, నశ్వరములు నని తలచి విరక్తితో దైవధ్యానాసక్తుడై కూర్చుండు వానిని ఎందుకు కొరగాని వట్టి చవటదివుల సన్యాసియని వీరలు హేళనము జేయుచుందురు. నిజముగు వైరాగ్యమూని ఇల్లువాకిలి సమస్తము బరిత్యాగము జేసిపోయినవారును, గొంతకాలము వీరిగాలి

పోషుటవలన పురల పశాగులై యనుచితప్రయత్నముల మెలగుచుందురు. కొంచెముగనో, గొప్పగనో నలుగురి యెదుట మాటాడ గలిగిన జాలును. అట్టి యాతడు దేశ మందంతట ధర్మ ప్రచారార్థము బయలు వెడలును. మొదలు మొద లీతని ధర్మప్రచారము నిష్కల్మషముగనే యుండును. కొంతకాలమునకు జనులలో దగినంత పలుకు బడి కలిగినదని యెప్పుడు తలచునో యప్పుడు ద్రవ్యా కర్షణమునకు గడగును. స్వార్థ మర్థించినచో నెవడుగాని యొకకాసైన నొసంగడు. కాబట్టి గంగాతీరమున దగిన వసతిసౌకర్యములు లేకపోవుటచే మహాత్ములగు సాధు పుంగవు లనేకులు స్వస్వధర్మానుష్ఠానముల నిర్వర్తించు కొనుటకుం దసమర్థులై యున్నారనియు, వారికి గావ లసిన వెలవుల నేర్పరచు నిమిత్తము ద్రవ్య మత్యవసర మనియు, నుపదేశింప శ్రద్ధాభక్తులుగల ధనాఢ్యుడగు నే మార్వాడీ వర్తకుని ప్రయత్నమువనో కొలది దినములందే వేలకొలది ద్రవ్యము జేసూరి యుపదేశకమహాత్ముని వశ మగుచుండును. ఇట్లు ప్రోగైన ద్రవ్యరాసుల సహాయమున నిర్మింపబడిన క్షేత్ర, కుటీ, ఆశ్రమ నామకవిశాలదివ్య సౌధములతో నిండి మహానగరముగ మారి యున్నది ప్రస్తుతహరిద్వారము. ఇక నీసంగ్రహ మొనరిం చిన ధనమంతయు సాధువుల నిమిత్తమై యుపయో గింపబడుచున్నదా యనిన నదియు గానరాదు. ఒకటి రెండుస్థానములలో దక్క దక్కినచోట్ల నీసంగృహీత ద్రవ్యము మహంతులయొక్కయు, వారి యాంతరంగికుల యొక్కయు, స్వార్థము వినియోగింపబడుచున్నట్లు దప్పక గానవచ్చును. కొన్నిస్థలములలో ధనార్జనకర్త జీవించియున్నంతవరకు నచటివ్యవస్థ బాగుగనే యుండును. కాని యతని తరువాత నతనిస్థానాపన్ను లగువారివలన క్షేత్రకార్యము లుపేక్షను గాంచుచుండునని యే చెప్పవల యును. వేలకొలది లక్షలకొలది యాదాయముగల కొన్ని ఆశ్రమక్షేత్రములందలి దుష్ప్రబంధముల నవలోకించి వానిని జక్కచేయువలయునను అభిప్రాయముతో యూ. పీ. (United Provinces of Agra & Oudh) పంజా బు ప్రాంతవాసులు "మందిరసుధార్ కమిటీ" (దేవాలయ సుప్రబంధకారిణీసభ)యను పేర నొకసంఘమును స్థాపించి యున్నారు. భారతప్రభుత్వపు అనుమతిని బొంది క్షేత్రాశ్రమదేవస్థానములలోగల లోపములను దూరము జేసి సువ్యవస్థల నేర్పరచవలయునని ఈ సంఘమువారి ముఖ్యోద్దేశము. వీరియుద్దేశము లింకను గార్యముగ బరిణమించియుండలేదు. ప్రయత్నములుమాత్రము జరుగు చున్నవి. ధార్మికస్థానములందలి వ్యవస్థలు మంచిస్థితిలో లేవని యీసంఘస్థాపనమే చాటుచున్నదికదా! ఇట్లనుట చేత హరిద్వారప్రాంతమునందు సుస్వభావులు, శాంతా త్ములు, సత్కార్యాచరణులునగు మహాత్ములు లేనేలేరని తలపగూడదు. అట్టి మహానుభావులును గలరు. కాని బహుస్వల్పసంఖ్యాకులు. వారు ఆడంబరపూర్ణములైన కార్యములలో జోక్యముగలుగజేసికొనరు సామాన్యముగ వీరు ప్రజాసంక్షోభములులేని యే యేకాంతస్థలములందో యుండి వారియనుష్ఠానముల నెరవేర్చుకొనుచుందురు.

ఏమైననుగానిండు. పూర్వకాలమున నిర్మానుష్య ములుగనుండి యేకాంతవాసులగు యోగులకు, తాపసులకు వాసయోగ్యములుగనుండిన ప్రదేశములన్నియు నిపుడు పండాలయొక్కయు, మహంతులయొక్కయు, మరి కొందరు గృహస్వాములయొక్కయు, ప్రయత్నములవలన నిర్మింపబడిన మహోన్నతసౌధపంక్తులతో నిండుకొని పోయినవి. అయోధ్యారోహిలఖండపు రైల్వేకంపెనీ వారు కలకత్తానుండి లక్నోమీదుగ లాహోరునకుబోవు మెయిన్ లైనుమీది "లుక్సర్" నామక జంక్షనునుండి యొకశాఖను హరిద్వారముమీదుగ నిచట పర్వతమును దొలిచి సురంగములద్వారా డేరాడూన్ నగరమునకు గొనిపోయిరి. ప్రస్తుత మీలైనంతయు ఈస్టిండియన్ రైల్వేకంపెనీవారి అధికారముక్రింద నున్నది. ఈరైల్వే లై నిపుడు హరిద్వారమును యూ. పీ. పంజాబులోని గొప్ప పట్టణముల కన్నింటికి మిగుల జేరువయగునట్లు సలిపి తదభివృద్ధికి గారణభూతమైనది. ఆధునికసభ్యతకు ముఖ్యచిహ్నములైన నీటికొళాయీలు, విద్యుద్దీపములు, మోటారుబస్సులు మున్నగునవి మిగిలియుండిన రవంత కొరంతను దీర్చినవని చెప్పవచ్చును. కాబట్టి యిపుడు హరిద్వారము కేవలము పుణ్యతీర్థము మాత్రమే కాదు. కౌతుకవిహారస్థానము గూడను (Pleasure resort). ఈ హేతువుచేతనే యిపుడు గంగాస్నానమందును,

దేవీ దేవతలందును విశ్వాసము లేని యార్యసామాజికులు, దేవసామాజికులు, బ్రాహ్మలు, అకాలీ సిక్కులు మొదలగు వారును ఇచటి కేతెంచి కొన్నాళ్లపర్యంత మానంద మనుభవించి పోవుచుందురు. కాని ఆస్తికులగు హిందువుల కిది పవిత్రతీర్థము. వైష్ణవులకు వైకుంఠము. శైవులకు కైలాససీమ. అన్నిరకముల వారికి స్వర్గభూమి. గంగ ప్రత్యక్షదేవత. ఇచటి గంగాదర్శన మెట్టి నాస్తికునకైనను ఒకవిధమగు నుల్లాసము నొసంగి మేను గగుర్పొడుచు హృదయము నుప్పొంగునట్లు చేయకమానదు.

హరిద్వారమందును, దానికి బూర్వోత్తరముగ మూడుమైళ్ల పర్యంతము, దక్షిణపశ్చిమముగ మూడుమైళ్ల దూరము వరకును గంగాతీరముననే అనేకతీర్థములు, స్నానఘట్టములు గలవు. వీని యన్నింటిలో ప్రధానమైనది బ్రహ్మకుండము హరిద్వారయాత్ర యనిన బ్రహ్మకుండయాత్ర యనియే గణింపబడయును. ఇచట బ్రహ్మ తపశ్చర్య గావించియుండినందున దీనికీ పేరుగలిగెనని ప్రసిద్ధి. ఇది ముక్తిదాయకమగు స్థానము. మృతినొందినవారి యస్థికలు కుండమునందు సమర్పింపబడుచుండును. యూ. పి. బంగాలము, రాజపుత్రస్థానము సింధూ, పంజాబు దేశముల వారలు మరణించిన తమ బాంధవుల అస్థికలను సంచయనము జేసి తీసికొనివచ్చి స్వశక్త్యనుసారము వెండి బంగారములతో గలిపి బ్రహ్మకుండమున వేయుచుందురు. స్నానముచేయునిమిత్తము ఇచట నిలబంటినీళ్లలో దిగినయెడల అడుగున బరచిన రాళ్లలాగు కాళ్ల కస్థులే తగులుచుండును. వీనిలో గలిపివేయబడు వెండి బంగారముల బయటికి దీయుటకై ఈత నేర్చిన నేర్పరులగు మనుష్యులెల్లపుడు శీతాతపములకు వెనుదీయక కంఠములోతు నీళ్లలో నిలచి వానిని నతినిపుణముగా వెలికి దీయుచుందురు. ఈ బ్రహ్మకుండ మాహాత్మ్యమును వెల్లడిపరచు గాథలు రెండు గలవు. ధర్మాంగదుడను రాజు తన పట్టపురాణి గర్భమున సర్ప ముదయింప నాసమాచారమును దాచి, కుమారుడే జన్మించెనని దేశమంతట వెల్లడిచేయించి కాలాంతరమున యుక్తవయసు వచ్చినదని ఖడ్గప్రతినిధిద్వారా వేరొక రాజకుమారి నాపన్నగమునకు వివాహముసలుపుటయు, శ్వశురాలయమున కేతెంచిన పిదప జరిగిన రహస్యవృత్తాంతము నంతయు దెలిసికొని రాజపుత్రి యాపన్నగమును బతిభావమున శిరసావహించి భారతవర్షమందలి సకలపుణ్యక్షేత్రముల, నదీనదముల సేవించుచు జనిజని తుదకు బ్రహ్మకుండావగాహన మొనరించి లేచుటతోడనే నాగము సుందరపురుషాకృతి నొందుటయు, దానినంత్తరయు గాంచుచుండిన యచటి తాపసులు వారిద్దరిని దీవించి పంపుటయు ననుగాథ తెలుగుదేశమందును గొందరికి దెలిసియే యుండవచ్చును. ఇక రెండవగాథ యెట్లన:- కుమారు డజ్ఞానవశమున దనతల్లి చే కామింప నిరువురును కుష్ఠరోగావిష్టులగుదురు. అంత బరస్పరసమాచారము దెలిసి పశ్చాత్తాపతప్తులై మునుల యాదేశమున వారిరువురు నీలవస్త్రముల ధరించి సకలపుణ్యతీర్థముల సేవించుచు బోయి పోయి చివరకు బ్రహ్మకుండమున మునిగి తేలుటతోడనే వారు దాల్చిన వస్త్రములు శుద్ధశ్వేతములుగ మారి శరీరములందలి కుష్ఠరోగము మాయమగుటయు, నంత నాతల్లికొడుకు లిరువురు నిష్పాపులై యుజ్జీవించుటయు నను వృత్తము గూడ మన దేశములో దెలిసియే యుండవచ్చును. ఇట్టి ముక్తిదాయకమగు కుండమున అవగాహన మొనరించు భాగ్యము పుణ్యాత్ములకు గాని లభింపదు.

హరిద్వారమున దిగువ నొకమైలున్నర దూరము పూర్వము గంగ రెండుపాయలుగ జీలియున్నది. ఈలాగు చీలినపాయల నిచట ధారలని పిలుచుచుందురు. ఈ రెండింటిలో పెద్దదగు ప్రధానధార చండీపర్వతమును రాచుకొనుచు దక్షిణపశ్చిమముగ ప్రవహించిపోవుచుండును. దిగువను దీనినుండి మరికొన్ని ధారలు చీలినవి. ఈకారణమున నిచట ననేకములగు చిన్నచిన్నలంక లేర్పడియున్నవి. ఇవన్నియు వరణ్యవృక్షములతోడను, వెదురుపొదలచేతను నిండి చూచుటకు మనోహరములై యుండును. రెండవధార ఉత్తరముగనున్న శివాలిక్ పర్వతభాగమును రాచుకొనుచు హరిద్వారము, మాయాపురము, కనఖలపట్టణములగుండ బ్రవహించి కనఖలమునకు దిగువ చండీపర్వతము ప్రక్కగవచ్చు అసలుధారతో గలియుచుండును. ఈ ఉత్తరముగా వచ్చుధార ఎచట

హారికీ పర్వతభాగమును గొట్టుకొనుచో అచటనే బ్రహ్మకుండము వెలసియున్నది. జయపురాధీశు డగు సవాయిమానసింహుడు పర్వతముయొక్క ప్రస్తరమయ పార్శ్వమును చెక్కించి సోపానముల గట్టించి నిర్భయముగ స్నానము సలుపుట కనువగునట్లు గావించెను. ఇటీవల బ్రహ్మకుండనిర్మాణము దనేకమార్పులు కలిగె నిప్పటికి మానసింహుడు కట్టించిన మెట్లుమాత్ర మప్పటివి అప్పటివిగనే యుంచబడియున్నవి. వీనికి సమీపమందే గంగాద్వార ఆలయ మున్నది. ఇచటనే హరిచరణముగూడ గలదు. ఈ హరిచరణకారణమున నుత్తర భారతీయులు బ్రహ్మకుండమును "హరికీ పౌరీ"యనియు బిలుచుచుందురు. పర్వత ప్రాంతముల వీడి సమతలమునకు దిగుటవలన నిచట గంగాప్రవాహ మత్యంతవేగవంతమై యుండును. ఏమరుపాటైనచో ప్రవాహవేగమునకు కొట్టుకొనిపోవుట సంభవించును. ఇట్టి యనర్థములు సంభవింపకుండుటకై బ్రహ్మకుండము దిగువగా రెండు మూడు ఫర్లాంగుల దూరమువరకు వ్యాపించియున్న ఘట్టము పొడుగునను గొన్ని గజముల యంతరములలో నినుపగొలుసులు బిగింపబడి యున్నవి. వీనిని గట్టిగ బట్టికొన గలిగిననే స్నానము చేయవచ్చును కాని లేనిచో కష్టము. బ్రహ్మకుండమునందు మాత్రమింత వేగము లేకుండునట్లుగ ఏర్పాట్లను జేయుటయే కాక తప్పిదారి ప్రవాహములో బడినప్పటికి ప్రాణము రక్షించుకొనగల్గు విధానము గావింపబడియున్నవి. కాని బ్రహ్మకుండము వలుపల స్నానము జేయవలయుననిన మెలకువ గలిగియే యుండవలెను. మానసింహుడు కట్టించినది మొదలుకొని బ్రహ్మకుండము దినదినాభివృద్ధి గాంచెనని చెప్పవచ్చును. ముసల్మానుల రాజ్యానంతరము మహారాష్ట్రుల రాజ్యకాలమున బ్రహ్మకుండసమీపమున ననేకభవనములు నిర్మింపబడినవి. పిమ్మట ఆంగ్లేయప్రభుత్వము వచ్చిన తరువాత పటియాలా, జమ్మూకాశ్మీరము, కాంగడా, నాలాగఢము, టిహిరీ, చంబా, లంఢౌరా మొదలగు రాజ్యముల యొక్కయు, సంస్థానముల యొక్కయు అధీశ్వరులు బ్రహ్మకుండము దగ్గరగ గంగ నానుకొని యుండులాగున గొప్పగొప్ప సౌధముల గట్టించి వాని నంటుకొని ఘట్టముల నిర్మాణము చేయించిరి. ఈఘట్టము లన్నియు నొకదానితో నొకటి కలియుటవలన యేర్పడిన మూడు ఫర్లాంగుల పొడుగుననే యక్కడక్కడ నినుపగొలుసులు బిగింపబడియున్నవి. ఈఘట్టముల కన్నింటికి దక్షిణముగ మైలున్నరదూరమున మాయాపురసమీపమున నొక విశాలమైన సేతువుకు, బంధమును గట్టించి ఈబ్రహ్మకుండపు ధారనుండియే ప్రభుత్వమువారు గంగకాలువ (Upper Ganges canal)ను గొనిపోయిరి. బ్రహ్మకుండము దగ్గరి నైసర్గిక, కృత్రిమ దృశ్యము లత్యంతమోహనములు, చిత్తాకర్షకములు, అవర్ణనీయములు. ఈ కుండముకు కట్టయెదుట ప్రవాహమధ్యమున సుమారొక ఫర్లాంగు పొడవును, మూరుగజముల వెడల్పును నుండులాగున నొక విశాలవేదివంటి ఘట్టము నిర్మింపబడినది. దీనిమీదికి బోవుటకు బ్రహ్మకుండపుధార మీదుగ చిన్న వంతెన గలదు. ఈవంతెన రెండుఘట్టముల నేకీభవింపచేయుచుండును. ప్రతిదినము సూర్యాస్తమానమైన వెంటనే బ్రహ్మకుండపు సోపానములపై నిలచి భాగీరథీ జననికి ఆరతి నొసంగు సమయమున నీఘట్టమంతయు నానాదేశసమాగతయాత్రికలోకసమాకులమై, సాధుజనపూర్ణమై ప్రత్యక్షవైకుంఠమో లేక స్వర్గమో యను భ్రమను గలుగజేయును జూపరుల బ్రహ్మానందములో ముంచివేయును.

ఈబ్రహ్మకుండస్నానము నిమిత్తమే తెంచునట్టి యాత్రికుల కారణమున బ్రతిదినము హరిద్వారమందు నిత్యకల్యాణము, పచ్చతోరణమునై వెలయుచుండుట వాస్తవమే కాని ఇచట జరుగువానిలో నన్నింటికంటె గొప్పది పండ్రెండు సంవత్సరముల కొకపర్యాయము వచ్చు కుంభోత్సవము. ఇదియే గంగాపుష్కరము కానోపును. బృహస్పతిగ్రహము కుంభరాశియం దుండుసమయమున నీబ్రహ్మకుండస్నానము మోక్షప్రదమని గణింపబడినది. కాని ఇట్టి పవిత్రతీర్థమున రాగద్వేషదూరులై శాంతభావమున స్నానమాడుటకు మారుగ ధర్మాంధులగు సాధునామకులు కొందరు స్నానదినమున నొకరికంటె నొకరు ముందుగ నీళ్లలో మునుగవలయునని పట్టుదలబూని తుదకు కలహము మితిమీరిపోవ పరస్పరహత్యల గావించు

కొని ఘట్టమునంతయు శవసంకులమును, జలములు రక్తమయమును సలుపుచువచ్చిరి. ఇట్టి దారుణములగు దౌర్జన్యాచారములు కొంతకాలము క్రిందటివరకు జరుగుచువచ్చినవి. ఈ కుంభస్నానమున కిచట లక్షలకొలది యాత్రికులేకాక లెక్కకు మీరి సన్యాసులు, బైరాగులు, ఉదాసీనులు, నిర్మలులు ననుపేరుల నొప్పు సాధువులుగూడ ప్రోగవుచుందురు. సన్యాసులు శంకరాచార్యానుయాయులు; బైరాగులు రామానుజరామానందసంప్రదాయులు; ఉదాసీను లింతవరకు సిక్కుమతాంతర్గతులుగ భావింపబడుచుండిరి. కాని అకాలీసిక్కు లిపుడు జాతిమతభేదముల నిందుకైన పాటింపనందున నుదాసీనులందరు హిందూపక్షమవలంబించి గురునానకుయొక్క పుత్రుడగు శ్రీచంద్రుని అనుయాయులమని ప్రఖ్యాతము చేసికొనుచు సిక్కులనుండి వేరగుచున్నారు. నిర్మలులు సిక్కుసాధువులు. వీరిలో నొక్కొక్క సంప్రదాయమున మరల ననేక శాఖోపశాఖలు కలవు. క్రీ.శ.1760-వ సంవత్సరమున జరిగిన కుంభోత్సవసమయమున వైష్ణవసంప్రదాయాంతర్గతులగు గోసాయిలకు, బైరాగులకు కలహము జనింప స్నానదినమున నిరుపక్షముల నుండి 1800 మంది ప్రాణముల గోలుపోయిరి. క్రీ. శ. 1795 లో సిక్కుయాత్రికులకు గోసాయిలకు వివాదము జనింపనపుడు సిక్కులు 500 మంది సాధువులను వధించియుండిరి. క్రీ. శ. 1819 లో మరల పోట్లాటములు కలుగ నపుడచట కావలియుండిన సిపాయీలతోపాటు 430 మందికి ప్రాణములు పోయినవి. అంత భారతప్రభుత్వమువారు కఠినములగు నియమముల నేర్పరచి నాలుగు సంప్రదాయముల సాధువులు ఒకరి తరువాత నొకరు స్నానముచేయవలయునని పరిష్కారము చేసిరి. సర్కారువారి తీర్పు ప్రకారము మొదట సన్యాసులు, తరువాతి బైరాగులు, వారి యనంతర ముదాసీనులు, కట్టకడపట నిర్మలులు స్నానము చేయవలయును ప్రస్తుత మిటులే జరుగుచున్నది. ఉత్సవావసరములం దిప్పటికిని, పూర్వకాలపు ఖూనీలు జనుల తలపునకు వచ్చుచునేయుండును. ఈకాలమందట్టి రక్తపాతములగుట పూర్తిగ పోయినది కాని లక్షలకొలది మనుష్యు లొక్క పరిమితస్థలమున గూడుటచే జనసమ్మర్దమున జిక్కువడుట మూలముననో లేక కలరా లోనగు వ్యాధులకారణముననో ఇప్పటికిని కొన్ని ప్రాణములు పోవుచునే యుండును.

కుంభోత్సవము తరువాత నిచట నధికసంఖ్యాకులగు యాత్రికుల నాకర్షించునది వైశాఖియుత్సవము. ఇది ప్రతిసంవత్సరము వైశాఖమాసారంభమున సంపన్నమగుచుండును. దూరదూరదేశముల జనులు రాకపోయినను దగ్గర దగ్గర చుట్టుప్రక్కలనుండి వేనవేలుగ నాదినమున హిందువులు బ్రహ్మకుండస్నానార్థము మేళవించుచుందురు.

ఈ రెండు సమయములందే కాక పర్వదినములు, ఉత్తరాయణ దక్షిణాయనపుణ్యకాలములు, మేష మకరసంక్రాంతులు, సూర్యచంద్రగ్రహణావసరములు, వ్యతీపాతఅర్థోదయయోగకాలములు, వారుణీ, మహావారుణీ, ఆదివారమునందు వచ్చు సప్తమీతిథి మొదలగు విశిష్టకాలములందుగూడ యాత్రికులసంఖ్య యెక్కువగనే యుండును.

బ్రహ్మకుండమందే కాక యాత్రికు లీ నిమ్నలిఖితస్థానములందును స్నాన మొనరించి దానధర్మముల జేయుచుందురు.

1. గోఘట్టతీర్థము. ఇది బ్రహ్మకుండమునకు కొంచెము దక్షిణముగ నున్నది. అజ్ఞానవశమున నెవనికైన గోహత్యాపాతకము కలిగెనేని అత డిచట స్నానము జేయును. ఇచట నివసించు నొక భంగి (వీథుల నూడ్చు పాకీవాడు) గోహంతకుని నెత్తిపై చెప్పుతో గొట్టి యతనిని పాపవిముక్తునిగ జేయును.

2. కుశావర్త తీర్థము. ఇది గోఘట్టమునకు కొంచెము దక్షిణముగ నున్నది. ఇచట దత్తాత్రేయ మహర్షి తపము సలిపియుండెనని ప్రసిద్ధి. ఇచటి ఘట్టమును, దానిమీది భవనమును ఇండూరు మహారాజుచేత నిర్మింపబడినవి యాత్రికు లిచట పితరుల నుద్దేశించి పిండదానముల జేయుచుందురు. ఇచట స్నానమొనరించిన జన్మరాహిత్యమగు నని విశ్వాసము.

3. విష్ణుతీర్థము. ఇది కుశావర్త తీర్థమునకు దక్షిణముగ నున్నది. ఇచట మాన సింహుడు కట్టించిన ఘట్టము, శివాలయము గలవు. ఇచటి స్నానము విష్ణులోక ప్రాప్తికి సాధనము.

4. బిల్వపర్వతము. ఇది శివాలిక్ పర్వతము యొక్క అంతిమభాగము. లలితా, లేక శివధారా యని పిలువబడు పర్వతనిర్ఝరమునకు పశ్చిమ మందలి భాగమీ పేరున బరగుచున్నది. దీనిమీద బిల్వవృక్షము లమితముగ నున్నవి. ఈలలితాతీరమున బిల్వకేశ్వర మహాదేవుని యాలయ మున్నది. యాత్రికు లీనిర్ఝరిణీ స్నాన మాచరించి బిల్వకేశ్వరుని దర్శించుచుందురు.

5 గణేశతీర్థము. ఇది మాయాపురమునకు దగ్గరగ గంగకాలువకు ఉత్తరమందలి నిరంజనీసాధువుల ఆశ్రమ సమీపమున నున్నది. ఇదియొక స్నానఘట్టము.

6. నారాయణశిల—ఇది హరిద్వారము నుండి జ్వాలాపురమునకు బోవు రాజమార్గము ప్రక్క నున్నది. ఇచట పితృశ్రాద్ధములు కావింపబడును.

7. నీలపర్వతము—దీని శిఖరముమీద చండికా దేవి దేవాలయ ముండుటచే చండీపర్వత మనియు నిది పిలువబడుచుండును. ఇది హరిద్వారమున కెదురుగ దిన్నగ దక్షిణదిశను వ్యాపించియున్నది. గంగయొక్క అసలుధార ఈకొండ యడుగునుండి ప్రవహించుచుండును. ఈధారకు నీలధార యనియు నామాంతరము కలదు. శిఖరము మీది దేవి యాలయమును క్రీ. శ. 1880-వ సంవత్సరమున జమ్మూమహారాజగు సుచేతసింహుడు కట్టించి యుండెను. ఈ చండికాలయమునకు దగ్గరగ అంజనాదేవి గుడియున్నది. పర్వతము యొక్క అడుగుభాగమున గౌరీశంకర దేవాలయము కలదు. దీని క్రిందుగ దక్షిణముగా సుచేతసింహనిర్మిత మగు నీలేశ్వర ఆలయ మున్నది. దీనికి దక్షిణముగ నొక గుహాభ్యంతరమున నాగేశ్వర మహాదేవుని మూర్తి విరాజిల్లుచున్నది. ప్రవాహ మెక్కువగ నుండు గ్రీష్మవర్షాకాలములందు త్రాళ్ల వల్లకట్ల ద్వారా గంగను దాటియు, చలికాల మైనచో తాత్కాలికముగ నిర్మింపబడు వంతెనల మూలమున ప్రవాహముల నుత్తరించియు నావలిప్రక్కకేగి యాత్రికు లీనీలపర్వత సంబంధములైన స్థలముల నన్నింటిని దర్శించుచుందురు.

8. భీమగోడాతీర్థము—ఇది బ్రహ్మకుండమునకు ఉత్తరముగ బదరీనారాయణమునకుబోవు మార్గముమీద నున్నది. కొంతకాలము క్రిందటివరకు నిచట పర్వతము మీద గురియు వర్షమంతయుగూడి యొక మడుగుగ నేర్పడుచుండెడిది. ఎండకాలములో నెండిపోవుటయు సంభవించుచుండెను. కాని యిప్పు డిచట గచ్చుతో జలాశయమును నిర్మించి గంగాజల మందులోనికి ప్రవహించున ట్లేర్పాటు కావింపబడినది. యాత్రికు లిచట గూడ స్నానదానముల సలుపుచుందురు.

9. సప్తస్రోతతీర్థము—ఇది హరిద్వారమునకు దూర్పుగ మూడుమైళ్లదూరమున నున్నది. పట్టణసమీపమునకంటె నిచటి ప్రాకృతిక సౌందర్య మతి రమణీయమైనది. ఇచట గంగ ఏడుపాయలుగ జీలి యొక విస్తృతమైన మైదానము నాక్రమించి పారుచుండును. ఈ హేతువుచేతనే దీనికి సప్తస్రోత మను పేరు కలిగినది. ఏకాంతము నభిలషించువారి కిప్పటికి నిది వాసయోగ్యమైన స్థానము.

10. కనఖలతీర్థము. హరిద్వారమునకు రెండు మూడు మైళ్లదూరములో దక్షిణపశ్చిమముగ నున్నది. కాళిదాసువలన మేఘసందేశమునందు వర్ణింపబడిన దీన గరమే. దీనికి దగ్గర దగ్గరగ పతితపావనేశ్వర, దక్షేశ్వర, తిలభాండేశ్వర మహాదేవుల ఆలయము లున్నవి. కనఖలమునకు బడమట నొకమైలు దూరమున సతీకుండము గలదు. ఇదియే దక్షుడు యజ్ఞము గావించిన చోటు మహాదేవుని నాహ్వానింపని కారణమున సతి ఇచ్చోటనే శరీరత్యాగము జేసినది. సతీకుండమని పేరుకలుగుట కిదియే కారణము. దీనికి నాలుగువైపుల నిబిడు దట్టమైన యడవి ప్రబలియున్నది. దక్షేశ్వరాలయమును క్రీ. శ. 1810 సంవత్సరమున లంఢౌరా రాణియగు ధనకుమారి కట్టించెనని చెప్పుదురు.

సంస్కృతవిద్యాధ్యయనమునకు హరిద్వారమున మంచి ప్రచారము కలదు. కొన్ని ఆశ్రమములం దచట వసించు పండితు లగు సాధువులే విద్యార్థులకు విద్య గరపుచుందురు. మరికొన్ని యాశ్రమములందు వేతనని యుక్తులగు పండితులును గలరు. విద్య నభ్యసింపదలచు వారికి ఆయాస్థలములం దుచితముగ నన్నవస్త్రములు లభించుచుండును. ఈ పాఠశాలలన్నియు సామాన్యముగ నాయాస్థానాధిపతులగు మహంతుల అధికారమం దుండి వారి యిష్టానుసారమే నడుపబడుచుండును. ఇవిగాక ఆర్యసమాజమువారి పక్షమున గురుకులమహావిద్యాలయములును, సనాతనహిందువులపక్షమున ఋషికులమును స్థాపింపబడియున్నవి. ఈ సంస్థలయందు విద్యార్థులకు ప్రాచీనాధునికపద్ధతుల రెంటిని ననుసరించి విద్య యొసంగబడుచున్నది. వీనిలో గురుకులమునందు విద్యార్థులనుండి శుల్కమును గ్రహింతురు. మహావిద్యాలయము, ఋషికులములందు నిశ్శుల్కముగనే విద్యాదాన మొనరింపబడుచున్నది.

ముఖ్యముగ యాత్రికులకు పనికివచ్చు వస్తువుల వ్యాపారము దప్ప ఇచట వేరువిధమగు వర్తకము లేదు. దేవతాపూజావసరములం దుపయోగింపబడు నానాప్రకారము లగు పాత్రసామగ్రు లిట లభించును. హరిద్వారప్రాంతమున గంగాజలము మిగుల స్వచ్ఛముగ నుండుటచే నిచటనుండి భారతవర్షమందలి సమస్తభాగములకు గొనిపోబడుచుండును. ఈనీరు నింపుటకు గావలసిన యనేకప్రకారము లగు పాత్రము లిచట లభ్యము లగును. హిమాలయారణ్యప్రదేశములు వివిధమూలికలకు, నోషధులకు బ్రసిద్ధికెక్కి యున్నవి. వీనిలో జాలభాగము హరిద్వారమున నమ్మబడుచుండును. శిలాజిత్తు మొదలగు గైరికధాతువులు, ఊలివస్త్రములు, వ్యాఘ్రాదులగు అటవీమృగముల చర్మములు, చమరీవాలములు మున్నగువాని వ్యాపారమును నిచట విస్తారముగ గలదు.

[వే. సు]

బుద్ధిహీనులు

శ్రీ విక్రమదేవవర్మగారు

ఆయ మెన్నక వ్యయమును జేయువారు
ఋణముఁ జేసి నేలను గొన నెంచువారు
విత్తమును బొంద లోభుల వేడువారు
జూదమున సొమ్ము గడియింపఁ జూచువారుఁ
గుడవకయు నీయకయు సొమ్ముఁ గూర్చువారుఁ
గులటఁ బెండిలియై యాసఁ గొనెడువారు
మిసిమి గల బాలఁ బెండ్లియా ముసలివారుఁ
బైమెఱుంగును గనినంత భ్రమయువారు
నెమ్మి వెలయాలి పలుకుల నమ్మువారు
బలము గలిగియుఁ బనిమాని మెలఁగువారు
నలవిగానిదానిని జేయ వలచువారు
విగతకార్యంబులకొఱకు వగచువారు
స్వప్రతిభఁ జెప్పికొని తుష్టిపడెడువారుఁ
బరులదోషంబులనె యెంచి పలుకువారు
నితరజను లజ్ఞు లని నిశ్చయించువారుఁ
దామె విజ్ఞుల మని మదిఁ దలఁచువారు
ననియమాధ్వంబునఁ గడంగి యరుగువారు
నైహికసుఖంబె పురుషార్థ మనెడువారు
జగదధీశుండు లేడని చాటువారు
బుద్ధిహీనులు గాదురు సుమీ పుడమియందు.

'హిందూ' శబ్దమున కర్థమేమి?

లోకమున నే శబ్దమునకైనను నిర్వచనము చేయవచ్చును. కాని 'హిందూ' అనుపదమున కట్లుగాదు. అది ఎన్నియో హిందువుల తత్త్వాభిప్రాయములవలె అనిర్వచనీయము. కారణము ఈపదముయొక్క మూలము, వ్యాప్తి, ప్రయోగము మిగుల నస్పష్టములయి యుండుటయే.

'హిందూ' అను పేరు మన మెంచుకొన్నది కాదు. పరు లిచ్చినది. ముసలమానుల రాకకు పూర్వము ఈపేరు మనయందు దెచ్చుటను ఉన్నట్టు కానరాదు. ముసలమానులీ దేశమందు రాజ్యాభిషిక్తులై మనలను హిందువులని పిలచిన పిమ్మట నీపేరిట వాడుకకు వచ్చెను. ముసలమానులిచ్చటికి వచ్చినపిదప తమమతస్థులు కాని యీ దేశవాసులందరిని సమష్టిగ హిందువులని పిలచిరి. దానికి పూర్వము ఈ దేశమందలి అసంఖ్యాకజనస్తోమమునకు ఒకటే యొకసమష్టినామ మేదియు లేకుండెను. ముసలమానుల పారపత్య మధికమౌగ నున్నతరి యిప్పటివారందరికిని వారు సమానముగ శత్రువులుగ నుండినందున వీరందరు నొకజట్టుగా చేరి ఐక్యభావన పడసి యొక సమష్టినామము నందుటకు నావశ్యకత కలిగెను. అప్పుడు పరులు వీరికొసగిన 'హిందూ' అను పేరు వీరియందును ప్రచారమునకు వచ్చెను. దీని మొదలు ఈ దేశమున మతభేదములు, కులవ్యత్యాసములు, నాగరికతాంతరములు నధికముగ నుండినందున నొకే సంస్కృతిపరిస్థితియం దుంటున్నను వీరు తామందరు నొకటే యని తలపకనే యుండిరి. ఇది మన దేశచరిత్రవలన స్పష్టమగును. ఇప్పటికిని మనదేశపు పండితులకు హిందూ శబ్దార్థము సరిగ తెలియుటలేదు.

పదమూలము

పరులవలన మనకు లభించిన యీ 'హిందూ' అను పేరునకు మూల మెయ్యది? ఈ విషయమున కొన్నియో భిన్నాభిప్రాయములు కలవు. సింధునదిపేర నీపేరు మనకు కలిగియుండునని పలువు రూహింతురు. గురుదాసబెనర్జీ యభిప్రాయమే ఉదాహరణము: 'హిందూ' శబ్దము పరకల్పితము; సింధునదిపేర పుట్టియుండును. ఆనది పూర్వభాగమందు వసించు జనులను సంబోధింప మహమ్మదీయులు దీనిని వాడియుందురు. ఇది సరియని చెప్ప వీలులేదు. మహమ్మదు జననమునకు ముందునుండియు పారశీకులు, గ్రీకులు నీపదము నెరిగియుండిరి. మరియు ప్రాచీనకాలమునుండియు హిందువులు సింధునదీపశ్చిమప్రాంత్యమున వసించుచుండిరి, ఇప్పటికిని వసించుచున్నారు. ఋగ్వేదపు సప్తసింధుకూటములో కాబూల్ నదికూడ చేరియున్నది. ముసలమానులిప్పటికిని సింధునదీ, సింధుప్రాంత్యములను యథావత్తుగా నుచ్చరించుచున్నారే గాని హిందూనది, హిందూ ప్రాంత్యము అని చెప్పుటలేదు. అట్టితరి వారు హిందూ శబ్దమును సింధునదిపేర క్రొత్తగా కల్పించిరని చెప్పవీ లెటులు?

ఈపేరును ముసలమానులు రూఢికి దెచ్చిరే కాని కల్పింపలేదు. వారు దానిని పారశీకులనుండి నేర్చుకొనియుందురు. ప్రాచీనపారశీకులు మనదేశము ఆర్యులను సింధునదపేర 'హిందూ' అని పిలచిరనియు, గ్రీకు లీపదమును 'ఇండాయ్' అని మార్చికొనిరనియు పలువురు పండితులు చెప్పుచున్నారు. ఈ ఇండాయ్ అనుదాని నుండి యిప్పటి ఇండియా అను పదము పుట్టినది. ప్రాచీన పారశీకుల అవెస్తాగ్రంథమున 'హప్తహిందు' అనుపదము కానవచ్చుచున్నది. ఇది 'సప్తసింధు' అను వేదభాషకు పారశీకభాషారూపమని పండితుల యూహ. ఈ 'సప్తసింధు' అను పదమే మన హిందూనామమునకు మూలమని యీ పండితుల వాదము. ఋగ్వేదకాలమున నార్యులు సింధునదీతీరమున నుండిరి. ఋగ్వేదమున 'సప్తసింధు, సప్తసింధవః (బహువచనము)' అను పదములు కనబడుచున్నవి. పెక్కుచోట్ల ఈపదములు కేవలనదీవాచకములుగ

నున్నవి. ఒకచోటమాత్రము (ఋగ్వేదము viii 24-27) 'సప్తసింధవః' అను పదము ఒక దేశమును తెలుపుచున్నది. ఇది యేదేశమో నిశ్చయింప వీలులేదు. ఈ పదమున సూచకములుగ నున్న ఏడు నదులు పంజాబు నదులే యని నిర్ధరింపరాదు. ఒకవేళ అట్లుచెప్పినను ఈదేశము 'సప్త సింధు' అను వైదికనామమును వదలి చాలకాలము నుండియు పంచనద దేశమని పిలువబడుట యేలకో చెప్ప రాదు. పంజాబున కే హిందూగ్రంథమందును, ఒక చోటను ఈ 'సప్తసింధు' అను పేరు కానరాదు. మరియు హిందూగ్రంథవారాశియందు మరెచ్చటను 'సప్తసింధు' అను పేరుగల ప్రదేశము చెప్పబడియుండలేదు. వేద యుగ మయినతోడుతనే పుట్టిన మహాభారత కాలమున సింధుదేశమను ప్రత్యేకరాజ్య మూండెను. పంజాబు దేశము మ్లేచ్ఛభూమిగా కూడ నుండెను. ఇందువలన పంజాబు దేశము వేదభూమి యనుటకు వలనుపడదని యిటీవల కొందరు వాదింప నారంభించిరి. ఈరీతిగ వేదమందలి 'సింధు' అను పదము ఎల్లచోట్లను పంజాబు సింధు నదినే సంబోధించునని చెప్పుట కష్టము. మరియు పైచెప్పిన'సింధు'అనునది సింధునదియే యైనను సప్తసింధు అన సింధునదీతీరమందలి దేశమని చెప్పుట మరియు కష్టము. 'సింధు' అన సముద్రమని యొక అర్థము కలదు. మన పురాణములు సప్త సముద్రములను వివరించుచున్నవి. ఈ నమ్మకమే వేదకాలమందు నుండి యుండవచ్చును. కాని కొందరు పండితులు వేదకాలమువారికి సముద్ర మనునదియే తెలిసియుండలేదని చెప్పుచున్నారు. అది యెట్లులయిన నుండుగాక! పాశ్చాత్యులు మనకు ప్రసాదించిన 'హిందూ'నామము సింధునది పేరనే పుట్టినదని చెప్పుట సులభము కాదని మీదివర్ణనవలన తెలియు చున్నది.

కొందరు హిందూ, ఇండాయ్, ఇండియా అను పదములు 'సప్తసింధు' అనుపదమునుండికాక 'ఇందు' అనుపదమునుండి పుట్టినవని యూహించుచున్నారు. ఋగ్వేదమునందలి 'ఇందవః పిశరాన్యాః' అను వాక్యము నుండి యీపేరు నుద్ధరించుచున్నారు. కాని యీవాక్యమును వివరించుట కష్టము. ఈదేశమును ఇందుకుల రాజన్యులు మహాఖ్యాతితో పాలించి సామ్రాజ్యముల నేర్పరచినందున ఈపేరు కలిగియుండవచ్చునని మరి యొక యూహ. మరియు నీదేశము మన ప్రాచీనుల యభిప్రాయము ప్రకారము చంద్రమండలమున ప్రతి ఫలించి యుండేటివలెను రాళియాకువలెను కానవచ్చు చున్నందున దీని కిందువర్ష మను పేరు కలిగి తన్మూలమున పైపేర్లు వచ్చియుండుననియు నొక యూహ కలదు. ఈ యూహలకు తగిన యాధారము మనప్రాచీనగ్రంథములం దెచ్చటను కానరాదు. ఇందుదేశము, ఇందువర్షము అను పదములుకూడ దొరకుటలేదు

హిందూశబ్దమువమూలమును గురించి యిట్టిదే కృత్రిమమగు మరియొకయూహ మేరుతంత్రమను గ్రంథము నుండి శబ్దకల్పద్రుమమున నుదాహరింపబడియున్నది. హిందూశబ్దము 'హీనం, దూషయతి' అను రెండుపదముల నుండి పుట్టినదట. 'హిందూ' అన హీనమయినదానిని దోషముగ చూచువాడు అని యర్థమట. ఈయర్థ మతి కృత్రిమము, చాల నిర్జీవమైనది. మేరుతంత్రము ప్రాచీన గ్రంథము కాదు.

పర్యాయనామము

హిందూశబ్దము పరకీయ మగుటచే దానికి పవిత్ర మగు సంస్కృతభాషయందు మరేదైన పర్యాయనామము కల్పింప నిటీవల యేబదిసంవత్సరములనుండి ప్రయత్నము జరగినది. కాని యీప్రయత్నము స్వాభిమానముచే నతికృత్రిమముగ నడచినది. మన చరిత్రారంభమునుండియు మన మెన్నియో పరకీయవస్తువులను సంగ్రహించి యున్నాము. దాని నొప్పుకొనుటవలన మనకువచ్చిన నష్ట మేమియు లేదు. పరకులమువారు పరదేశీయు లెందరో ఇచటచేరి, మనశిష్యులై కాలక్రమముగ హిందూసంతతిగ మారిరి. ఇట్లుండ హిందూశబ్దము పరకీయ మైనంతమాత్రమున దాని ననాదరించనేల? ఈ పదము నిపుడు వదలిన చో మనకు గతిలేదు. దీనికి సరియగు పర్యాయశబ్దమే లేదు. దీనికి పర్యాయములుగ నిటీవల కల్పితములగు పదము లను పరిశీలించుచో నిది తెల్లమగును.

వేదకర్తలగు మన ప్రాచీనులు తమ్ము ఆర్యులనియు, ఇతరులను దాసులు, మ్లేచ్ఛులు, దస్యులు, శూద్రులు అనియు సంబోధించిరి. మనవారికి సంస్కృతమున నుండ దగినది యిందొక పేరు తక్క మరిలేదు. కనుకనే అనేకులు 'హిందూ' అను పేరునకు మారుగ 'ఆర్య' అను పేరును రూఢికి తే ప్రయాసపడుచున్నారు. ఇది సాధ్యము కాని పని. మన శాస్త్రములదృష్టిని వర్ణత్రయము వారు మాత్రము ఆర్యులు. ఇప్పుడు శుద్ధక్షత్రియులు, శుద్ధ వైశ్యులు ఖిల మయి యున్నారని ప్రతీతి యున్నందున ఆర్యులన బ్రాహ్మణులు మాత్రమే అని యర్థమగును. మరియు ద్రావిడు లీవిభాగమున చేరరు. మన హిందూమత ధర్మ తత్త్వశాస్త్రములను గాఢ బ్రాహ్మణులకంటెను శ్రద్ధా గర్వములతో పరిపాలించుచున్న ద్రావిడ బ్రాహ్మణులు కూడ అనార్యులుగ నున్నారు. ఇదికాక పురాణములంగు 'ఆర్య' అనుదానికి 'మ్లేచ్ఛ' అనునది విపరీతపదము. ఈ మ్లేచ్ఛకూటమునకు పురాణములు ద్రావిడాంధ్రులను, తండ్రి శాపమునకు గురియయిన యదువు, తుర్వసు మొదలగువారి సంతతివారిని చేర్చుచున్నవి. ఇట్లగుచో సాక్షాత్తు శ్రీకృష్ణుడును, యాదవకులమువారును, సుభద్రాసంబంధమున పాండవసంతతివారును కూడ మ్లేచ్ఛులగుదురు. కాని వీరిలో నెవరినికూడ 'హిందూ' కూటమునుండి విడదీయ వీలులేదు. ఇప్పుడు వీరినందరిని ఆర్యులని పిలువవలయు నన్న ఆర్యశబ్దమున కనాదినుండియు వచ్చిన రూఢ్యర్థము కొన్నూరు మార్చవలసివచ్చును. ఇట్టి యింద్రజాలము సులభమా ?

ఇదంతయును మన దేశపు స్థితి. ఇటీవల పాశ్చాత్యులుకూడ ఈ 'ఆర్య' అనుపదమును వివిధార్థముల వాడియున్నారు. పాశ్చాత్యులు సంస్కృతము నభ్యసింప మొదలిడినప్పుడు సంస్కృతము, పారశీకము, గ్రీకు, ల్యాటిన్, ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మన్, రష్యన్ మొదలగు భాషలు సోదరభాషలని స్పష్టమాయెను. ఇవి సోదరభాషలగుచో వీటి కొక మాతృభాష యుండవలయును. మరియు నట్టి మాతృభాష వాడు మాతృకులమొకటి యుండవలయును. మాక్సుముల్లరు ఈ మాతృభాషను ఆర్యభాష యనియు, దాని వాడువారిని ఆర్యులని యనెను. ఈకారణముచే పైభాషల వాడువారి నందరిని ప్రాజ్ఞులు ఆర్యకులమువారని యనిరి. జనకుల మన ఒకేవిధమగు దేహరచన రక్తగుణములను కలవారని యర్థము. తెల్లని యైరోపీయులు ఆర్యకులమున తమకు సమానముగ నల్లని పారశీకులను, హిందువులను చేరినవారని యొప్పుకొనుట కష్టము. ఇందువలన కొందరు పండితులు ఏషియాఖండపు ఆర్యులు ఆర్యభాష వాడువారుమాత్రమె యైయున్నారనియు, ఐరోపీయులు ఆర్యభాషావాదకులు, ఆర్యకులసంభూతులు నయి యున్నారనియు వాదింప నారంభించిరి. కాని కొంత కాలమునకే ఐరోపీయులయందును పెక్కుకులప్రభేదము లున్నవనియు, కులమునకు, భాషకు నెట్టి సాక్షాత్సంబంధమును లేదనియు తెలియనచ్చెను. అప్పుడార్య (ఏకులమువారైనను) లన ఆర్యభాషల వాడువారను నర్థము పుట్టెను. ఇట్లు 'ఆర్య' అనుపదముయొక్క అర్థము మనయందు, పాశ్చాత్యప్రపంచమందును మిక్కిలి చిక్కుగా నున్నది. ఇవి మొదలగు కారణములవలన 'హిందూ' అనుదానికి 'ఆర్య' యను పదమును పర్యాయముగా గొనుట అసాధ్యము.

'హిందూ' అన హిందూమతావలంబులని పలువురు తలంతురు. హిందూమతమునకు సంస్కృతమున పేరిడి తన్మూలముగ హిందూశబ్దమునకు పర్యాయనామములను కల్పింప ననేకులు ప్రయత్నించియున్నారు. ఇవన్నియు నిష్ఫలములు. ఈ క్రొత్త పదములకు హిందూశబ్దమునకు గల వ్యాప్తియు, అర్థపుష్టియు, రూఢియు లభింపలేదు. సార్వత్రికముగ వాడుకకు మనదేశమునందును, ఇతరదేశములందును వచ్చుట చాలా అరుదు. హిందూశబ్దము కేవలమతవాచకమే కాదు. హిందూమతమును వైదికధర్మమని పిలువ నొప్పుకొన్నను హిందువులను వైదికులని పిలువవలయునన్న మన మనసు వెనుకాడును. ఈ క్రొత్త పేర్లను పరిశీలించిన నిది తెలియగలదు.

హిందూమతమును వైదికధర్మమని పిలువవలయునని కొందరి కోరిక. ఈమతమునకు వేదమే శిరము

గను, మూలముగను ఉండుటవల్లను, దీనియందలి అంతః ప్రభేదములవారు వేదప్రాధాన్యమొకదానియందు మాత్రమే ఒకటిగ నున్నందునను ఈపేరు సర్వోత్కృష్టమని వీరి వాదము. కాని హిందువులందు వైదికులను లౌకికులు కాని ఆచారశీలు లను నర్థము ఇప్పుడు పుట్టినది. ఐతిహాసికముగ చూచిన మనము ప్రథమమున వైదికులుగ నారంభించినను వెంటనే మనయం దొకశాఖవారు ఔపనిషదికు లయిరి. తొలుత వైదికమతము నామానశేషమై తత్స్థానమున పౌరాణికమతము, వేదాంతమతము, స్మార్తధర్మము నుత్పన్నము లాయెను. ఈ మతము లన్నియు నిమిడిన ఒక సముష్టిపదము మనకు కావలసియున్నది కానిచో వేదమును తిరస్కరించు జైన బౌద్ధచార్వాకాదులను కూడ హిందూకూటమున చేర్పవలసి వచ్చును. ఇందువలన పైప్రభేదముల నన్నిటి నొప్పి, వాటి సముష్టిని సూచింపజాలు పదము హిందూధర్మ మనుదానికి వైదికధర్మమును నొక ప్రభేదపు పే రెన్నటికిని పర్యాయము కానేరదు.

కొందరు హిందూధర్మమును బ్రహ్మధర్మము బ్రాహ్మణధర్మమని పిలుచుట కలదు. హిందూధర్మమునకు బ్రాహ్మణులు యజమానులు; బ్రహ్మోపాసన ముఖ్యాభిప్రాయము. బ్రాహ్మణధర్మమన బ్రాహ్మణుల ధర్మమని యర్థముకాదు. బహువ్రీహ్యర్థమున బ్రాహ్మణధర్మ మన బ్రాహ్మణులు ప్రధానముగా గల ధర్మమని యర్థము చేసికొనవలయును. ఇప్పటికి నీ పేర్లు సరికావు. హిందూధర్మమున బ్రహ్మధర్మము అగ్రస్థానమం దున్నను దానియం దనేకములు ఇతరధర్మములు చేరియున్నవి. ఈ యంశమును వెలువరచు పే రుండవలదా? బ్రాహ్మణప్రాధాన్యమును బౌద్ధజైనలింగాయతాదులు ఒప్పుకొనరు. ఇప్పుడు రాజకీయముగ నితరులును దీనిని ప్రతిఘటింతురు. ఈ కారణమున బ్రాహ్మణధర్మ మనుపేరు కూడ హిందూధర్మమంత వ్యాప్తి నందలేదు. మానియర్ విల్లియమ్సు పండితుడు వైదికధర్మమును బ్రాహ్మణధర్మమనియు, అది పౌరాణికధర్మముగ అనంతముగ పెరిగిన పిదప దానికి హిందూధర్మమనియు పేరును సూచించియున్నాడు.

కొందరు మన మతమును మోక్షధర్మమని పిలువ నపేక్షింతురు. మోక్షమన పరలోకమని యర్థమగుచో నాస్తికులను వదలి యందరను మోక్షధర్మమువా రనవలసి వచ్చును. కాని మనవారు స్వర్గాది కామలోకములకంటె నుత్తమము, నిత్యమునగు బ్రహ్మానందప్రాప్తి స్థానము మోక్షమందురు. ఇట్టి మోక్షభావన పరదేశములందును పరమతము లందును లేదనియే చెప్పవచ్చును. ఇట్లు మరెవరి చేతికి నందని మన సిద్ధులకు శిరోరత్నమనదగు నీమోక్షాభిప్రాయనామమును మన పేరుకు మూలముగ నంగీకరింపరా దేల? అట్లయిన సాలగ్రామపూజకు లనియు మనము పిలుచుకొనవచ్చును. మోక్షాభిప్రాయము మనయం దొకేజాతిగ లేదు. సాంఖ్యుల మోక్షమునకు, నైయాయికుల మోక్షమునకు, వేదాంతుల మోక్షమునకును సంబంధమే మున్న. వేదాంతులందును మోక్షము, నిర్వికల్పసమాధి, నిత్యవిభూతి, వైకుంఠము, కైలాసము, బ్రహ్మలోకము, బృందావనము నను వివిధరూపముల వర్ణింపబడియున్నది. ఈ గహనమగు మోక్షాభిప్రాయము చాలమంది ఆదరణ నలంకరించలేదు. క్షుద్రదేవతలను పూజించు పండాలుని, అసంప్రజ్ఞాతసమాధియం దున్న పరమహంసుని సమానముగ మోక్షధర్మి యనుట యుక్తము కాదు.

ఇట్లే హిందూ ధర్మమునకు వర్ణాశ్రమధర్మమను పేరుకూడ సమర్పకము కాజాలదు. వర్ణాశ్రమధర్మము మన దేశమందు కాక మరెందును లేదనుట సత్యము. మన సంఘమును లోకమునందలి యితరసంఘములనుండి వేర్పరుప జాలు సంస్థయు నిదియే అని చెప్పవచ్చును. అయినను హిందువుల నందరిని వర్ణాశ్రమి యని పిలువరాదు. జైన బౌద్ధలింగాయతసిక్కుమతములు, భక్తిమతములును ఈ వర్ణాశ్రమధర్మము నడప బుట్టినవి. ఆశ్రమవ్యవస్థయు నిటీవల ఖిలమయినది. శాస్త్రమున వ్రాసియుండు ప్రకారమిది యెప్పుడును మనయందుండెనని చెప్ప సాధ్యము లేదు. శాస్త్రమందలి వర్ణధర్మమునకు ఇప్పుడు ప్రచారమున నున్న జాతిధర్మమునకును సంబంధమే లేదు. సంస్కర్తలు కాక వర్ణాశ్రమధర్మము నొప్పువారు

పశ్చాత్యులని రూఢితుం దర్శమేర్పడినది. కాన నీపేరు 'హిందూ' అను దానికి పర్యాయము కాజాలదు.

మరికొందరు హిందూధర్మమును ఆర్షధర్మము, ఋషిప్రణీతధర్మము అని పిలువ నారంభించిరి. వేదములు, ఇతిహాసములు, పురాణములు, ధర్మశాస్త్రములు అన్నియును ఋషులచేత ప్రచారమున నుండుట సత్యమే. కాని భక్తిమతము తలయెత్తిన పిదప పుట్టిన అనంతసంఖ్యాకులు భక్తులు, మతసిద్ధులు, గ్రంథకారులు ఋషికులమువారు కారు. నాభాజీయును, మహీపతియు వీరిలో ననేకులు శుకనారదాదిఋషుల యవతారమని యీ రెండుశాఖలవారికి సంబంధమును కల్పించినను దక్షిణదేశము ఆళ్వారులు, ఆచార్యులు అరువదిమువ్వురు శివభక్తులు ఋషుల యవతారము కాదు. వీరే హిందూమతము నగమునకు ప్రణేతలు. జైనబౌద్ధలింగాయతాదులు ఋషిప్రణీతములు కావు. అను మొదలగు కారణములచే నీపేరు సమర్పకము కాజాలదు.

ఇన్నిటికన్నను సనాతనధర్మమను పేరు ఇపుడు విశేషముగ ప్రసిద్ధికి వచ్చుచున్నది. ఈపేరు మన ప్రాచీనగ్రంథములం దెచ్చటను కానవచ్చుట లేదు. ఇప్పటి రూఢియందును ఈపేరు జైన బౌద్ధ శిఖ ఆర్య ధర్మాదుల కన్వయించుట లేదు. కాని వా రందరును హిందూకూటమునకు చేరదగినవారు.

ఇక కొందరు హిందూధర్మమునకు భారతధర్మమనియు, హిందువులకు భారతులు, భారతేయులు, భారతీయులు అనియును పేరిడ నుపక్రమించిరి. ఇటీవల కొన్ని సంవత్సరములనుండియు మనదేశమున భారతధర్మమహామండలమను నొకసంస్థ కలదు. ఈ మండలి వారు 'హిందూ' అనుదానికి భారతమనుదానిని పర్యాయముగ చేయదలంచిరి. ఇండియాదేశమునకు భరతఖండము, భారతభూమి, భారతదేశము అనుపేరులు చిరకాలము నుండియుండినట్లు తెలియవచ్చుచున్నది. సంకల్పమంత్రమున నీపేరు కానవచ్చును. విష్ణుపురాణమున స్పష్టముగ నిర్వచింపబడియున్నది. ఈదేశమున కీపేరు వచ్చినందుకు కారణము మాత్రము వివిధముగ నూహింపబడి యున్నది. భరతచక్రవర్తి కారణముగ నీపేరు వచ్చినదని కొన్నిచోట్ల చెప్పబడియున్నది. కాని దీనిని వేర్వేరు మువ్వురు భరతులను—శకుంతలాసుతుడు భరతుడు, ఋషభదేవపుత్రుడు భరతుడు, ప్రియవ్రతసుతు డగు నగ్నీధ్రుని పుత్రుడు భరతుడు—వీరిని గురించి చెప్పబడి యున్నది. ఈపేరుయొక్క వ్యుత్పత్తికి మరియు కొన్ని యూహలున్నవి. మనచరిత్ర నారంభించదగిన ఋగ్వేదమున భారతు లనువారు ప్రసిద్ధులుగ నున్నారు. వారి ప్రభువు సుదాసుడు చక్రవర్తిగా నుండెనని చెప్పబడియున్నది. మునుపు పాండవులు భారతులని ప్రసిద్ధులుగ నుండిరి. ఇడిగో దేశమంతయును యుధిష్ఠిరుడు పాలించుచుండెనని మనవారి భావన. పాండవుల భరతకులము, సుదాసుని భరతకులము నొక్కటే యయిన నయియుండవచ్చు. ఇపుడు మన ఇతిహాసములకు భారతులే ముఖ్యకర్తలయి యీదేశ మంతయును సామ్రాజ్యముగ పాలించినందున నీదేశమునకు భారతదేశమని పేరు ప్రసిద్ధమయి యుండవచ్చును. విష్ణుపురాణము దీనినే తెలుపుచున్నది. భగవద్గీతయందు జిజ్ఞాసువు మరిమరి భారతుడని సంబోధింప బడియున్నాడు. గీత వేదమువలె కొందరికి మాత్రమే ఉపదేశముకాదు. కాని ఉపదేశమునకు జాతి పాపకులముల అడ్డేమియు లేకయే సమస్తభారతప్రజకును ప్రసాదింపబడియున్నది. ఈదృష్టితో భారతుడన గీతోపదిష్టుడని యర్థమగును. భారతశబ్దము తొలుత యెట్లు పుట్టియున్నను విష్ణుపురాణకాలమునుండియు దేశవాచిగానే యున్నందున దానిని ఇండియా అను దానికి పర్యాయముగ నంగీకరించుట యుక్తము. ఇండియాదేశమున హిందువులు మాత్రమే ఉండలేదు. కాన భారతశబ్దమున హిందువులును మనదేశమందలి ముసలమానక్రైస్తవులును సమానముగ నిర్వచింపబడుచున్నారు.

అర్థవ్యాప్తి

ఇంతవరకు సాగిన విమర్శవలన హిందూ అను పేరు పరకీయమైనను ప్రకృతి మాపదమును వదలి మరే పదము నుంచుకొన వీలులేదని తెల్లమయినది. కాని యీహిందూ పదము యొక్క అర్థవ్యాప్తి యెంత? ఇది

దేశవాచకమా? జనకులవాచకమా? జనాంగవాచకమా? భాషావాచకమా? మతవాచకమా? సంస్కృతివాచకమా? రాష్ట్రవాచకమా? హిందూకూటమున నెవ రెవరు చేరుదురు? హిందు వనిపించుకొనవలయునో యుండవలసిన గుణము లెవ్వి? హిందువునకు లక్షణము లేవి? ఇత్యాద్యంశముల నింక విమర్శింపవలయును. మనదేశమందును బయటను ఈ హిందూపదము కొన్ని వేళల సంకుచితార్థమందును, కొన్నివేళల విస్తృతార్థమందును వాడుదురు. అరబ్బి మొదలగు ముసలమాన దేశములందు ఇండియాదేశము వా రందరిని, ఇచటి ముసలమానులను కూడ హిందువులని పిలుతురు. వీరియం దీపదము దేశవాచకమై భారతమనుదానికి పర్యాయముగ నున్నది. కాని యీ యర్థము లోకసమ్మతము కాదు. మనదేశమువా రందరికిని ఇతరులు ఇండియనులని పేరిడిరి. కాని అమెరికాసంయుక్తరాజ్యమునందు అచ్చటి ప్రాచీనవాసులకు ఎర్ర- ఇండియను లని పేరున్నందున ఇచ్చటినుండి యటకు బోవు భారతీయులకు మరియొక పేరు పెట్టవలసివచ్చెను. ఆదేశమున కొన్ని సమయములందు జపానువారు, చీనావారు, భారతీయులు మొదలగు సకల-ఏష్యాదేశము వారిని 'హిందూ' అను పేర బిలుచుట కలదు. కాని భారతీయులందరిని, ఇచ్చటి హిందూ ముసలమాన క్రీస్తాదుల నందరిని హిందువులని పిలుచుట సార్వత్రికరూఢి యయినది. ఈ అర్థము లోకసమ్మతము కాదు. అరబ్బీలు హిందువు లన సేవకులని కూడ నర్థముంచుకొని యున్నారు.

మనదేశమున కొన్నివేళల హిందూకూటమున జైనులను, బౌద్ధులను చేర్చుట లేదు సిక్కులు, బ్రహ్మసమాజమువారు, ఆర్యసమాజమువారుకూడ తాము హిందువులు కారనియే చెప్పుకొందురు. కాని అందరు వారిని హిందువులనియే భావింతురు. ఐతిహాసికముగను, వ్యావహారికముగను, సాత్త్వికముగను జైనబౌద్ధులు హిందువులలో నొకశాఖవా రగుదురు. కాని ఈవిచారము సరిగ తెలియనికాలమున యూరోపియనులు వీరిని హిందువులకంటె వేరని తప్పభిప్రాయమును పడవేసిరి. ఈయూరోపభావనయే ఇప్పటికిని ఈ జాతిపండితులయందు కానవచ్చుచున్నది. ఇతరులభావన వేరు. అబుల్ ఫజల్ బౌద్ధులు హిందువులలో నొకశాఖవారని నిరూపించి యున్నాడు. ఇటీవల 1927 సం. మొదలు కాశియందు స్థాపితమగు హిందూమహాసభవారు జైనబౌద్ధులను హిందువులని తమకూటమునకు చేర్చుకొనియున్నారు. జైనబౌద్ధులుకూడ దీని నంగీకరించి యీసభయందు పాల్గొన్నారు. ఈమహాసభవారు గుర్తించుకొన్న హిందూశబ్దార్థమేమన హిందువులన ఎవరెవరు హిందువులని పిలుచుకొనుచున్నారో లేక భారతీయమూలమునుండి పుట్టిన యేమతమునైన నెవరవలంబించుచున్నారో, వారని యర్థము. దీనియందు సనాతనీయులు, ఆర్యసమాజమువారు, జైనులు, సిక్కులు, బౌద్ధులు, బ్రహ్మసమాజమువారు మొదలగువారు చేరియున్నారు.

వీరికితోడు అగ్న్యారాధకు లగు పారసీకులను సైతము హిందూకూటమున చేర్చవలయునని కొందరు. ఈ పారసీకు లార్యసంతతివారు. వీరిభాషయు ఋగ్వేదభాషయు ఏకోదరభాషలు. ఋగ్వేదము యొక్క మతసంస్కృతులకును, వీరి మతధర్మసంస్కృతులకును మిక్కిలి సమీపమగు దాయాదసంబంధము కలదు. వీ రిప్పటికిని మన వైదికులవలెనే అగ్న్యారాధకులు, సూర్యోపాసకులును. భారతకాలమునుండియు వీరికిని మనకును అవిచ్ఛిన్నమగు నైతిహాసికసంబంధము కలదు. మహాభారతమున పారశీకపురోహితులు మఘబ్రాహ్మణులని పిలువబడియున్నారు. మరియు శ్రీకృష్ణపుత్రుడు సాంబుడు తనకుష్ఠరోగము బాపుకొన సూర్యప్రతిష్ఠ చేయ నుద్దేశించి మనదేశము బ్రాహ్మణుల కాయాగము తెలియనందున మఘబ్రాహ్మణుల సహాయమున మూలస్థానము (ముల్తాను)న సూర్యదేవాలయమును ప్రతిష్ఠించెనట. మనము మనవేదమును అపౌరుషేయమగు అనూచానశబ్దపరంపర యని నమ్మినట్లే పారశీకులును తమగ్రంథమును నమ్ముదురు. వారిలో మనవలె ఉపనయనము, యజ్ఞోపవీతమూంజీబంధనములు నున్నవి. వీరి యాచారము లన్నియు హిందువుల ఆచారములే. వీరిలో ఆచారశీలురు కొళాయినీరుకూడ త్రాగుటలేదు. మనదేశమందు చేరినపిదప దీనినే మాతృదేశముగ [illegible]

గుజరాతిని మాతృభావనగ చేకొనిరి. శీలమందును గుణసంపదను హిందువులనే పోలుదురు. వీరి పరమగురువగు జరతుష్ట్రుడును మన 28వ వ్యాసుడగు జరత్కారుడును ఒకటేయని కూడ కొందర యూహ. బ్రిటిషువారు ప్రయత్నపూర్వకముగ వీరిని వేర్పరచి ప్రత్యేక ధర్మమును కల్పించి పారశీకులు హిందువులకారని సంకేతము చేయబడిన వీరిపాటికి హిందూప్రాకారమునందే పరిగణింపబడుచుందురు. ఈపైకారణములచేతను వీరిని హిందూకూటమునందే చేర్చుటయుక్తము.

మరికొందరు 'హిందూ' అనుదానిని 'భారతీ' అనుదానికి పర్యాయముగ చేయవలతురు. ఈయర్థము ప్రకారము క్రైస్త హిందువులు, ముసలమాన హిందువులు, బౌద్ధహిందువులు, సనాతనీయహిందువులు, శైవహిందువులు అను మొదలయిన హిందూకూటమున సకల భారతీయులు నచేరుదురు. కాని యీయర్థము నూతనము కాదని ముందే తెలిపియున్నాను.

(౧౯౨౯ డిసంబరు జయకర్నాటక సంచికనుండి)

కరస్పర్శ

శ్రీ శివశంకరశాస్త్రిగారు (సాహితీసమితి)

తన్మయతతోడ నర్ధరాత్రమ్ము వరకు
నవవినోదకథాపఠనమ్మునందు
అలసి, కారాగృహమ్ములో నరుగుమీద
నేత్రములు మూతపడు మంత నిద్రపోతి.

అట్టి గాఢసుషుప్తికి నంతరాయ
మొదవ నాకస్మికమ్ముగా నులికిపడితి.
అప్రయత్నమ్ముగా మదీయాక్షియుగళి
తెరవుబడి పార్శ్వభూమిని దృష్టి ప్రాలె.

స్వాపమున తద్విశద్ధికాంచలమునుండి
కార్యపీపతనోన్ముఖకాయ మల్ల
నల్లన మనోజ్ఞశీతలహస్త మంటు
కారణమ్మున మెలకువ కలిగె నపుడు.

లేచి కూర్చుంటి కానరాలేదు నాకు
చేతనాకార మేదియు శీతభాను
కరవితానసముజ్జ్వలకళ్యయందు:
తాళబద్ధ మయోమయద్వారసీమ.

కాని భ్రంశోన్ముఖం బైన మేని కపుడు
ఘాతము ఘటిల్లనీయక కరుణతోడ
నాకు మెలకువ దెచ్చిన యా కరాబ్జ
మంజులాకృతి నిల్చె నా మానసమున.

కంకణ విభూషితం బైన కరసరోజ
మంగనారత్నసంబంధి యనుట తోచె.
అవల యోజనలో తడిజ్జవముతోడ
పత్ని కర మని జన్మించె ప్రత్యభిజ్ఞ!
అరిగె నా సాధ్వి స్థూలదేహమ్ము విడిచి
సప్తవర్షమ్ములకు మున్ను స్వర్గమునకు.
అవ్యయం బైన యాయమ దివ్యమూర్తి
నన్ను గాపాడుచున్న దీనాడు కూడ!

కాశీవిశ్వవిద్యాలయము

బాలకవి కూరపాటి వేంకటరత్నంగారు

హిందూ దేశమునందు ప్రస్తుతమున్న సమస్త విశ్వవిద్యాలయములలో నగ్రస్థానము నలంకరించియున్న దీ విశ్వవిద్యాలయమే యను విషయము జగద్విదితమైన వృత్తాంతము. మఱియు నానామానవ శ్రేష్ఠులు దీనిని విశేషముగా గౌరవించుటకు గారణ మొండు గలదు. మన దేశమునం దిదితక్క వేఱుదేశీయవిశ్వవిద్యాలయం బొండు గానరాదు. ఇట్టి యద్వితీయవిశ్వవిద్యాలయమునకు దనజీవితమెల్ల ధారవోసిన మహనీయుడు శ్రీ పండిత మదనమోహనమాలవ్యులు! తొలుదొల్త ఈ విశ్వవిద్యాలయము శిథిలగృహంబులలో నుండెడిది. అట్టిది నేడు పదునాల్గువందల యెకరముల విస్తీర్ణము గలిగిన భూమిలో, నితరులతో లేశమాత్రమును సంబంధములేక, పూర్వకాలపు గురుకులాశ్రమపద్ధతుల ననుసరించి కట్టబడిన శిలాశాలలతో, విద్యార్థినిలయములతో, గాఢాంధకారబంధురములైన రాత్రులయందును విద్యుద్దీపకాంతులచే బట్టపగలుగ నుండు బాటలతో నొప్పుచు, నిరంతరము వీక్షింపవచ్చు యాత్రికబృందము సంతసింప, కాశీపట్టణమునకు క్రోశద్వయమాత్రదూరమున, నిర్మింపబడి యొక నూతననగరమువలె నలరారుచున్నది. విశ్వవిద్యాలయ మిట్టి యున్నతదశ నొందుటకు హేతువు శ్రీ మదనమోహన మాలవ్యుల యపూర్వసేవయే!

ఈ విశ్వవిద్యాలయపుత్రికను పండితులు ద్విగుణీకృతానురాగముతో పెంచి పెద్దజేసిరి. ఇందులకు మదనమోహనుని వాక్యమే సాక్షి. "పికెటింగు" చేయుచో నిమ్మహనీయుని సహితము స్వచ్ఛందసేవాదళ సైనికులు సౌధాంతఃప్రదేశమునకు బోనీయనిచో, మదనమోహనుడు చిఱునగవుతో "నేను కని, పెంచి, పెద్దచేసిన నా ముద్దుకూతును జూడనేటికి నేను మీ యనుజ్ఞ గైకొనవలెనా? నేను నా యనుంగుతనూజాతపై దయాద్వారముల మూయజాలను" అని పలికెను. ఈ వాక్యమె మహనీయునకు విశ్వవిద్యాలయతనూజాతపైగల యనురాగమును విస్పష్టము చేయదా?

ఈ విశ్వవిద్యాలయమును గట్టుటకై మదనమోహనుడు, నానాసంస్థానములకేగి సమస్తమహారాజుల సందర్శించి, కోటిరూప్యము లార్జించి, యావిత్తముతో పదునాల్గువందల యెకరముల భూప్రదేశమును, గంగానదీతీరమున గాశీపట్టణమునకు క్రోశద్వయదూరములో గొని, చుట్టును ప్రాకారము నేర్పఱచి యందు బ్రహ్మాండమైన సౌధరాజముల నిర్మించెను. విశ్వవిద్యాలయమునందు మూడువేలమంది విద్యార్థులు నివసించుటకు దగినవిద్యార్థినివాసమందిరముల గట్టించెను. ఒక్కొక్క గది ప్రత్యేకముగ నొక్కొక్క విద్యార్థికీయబడును. ఇట్టివి మూడువేలగదులు గలిగిన భవనము లారున్నను, సంయుక్తపరగణాలనుండి యంతగా విద్యార్థులు రాకపోయినను, ఆంధ్ర, తమిళ, కేరళ, కన్నడ, ఘూర్జర, మహారాష్ట్ర, వంగ, కళింగ మున్నగు నానారాష్ట్రముల నుండియు వేనవేలు విద్యార్థు లరుదెంచుచుండుటచే మఱికొన్ని విద్యార్థినిలయములు నిర్మింపబడుచుండెను. విద్యార్థులును, గురువులును విశ్వవిద్యాలయములోనే నివసింపవలెను. ప్రేక్షకులకు దక్క విశ్వవిద్యాలయభూములలో నన్యు లడుగిడరాదు. విశ్వవిద్యాలయవాసు లెవ్వరును పట్టణమున కెందులకును బోనవసరములేదు. వారికి గలయవి యెల్ల విశ్వవిద్యాలయమునందే లభించును. మఱియు నీ గురుకులవిద్యానికేతనమున నెందరో త్యాగశీలు రుపాధ్యాయులుగా నుండిరి. ఇందులో "గాంధి, రాణి, ధ్రువ, డే, కింగు" మున్నగు మహనీయులు విదేశవిశ్వవిద్యాలయాధిపతులచే నెంతయు గొనియాడబడిన వారు. వీరిలో ననేకులు గణిత, రసాయన, పదార్థవిజ్ఞానశాస్త్రములలో నింతవఱకెవ్వరును గనివిని యెఱుగని యనేకములు కనిపెట్టిరి. వీరిలో ప్రస్తుతవిశ్వవిద్యాలయాధిపతియైన "ధ్రువ" గారు చేయు

రూకలు విశ్వవిద్యాలయమునకు ఉచితముగ నిచ్చివేయుచున్న మహాదానశీలుడు. మఱియు 'డే' యను నొక వంగరాష్ట్రగణితశాస్త్రజ్ఞుడు, తనయాస్తి సర్వమీ దేశీయ విశ్వవిద్యాలయమునకొసంగి యందే నివసించుచు, నెలకు పదిరూకలు మాత్రము ఉదరపోషణార్థమై తీసికొనుచున్న విశ్వదాత. అహా! రత్నఖనియైన యీ భారతభూమి యందు భాగ్యశీలురకును, దాతలకును లోటుగల్గునా?

మఱియు నీ విశ్వవిద్యాలయమున ఆయుర్వేద కళాశాలయు, సంస్కృతకళాశాలయు గలవు. వ్యవసాయకళాశాలను నిర్మించుచున్నారు. ఉన్నతవిద్యలన్నియును గలవు. మఱియు ప్రత్యేకముగ నింక సమస్త వస్తు నిర్మాణశాస్త్రము (Industrial Chemistry) బోధింపబడును. విద్యార్థులకువలయు దంతచూర్ణములు, సబ్బులు, మస్తకతైలములు, పరిశుద్ధ నారికేళతైలములు, సిరా-మున్నగునవన్నియు నీశాఖవారే సిద్ధమొనరింతురు. ఎల్లరీవస్తువులనే కొనెదరు.

ఈ విశ్వవిద్యాలయము విద్యార్థి జనకల్పకము. ఇందున్న విద్యార్థులకు దేశభక్తియు, ధైర్యస్థైర్యములును, స్వాతంత్ర్యమును వెన్నతో బెట్టిన విద్యలు. ఏవిద్యార్థిని ఇందు కూపస్థమండూకముగతి మెలగనీయరు. ఏవిద్యార్థికిని నోటికి బీగము వైచి, కాళ్లను బంధింపరు. దేశభక్తియను నామమంత్రమును ప్రతివిద్యార్థికిని బలవంతముగ లోపల ప్రవేశింపబెట్టుదురు. ఎవ్వనికిని "బాబూ! కత్తి ముట్టకొనకుము; చేతులెత్తకుము!" యని బోధింపరు. జీవితకాలములో, త్రిలోకములలో భాగ్యము సంపాదించుటకు దగుమార్గములు, సమ్మతవచనములు మధురపానీయములో గలిపి త్రాగింతురు. ఇంతకన్న విద్యార్థులకు వేరేమి గావలయును?

ఇంక నొకటెంబడి ఒకటిగ నిందలి చిత్రపటముల వివరింతును.

౧. శ్రీ మదనమోహనమాలవ్యాలు

కాశీవిశ్వవిద్యాలయమణిమణి ప్రియ జనకుడు పండిత మదనమోహనమాలవ్యాలు. ఇమ్మహనీయుడు ఎల్లరకును దెలిసిన యతడే. విశ్వవిద్యాలయమును యాత్రిచేసి ప్రస్తుతము దేశభక్తి జూపుచున్నవాడు. ఈతడును విశ్వవిద్యాలయములోనే నివసించుచు విద్యార్థుల క్షేమము ననుదిన మరయుచుండెడివాడు.

వారిని, పురపాలక సంఘమువారిని కోరుచు ప్రజలను కూడ తగినంత ఆందోళన చేయవలయునని కోరుచున్నారు.

2. ప్రతిజిల్లాకు అధమము ఒక ఉన్నత పాఠశాల, స్త్రీలకు ప్రత్యేక కళాశాల లేకపోవుట ఒక గొప్పలోటుగా నున్నది కావున ఆంధ్ర విశ్వ విద్యాలయమువారిని త్వరలోనే ఆలోటు పాపి స్త్రీల ఉన్నత విద్యావ్యాప్తి హెచ్చించుటకుగాను శీఘ్రమైనంత త్వరలోనే కళాశాల నొకటి స్థాపించుట అవసరమని ఈసభవారు తీర్మానించుచున్నారు. ఒక ప్రత్యేక సంస్కృత కళాశాలకూడ స్త్రీలకొరకు స్థాపించుట అత్యావశ్యకము.

3. పాఠశాలలలో బోధింపబడు విషయములన్నియు స్వభాషలోనే నేర్పబడవలెను. ఆంగ్లము రెండవ భాషగ నుండవలెను. హిందీకూడ తప్పని సరిగ నేర్పబడవలెను.

4 ప్రస్తుతము నేర్పబడు విద్యావిధానము సరిగా లేదనియు, దేశభక్తి, నీతి మొదలగు విషయములను బోధించునదిగా విద్య యుండవలెననియు ఈసభవారు తీర్మానించుచున్నారు.

5. చిన్నవయస్సుననే విద్యను విరమించిన వారికిని, జీవనోపాధి లేక యుల్లాడువారికిని ఉన్నత విద్య గరపుటకై ప్రత్యేక పాఠశాల లుండవలెను. ఆపాఠశాలలలో ఎక్కువగ పరిశ్రమలను బోధించునవిగా నుండిన చాల లాభకరము.

6. దేశదారిద్ర్యమును తొలగించుటకు దేశీయ పరిశ్రమల అభివృద్ధి చేయుట ఆవశ్యకము గనుక అటువంటి దేశీయ పరిశ్రమలకు ఎక్కువ ప్రోత్సాహము నొసగ ప్రజలను ప్రార్థించుచున్నారు. మన దేశములోనే తయారైన వస్తువులనే వాడుకొనవలసినదిగ ఈసభవారు ప్రజలను కోరుచున్నారు.

7. వైద్యవిద్య నభ్యసించుటకు స్త్రీలకు ఎక్కువ ప్రోత్సాహము కలుగునట్లుగా విశాఖపట్టణ వైద్య కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థినులు చేరుటకుగాను వారికి ప్రత్యేక వసతి గృహము నేర్పరచుటకు ఆంధ్ర కళా పరిషత్తువారిని ఈ సభవారు కోరుచున్నారు.

8. గత 20 సంవత్సరములనుండి స్త్రీవిద్యాభివృద్ధికై తోడ్పడుచున్న నర్సాపురం తాలూకా స్త్రీ విద్యాభివృద్ధి సంఘమువారిని ఈసభవారెంతయు అభినందించుచున్నారు.

9. ఉన్నత బాలికా పాఠశాల లుండు ప్రదేశములందు ఉపాధ్యాయులకు, విద్యార్థినులకు తగు వసతి గృహములను ఏర్పరచవలెను.

10. పాఠశాలా భవనములు పరిశుభ్రముగాను, గాలి, వెల్తురు ధారాళముగా లోపల ప్రవేశించుటకు అనుకూలముగాను, తగినంత బహిరంగ-ఆట-స్థలము కలవిగా నుండవలయును.

11. ఆంధ్రదేశమునందు బాలికలకు సంబంధించిన జాతీయ సంస్థలను మనము ఆమోదించవలెననియు, అందు బాలికాభివృద్ధికై జాతీయపద్ధతులపై నడుపబడుచున్న జాతీయ విద్యాలయములకు మన ఆంధ్ర మహిళామణులెల్లరు బాలికల నంపియు, అర్థసహాయము చేసియు తోడ్పడవలెనని ఈ సభవారు కోరుచున్నారు.

12. మన ఆంధ్రదేశమున స్త్రీలకొరకు గృహలక్ష్మియను పత్రికారత్నమును స్థాపించి స్త్రీల విజ్ఞానాభివృద్ధికై అమూల్య సహాయము చేయుచున్న డాక్టరు కె. యన్. కేసరిగారి నీసభవారు మనఃపూర్వకముగ నభినందించుచున్నారు.

సాంఘిక తీర్మానములు

1. హరవిలాస శారదాగారు చట్టముగా మార్పించిన బాల్యవివాహ నిషేధచట్టమును జన బాహుళ్యము ఆచరణలో పెట్టకుండుట ఎంతయు శోచనీయము. శారదాసంఘము లేర్పడి తగిన ప్రచారము చేయగలందులకు ఈ సభవారు ప్రజలను గోరుచున్నారు.

2. ఈచట్టములో వయస్సు తగ్గించు మార్పుచేయ దలంచుచున్నట్లు సూచనలు కన్పట్టుచున్నవి. అటువంటి మార్పును ఈసభవారెంతయు అసమ్మతి మాపుచున్నారు. బాల్య వివాహము చేసినట్లు కేసు పెట్టువారు 100 రూ॥ ధరావతు కట్టవలెనని గవర్నమెంటువారు చట్టములో పెట్టి

యున్నారు. అవిధముగా 100 రూ. ధరావతు ప్రజలు కట్టుట అసంభవము గనుక అవందరూపాయల ధరావతు తీసివేయుమని ఈసభవారు కోరుచున్నారు.

3. స్త్రీవిద్యావ్యాప్తికిని, దేహారోగ్యము కలుగుటకును, లోకజ్ఞాన మలవడుటకును ప్రతిబంధకమైన ఘోషాపద్ధతిని తొలగించుట అత్యావసరమని ఈసభవారు నొక్కి వక్కాణింపుచున్నారు.

4. సంఘ గౌరవమునకు హానికర మగు వరశుల్కములను తీసుకొను పద్ధతిని నీసభవారు ఖండించుచున్నారు.

5. ఇప్పటికిని మన దేశములో అస్పృశ్యతా దోషము ప్రబలముగా నుండుట కడు శోచనీయ మని యును, పాఠశాలలు, వసతిగృహములు, సత్రములు దేవాలయములు, బావులు, చెరువులు మున్నగు ప్రదేశములకు ప్రవేశము కలుగచేయు విషయములో అంటరాని వారికిగల నిర్బంధము లన్నింటిని తొలగించి హిందూ సంఘమునకు సాంఘిక బలమును చేకూర్చవలసినదని హిందువులలోని అన్ని వర్ణములవారిని హెచ్చరించుచు అట్టి నిర్బంధములను తొలగింప ప్రయత్నించు వారి కందరకు వలసిన సహాయమును చేయుటకు సంసిద్ధులమై యున్నామని అభిప్రాయము ఈ సభవారు తెలుపుచున్నారు.

6. పల్లెటూళ్లుతిరిగి వాటిపునరుద్ధారణము చేయుట చాలా ఆవశ్యకము గనుక అట్టి పనిని చేయుటకు సంఘ సేవయం దభిలాషగల విద్యావతులను ప్రతి జిల్లాసంఘము వారు వారివారి జిల్లాలయందు తిరిగి ప్రచార మొనర్చుటకు తగు వేతనము లిచ్చి నియమింపవలెనని యీసభ వారు తీర్మానించుచున్నారు.

7. మద్యపాన నిషేధ విషయమై బాగుగా ప్రచారము జరుపబడి ప్రజలలో అనుకూలాభిప్రాయము కలుగుచున్నందుకు సంతోషముకు వెలిపుచ్చుచు మత్తు పదార్థములను తయారుచేయుట, విదేశములనుండి దిగుమతిచేయుట మొదలైనవానిని మాన్పుటకు సమయము వచ్చినది గనుక ఆజ్ఞాపకము శాసించుట అత్యావసరమని యీసభవారు అభిప్రాయపడుచున్నారు.

8. పిత్రార్జితపు ఆస్తిలో కుమాళ్లతోపాటు కుమార్తెలకు కూడ సమానవాటా హక్కులును, భర్త ఆస్తిపై భార్యకు సంపూర్ణాధికార ముండవలెనని తీర్మానించుచు మైసూరు గవర్నమెంటు ఈ విషయములో చేయుచున్న కృషికి వారికి ఈసభవారు అభివందనము లర్పించుచున్నారు.

9. వివాహ విచ్ఛేద విషయములందు స్త్రీ పురుషులకు సమాన-హక్కు లుండవలెనని యీసభవారు తీర్మానించుచున్నారు.

10. వికలాంగులకు, రోగులకు అనాథశరణాలయములు దేశమందు దక్కువగా కావలసియున్నవి. పెక్కండ్రు నిరాధారముగా అల్లాడిపోవుచున్నారు. ఇతరదేశములందువలె మనదేశమునందుకూడ శరణాలయములు స్థాపించు ఆవశ్యకమని యీసభవారు తీర్మానించుచున్నారు.

11 కన్యలని చెప్పతగు వితంతుబాలికలు వివాహమాడకోరినచో వారికి తల్లిదండ్రులు తమగృహమందే తప్పక వివాహము చేయవలయునని యీసభవారు తీర్మానించుచున్నారు.

12. ఆంధ్రదేశము చాల విస్తీర్ణమైనది గనుక ఎక్కువ ప్రతినిధులు అఖిలభారత మహిళా సభకు పోవలసియుండును గాన, దత్తమండలములనుండి ఎక్కువ ప్రతినిధులు పోవుటలేదు గాన దత్తమండలములకు ప్రత్యేకముగా ప్రతినిధుల నెన్నుకొను హక్కు ఉండుట (a separate constituency) అవసరమని ఈసభవారు తీర్మానముచేయుచున్నారు.

అమెరికా యందలి స్త్రీలకళాశాల

[డా. సుధీంద్రబోసు గారు డిసెంబరు, ౧౯౨౬ం మాడరన్ రివ్యూ పత్రిక యందు వ్రాసిన వ్యాసమునకు సంగ్రహము.]

పదులక్షల మొదలు ఏబదిలక్షల డాలరులవరకు ఖర్చుపెట్టుచు, ఏడువేలు మొదలు ఇరువదివేల విద్యార్థు

లకు విద్యాదానమునేయు పెద్దపెద్ద అమెరికను విశ్వకళా పరిషత్తులనుగురించి భారతదేశమున చాలగ తెలియును. అమెరికాసంయుక్తరాష్ట్రములందు కర్మాగారములకువలె విద్యాసంస్థలకును పెద్దమొత్తముగా సరకు తయారు చేయుట ఒకగుణము. ఈ ప్రాంతమున పెద్దవిశ్వకళా పరిషత్తు కాక చిన్నకళాశాల లనేకములు వర్ధిల్లుచున్నవి. వాని అందచందములు వానివి. విద్యాభ్యాసమున సమర్థము కట్టని అనేకులు విద్యార్థులకు ఈ కళాశాలలు నచ్చును. అమెరికా విద్యావిధానమున ఒక ప్రత్యేకలక్షణ మేమన, దేశసంకటను చినచిన్నకళాశాలలు, పెద్దవిశ్వకళాపరిషత్తులకు పందెము వేయగలవి, నమ్మకొని యున్నవి. కళాశాలపరిమాణమునలన అంతలి బోధన ప్రామాణ్యమున కేమియు ముప్పు కన్పడదు. వంచిఃర్ధమాన ము స్త్రీ కళాశాల యొకటి నేను పెక్కుసారులు సందర్శించి యెఱిగియున్నది లిండెన్‌వుడ్ కళాశాల. ఇది సేంట్‌లూయీకి సమీపమునయున్న సేంట్‌చార్లెస్‌కడ నున్నది. ఈకళాశాల నాలుగేండ్ల అధ్యయనమునకు 'Bachelor of Arts,' 'Bachelor of Science,' 'Bachelor of Music'అని మూడు డిగ్రీలు—విద్యల యందు, విజ్ఞానమందు, సంగీతమందు—ప్రసాదించును. అందు ఏట ఏనువందలమందికి మించి చేర్చుకొబడరు. బోధనప్రామాణ్యము మాత్రము అత్యుత్కృష్టమై దేశ మందలి ఉత్తమములగు కళాశాలలకును, విశ్వకళాపరిషత్తు లకును ఎనవచ్చుచున్నది.



(1) జాన్ ఎల్ రోమరుగారు

ఇది క్రీ. ౧౮౨౭లో సంస్థాపితము. ౧౯౨౭లో శతాబ్దిపర్వము సలక్షణముగ జరిగినది. దీనికి డాక్టరు జాన్ ఎల్. రోమరుగారు అధ్యక్షుడు. ఈయన చాల మంచివాడు; ఉత్సాహశాలి; విద్యాసంపన్నుడు. ఇంత సమర్థుడు అధ్యక్షుడుగా నుండుటకు లిండెన్‌వుడ్ కళాశాల నిజముగా నోమునోచికొన్నది. ఆశయములను, బోధనా నైపుణ్యమునను ఉత్తమకోటికి చెందు స్త్రీపురుషులు ఉపాధ్యాయులై వారికి తోడు. పురుషులకే కాక స్త్రీలకును విద్యాసంపన్నత అలవడుటచే అమెరికా ప్రజాస్వామ్యము క్షేమముగా ంచునని యెఱిగి ధీయజ్ఞాన తత్పరులై వర్తింతురు.

అధ్యాపకులకును అధ్యాయినులకును ఓండొరులకు మిత్రభావము. ఎంత పనియున్న విద్యార్థిని వచ్చినదన్న అధ్యాపకులు సిద్ధము. పఠనాలయము దాటియు సుఖమైన కలయిక యేర్పడుట కిదియే ముఖ్యకారణము.

ఈకళాశాలకు వచ్చు బాలికలందఱును సంపన్న గృహములనుండియే వత్తు రనుకొందురు. కాని వారియం దా పెక్కు లేమియు కన్పడవు. వారు లజ్జావతులు; చూచుటకు ముద్దులొలుకుచుందురు. వారివేషభాషలును, నడతయు మంచి అభిరుచి దెలసినవై, నాజూకుతనము, నవనవ, మోహనత చిలుకుచుండును. అందఱును కలవారు కారు; ఐనను అచట కలవారని, లేనివారని తారతమ్యము లేదనుట చూపఱకు ముంజేతికంకణము. అసలు, లిండెను వుడులో పరువువలని, ధనికతవలని భేదములు గణనకు రావు. అక్కడ కావలసినదెల్ల సత్తు, తాళము, పరిశ్రమ, శీలము—అంతే.

విద్యార్థినులు ఖర్చు మితవ్యయముగా పెట్టుకొనుటయే అధికారుల తాత్పర్యము. తల్లిదండ్రులు పిల్లలకు ఖర్చు కని డబ్బు పోసివేయుట వారికి కిట్టదు. పిల్లలసౌకర్యము

కళాశాలలో ఒక శాఖను స్థాపించినారు. అందు ...లు తప్పక నిలువచేసికొనవలెను.

పెపట్టణమునుండి వచ్చువారిలో సమీపమందలి ఒట్ పార్క్సనారు తప్ప తక్కినవారందఱు కాలేజి వసతి గృహములలోనే ఉండవలయును. ఇట ఐదు వసతి గృహములు కలవు. ప్రతివసతి గృహమును ఒక పెద్దపేరక్క (House Mother) చక్కబెట్టుచుండును. ఆబిడ ముఖ్యపనికత్తెయె కాదు. ఆమె తన చెప్పుచేతలలో పిల్లలకు 'ఇది మనకుటుంబము' అను ఒక సహకార సాహచర్యతత్త్వమును పట్టింపవలయును. నివాసముపట్ల వారికి కళాశాల ఒకసంసారము: ఈ ఏకసంసారభావ పరిపాకమునకు చాలశ్రద్ధగ ప్రయత్నము జరుగుచుండును. ప్రతివసతిగృహమునను ఒక విద్యార్థిని అధ్యక్షురాలుగ పనులు, ఆటపాటలు చక్కగా జరుగుచుండును. ఈ బాలికల జీవితము చాల ఉల్లాసముగా, నిండుగానుండును; ఏమన, వారు యంత్రములవలె గాక మానవవ్యక్తులవలె జీవింతురు.

ప్రతిపిల్ల తనగది తాను చక్కబెట్టు కొనును. అందఱు పిల్లలును గృహ పారిశుద్ధ్యమును పాటింప వలసియుండును. సంవత్స రాంతమున ఐదు వసతి గృహములనుండియు ఏటేటా ఒక్కరికి (పారిశుద్ధ్యము నకు) బహుమతు లిత్తురు.

పాటింపవలసినదిగ వారికి వెన్నతో పెట్టునవి కొన్ని 'వద్దు'లు ఈ దిగువ గలవు:

'నీపొరుగక్క లేనప్పు డామె గదిలోనికి వెళ్లవద్దు. ఏదైన పోవచ్చు.

'నీగదిలోని తోడి బాలికవస్తువులు ఆమెను అడుగనిదే వాడవద్దు.

'ఇంటికి తఱచు జాబు వ్రాయుట మఱవ వద్దు. నీ ఉత్తరములకు అచట ఎదురుచూచుచుందురు: అక్కడ వారికి అంత తొరగా గడవదు వేళ.

'ఒక్కపిల్లతోనే అతుకొనుచు తిరుగుచుండ వద్దు. కళాశాలలో ౫౦౦ మంది యున్నారు.



(3) 1. రోమరుహాలు, లిండన్‌వుడ్ కళాశాల; 2, 3, 5. ఉత్సవదృశ్యములు; 4. రోమరుహతి

'వ్యాయామశాలను మఱవవద్దు.

'కళాశాల కొకడజను ట్రంకులు తెచ్చుకోవద్దు. సాదాఅయిన, యోగ్యమయిన దుస్తులు కొలదిగా నున్న చాలును నీకు.

'ఎవరైన జబ్బుగా నున్న ఆమె కొక చీటి పంపుము. ఆమె మెచ్చుకొనును; నీవు మఱచిపోయినను చాల కాలమామె మఱవకుండును.

'నీసఖురాలిదుస్తులు నీవు ఎరువుపుచ్చుకొనకుము. నీయంతతనము నీ వుంచుకొనుము.'

కళాశాలకు ప్రత్యేక మొకధర్మ —ఆసుపత్రి. అందు వైద్యుడు, దాది పిల్లల ఆరోగ్యము చాల జాగ్రత్తతో చూచుచుందురు. తరుచు వ్యాయామము జరుగుచుండును. ఆటలకు, సాములకు వలసిన గరిడీ లున్నవి.

రోమరుగారి భార్య యున్నది; ఆయన వెనుక ఆబిడయే అచ్చటివారి మక్కువ మాఱకొన్నది. ఆమె విద్యార్థినులకు నాయకురాలు. ఆమెను వారు 'Mother Roemer' ('రోమ రమ్మ') అని పిలుతురు. ఇంకొక చిత్రమైన విషయము: ఇచట నొక 'విద్యార్థినీ స్వపరిపాలనాపరిషత్తు' ఉన్నది. కళాశాలలో ప్రవేశించుటతోనే అందు సభ్యత్వమును లభించునట్లే. దీని అధ్యక్షురాలికి పెద్దఅధికారము లున్నవి. 'కట్టుబాటు సంఘము' వారి సిఫారసుతో ఆమె ఏవిద్యార్థినినైనను వెడలనడిచిన నడుపవచ్చు. ఇందువలన పాఠశాల పరిపాలనము చాల మట్టుకు విద్యార్థినులచేతిమీదనే నడచుచుండును.

లిండెన్‌వుడ్ కళాశాలాసంస్థాపకులు మగవారి వలెనే ఆడువారును తమజీవిత ధర్మములకు యోగ్యత పొందగల విద్య బడయుటకుగాను ఏర్పాటు చేయు సంకల్పము తోలుతగనే వెలిబుచ్చిరి. ప్రస్తుతము కళాశాల కార్యవిధానము మూడు సామాన్యవిభాగములుగా విడును :

౧. విద్యా, విజ్ఞాన కళాశాల (College of Arts and Science) : ఇందు బి. ఎ. డిగ్రీలు ఒసగుదురు.

౨. వృత్తివిద్యాలయము: ఇందు 'B. S. (Bachelor of Science) in Home Economics' ('గృహార్థశాస్త్రపట్టభద్ర') బిరుదములను, 'B.S. (Bachelor of Science) in Education' ('విద్యాశాస్త్రపట్టభద్ర') బిరుదములును ప్రసాదింతురు.

3. చిత్ర, గాంధర్వ విద్యాశాల: ఇందు 'B. M. (Bachelor of Music)' ('గాంధర్వపట్టభద్ర') బిరుదములను, చిత్రకళాప్రశస్తులను (Diplomas in Art) ఇత్తురు.

ప్రస్తుతము స్త్రీవిద్యను గూర్చి రెండు వాదములున్నవి: స్త్రీలు జాతివిశిష్టాభివృద్ధి కుపకరించు భావము ననుసరించి వారివిద్యాపద్ధతి నిర్ణీతము కావలెనని ఒకటి. రెండవది, స్త్రీపురుషుల మనోధర్మములు అభేదములే కనుక పురుషులవలెనే స్త్రీలకును కలదనని కాని, సాంఘిక ఆర్థికవ్యవస్థలు స్త్రీపురుషులకు విధించు కార్యములందు భేదమున్నదా లేదా, అట్టి విద్యాసౌకర్యము స్త్రీపురుషులకు సమానముగ కలదు. లిండెన్‌వుడ్ కళాశాల బోధనాధికారిణియగు డాక్టరు అలిస్ ఇ. జిబ్సను అనునామె విశదించెను.

లిండెన్‌వుడులో క్రొత్తగా చేరవచ్చిన ప్రతివారిని మనస్తత్వపరీక్ష చేసి వారిప్రత్యేకాభిరుచి, [illegible] ర్థ్యము గుర్తించుచుందురు.

ఇచట ప్రతివారును, తక్కిన అనేక కళాశాలలలో వలె 'సవాలతు'లో అడుగిడక, ఒక ప్రత్యేక వ్యక్తిత్వముతో నుందురు. పట్టము పొందిన వెనుక ప్రతియొకరికి ఆమె రే కార్యరంగమున బాగుగ పనిచేయగలదో సలహా యిచ్చెదరు.

చదువుకొనవలసిన పద్ధతినిగురించియు, ఆరోగ్యశాస్త్రమునుగురించియు, పుస్తకభండారము నుపయోగమును గురించియు, స్త్రీల ప్రధాన వృత్తుల గురించియు 'సంకేతోపన్యాసములు' (Organization Lectures) అని ఇచ్చట జరుగుచుండును. [illegible] అందు పాల్గొనవలయును. [illegible] కాలేయు పత్యకాను గూర్చి [illegible] యున్నవి.

మందు. ఇక్కడ విద్యార్థులందరి ఆర్థిక, రాజకీయ, సాంఘికస్థితి విశ్వాసములు పరిశీలింపబడును. ఇదియే ప్రథమవర్షీయ బాలికలందుకు వచ్చినది.

లిండెక్‌ఫుడ్ అన్నది విద్యకు సమగ్రమైన వర్తమాయతన మని చెప్పవచ్చు. ఇందలి విద్యార్థులు తమ కలాకాలానుభవము వలన ధీపరబంధి, పంఘసంబంధి, దేహపరబంధి తమయందుగల ఉత్తమయోగ్యతను గ్రహించుకొగల్గుదురు. వారికి కర్తవ్యములను, బాధ్యతలను నిర్వహించుమార్గమున వారిని ఉత్సాహ పొల్గొల్పుటకు లిండెక్‌వుడ సంస్థయందుండును. ఇట్టి సంస్థ ఒక బాలికకు దొరకదగదా!

'.....' వేత్తి గానరసం ఫణీ '.....'



శ్రీమహాబుద్దీను విజయనుగారు తీసినది.

బొబ్బిలి చిలుక

అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి గారు

శ్రీగిరి ప్రాంతకాంతార భాగములను-వింటి నొక సింహనాదంబు మింటఁ జనుచు
దానిచేతను సింహనాదములఁ బూర్వ-మెన్నఁడో విన్నట్లుగా స్మృతి జనించె.

విన్న సింహనాదంబునే వినఁగవలయు-చేసిన సింహనాదమే చేయవలయు
ఇతర నాదంబు లింపుగా వినుదు నాకు-సారకరవీరవీథీవిహారి నగుట.

చిలుకజాతిలోఁ బుట్టితి చిలుక పలుకు-పలుకవలె నన్న నియమశృంఖల యిదేల?
సింహనాదంబు నేనును జేయుదాన-ఘనరవకరీంద్ర బృంహితధ్వనులు సెదర.

ఏమిఫల మపేక్షించి మృగేంద్ర మెపుడు-మింట నుఱిమెడి మేఘంబుమీఁది కెగురు?
శౌర్యవంతులకెల్ల సాజంబ సూవె-ఇతరులు తృణీకరింప సహింపలేమి.

పిట్టయున్న నందఱ కల్పు పిట్టకేలు-పిట్ట మేతలు నందురు. పిట్టపిడుగు
గా దిశావకాశాబ్ధుల నీదు టెఱుఁగ-రనయ మాకాశ శిఖ నందుకొను టెఱుఁగరు.

అంతం బుండునె యీ విచారణకు? సాధ్యాసాధ్యచింతల్ భయ
భ్రాంతోదంతవినర్గధర్మములు లాభంబుల్ నిరీక్షించునే
స్వాంతస్థోజ్జ్వలశౌర్యదావదవవహ్నిజ్వాలికాజ్వాల్యమా
నాంతస్తాపదురావతాపశిఖ సర్వాంగంబులం బర్వఁగా,

ఉల్లాసంబును బెంచుచుండెడి తటస్థోద్దీపన స్ఫూర్తిచే
నుల్లేఖింపఁగఁబడ్డదై యొనఁగు భావోద్రేక శక్తిన్ భవి
ష్యల్లాభంబు కరస్థలామలకమై యాశారసావేశదీ
వ్యల్లోభంబు ఘటింప ధీరున కసాధ్యంబంచు లేదీయిలన్.

దాఁటఁ గలఁ డొక్కఁడయంగ మున్నీటినీటి - మేరుశైలమున్ కొనగోట మీటఁగలఁడు
పృథివి మిన్ను తాళంబు వాయించఁగలఁడు-శూరపత్ని కొన్నగు కార్యశూరుఁ డొకఁడు.

శౌర్యరేఖలను తంజావూరు దాఁక దక్షిణ దిక్పటంబున గీచియుండి
మంచి పౌరుషదీప్తి మగధదేశముదాఁక ఉత్తర దిగ్భిత్తి కొనఁగియుండి
కత్తిపట్టునఁ జేసి కన్నడంబునఁ జొచ్చి పడమటి దెస కొగఁ బ్రాఁకియుండి
ఆధ్యకళింగ దేశాదుల లోఁగొని తూరుపు సంద్రంబుఁ జేరియుండి
నన్నుఁ బలికింపకుందునే నా తెలుంగు? నాకు విజయ మిప్పింపదే నా వెలుంగు
సింహనాదంబు నిప్డే చేసి చూతు-వీరశార్దూల రావముల్ వినుకపడఁగ.

రఘునాథరాయల రాజ్యమార్జించెడి సేనలోఁ దనదీప్తి చెంగలించె
అలకృష్ణదేవరాయల కూఁత గాఁగఁ గన్నడమునఁ దనఠీవి నాట్యమాడె
పాటలిపుత్రంబు ప్రక్క నిల్చి యశోకుఁ గడిమికిఁ దనపూన్కి గొడుగు వట్టె
బొబ్బిలి ప్రాంతభూములఁ బ్రాచ్యరాజ్యలక్ష్మికిఁ దన తేజు చెక్కిళ్లు దువ్వె
నన్నుఁ బల్కింపఁజాలదే నా తెలుంగు? నాకుఁ జయలక్ష్మి నొసఁగదే నా వెలుంగు?
సింహనాదంబు లొక కొన్ని చేసి చూతు- స్తనితములవంటి గజబృంహితములతోడ.

పల్నాటి పౌరుషప్రస్తావనలు కొన్ని గోరువంక పలుకులోఁ దిరుగుచుండె
వత్సవాయి నృపుల ప్రాభవంబులు కొన్ని కోయిల పలుకులఁ జొకళించె
పల్లవాదిత్యుల యుల్లాసములు కొన్ని హంసధ్వనులలోన నవతరించె
అశ్వపతుల రాచహావణింపు లొక కొన్ని తుమ్మెదగీతిలోఁ జిమ్మిరేగె
చిలుకజాతిలోఁ బుట్టితి చిలుక పలుకు-పలుకవలెనన్న నియమశృంఖల యిదేల?
సింహనాదంబు లేక నేను జేసి చూతు-ఘనఘటల మీఁది కెగయు సింగంబ నగుదు.

చాళుక్య నృపతుల శౌర్యప్రభలు చూపె దొండపండులమీఁద నుండు కెంపు
కాకతీయ ప్రతాపాకారమును వ్రాసె దానిమ్మపండులలోని మెఱుఁగు
కృష్ణరాయల శౌర్యకిరణంబు నందిచ్చెఁ గాఁకరపండ్లలోఁ గల యరుణిమ
రెడ్డిభూపాలుర దొడ్డతేజముఁ దెల్పె మల్లెపండుల మీఁది మొఱ్ఱఁదనము
భావ ముద్దీపనప్రభాభావనమున-భావితంబు. భావోద్రేకపారవశ్య
మేపనికి నేని వెనుకంజ యిడఁగనీదు-పలుకుబడులఁ జూపుదుఁ గవిబ్రహ్మ నగుదు.

'శాకుంతలము'నకు కొన్ని రంగరచనలు

'రూపలేఖ' యను ఆంగ్ల త్రైమాసిక పత్రిక యందు శ్రీ కనైయాలాల్ హెచ్. వకీల్‌గారు (బొంబాయి) భావి నాటకరంగ వికాసమునుగూర్చి దర్శించుచు విపులవ్యాసములను వ్రాయుచున్నారు. అందు కడచిన గ్రీష్మ-వర్షల సంచిక యందలి వ్యాసమున 'శాకుంతల' ప్రదర్శనమునకు నాలుగు రంగరచనలు సచిత్రముగ సూచించిరి. అవి మంచి ఘట్టములవి: (౧) సమావేశము, (౨) 'కల్యాణ యాత్ర,' (౩) ప్రత్యాఖ్యానము, (౪) సంయోగము. ఈ వ్యాసకర్త విపులముగ రచించెడి చిత్రములనుండి శ్రీ పులినవిహారి దత్తగారు వ్రాసిన చిత్ర రేఖాచిత్రము లివి రంగమున సాధారణములగు ఏర్పాటులు, సర్దుబాటులు చాలునని సూచించుటయే యీ చిత్రముల యుద్దేశము. *

(౧), (౨) (౩) సందర్భములందు, పొందిక లేని అడుగుమట్టిగుడ్డ కానరాకుండుటకుగాను ముక్కాలికు అడుగుభాగము కప్పియున్నది. ఈచిత్రములలో నున్నరీతి స్థిరమైనది కాదు. రంగరచనకు చేర్పుతో చేయు కొలది మార్పులవలన పొందికలు మారును. (౧) పరీక్షించిన చూచాయగా నిది ఎనకు తెలియును. ఏర్పాటునుబట్టి ముక్కాలు, గుబురుగా, రొట్ట దట్టముగా ఎక్కినట్లుండి, వనోచితప్రసాధనము మార్చుచు, నాయకుని అభినయ రమ్యమగు ప్రవేశమున కనువుపడుచున్నవి. మరల నవియే నడుమ నడుమ వ్యవధులతో, 'సమమట్టము'న నుండి ఒక ఉపవనమును కలపింపగలవు. మసకగుడ్డలు కప్పి అవి కొంచెము ఎగుడుదిగుడులుగా నుంచుటవలన జొంపము సొంపును చెడలేదు; దాని అలంకరణప్రాశస్త్యము వ్యయ

* ఒకానొక సందర్భమున కొంతెములో సంగ్రహముగా శాకుంతల నాటకము నడుపవలసి వచ్చినదట: శ్రీ వకీలుగారే [illegible].

ఒక నాటకము నాట్యప్రయోజనము నర్థముచేసికొనగలపాటి చదువుకొన్నవారై తల తిరుగుడు లేని తెలివిగల నటబృందము దొరకినప్పుడెల్ల చక్కని నాటకప్రదర్శనమున కనీసపు రంగసౌకర్యములతోనే తాము కృతకృత్యులగుచుండెదరు [illegible]. అసలు, కనీసపుసౌకర్యముల ప్రయోగమే అనేకములగు రంగోత్సాహములకు ఉజ్జీవిక మని [illegible]. [illegible] సందర్భమున, ఒక సాధారణపు వెనుకతెర, సబ్బుపెట్టెలవంటివి అనేకపెట్టెలు, కావలసినన్ని [illegible], తమకు వచ్చిన సాధారణములై వర్ణసామరస్యము గల చెప్పినట్టు వినుదీపికా [illegible], [illegible]—చాలినవట.

రాజా:—అయే, ఏతాస్తపస్వికన్యాః స్వప్రమాణానురూపైః సేచనఘటైర్బాలపాదపేభ్యః పయో దాతుమిత ఏవాభివర్తంతే. (నిపుణం నిరూప్య) అహో మధురమాసాం దర్శనమ్.

శుద్ధాంత దుర్లభ మిదం వపు రాశ్రమవాసినో యది జనస్య,
దూరీకృతాః ఖలు గుణై రుద్యానలతా వనలతాభిః.
యావ దిమాం ఛాయా మాశ్రిత్య ప్రతిపాలయామి. —శాకుంతలము.

కాశ్యపః:—వత్సే, ఇతః సద్యోహుతాగ్నీన్ ప్రదక్షిణీ కురుష్వ. (సర్వే పరిక్రామంతి.)

కాశ్యపః:—(ఋక్ఛందసాఽఽశాస్తే)

అమీ వేదిం పరితః క్లృప్తధిష్ణ్యాః, సమిద్వంతః ప్రాంత సంస్తీర్ణదర్భాః,
అపఘ్నంతో దురితం హవ్యగంధైః, వైతానా స్త్వాం వహ్నయః పావయంతు. —శాకుంతలము.



శార్ఙ్గరవః :—కిదిదానీం ప్రతిగృహ్యతా మాపన్నసత్త్వా సహధర్మచారణాయ.

శకుంతలా :—(ఆత్మగతం) కిం ణు క్ఖు అజ్జఉత్తో భణాది. [కిన్ను ఖల్వార్యపుత్రో భణతి.]

రాజా :—కి మిద ముపన్యస్తం ?

శకుంతలా :—పావ ఓ క్ఖు వఅణోవణ్ణాసో. [పావకః ఖలు వచనోపన్యాసః.]

రాజా :—భో స్తపోధనాః, చింతయన్నపి న ఖలు స్వీకరణ మత్రభవత్యాః స్మరామి. తత్కథ మిమా మభివ్యక్త సత్త్వలక్షణాం ప్రత్యాత్మానం క్షేత్రిణ మాశంకమానః ప్రతిపత్స్యే. —శాకుంతలము.

రాజా :—(శకుంతలాయాః పాదయోః ప్రణిపత్య)

సుతను హృదయా త్ప్రత్యాదేశ వ్యలీక మపైతు తే, కి మపి మనస స్సమ్మోహో మే తదా బలవా నభూత్,

ప్రబలతమసా మేవం ప్రాయా శ్శుభేషు ప్రవృత్తయః, స్రజమపి శిర స్యంధః క్షిప్తాం ధునో త్యహిశంకయా. —శా.

పుష్పగల దురుసు 'వాస్తవికతా' తొలగిపోయినది. కాక మఱియు కేవ.రీతులపాంపిరులకు పెంపు గూర్చుటకుగా నివి యేర్పడి ఉపయుక్తము లైనవి. ఇక (ర)న చూపినట్లు రాజాశకుంతలను ప్రత్యాఖ్యానము సేయుటకు దర్శనమిచ్చు డాబా అతిసులభమైన యేర్పాటు: సబ్బుపెట్టెలు మెట్లుమెట్లుగా దొంతరపెట్టి ఖాకిగుడ్డలు, కాషాయపు గుడ్డలు పైని కప్పుట. పెద్ద ఆడంబరమైన 'దృశ్య'విధానము, రంగపరికరము ఈరంగమువలని గొప్పరక్తిని మహా పెంపుచేసెడివి కావు.

రాయప్రోలు సుబ్రహ్మణ్యము గారు

శ్రీ సుబ్రహ్మణ్యముగారు విశ్వామిత్ర, రామదాసు మొదలగుపాత్రములనుధరించువారు. పుష్టిగల శరీరము, శ్రావ్యకంఠము, కుశలాభినయము వీరు ధరించు పాత్రములకు వన్నెపెట్టునవి. విశ్వామిత్రుడు రాజర్షి యయ్యును రజోగుణ మాతని వీడకుండినది. ఆ విషయమును సుబ్రహ్మణ్యంగారి విశ్వామిత్రునియందు గాంచనగును. విశ్వామిత్రుడు బ్రహ్మర్షి కాగోరి నిశ్చలమనస్కుడయి ఉగ్రతపమును చేయుచుండును. ఆతపమును భంగించుటకు ఇంద్రుడు మేనకను పంపును. మేనక మనోహర గానముచేతను, నృత్యముచేతను, శృంగార విలాసాదులచేతను విశ్వామిత్రుని వశపరుచుకొనజూచును. ఇది విశ్వామిత్రుని కగ్నిపరీక్ష. ఒకవైపు బ్రహ్మర్షిత్వసంపాదనదీక్ష, ఇంకొకవైపు కామోద్రేకము. కడకు కామోద్రేకము దే పైచేయి. ఈ యవస్థలో నుండు విశ్వామిత్రుని మనఃప్రవృత్తిని ఆంగికసాత్త్వికాభినయముల సుబ్రహ్మణ్యముగారు మనోహరముగ చూపగలిగిరి. తదనుగుణముగ వాచికాభినయమును ఒప్పియుండినది. కాని అటనట సంగీత ప్రభావమునకు లోనగుచుండినది. అట్లు కాకుండిన వాచికము ఎక్కువగ సహృదయహృదయములను రంజింపజేయగలదు; నటకునికి ప్రఖ్యాతిని గడింపగలదు. సుబ్రహ్మణ్యముగారి గోపన్న, రామదాసుపాత్రములు గాఢభక్తిని ప్రకాశింపజేయునవి. రామదాసు చెరసాల యందు భక్త్యుద్రేకమున ఉన్మత్తుడగును. అట్టులయ్యును అతని ఆంగికవాచికాదులు భక్తిని పోషించుటకే యగుచుండును; ప్రేక్షకులను భక్తిపరవశులను జేయును. ప్రేక్షకులను తన్మయులను జేయగలుగుటయేకదా నటకుని యభినయకౌశలమునకు పరమప్రయోజనము!

జంగా వెంకట సుబ్బయ్యా గారు

శ్రీ వెంకట సుబ్బయ్యా గారి అవయవసౌష్ఠవము, మధురకంఠము స్త్రీపాత్రముల కొప్పియుండును. వీరి స్త్రీపాత్రమున స్త్రీత్వము నాలుగంచులు సరిగ నిమిడియుండును. స్త్రీల సౌందర్యవిలాసాదులు వీరియందు నిండారి యుండును. ప్రేక్షకులు వీరి స్త్రీ పాత్రమును స్త్రీ యనియే భావింతురు కాని ఒక నటకుడు ధరించిన స్త్రీ పాత్రముగా భావింపనవకాశ ముండదను టతిశయోక్తి కాజాలదు.

నాగయ్యాగారు

శ్రీ నాగయ్యాగారు రామదాసు నాటకమున కబీరుపాత్రమును ధరింతురు. వీరి ప్రసన్న

వనము, మధురగంభీరకంఠము నా పాత్ర
న కెంతయు నొప్పియుండును.

[చిత్తూరు రామవిలాస సభ వారు డిసంబరు
౯౩౧) నెల చివర రామదాసు, కుశలవ, విశ్వామిత్ర
నాటకములను మూటిని చెన్నపురమున ప్రదర్శించి
రు. ఈ సభయందలి నటులకు గానాభినయముల
యందు నైపుణ్య మలవడియున్నది వీరి ప్రదర్శనవిధా
ము, రంగాలంకారాదులు సామాజికుల నలరింప గలిగి
. శ్రీయుతులు రాయప్రోలు సుబ్రహ్మణ్యశాస్త్రి, నాగే
రయ్య, డి శ్రీనివాసాచార్యులు, జంగా వేంకటసుబ్బ
య్యగారులు విశేషించి పేర్కొనదగిన నటులు. వీరి
నాభినయముల కౌశలము బంగరు పదకములను
ంచినవి. క్రొత్తగా చెన్నపురికి వచ్చి నాటకములను
దర్శించి ప్రేక్షకులను రంజిల్ల జేసిన యీ సభవారు
న్యవాదముల కర్హులు.]

ఆంధ్రమహాసభ, చెన్నపురి

ఆంధ్రమహాసభవారు ౧౯౩౦వ సంవత్స
ము డిసెంబరునెల కడపటి నాలుగుదినములు
ష్మ[1], చిత్రనళీయము, రామదాసు, ప్రహ్లాద
టకములను వరుసగ ప్రదర్శించినారు. ఆంధ్ర
టకరంగమున పేరు గాంచిన నటుల
హాయ్యమున ఈ ప్రదర్శనములు ప్రేక్షక
నరంజకములుగ నుండినవి. ఆంధ్రమహాసభ
టకులకు నాటకపాత్ర ధారణ మాను
షంగికము. కళాభిమానమును, ఉత్సాహ
మును పురస్కరించుకొని వారు తాముధరించిన
పాత్రములను సముచితముగ పోషింపగలిగి
యుండుట ఇట పేర్కొనదగిన విషయము.
మంచి నాటకసమాజములకు తమ జీవితమును
కళాపోషణమునకయి సమర్పించిన మంచి
నటకు లుండు టావశ్యకము. ఆయుతి లేని సమా
జములకు అట్టి నటకులు సమకూరుట దుర్ల
భము. మంచి నటకులు లేనపుడు ప్రదర్శన
ములు రుచింపకుండుట సహజము. ఎట్లో
మిక్కిలి ప్రయాసకు లోనయి నాలుగు నాట
కములను ప్రదర్శించి చెన్నపురము నందలి
యాంధ్రమహాశయుల కానందమును చేకూర్చిన
నేపథ్యాధికారియు, నటకులును ధన్యవాద
ముల కర్హులు. తమ కిట్లానందమును గలిగించిన
ఈసభవారు మున్ముందు మంచి నటకులను
తయారుచేసికొని మంచినాటకములను ప్రద
ర్శించి తమ కింతకన్న నెక్కుడుగా నానంద
మును గలిగించుటకు జాలునట్లు యథాశక్తిని
నాటకకళాభిమానులగు చెన్నపురి ఆంధ్రులు
సభవారికి ధనమును సహాయము చేయు
టావశ్యకము.

---

౧. ఈ నాటకమును ద్విజేంద్రలాలురాయిగారు తొలుత వంగభాషను రచియించిరి. ఇందలి ఇతివృత్తము
రాణికము; దానికి వీరు సాంఘికస్వరూపమును గల్పించిరి. తెనుగు అనువాదము శ్రీ జంద్యాల శివన్న శాస్త్రిగారిది.

౨. శ్రీ గోవిందరాజుల వెంకటసుబ్బారావుగారు 'భీష్మనాటకము'న శంతనుపాత్రమును, శ్రీ బెల్లంకొండ
సుబ్బారావుగారు 'చిత్రనళీయము'న బాహుకపాత్రమును, శ్రీ బళ్లారి రాఘవాచార్యులుగారు 'రామదాసు' న
తానీషాపాత్రమును, 'ప్రహ్లాదు' నందు హిరణ్యకశిపుపాత్రమును, శ్రీ తిప్పయ్యగారు 'రామదాసు'న కబీరు
పాత్రమును, 'ప్రహ్లాద'యందు లీలావతీపాత్రమును ధరించిరి.

వీరు ప్రదర్శించిన నాటకములలో భీష్మ నాటకము క్రొత్తది. ముమ్ముందును దేశకాలానుగుణములు, ఉత్తమములు నగు నాటకముల నీసభవారు ప్రదర్శించి నాటకకళాభివృద్ధి గావింప దగుదురు.

శ్రీ రాధాకృష్ణయ్యగారు

భీష్మనాటకమున భీష్మపాత్రమును ఆంధ్ర మహాసభ నటకులలో ప్రధాను లగు శ్రీ వరదా రాధాకృష్ణయ్యగారు ధరించి యా పాత్రను వాచికాంగిక సాత్వికాభినయముల జక్కగా పోషింపగలుగుట మెచ్చికొనదగిన విషయము. వీరి యితర (నళ, నారద) పాత్రములయందు సంగీతము మిన్నుముట్టుచుండెడిది. సంగీతము మెచ్చుకొనదగినదే అయినను నాటకములయందు దానికి తక్కువ అవకాశము నొసగదగును. భావములను ప్రదర్శించుటకు వలసిన ప్రయత్నము వేఱు. చక్కగా పాడుటకు చేయవలసిన ప్రయత్నము వేఱు. ఈ రెంటికిని పొత్తు కుదురదు. ఈ రెంటియొక్క సంకరమువలన రసానుభూతి సామాజికులకు గలుగజాలదు.

శ్రీ రాధాకృష్ణయ్యగారు

* * * *

ఇంకొకమాట. ఆంధ్రనాటకరంగమున విఖ్యాతిగన్న శ్రీ బళ్లారి రాఘవాచార్యులుగారిక నాటకరంగము నెక్కబోవుట లేదని తెలియవచ్చెడిని. ఇది నిక్కమేయగునేని ఆంధ్ర రంగమునకు తీరని కొఱత గలిగిన దన్నమాట. నాటకరంగమును వీడుటకు వారికి కారణములు పెక్కుండవచ్చును. కాని కళాపోషణ మమూల్య మను విషయమును వారుభావించి చిరకాలము నాంధ్రనాటకరంగమును వీడకుందురుగాక.

మానవ ప్రకృతి—౨.



సంగీతపరిషత్తువారి గాయక మహాసభ

1928 సంవత్సరమున జరిగిన అఖిలభారత గాయక మహాసభయందు తీర్మానింపబడిన విధమున చెన్నపురి యందు సంగీతపరిషత్తు స్థాపింపబడియుండెను. తదాది సుమారు రెండు సంవత్సరముల నుండి ఈ సంగీతపరిషత్తు సంగీతకళావిషయిక చర్చనీయాంశములను సాంగముగా చర్చించుటకు విద్వత్సంఘము నేర్పరచి యీవిధముగు కార్యము చేయుచుండుట యందరు గ్రహించుచున్నారు. ఈసంస్థ గానకళవిషయమై చేయుచున్న ఘనమగు సేవ యీకొలది నెలలనుండి జరుగుచున్న కార్యమునను సరించియే గ్రహింపవగును. 1929 సం.న నొక గాయక మహాసభ నేర్పాటు గావించి, భిన్నాభిప్రాయములకు గురియగు పెక్కు అంశములు, ముఖ్యముగా ద్వావింశతిశ్రుతులగూర్చియు, కొన్ని భాషాంగరాగముల గూర్చియు, చర్చించి యుండిరి. కచ్చేరీలందు గాయకులు గమనింపవలసిన కొన్ని అంశములు కూడ చర్చించియుండిరి.

పైవిధమున నేర్పరుపబడిన సంగీతనిపుణుల సలహా సంఘము ఇప్పటికి ముమ్మారు కూడియుండి పై అంశములను బాగుగ చర్చించియున్నది. కడచిన యీవ్వరు నెలవులందు నీసలహాసంఘము కూడినపుడు కొన్ని భాషాంగ రాగములు, ద్వావింశతిశ్రుతులు ఏయేరాగములందు ధ్రువ మగుచున్నదియు నెంచి చెప్పుట మున్నగు సంగతులు చర్చింపబడెను.

తిరిగి కడచిన 1930 డిసెంబరు 24 తేదీనుండి జనవరి 1 తేదీవరకు ఈసంగీతపరిషత్తువా రొకగాయకమహాసభను ఏర్పాటుచేసియుండిరి. * గానకళావిషయకములగు నసేక చర్చనీయాంశములు ఈ సభవారిచే నాలోచింపబడెను. ఇందుకు మునుముందే యొక కార్యక్రమమును తయారు చేసి సభ్యుల కొసంగిరి. ఈకొలదిదినములలో కార్యక్రమము లోని సంగతులన్నియు చర్చింపబడి నిపుణులసంఘముచే నీక్రిందితీర్మానములు ఆమోదింపబడెను. మహాసభయందును నివి యామోదింపబడెను.



తిరువాంకూరు జూనియరు మహారాణిగారు
౧౯౩౦ వత్సరాంతమున చెన్నపురమున జరిగిన
సంగీతమహాసభ ప్రారంభము గావించిరి.

---

* తిరువాంకూరు జూనియరు మహారాణీవారు ప్రారంభోత్సవము జరపిరి. బ్ర॥ ముత్తయ్యభాగవతరు గారు అధ్యక్షత వహించిరి. డా॥ యు. రామారావుగారు ఆహ్వాన సంఘాధ్యక్షులు. దినదినమును ప్రసిద్ధులగు గాంధర్వవిద్యా విశారదులు కచేరీలు గావించి తమనైపుణ్యమును కనపరచిరి. మహాసభ కళాదేవత ప్రసాదము చూఱకొనుచు కడువైభవముగ కొనసాగినది.

౧. శ్రుతులు 22 మాత్రము గానమున చాలును.

౨. శ్రుతులపేర్లు వరుసగా షడ్జము, ఏకశ్రుతి ఋషభము, ద్విశ్రుతి ఋషభము, త్రిశ్రుతిఋషభము, చతుశ్శ్రుతిఋషభము, శుద్ధగాంధారము, సాధారణగాంధారము, అంతరగాంధారము, తీవ్రగాంధారము లేక చ్యుతమధ్యమగాంధారము, శుద్ధమధ్యమము, తీవ్రమధ్యమము, ప్రతిమధ్యమము, చ్యుతపంచమ మధ్యమము లేక వరాళిమధ్యమము, పంచమము, ఏకశ్రుతిధైవతము, ద్విశ్రుతిధైవతము, త్రిశ్రుతిధైవతము, చతుశ్శ్రుతిధైవతము, శుద్ధనిషాదము, కైశికనిషాదము, కాకలినిషాదము, తీవ్రనిషాదము లేక చ్యుతషడ్జనిషాదము.

బ్ర॥ ముత్తయ్యభాగవతరుగారు
అధ్యక్షులు.

౩. పైశ్రుతులు వరుసగా గౌళ, మాయామాళవగౌళ, కాంభోజి భైరవిరాగములు, కళ్యాణి, భైరవి తోడిరాగములు, ఖరహరప్రియ, కాంభోజి శంకరాభరణములు, కళ్యాణి, సకల శుద్ధమధ్యమరాగములు, బేగడ, పూర్వకళ్యాణి, వరాళి రామప్రియరాగములు, పంచమవర్జము లేని రాగములు, సావేరి, మాయామాళవగౌళ తోడి రాగములు, కాంభోజి, కళ్యాణి, కాంభోజి, భైరవి, ఖరహరప్రియ, శంకరాభరణ మాయామాళవగౌళరాగములు, కళ్యాణి కురంజిరాగములు—వీనియందు వ్యక్తమగుచున్నవి.

౪. భాషాంగములయొక్క లక్షణమునుగూర్చి యీ విధముగ తీర్మానింపబడెను:—

(1) అసావేరి రాగము:—

ఇది 8వ మేళమందు జన్యము. ఋషభము కొంచెము హెచ్చుగా నుండినను, దీనిని భాషాంగరాగముగా నెంచ వీలు లేదు.

ఆరోహణము:—స రి మ ప ధ ని స.

అవరోహణము:— స ని స ప ధ ని ధ ప మ గ రి స.

(2) పున్నాగవరాళిరాగము:—

ఇది 8వ మేళమున జన్యము.

ఆరోహణము:—ని స రి గ మ ప ధ ని.

అవరోహణము:—ని ధ ప మ గ రి స ని.

(3) ఆహిరిరాగము:—

ఇది 14వ మేళకర్తయందు జన్యము.

దీనియందు సాధారణగాంధారము వచ్చుచుండినను అంతరగాంధారమే భాష్యము.

ఆరోహణము:—స రి గ మ ప ధ ని స.

అవరోహణము:— స ని ధా ప మ గ మ గ రి స.

(4) సావేరిరాగము:—

ఇది 15వ మేళమందు జన్యము.

దీనియందు కైశికనిషాద, సాధారణగాంధారములు భాష్యములు కావు.

ఆరోహణము:—స రి మ ప ధ స.

అవరోహణము:—స ని ధా ప మ గ రి స.

(5) నాదనామక్రియ రాగము:—

ఇది 15వ మేళమందు జన్యము.

ఆరోహణము:—నిసరిగమపధని.

అవరోహణము:—నిధపమగరిసని.

ఇందు కైశికనిషాదము భాన్యము గాదు.

(6) గౌళిపంతు రాగము:—

ఇది 15వ మేళమున జన్యము.

ఇందు ప్రతిమధ్యమము కూడదు.

ఆరోహణము:—సరిమపనిస.

అవరోహణము:—సనిధపమపధమగరిస.

(7) సౌరాష్ట్ర రాగము:—

ఇది 17వ మేళమున జన్యము.

కొన్నిచో కైశికనిషాదము కలిసినను అన్యాది రాగభావమున కంత యవసరముగ గణింప నక్కరలేదు.

ఆరోహణము:—సరిగమపధనిస.

అవరోహణము:—సనిసధాపమగపమగరిస.

(8) ఆనందభైరవి రాగము:—

ఇది 22వ మేళమున జన్యము.

ఆరోహణము:—సగరిగమపధపస.

అవరోహణము:—సనిధపమగరిస.

ఇందు కొననగు 'పనిస' ప్రయోగము పురాతనము.

(9) ముఖారిరాగము:—

ఇది 22వ మేళమున జన్యము.

ఆరోహణము:—సరిమపనీధస.

అవరోహణము:—సనిధపమగరిస.

'పధస' ప్రయోగముగూడ గలదు.

(10) హుసేనిరాగము:—

ఇది 22వ మేళమున జన్యము.

ఆరోహణము:—సరిగమపనిధనిస.

అవరోహణము:—సనిధాపమపమగరిస.

ఆరోహణమున 'రీ' దీర్ఘమును, అవరోహణమున 'ధా' దీర్ఘమును చేసి పాడుట వాడుక. ఇందు శుద్ధధైవతమును గలదు.

(11) కాంభోజి రాగము:—

ఇది 28వ మేళమున జన్యము.

ఆరోహణము:—సరిగమపధస.

అవరోహణము:—సనిధపమగరిస.

'సానిపధప' అను తావున కాకలినిషాదము కలదు.

(12) శహాన రాగము:—

ఇది 28వ మేళమున జన్యము.

ఆరోహణము:—సరిగమపమధనిస.

అవరోహణము:—సనిధపమగామరిగరిస.

ఇందు 'రిగమపధని' ప్రయోగము గలదు.

(13) యదుకుల కాంభోజి రాగము:—

ఇది 28వ మేళమున జన్యము.

ఆరోహణము:—సరిమగమపధస.

అవరోహణము:—సనిధపమగరిస.

(14) నీలాంబరి రాగము:—

ఇది 29వ మేళమున జన్యము.

ఆరోహణము:—సరిగమపనిస.

అవరోహణము:—సనిపధనిపమగరిగస.

ఇందలి 'పధని' ప్రయోగమునందు కైశికనిషాదము అల్పముగ వచ్చును.

(15) అఠాణరాగము:—

ఇది 29వ మేళమున జన్యము.

ఆరోహణము:—సరిమపనిస.

అవరోహణము:—సనిధాపమగామరిస.

ఇందు 'పధనిస' విశేషప్రయోగము కలదు. ఇందు కైశికనిషాదముకూడ వచ్చును.

16) బిలహరిరాగము:—

ఇది 29 వ మేళమున జన్యము.

ఆరోహణము:—స రి గ ప ధ స.

అవరోహణము:—స ని ధ ప మ గ రి స.

ఇందలి పధనిధప ప్రయోగమునందు కైశికనిషాదము వచ్చును.

౫. సభలందు గాయకులు ఈవిషయములు గమనించుటకు హెచ్చరింపబడుచున్నారు:—

(1) గాయకులు ప్లాటుఫారమునకు వచ్చునప్పుడు ప్రేక్షకులవైపు ముఖము పెట్టి ప్లాటుఫారము వెనుకనుండి రావలెను.

(2) పాడునప్పుడు గాయకులు ఒకరి కొకరు అన్యోన్యము కలిగియుండి రసనట్లుండవలెను.

(3) ప్లాటుఫారముపై కాఫీ ఫలహారములు తీసికొను నాచారము భావ్యము కాదు. కావున నిది మానివేయవలెను. క్రిందకు దిగి అట్టివి పుచ్చుకొనవచ్చును. కావలసిన కచేరికాలమందు మధ్య కొంతకాల మిందు కొరకు వినియోగించుకొనవచ్చును.

(4) మదాసు రేడియో నందు ప్రతి గాయకుడును పాల్గొనవలయును.

౬. అపూర్వ రాగాంగ రాగచక్రముల గూర్చి ఇట్లు తీర్మానింపబడెను:—

శుద్ధమధ్యమ ప్రతిమధ్యమ మేళకర్తలందలి మొదటిచక్రమందును, చివరచక్రమందును, మరి ప్రతి చక్రమందు గల మొదటి, యారవ మేళములందును, ఈరాగాంగరాగముల జన్యములందును గల కీర్తనలు మున్నగునవి అట్లే పాడవలెను. వేంకటమఖిమతము ననుసరించి శుద్ధగాంధార, శుద్ధనిషాదములు పంచశ్రుతి ఋషభ, పంచశ్రుతి ధైవతములుగ నెంచవలెనను విజయమూరి వరాహనరసింహాచార్యులుగారి యభిప్రాయమును; జనకరాగములను మేళములనవలయును, ఇవి మేళకర్తలు కావను హుబ్లి కృష్ణమాచార్యులుగారి యభిప్రాయమును చేర్చుకోవడమైనది.

౭. సభయందు చదువబడిన వివిధవ్యాసములందలి యభిప్రాయముల గూర్చి ఇట్లు తీర్మానింపబడెను:—

(1) నాగస్వరము కచేరీలందు ప్రదర్శింపవచ్చును.

(2) 'సరిగమ' అను వ్రాతపద్ధతి ఇంకను చర్చించుటకు నిలిపివేయబడెను.

(3) నూతనపిల్లలకు గాత్రము నభ్యసింపజేయునప్పుడు స్వరములతో నట్లు చేయవలెను అను అంశము కూడ నింకను చర్చింపబడుటకు నిలిపివేయబడెను.



ఐసీ హై నాగరీ రూప ఉజాగరీ నారి నిహుంకే సుచిత చురావే,
నా హుంసౌ నేహ లగాయ రహే అతిహాస బిలాస సదా సరసావే,
రాగకే రంగమే భీజ రహే నిజ ఆలీ సంకేత దబావర ఆవే,
యాబిధ సో దీపకకీ రాగనీ జాహి గునీ సబ భాయకే గావే.

[జయపుర చిత్రము: దివాన్‌బహాదూరు నిశర్యజదాసు గోవిందదాసుగారి యనుమతిని.]